ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 19, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- IV నంబరు --4

శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 28

**FRIDAY, THE 19th MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—IV No. - 4**

**28 - Phalgun, 1931 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 22వ రోజు)**

**శుక్రవారము, మార్చి 19, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. సభా కార్యక్రమము

18.3.2010న సభ ఆమోదించిన ప్రభుత్వ తీర్మానము గురించి (కొనసాగింపు)

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వా్రగూప సమాధానములు

4. స్వల్పవ్యవధిప్రశ్నలు

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. ప్రత్యేక ప్రస్తావనలు

8. 2010–2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

9. ప్రభుత్వ బిల్లు

i) 2010, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

10. ప్రకటన

తెలుగుకు ప్రాచీన భాష హోదా అమలు విషయం గురించి ముఖ్యమంత్రి ప్రకటన

11. చట్టబద్ధ తీర్మానం

2010 ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) ఆర్డినెన్సు గురించి

12. ప్రభుత్వబిల్లు (కొనసాగింపు)

2010 ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు గురించి (ఆమోదించబడినది)

13. చట్టబద్ధ తీర్మానము(కొనసాగింపు)

2010 ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు గురించి

14. ప్రభుత్వబిల్లులు (కొనసాగింపు)

i) 2010, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

ii) 2010, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

iii) 2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తులకు (నష్టము కలుగకుండా నివారించు మరియు నష్ట పరిహారమును వసూలుచేయు) బిల్లు (సెలెక్ట్ కమిటీకి సమాలోచనకు పంపబడినది)

iv) 2009, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

v) 2010, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

--------------

**(Mr Speaker in the Chair)**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri P. Ramulu garu and others regarding the alleged atrocities on SCs and STs in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the alleged atrocities on Dalits and non-appointment of Chairman and Members of SC & ST Commission in the State is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the reported suicides of ryots due to burden of debts and non-availability of proper inputs and remunerative prices to agricultural produce is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the prevention of atrocities on Dalits and non-appointment of Chairman and Members of SC and ST Commission is disallowed.

( పి.ఆర్.పి. శాసన సభ్యులు కొంత మంది 'ఏకవాక్య తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం' అన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

Now, let us go on to Question Hour. Today by 11'O clock we are closing the Question Hour sharply and going into other Business.

ప్రతి రోజు సభలో అజెండా ప్రకారం బిజినెస్ జరగడడం లేదని చాలా మంది సభ్యులు అజిటేట్ చేస్తున్నారు. ఈ రోజు ఉ.11.00 గం.టలకు క్వశ్చన్ అవర్, జీరో అవర్ ని పూర్తి చేస్తాను.

I request you to resume your seats.

(INTERRUPTIONS)

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.03 AM)

ఉ.9.25

**(సభ ఉదయం 9.25 గంటలకు తిరిగి సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )**

## సభా కార్యక్రమము

## 18.3.2010న ఆమోదించిన ప్రభుత్వ తీర్మానం గురించి

( స్పీకరు పోడియంలో నిలబడిన ప్రజా రాజ్యం పార్టీకి చెందిన పలువురు గౌరవ శాసన సభ్యులు '' ఏక వాక్య తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం అంటూ '' అంటూ నినాదాలు చేయసాగేరు. )

MR. SPEAKER: I request you to resume your seats. What happened yesterday is over. There is a proverb called 'Rath gayi Bath gayi'. In some other form I will try to accommodate. We have got a lot of important issues.

(At that juncture, Sri K. Chiranjeevi was making gesticulations towards their Party Members to resume their seats)

Your Leader is calling you. I request you to resume your seats.

Thank you Chiranjeevi garu for calling back your Members.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Now, question No.211 (2003) Kishan Reddy garu. Next question is yours. Can we club both the question/ Sri G.Kishan Reddy O.K. Sir,

### రంగారెడ్డి జిల్లాలో పశువ్యాధి నిర్ధారణ కేంద్రం

ప్రశ్న నెం .211(2003)

శ్రీ కె. హరీశ్వర రెడ్డి(పరిగి) – గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారంతెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కార్యస్థానాలలో పశుగణ రోగ నిర్ధారణ కేంద్రాలు వున్న విషయం వాస్తవమేనా;

ఆ) రంగా రెడ్డి జిల్లాలో ఆ కేంద్రం వున్నదా;

ఇ) లేనట్లైతే, సదరు కేంద్రాన్ని ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ కె. పార్థ సారధి ) :**

అ) అవునండీ. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో మినహా అన్ని జిల్లాలలో పశువుల రోగ నిర్ధారణ ప్రయోగ శాలలు వున్నాయి.

ఆ) లేదండీ.

ఇ) రంగారెడ్డి జిల్లాలో పశువుల రోగ నిర్ధారణ ప్రయోగశాలను ఏర్పాటు చేయాలని ఒక ప్రతిపాదన అందింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన తరువాత, ఆర్థిక ఇబ్బందుల మూలంగా రంగా రెడ్డి జిల్లాలో పశువుల రోగ నిర్ధారణ ప్రయోగశాలను ఏర్పాటు చేయడం సాధ్యం కాదని భావించడమయింది.

రంగారెడ్డి జిల్లాలో రోగ నిర్ధారణ సేవల కోసం హైదరాబాదులోని పశు వైద్య జీవశాస్త్ర పరిశోధన సంస్థ (విఇబిఆర్ఐ) నుండి ఒక అసిస్టెంట్ డైరెక్టర్ (ఎహెచ్)ను, ఒక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ను డిప్యూట్ చేయడమయింది.

## పశుగణాభివృద్ధి

ప్రశ్న 214(1806)

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట) – గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో పశుగణాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) పశుగణం తగ్గినందువల్ల పాల ఉత్పత్తి కూడా తగ్గి ఫలితంగా పాలధర పెరిగిన విషయం వాస్తవమేనా;

ఇ) దీనివల్ల, వ్యవసాయ రంగం, ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ప్రతికూల ప్రభావం పడనున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) పశు గణాన్ని, పాల ఉత్పత్తిని పెంచడం క్ొసం గోవధను నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి(శ్రీ కె. పార్థ సారధి):**

అ) సంతతిని పెంచడం, ఆరోగ్య నియంత్రణ, మెరుగైన దాణా వంటి వాటితో పశుగణాన్ని, వాటి

ఉత్పత్తిని పెంచడం కోసం పశు సంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ పశుగణ అభివృద్ధి ఏజన్సీ, శ్రీ వెంకటేశ్వర

పశు వైద్య విశ్వ విద్యాలయం, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, గొర్రెల

సమాఖ్య ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

ప్రతి సంవత్సరం సుమారు 50 లక్షల గర్భధారణలను నిర్వహించి 15 లక్షల దూడలు జన్మించేటట్లు చూడడమవుతున్నది.

అంతేకాక, ప్రధాన మంత్రి ప్యాకేజి, ముఖ్యమంత్రి ప్యాకేజి,ఆర్‌కెవిపై మున్నగువాటి క్రింద 11.03.2010

తేదీ నాటికి 1,37,000 పాడి పశువులను, ఇంకా ఈనని పశువులను చేర్చడమయింది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) ప్రభుత్వం 1977, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశు రక్షణ చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేస్తున్నది.

పశు వధను సమర్థవంతంగా నియంత్రించడానికి దిగువ పేర్కొన్న కమిటీలను తిరిగి ఏర్పాటు చేయడమైంది.

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గో రక్షణ, జంతువుల సంరక్షణ కమిటి.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశువుల సంక్షేమ మండలి.

ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గోశాల అభివృద్ధి కమిటి.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రంగా రెడ్డి, హైదరాబాదు జిల్లాలలో వున్నన్ని పశువులు ఏ జిల్లాలో లేవు అధ్యక్షా. ఎందుకంటే హైదరాబాదులో పాలు, మాంసం, గుడ్లు అమ్ముకోవడానికి అవకాశం వుంది కనుక ఈ జిల్లాలలో వున్నటువంటి రైతులు పశువులను పెంచుకోగలుగుతున్నారు. అయితే మంత్రి గారు వారి సమాధానంలో ఆర్థిక యిబ్బంది వుంది గనుక దీనిని పెట్టలేకపోతున్నామని చెప్పారు. దీనిని పెట్టేందుకు అవసరమయ్యే అమౌంటు చాలా చిన్న అమౌంటు అధ్యక్షా. రూ. 30 లక్షలు చాలా చిన్న అమౌంటు అధ్యక్షా. రోగ నిర్ధారణ అనేది చాలా ఇంపార్టెంట్. కొన్ని జిల్లాలలో రెండు రెండు వున్నాయి అధ్యక్షా. మేమనేది రంగా రెడ్డి, హైదరాబాదులలో పాలు, మాంసం, గుడ్లు అమ్ముకోవడానికి అవకాశం వుంది. ఈ రోజు లైవ్ స్టాక్ ఎంత వుందో కూడా నేను మీకు చెబుతాను అధ్యక్షా.

పాలు యిచ్చే ఆవులు దాదాపు 3 లక్షలు వున్నాయి అధ్యక్షా. ఎద్దులు 2 లక్షల 50 వేలున్నాయి.గొర్రెలు 6 లక్షలు వున్నాయి. మేకలు 3 లక్షల 86 వేలున్నాయి. కోళ్లు ఒక కోటి 40 లక్షలు వున్నాయి అధ్యక్షా. ఇంకా యితర పశువులున్నాయి.ఇన్ని పశువులున్నాయి, హైదరాబాదులో మార్కెట్ వుంది. రోగ నిర్ధారణ కేంద్రం చాలా చిన్న ఇష్యూ అధ్యక్షా.

ఉ.9.30

మంత్రిగారు ఇప్పటికైనా సభకు హామీ ఇవ్వాలి. ఇది చాలా అవసరం. పశువు చనిపోతే ఏ కారణంచేత చనిపోయిందనేది తెలుసుకోవాలి. ఈనాడు రూ.30,000 నుండి రూ.50,000 వరకు ఖరీదు చేస్తున్నాయనే

విషయం మంత్రిగారికి కూడా తెలుసు. ఇంత చిన్న ఎమౌంట్ ఇవ్వటానికి ఆర్థిక ఇబ్బందులు అంటున్నారు. పశుక్రాంతికి వందల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఈరోజు మా జిల్లాలో డాక్టర్లు లేరు. ఇప్పటికి మావద్ద వెటర్నరీ ఆఫీస్‌లు 9 మాత్రమే ఉన్నాయి. గ్రామీణ లైవ్ స్టాక్‌లు 162 ఉన్నాయి. వెటర్నరి డిస్పెన్సరీలు 58 ఉన్నాయి. ఎన్నో పశువులు ఉన్నప్పటికీ ఈ డిస్పెన్సరీలలో అసలు డాక్టర్లు, వెటర్నరీ అసిస్టెంట్‌లు లేరు. చాలా హాస్పటల్స్ మూతపడ్డాయి. ఇది చాలా ఇంపార్టెంట్. ఎందుకంటే ప్రతిరోజు కొన్ని లక్షల లీటర్ల పాలు మావద్దనుండే హైదరాబాద్‌కు వస్తాయి. 40% నుండి 50% వరకు హైదరాబాద్‌కు రంగారెడ్డి జిల్లానుండే పాలు వస్తాయి. మంత్రిగారు దీనిపై తప్పకుండా హామీ ఇవ్వాలి. ఈనాడు పాల ఉత్పత్తి తగ్గటంవలనే రేట్లు పెరుగుతున్నాయి. పాల ఉత్పత్తి పెంచటానికి మీరు పశుక్రాంత పథకం ప్రవేశపెట్టారు. ఏవిధంగా రోగ నిర్ధారణ చేయాలి, ఏదైనా వైరస్ వస్తే దానిపై ఏమిచేయాలనేది చూడాలి. బిల్డింగ్‌లకు రూ.30 లక్షలు మాత్రమే అవుతుంది. ఇద్దరు ముగ్గురిని పెడితే సరిపోతుంది. దీనిని మంత్రిగారు పరిశీలించి ఇవ్వాలి. మా జిల్లాలో రూ.14 కోట్లనుండి రూ.20 కోట్లు విలువచేసే భూములు అమ్మారు. రూ.30 లక్షలతో బిల్డింగ్ కట్టటానికి ఏమౌతుంది? ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఇది చాలా ఇంపార్టెంట్. హైదరాబాద్, రంగారెడ్డిలలో పశుగణం వృద్ధి చెందాలంటే తప్పకుండా దీనిని మంజూరుచేయాటని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకట బలవర్ధనరావు(గన్నవరం): అధ్యక్షా, రాష్ట్రంలో పశు వైద్యుల కొరత చాలా ఎక్కువగా ఉన్నది. పశుక్రాంత పథకంక్రింద ప్రభుత్వం బడుగు వర్గాలవారికి పాడి పశువులను ఇస్తున్నారు. సరైన వైద్య సహాయం అందక పశువులు చనిపోయి చాలామంది ఆర్థికంగా నష్టపోవటం జరుగుతోంది. భవిష్యత్తులో ఉత్తర కోస్తాంధ్రలో ఒక వెటర్నరీ కాలేజ్‌ను ఏర్పాటుచేసే ఆలోచన ఏదైనా ఉన్నదా?

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి(వనపర్తి): అధ్యక్షా, నిన్ననే ప్రభుత్వం స్టాటిస్టిక్స్ సభ్యులకు సప్లై చేశారు. రాష్ట్రంలో 6 కోట్ల 1 లక్షా 74 వేల పశు సంపద ఉన్నట్లుగా ఆ పుస్తకంలో పొందుపరచబడి ఉన్నది. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 61 లక్షల పశుసంపద ఉందని చెప్పటం జరిగింది. హాస్పటల్స్ సంఖ్య చూస్తే 2004కు పూర్వం 241 వెటర్నరీ హాస్పటల్స్ ఉంటే ఈరోజుకు కూడా అంతే సంఖ్య ఉన్నది. ఒక్కటంటే ఒక్క క్రొత్త పశువుల హాస్పటల్ కూడా రాలేదు. 2004కు పూర్వం రాష్ట్రంలో పాలి క్లినిక్స్ 22 ఉన్నాయి. ఒక్కటి కూడా పెరగలేదు. పశుసంపద పెంచటానికి ఏమి చర్యలు తీసుకున్నారంటే బ్రహ్మాండంగా చెబుతారు. ఒక్క పశువుల హాస్పటల్ క్రొత్తగా పెట్టలేదు, డాక్టర్స్ అసలే లేరు, కాలేజ్‌లు రావు. ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టకపోతే పశుసంపద అభివృద్ధి ఎట్లా సాధ్యం? పాల ఉత్పత్తులకు సంబంధించి ప్రభుత్వం ఒక ప్రయత్నం చేసింది, పశుక్రాంతి అని పెట్టారు. మీరు బయట రాష్ట్రాలనుండి తీసుకువచ్చి గ్రామాలకు పంపించిన పశువు ఏ ఒక్కటీ ఈరోజు బ్రతికి ఉందా చూడండి. దూడ ఉంటే తల్లి లేదు. పాల ఉత్పత్తి కూడా లేదు. పశుక్రాంతి కాస్తా పశుబ్రాంతి అయిపోయింది.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, పాడి పశువుల పెంపకం, సూచనల కోసం రైతునాడి కార్యక్రమం క్రింద ఒక టోల్ ఫ్రీ నంబర్ ఇచ్చారు. ఆ నంబర్ రాష్ట్రంలో పనిచేస్తుందా, లేదా? పనిచేస్తున్నట్లయితే దానికి ఎంతమంది రైతులు ఫోన్ చేశారు? ఎంతమంది రైతులకు పాడిపశువుల పెంపకంగురించి శాస్త్రజ్ఞులు సలహాలు ఇచ్చారు? పశుక్రాంతి పథకంక్రింద వెయ్యికోట్లతో పాడిపశువులను కొనుగోలుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో ఎన్ని కోట్లు ఖర్చుపెట్టారు? ఎంతమంది రైతులకు పాడిపశువులను అందించారు?

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్‌కు, మీరు అడిగే ప్రశ్నలకు రిలవెన్స్ లేదు. రిలవెంట్ ప్రశ్నలు అడగండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: పశుపెంపకం, వాటి అభివృద్ధికి సంబంధించి రాష్ట్రంలో సరైన సంఖ్యలో పశువైద్యులు లేరు. గ్రామాల్లో సలహాలు ఇచ్చేవారు లేరు. మూడు వెటర్నరీ కాలేజ్‌లనుండి సంవత్సరానికి 180 మంది డాక్టర్లు బయటకు వస్తున్నారు. కాని గ్రామాలలో 50% కూడా పనిచేయటంలేదు. వారు ఇటువంటిచోట్ల పనిచేయటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుంది? గతంలో ముఖ్యమంత్రిగారు ఖమ్మం జిల్లా వచ్చినప్పుడు వెటర్నరి కోర్సు ఎక్కువ సంవత్సరాలు ఉంది, కోర్సు తగ్గిస్తామని చెప్పారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉందా? ఎమ్.బి.బి.ఎస్.సి. పూర్తిచేసినవారు ప్రభుత్వ పి.హెచ్.సి.లలో డాక్టర్లుగా పనిచేయాలనే నిబంధన ఏవిధంగానైతే ఉన్నదో వీరికి పట్టా ఇచ్చేంతవరకు వీరు కూడా గ్రామాలలో పనిచేసేవిధంగా నబంధన అమలును ప్రభుత్వం చేపడుతుంది?

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): సర్, ప్రభుత్వం పశు సంపదను పెంచాలనుకున్నప్పుడు ఈ రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్ పోస్ట్‌లు ఎన్ని ఖాళీగా ఉన్నాయి, ఎప్పటిలోగా వాటిని ఫిలప్ చేయాలనుకుంటున్నారో ఈ సభకు తెలియచేయాలని మంత్రిగారిని అడుగుతున్నాను. అదేవిధంగా మొబైల్ హాస్పటల్స్ పెట్టే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా? అన్ని గ్రామాలలో డాక్టర్లు లేకపోవటంవలన ఈరోజు పశువులను హాస్పటల్స్‌కు తీసుకురావాలంటే ఇబ్బంది అవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మొబైల్ హాస్పటల్స్ పెట్టే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా? అది ఎక్కడైనా ఇంప్లిమెంట్ చేశారా? పశుక్రాంతిద్వారా ఈరోజు పశువులను కొనుగోలు చేసి బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఇస్తున్నారు. హర్యానానుండి వాటిని తీసుకువస్తున్నారు. అక్కడి క్లైమేట్, ఇక్కడి క్లైమేట్ పశువులకు సూట్‌కాక చాలా పశువులు చనిపోతున్నాయి. దానిని మార్చి మనకు అనుకూలంగా ఉండే మన రాష్ట్రంలోనే పశువులను కొనుగోలుచేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? ఆ నిబంధనలను సడలించి మన రాష్ట్రంలోనే ప్రక్క జిల్లాలనుండి పశువులను లోన్‌లో కొనుగోలుచేసే పరిస్థితి రైతులకు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. పార్ధసారధి: హరీశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ కేవలం రూ.35 లక్షలు ఖర్చుచేసి హాస్పటల్ పెట్టలేకపోతున్నారు, భూములు అమ్ముకున్నారని చెబుతున్నారు. మా యానిమల్ హజ్బెండ్రీకి సంబంధించిన సెంటు భూమిని కూడా అమ్మలేదు.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి: అధ్యక్షా, .......................(అంతరాయం)

MR. SPEAKER: He is clarifying about his Department.

శ్రీ కె. పార్ధసారధి: నా డిపార్ట్‌మెంట్‌గురించి నేను చెబుతున్నాను, ప్రభుత్వం మొత్తంగురించి నన్ను అడిగితే ఎట్లా సర్? పశుగణాభివృద్ధిశాఖకు సంబంధించి వారు ప్రశ్న అడిగారు. వారు మొత్తం రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి అడగలేదు. రూ.35 లక్షలు కావాలన్న మాట వాస్తవమే. ఈ 35 లక్షలతోపాటు దాదాపు 11 మంది సిబ్బంది కావాలి. ఒక అసిస్టెంట్ డైరెక్టర్, ముగ్గురు వి.ఎ.ఎస్.లు, ఇద్దరు వెటర్నరీ

అసిస్టెంట్స్, ఈవిధంగా 11మంది పోస్ట్లు కావాలి. సిబ్బంది నియామకంపై బ్యాన్ ఉన్నదనేది కూడా ఒక కారణం. ఎస్.వి. యూనివర్సిటినుండి ప్రతి సంవత్సరం 180 మంది పాస్ అవుతున్నారని చెప్పారు. కాని ఈ 180 మందిలో కేవలం 130, 120 మందివరకు మాత్రమే ప్రభుత్వ డాక్టర్లుగా అపాయింట్ అవ్వటానికి వస్తున్నారు. మేము నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ వారు ఉద్యోగాలలో చేరటానికి కూడా రావటంలేదు. దీనికి కారణం ఏమంటే వారు ఫర్దర్ ఎడ్యుకేషన్‌కు, ఫారిన్ ఎడ్యుకేషన్‌కు వెళుతున్నారు. ఆవిధంగా వెళ్లటంవలన వారు రావటంలేదు. ఇక్కడ హాస్పటల్ పెట్టాలని మాకు 2006లో ఒక ప్రతిపాదన వచ్చింది. పాజిటివ్‌గా కన్‌సిడర్‌చేసి దానిని పెట్టటానికి ప్రయత్నం చేస్తాము. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ప్రస్తుతానికి డిసీజ్ డయాగ్నసిస్‌కు హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి వి.వి.ఆర్.ఐ. అనే సంస్థ ఉన్నది. దానికితోడు ఒక సూపర్ స్పెషాలిటి హాస్పటల్ కూడా ఉండటంమూలంగా రంగారెడ్డి జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా we are able to cater to the needs of the people. దానికితోడు మేము ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కూడా, ప్రత్యేకించి రంగారెడ్డి జిల్లాలోని 7 తాలూకాల్లో అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారివద్ద దాదాపు రూ.25 లక్షలు విలువచేసే డిసీజ్ డయాగ్నసిస్ ఎక్విప్‌మెంట్‌నుపెట్టి అక్కడ రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాము. ప్రస్తుతానికి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో రోగ నిర్ధారణకు ఎటువంటి సమస్యలు లేవు. అయినప్పటికీ గౌరవసభ్యులు అడిగినట్లుగా ఇక్కడ ఒక లేబరేటరి నిర్మించటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

**ఉ.9.40**

**బాలవర్ధన రావు గారు మాట్లాడుతూ పశు వైద్య సేవలసందించటానికి తగు చర్యలుతీసుకోవాలని సూచించారు. తప్పకుండా ప్రభుత్వం పశు వైద్య సేవలందించటానికి గోపాలమిత్ర ద్వారాగాని, స్పెషల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏర్పాటు చేయటం ద్వారా కాని అన్ని చర్యలు తీసుకుంటుంది.** చంద్ర శేఖర రెడ్డి గారు మాట్లాడుతూ యూనివర్సిటీ ద్వారా ప్రతి సంవత్సరం 120 మంది డాక్టర్లు శిక్షణ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నా ఇంకా డాక్టర్ల కొరత ఉందని చెప్పారు. శోభా నాగిరెడ్డి గారు మొబైల్ హాస్పిటల్స్ గురించి, పశు క్రాంతి పథకం క్రింద పక్క జిల్లాల నుంచి పశువుల కొనుగోలు కోసం అనుమతి గురించి అడిగారు. రాష్ట్రంలో 43 మొబైల్ హాస్పిటల్స్ పని చేస్తున్నాయి. ఈ మధ్యనే ఐదు మొబైల్ హాస్పిటల్స్‌ను మొదలుపెట్టటం జరిగింది. పక్క జిల్లాల నుండి పశువుల కొనుగోలు అన్నది సాధ్యం కాదు. పశుక్రాంతి ఉద్దేశమే పాల ఉత్పత్తిని పెంచటం. పక్క రాష్ట్రాల నుంచి పశువుల కొనుగోలు వల్ల పాల ఉత్పత్తి పెరిగే అవకాశముండదు. హర్యానా నుండి పశువులు కొనుగోలు చేయటం వల్ల అవి ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేవన్నది వాస్తవం కాదు. హర్యానాలో అత్యంత చలిగానూ, అత్యంత వేడిగాను ఉంటుందన్న విషయం మనందరికీ తెలిసిందే. పోషణలో కొన్ని లోపాల వల్ల సమస్యలు ఎదుర్కోవటం జరుగుతున్నది. అందువల్ల తమిళనాడు, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచి పశువులను తీసుకురావటానికి మేం పర్మిషన్ ఇచ్చాం. వచ్చే సంవత్సరం నుంచి ఆ రాష్ట్రాల నుంచి పశువుల్ని తీసుకొచ్చే కార్యక్రమం చేస్తాం. చంద్ర శేఖర రెడ్డి గారు ఇందాక మాట్లాడుతూ 2004కు ముందు ఎన్ని వెటర్నరీ హాస్పిటల్స్ ఉన్నాయో ఇప్పుడూ అన్నే ఉన్నాయన్నారు. అది పూర్తి అవాస్తవం. గత తెలుగుదేశం ప్రభుత్వంలో కంటే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పశుగణాభివృద్ధి శాఖకు సంబంధించి అనేక చర్యలు తీసుకున్నది. కావాలంటే నేను ఆ వివరాలు కూడా ఈ సభలో తెలియజేస్తాను......

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః హీ విల్ టెల్ ది డీటెయిల్డ్ ఫిగర్స్........ ప్లీజ్ సిట్ డౌన్......

శ్రీ కె.పార్థసారథిః 1999-2004 మధ్య కాలంలో యావరేజ్‌న ప్రతి సంవత్సరం రూ. 200 కోట్ల బడ్జెట్ ఉంటే మేం వచ్చిన తరువాత 2004 నుండి 2009 వరకు రూ. 350 కోట్లు బడ్జెట్ క్రింద పెట్టాము. వారి ఐదు సంవత్సరాల పాలనలో వెటర్నరీ హాస్పిటల్స్ పది మంజూరు చేస్తే మేము 30 మంజూరు చేశాము. గోపాలమిత్రలో ఐఎల్‌డి సెంటర్లు వాళ్లు 200 ఏర్పాటు చేస్తే మేం 1500 ఏర్పాటు చేశాము. షీప్ ఇన్సూరెన్స్ ఈ దేశంలోనే ఎవరూ చేయకపోయినా స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు మొట్టమొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో మొదలు పెట్టటం జరిగింది. కాని వాళ్లు దానిని ప్రవేశపెట్టలేకపోయారు. మేం ప్రతి సంవత్సరం రూ. 2.5 కోట్లు దానిపై ఖర్చు చేస్తున్నాము. అదే విధంగా వాళ్లు అధికారంలో ఉండగా క్యాటిల్ ఇన్సూరెన్స్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. మేం రూ. 15 కోట్లు ఖర్చు పెట్టాం. పశుక్రాంతి పథకం ద్వారా రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచి పేదవారికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో మేలైన పశువులను తీసుకురావటం జరుగుతున్నది. దాని కోసం ఈ రోజు వరకు రూ. 300 కోట్లు ఖర్చు పెట్టాం. వాళ్ల హయాంలో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేకపోయారు.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, There are lot of questions which are yet to be taken up. Please finish your answer.

శ్రీ కె. పార్థసారథిః పశు వైద్యానికి సంబంధించిన లేబరేటరీలు వాళ్లు ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేకపోయారు. మేం 64 సెంటర్లు ఏర్పాటు చేశాం. అదేవిధంగా వారి పది సంవత్సరాల పాలనలో వెటర్నరీ కాలేజీ ఒకటి పెడితే మా ఐదు సంవత్సరాల పాలనలో రెండు ఏర్పాటు చేశాం. అదేవిధంగా వెటర్నరీ యూనివర్సిటీని మన రాష్ట్రంలో తొలిసారిగా దేశంలో ఐదవదిగా ఏర్పాటు చేశాం. వాళ్లు ఆ ఆలోచన కూడా చేయలేదు. అదేవిధంగా foot and mouth disease కారణంగా మన రాష్ట్రం నుండి మాంసం ఇతర దేశాల వాళ్లు కొనకుండా ఉన్న సందర్భంలో ఆ వ్యాధిని పూర్తిగా నిర్మూలించటం కోసం foot and mouth disease eradication vaccination కోసం రు. 25 కోట్లు ఖర్చు పెట్టటం జరిగింది.

MR. SPEAKER: There are lot of other things to be taken up. There are more questions. Please conclude your answer.

శ్రీ కె. పార్థసారథిః ఈవిధంగా చూసుకుంటే వాళ్లకంటే మేము చాలా మెరుగైన సేవలందించాము.

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట)ః అధ్యక్షా, పశు వైద్యశాలలలో డాక్టర్ల కొరత కారణంగా పశువులకు సరియైన వైద్య సేవలు అందని పరిస్థితి ఉంది. దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముంది. వైద్యుల కొరతను నివారించటానికి మంత్రి గారు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. అట్లాగే పశు వైద్యశాలలే కాకుండా గోపాలమిత్ర సెంటర్స్ కూడా ఏర్పాటు చేయటం జరిగింది. వారు సేవలు బాగానే అందిస్తున్నారు. అయితే వారికిచ్చే గౌరవ వేతనం నెలకు రూ. 1000 నుండి రూ. 1200 వరకు మాత్రమే ఉన్నది. వాళ్లు వేరే జీవనోపాధి లేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. కాబట్టి వాళ్ల గౌరవ వేతనాన్ని పెంచినట్లయితే వాళ్లు పూర్తి స్థాయిలో తమ సేవలను అందించటానికి అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ దిశగా ఆలోచిస్తుందా?

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి(భూపాలపల్లి)ః అధ్యక్షా, పశుక్రాంతి పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నప్పటికీ బ్యాంకులు లబ్దిదారులకు రుణాలు, సబ్సిడీ చెల్లింపుల్లో పూర్తి అలసత్వం ప్రదర్శిస్తున్న కారణంగా లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారు. ఫలితంగా ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం పూర్తిగా ఖర్చు కాని పరిస్థితులేర్పడుతున్నాయి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దానిపై మంత్రి గారు ఏం చర్య తీసుకుంటారు? అట్లాగే ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత కారణంగా రిటైరైన డాక్టర్లను తిరిగి సర్వీసుల్లోకి తీసుకునే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి(సత్తెనపల్లి)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలోని నకరికల్లు మండలంలో 530 ఎకరాల స్థలం మరియు భవనాలు గతంలో బిపిసి క్రింద ఉండి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. ఆ భూములు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉండటమే కాకుండా నాగార్జునసాగర్ కెనాల్ క్రింద ఉన్నాయి. అవి నిరుపయోగం కాకుండా, అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ స్థలంలో పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటుచేసినట్లయితే బాగుంటుంది. ఆ స్థలం మరియు భవనాలను ఉపయోగించుకొనేందుకు పరిశీలించే నిమిత్తం గతంలో మంత్రిగారు కూడా సందర్శించడం జరిగింది. కాబట్టి వాటిని ఉపయోగంలోకి తీసుకరావడానికి మంత్రిగారు తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి(నారాయణఖేడ్)ః అధ్యక్షా, ఇటీవల పశువైద్యశాఖలోని డాక్టర్లు, సిబ్బంది రిటైర్ కావడంవలన చాలా ఆసుపత్రులలో ఖాళీలు ఏర్పడ్డాయి. సిబ్బంది కొరత కారణంగా పశువైద్య సేవలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కాబట్టి ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, పశు సంపద బాగా ఉన్నప్పుడే మానవ వనరులు కూడా బాగా ఉండడానికి అవకాశం ఉంటుంది. పశు సంపద సరిగా లేకపోతే పాల ధరలు మరియు మాంసం ధరలు విపరీతంగా పెరిగి మానవ సంపద కూడా ఇబ్బందులను ఎదుర్కుంటుంది. అందుకని పశు సంపద పెంపుకోసం తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరముంది. ఈనాడు మేకలు, గొర్రెలు చనిపోతే బీమా పథకం అమలుకావడంలేదు. మా మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో ఉన్న పాత పశువుల ఆసుపత్రి భవనం కూలిపోయి ఆరు సంవత్సరాలైంది. ఆ భవనం నిర్మించడంకోసం నేను ఎన్ని సార్లు లేఖలు రాసినా దిక్కులేదు. అక్కడ చెట్లకిందనే పశువులకు వైద్యం చేస్తున్నారు. పశు సంపద బాగుంటేనే మానవ వనరుల అభివృద్ధి బాగుంటుంది. కాబట్టి పశు సంపద పెంచడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరముంది. కానీ, ఈ బడ్జెట్‌లో ఈ శాఖకు కేటాయింపులు నామమాత్రంగా చేశారు. కాబట్టి పశు సంపద అభివృద్ధి కోసం, పశువైద్యుల కోసం సరైన పద్ధతిలో చర్యలు తీసుకుంటే పశు సంపద పెరగడానికి అవకాశముంటుంది. అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కందుల నాగార్జునరెడ్డి(మార్కాపురం)ః అధ్యక్షా, మా మార్కాపురం పట్టణంలో మూడు వేల కుటుంబాలు పాడి పశువుల మీద ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే, పశుక్రాంతి పథకం కేవలం పల్లె ప్రాంతాలకే వర్తిస్తుందని అధికారులు అంటున్నారు. నిరుపేదలైన పట్టణ ప్రాంత ప్రజలను కూడా దృష్టిలో పెట్టుకొని వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నాను. అట్లాగే నా నియోజకవర్గంలోని పశువైద్యశాలల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. వారానికి రెండు పంచాయతీలలోనైనా మొబైల్ క్యాంప్స్

ఏర్పాటుచేయాలని జిల్లా పశు వైద్య శాఖాధికారులను నేను కోరితే, మందుల కొరత కారణంగా అలాంటి క్యాంపులు ఏర్పాటుచేయలేమని అధికారులు చెబుతున్నారు. అట్లాగే బ్యాంకర్లు కూడా లబ్ధిదారులకు రుణాలు, సబ్సిడీ ఇవ్వకుండా వారిని నానా రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయాలపై తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఉ.9.50

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎన్ని పశువుల డాక్టర్ల పోస్టులు, అదే విధంగా ఎన్ని లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయో చెప్పమనండి. రాష్ట్రంలో 350 పశువుల హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు, ఇయర్‌వైజ్ లిస్టు ఇవ్వమని చెప్పమనండి సార్. పశుక్రాంతి పథకం క్రింద రూ.600కోట్లు ఖర్చు పెట్టి ఇతర రాష్ట్రాల నుంచి ఆవులను, గేదెలను తెప్పించారు. కానీ అవి ఈరోజు పాలు ఇవ్వకపోవడంతో దూడలు చనిపోతున్నాయి, రైతులు ఇబ్బంది పడుతున్నారు. పశువుల కొనుగోలుకు సంబంధించి ఒక స్టేట్‌వైడ్ బ్రోకర్‌ను పెట్టుకుని దాదాపుగా రూ. 200కోట్లు దుర్వినియోగం చేసిన మాట వాస్తవమా కాదా? ఒక బ్రోకర్‌ను పెట్టుకోవడం ప్రభుత్వానికి తగినదేనా? పశువుల కొనుగోలు కోసం ప్రభుత్వం బ్రోకర్‌ను పెట్టుకోవడం ఏమిటండీ? రైతుల సహాయంతో పశువులను కొంటారు గానీ ఒక బ్రోకర్‌ను పెట్టుకుని కొనుగోలు చేయడమేమిటి?

MR. SPEAKER: Muddukrishnama naidu garu, it is not connected with the Question. If you come in another form, then we will take it up.

శ్రీ కె. హరీశ్వర్‌రెడ్డి : అధ్యక్షా, మా రంగారెడ్డి జిల్లాలో కూడా పశువుల రోగ నిర్ధారణ ప్రయోగశాలను పెడతామని హామీ ఇచ్చినందుకు మంత్రిగారికి మా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాం . అప్పటికీ ఇప్పటికీ కొంత వేరియేషన్ వుంది. అప్పుడు రూ. 30వేల కోట్లు, రూ. 40వేల కోట్ల బడ్జెటు వుంటే నేడు అది లక్ష కోట్ల రూపాయల బడ్జెటు అయింది. మా నియోజకవర్గంలో ఒక్క బిల్డింగు కూడా కట్టలేదు. అన్ని కూలిపోతున్నాయి. స్కూల్స్ ఆవరణలోనే వాటిని రన్ చేస్తున్నాం . మా దగ్గర పశువుల డాక్టర్స్ మాత్రమే కాదు, కాంపౌండర్స్, క్రింద సిబ్బంది కూడా లేరు. ఇది చాలా ఇంపార్టెంట్ విషయం, ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెప్పిస్తున్నారు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నాది స్పెసిఫిక్ క్వశ్చన్. రాష్ట్రంలో మూడు వందల వెటర్నరీ హాస్పిటల్స్‌ను పెట్టామని మంత్రిగారు అంటున్నారు. రాష్ట్రంలో ఈ డేటు వరకు వున్నవి 281 వెటర్నరీ హాస్పిటల్స్ . ఈ 281 వెటర్నరీ హాస్పిటల్స్ కూడా 2004 సంవత్సరానికి పూర్వమే ఉన్నాయి. వీటికన్నా వీళ్లు ఒక్కటి ఎక్కువ ఏర్పాటు చేశామని రుజువు చేస్తే I am willing to quit. Poly clinics 2004లో 22 వున్నాయి, ఈరోజు వరకు కూడా ఆ 22 క్లినిక్సే వున్నాయి. డిస్పెన్సరీస్‌కు, హాస్పిటల్స్‌కు వున్న తేడాను కొంచెం తెలుసుకోమని మంత్రిగారికి చెప్పండి సార్. 2004 సంవత్సరానికి పూర్వమే రాష్ట్రంలో 281 వెటర్నరీ హాస్పిటల్స్ వున్నాయి, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క హాస్పిటల్ కూడా అదనంగా ఏర్పాటు చేయలేదు. I am challengin Sir.

MR. SPEAKER : I don't want your challenges and quitting. Please, do not get into controversy. The Hon'ble Minister will clarify. No challenge, no quitting. You can only put your question and the Minister will answer for it. I request all the Hon'ble Members to make it a habit. You can make challenges outside, not in the House.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : ప్రభుత్వం సత్యదూరమైన ప్రచారం చేస్తోందని గణాంకాలు తెలియజేస్తున్నాయి. పత్రికలలో కూడా ప్రతి అంశానికి సంబంధించి సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. 281 వెటర్నరీ హాస్పిటల్స్ 2004కు పూర్వమే ఉన్నాయి. ఈరోజు కూడా అన్నే వున్నాయి. ఒక్క హాస్పిటల్ కూడా పెరగలేదు. ఇది అవునా కాదా? దయచేసి మంత్రిగారిని చెప్పమనండి సార్.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం): థ్యాంక్యూ సార్. పశువుల డాక్టర్లు, హాస్పిటల్స్, క్రింది సిబ్బంది గురించి అందరూ చెప్పారు. వాటికి మంత్రిగారు కూడా సమాధానం చెప్పారు. త్వరగా వాటిని పూర్తి చేయాలని మంత్రిగారిని రెక్వెస్ట్ చేస్తున్నాం . పిఠాపురం నియోజకవర్గంలో చాలా రిపేర్స్ వున్నాయి, కనీసం రిపేర్స్ కూడా చేయడం లేదు. దాని వల్ల డాక్టర్స్, సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ కరవు పరిస్థితుల్లో నీరు లేక, గ్రాసం, దాన లేక అటు పశువులు, ఇటు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పశువులను తెప్పించి రైతులకు సబ్సిడీ మీద వాటిని ఇస్తామంటున్నారు. మరి ఆ పశుసంపదను ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారథి: అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీశ్వర్‌రెడ్డిగారు ఒక ప్రశ్న అడిగితే, మిగతా గౌరవ సభ్యులు మొత్తం అడిగేశారు.

MR. SPEAKER: Minister garu, Whatever questions, which you feel relevant, answer them. For other questions, you may send answers in writing.

శ్రీ కె. పార్థసారథి: ప్రశ్నలో ఒక్క రంగారెడ్డి జిల్లా గురించే అడిగారు, కాని గౌరవ సభ్యులు రాష్ట్ర మొత్తం అడిగారు. నాదగ్గర వున్న సమాచారం మేరకు సమాధానం చెబుతాను. డాక్టర్స్ కొరత వుందని అంటున్నారు, దాంట్లో ఎటువంటి సందేహం లేదు, మేము కూడా ఒప్పుకుంటున్నాం, కొరత ఉంది. అయితే అందులో ప్రభుత్వ లోపమేమీ లేదని మనవి చేస్తున్నాను. ఎందుకుంటే ఇటీవల 235 మంది డాక్టర్లను ఎపాయింట్ చేశాం . ఇంకా అదనంగా ఎపాయింట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నా కూడా డాక్టర్స్ అవైలబుల్‌గా లేరు. దీన్ని అధిగమించడానికి మేము కొన్ని చర్యలు తీసుకున్నాం . రిటైర్ అయిన వాళ్లను తీసుకుంటారా అని ఒక గౌరవ సభ్యుడు అడిగారు. రిటైర్ అయిన డాక్టర్స్‌ను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇంతకు ముందు రిటైర్ అయిన డాక్టర్స్‌కు రూ. 6వేలు ఇస్తే దాన్నిప్పుడు రూ. 10వేలకు పెంచడం జరిగింది. రిటైర్ అయిన వెటర్నరీ డాక్టర్స్‌ను తీసుకుంటాం . తమిళనాడు, మహారాష్ట్రలలో అధికంగా వెటర్నరీ డాక్టర్స్ లభ్యత వుందని మాకు సమాచారం వుంది. వాళ్లను కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకుని, మన రాష్ట్రంలో పాస్ అయ్యే డాక్టర్స్‌కు ఎటువంటి సమస్య లేకుండా, ఏవిధంగా చేయాలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేస్తున్నది. ఇతర రాష్ట్రాల నుంచి డాక్టర్స్‌ను కాంట్రాక్ట్ బేసిస్ మీద ఎపాయింట్ చేసుకుని రాష్ట్రంలో వున్న ఈ సమస్యను అధిగమించడానికి మేము ప్రయత్నం చేస్తాం . మన రాష్ట్రంలో ఉన్న కాలేజీలలో సీట్లను పెంచాలని, పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వం తరపున వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రాయడం జరిగింది. దాని ద్వారా కూడా డాక్టర్ల కొరతను అధిగమించడానికి ప్రయత్నం చేస్తాం .

గోపాలమిత్రలకు గౌరవ వేతనం పెంచుతారా అని సభ్యులు అడిగారు. వీరికిచ్చే గౌరవ వేతనాన్ని రూ. 600 ల నుంచి రూ. 1200లకు పెంచాలనే ఆలోచన ప్రభుత్వంలో వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారితో ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం . ఒక దూడ పుడితే రూ. 25ల ప్రోత్సాహకాన్ని గోపాలమిత్ర కు ఇంతకు ముందు ఇచ్చే వాళ్లం, దాన్ని ఇప్పుడు రూ. 50లు చేశాం . ఈవిధంగా వారికి గౌరవ వేతనమే గాకుండా ఇతర ఆదాయం కూడా పెరగడానికి అవకాశం వుంది. బ్యాంకు లోన్స్ గురించి అడిగారు. పశుక్రాంతి క్రింద పశువు ఖరీదు రూ. 35వేలు, మరో రూ.5వేలు ఫీడ్ సబ్సిడీ క్రింద మొత్తం రూ. 40వేలు ఇవ్వడం జరుగుతోంది. బ్యాంకు లోనులో రూ. 20వేలను ప్రభుత్వం సబ్సిడీ క్రింద ఇస్తోంది. ఫస్ట్ ఫేజు, రెండో ఫేజులలో బ్యాంకులు బాగానే లోన్లు ఇచ్చాయి, అయితే తీసుకున్న లోన్లను తిరిగి సక్రమంగా కట్టకపోవడంతో బ్యాంకర్స్ కొంత వెనకడుగు వేస్తు న్న మాట వాస్తవం . బ్యాంకర్స్‌తో మేము చర్చిస్తున్నాం, వారితో లోన్లు ఇప్పించడానికి మేము ప్రయత్నిస్తాం . లబ్ధిదారులో ఎవరైనా వాళ్లే సొంతంగా రూ. 20వేలు పెట్టుకుంటామంటే వాళ్లకు కూడా తోడ్పాటు అందించాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు మాట్లాడుతూ, రూ. 600కోట్లు ఖర్చు పెట్టామని అంటున్నారు . నేను ఇంతకు ముందే ఆన్సర్‌లో చెప్పాను రూ. 300కోట్లు పెట్టామని. వారు రూ. 600 కోట్లని అంటున్నారు, అది తప్పు అని మనవి చేస్తున్నాను. ఏదో బ్రోకర్ ద్వారా పశువులను సప్లై చేస్తున్నారనే మాట వారన్నారు. అది పూర్తిగా సత్యదూరమైన మాట . 2004 లో టెండర్లు పిలిచాం . ప్రతి సంవత్సరమూ టెండర్లు పిలిచి ఐదు ఏజన్సీలకు ఈ పశువులను సప్లై చేయడానికి కాంట్రాక్ట్ ఇచ్చాం . వాళ్లు ఏ పశువులనైతే ఇస్తారో వాటినే తీసుకోవాలనే నిబంధన ఏదీ లేదు. పశువులను కొనుగోలు చేయడానికి తమిళనాడు, హర్యానా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు వెళ్లినపుడు రైతు కూడా వారితో వెళ్లి, రైతుకు నచ్చిన తర్వాతే తీసుకోవాలే తప్ప ఫలానా పశువును మాత్రమే తీసుకోవాలని రైతు మీద బలవంతంగా రుద్దే అవకాశం లేదు. ప్రభుత్వం చెబుతున్న ప్రకారం ఆ పశువు పాలు ఇస్తుందా లేదా అనే విషయాన్ని రైతు చూసుకోవచ్చు . కొనుగోలు చేసిన గేదెలు, ఆవులు పాలు ఎక్కువగా ఇవ్వడం లేదని ఇటీవల పత్రికలలో కొన్ని వార్తలు వచ్చాయి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః కాంట్రాక్టర్స్‌కు ఇస్తున్నామని మంత్రిగారే ఒప్పుకున్నారు. కాంట్రాక్టర్స్‌కు ఎందుకు ఇవ్వాలి, రైతులకు ఇవ్వండి. వాళ్లే కొనుక్కుంటారు కదా !

శ్రీ కె. పార్థసారథిః పశుక్రాంతిలో నాశిరకం పశువులు ఇస్తున్నారని ఇంతకు ముందు కూడా కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః అది కరెక్టే కదా !

శ్రీ కె. పార్థసారథిః దాంట్లోనే ఒక రైతు ఫోటో వేసి స్టేటుమెంటు కూడా ఇచ్చారు. దాంట్లో ఆ రైతు ఏమి చెప్పాడంటే –ఒక్కొక్క గేదె 20లీటర్ల పాలు ఇస్తుందని చెప్పి మాకు ప్రభుత్వం నుండి గేదెలను సప్లై చేశారు కానీ 8 లీటర్లు మాత్రమే ఇస్తోందని స్టేటుమెంటు ఇచ్చాడు. దాంట్లోనే వుంది ఆన్సరంతా కూడా. ఒక్కొక్క గేదె 20 లీటర్లు ఇస్తుందని మేము ఎప్పుడు కూడా చెప్పలేదు, నాకు తెలిసి ఈదేశంలో ఎక్కడా కూడా అటువంటిది లేదు. మాగ్జిమమ్ పది లీటర్లు ఇస్తుంది. మేము చెప్పింది కూడా ఏమంటే – 8 నుంచి 10 లీటర్లు ఇచ్చే పశువులను సప్లై చేస్తామనే చెప్పాం . రైతు కూడా దాన్ని కన్‌ఫర్మ్ చేశాడు కాబట్టి నాశిరకం పశువులను సప్లై చేస్తున్నారనే మాట సత్యదూరమైనది. పాల ధర పెరగడానికి పశుసంపద తగ్గడమే కారణమని

అంటున్నారు. కానీ పాల ధర పెరగడానికి, పశుసంపద పెరగడానికి సంబంధం లేదు, అది కారణం కాదు. పశుపోషణలో రైతుల ఖర్చులు పెరిగాయి, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మేము పాల ధర పెంచాం . కొంతమంది గౌరవ సభ్యులు వెటర్నరీ హాస్పిటల్స్ రిపేర్సు గురించి అడిగారు. ఈ సంవత్సరం కొన్ని, వచ్చే సంవత్సరం కొన్ని రిపేర్స్ టేకప్ చేయడానికి నిధులు ఇస్తాం . పశుగణాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రిగారు దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కావలసిన నిధులు కూడా ఏర్పాటు చేశారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నోరులేని పశువుల గురించి ఈ సభలో చర్చ జరగడం నిజంగా చాలా సంతోషం . ఎందుకంటే పశువుల ద్వారా మానవ సమాజానికి ఎంతో ఉపయోగం కలుగుతోంది. ఉదాహరణకు అది పాలు ఇస్తుంది, పంట పొలాలను దున్నుతూ వ్యవసాయానికి ఉపయోగపడుతోంది, దాని పేడ వంటచెరకుగా, వ్యవసాయంలో సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతోంది. చివరికి చనిపోయిన తర్వాత కూడా దాని చర్మాన్ని ఉపయోగించుకుంటున్నాం .

ఉ.10.00

పశుసంపద రోజు రోజుకు తగ్గుతుంది. పంజాబ్‌లో పాల కన్‌జమ్షన్ 950 ఎమ్.ఎల్. ఉంటే మన రాష్ట్రం 8వ స్థానంలో 300 ఎమ్.ఎల్. మాత్రమే ఉంది. 5190 పశు ఆసుపత్రులలో అనేక ఖాళీలున్నాయి. ఆ ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదు? వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో హైదరాబాద్‌లో నా నియోజక వర్గంలో మొట్ట మొదటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. అది ఇప్పుడు నడుస్తున్నది. ఆ విధంగా పులివెందుల, నూజివీడులలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. కాని అవి ఇంకా ప్రారంభం కాలేదు. ఇంకా రెండు ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామన్నారు. అవి ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంపద చాలా ఇంపార్టెంట్. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి ప్రధానమైనవి గోవులు. అవి చాలా ఉపయోగపడుతున్నాయి. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్యాకేజి క్రింద లక్షా ముప్పై వేల పశువులు ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. దానిలో లబ్ది పొందిన కుటుంబాలెన్ని, వారు ఎందుకు అమ్ముకున్నారు, ఎన్ని అమ్ముకున్నారు? వాటికి సంబంధించిన పశుగ్రాసం లేక ప్రోత్సాహం లేక వాటిని అమ్ముకున్నారు. పశు సంపద పెంచడం కోసం అంతర్జాతీయ స్థాయిలో న్యూ టెక్నాలజీ ఉపయోగించడం లేదు. వెంకటేశ్వర యూనివర్సిటీలో సమగ్రంగా పరిశోధనలు జరగడం లేదు. పరిశోధనలు చేయాలి. కరువు వల్ల వేలాది పశువులను కబేళాలకు తరలిస్తున్నారు. 1977 గోవధ నిషేదం ప్రకారం అమలు చేస్తున్నామని అన్నారు. రెండు, మూడు నెలల లేగ దూడలను తరలిస్తుంటే వాటిని పట్టుకొని గోశాలల్లో పెడుతున్నాము. ఇదే పరిస్థితి కొనసాగితే పశుసంపద అంతరించి పోతుంది. మన రాష్ట్రంలో ఎన్ని గోశాలలున్నాయి? వాటిలో పశువులెన్ని ఉన్నాయి. గోవుల సంరక్షణ కమిటీ, పశువులకు సంబంధించి ఎన్ని నిధులు కేటాయించారు? వీటికి జవాబు చెప్పిన తరువాత ఇంకొన్ని ప్రశ్నలు వేస్తాను.

మిస్టర్ స్పీకర్: ఇంకా ప్రశ్నలు లేవు. వి హేవ్ క్లబ్డ్ టు క్వశ్చన్స్.

శ్రీమతి బి.ఉషారాణి(పాలకొల్లు)ః అధ్యక్షా, గోవధను నిర్మూలించవలసిన అవసరం ఉంది. మన దేశంలో గోవు అంటే భగవత్ స్వరూపము. గోవును పూజిస్తే పుణ్యమని అందరూ పూజిస్తారు. గోవు పాలు, పెరుగు, నెయ్యి, పేడ, మూత్రం అన్నీ ఉపయోగించుకుంటున్నాము. కాని వాటిని దుబాయ్ లాంటి దేశాలకు ఎగుమతి చేసేటప్పుడు గోవులకు వారం రోజుల వరకు గడ్డి వేయకుండా, నీరు ఇవ్వకుండా, హింసించి, చిన్న కారులో పది గోవులను కుక్కి తరలిస్తున్నారు. అప్పుడు అవి పడే నరకం అంతా, ఇంతా కాదు. ఒక బ్యాగ్‌లో బట్టలు మూట కట్టిన విధంగా వాటిని కుక్కుతున్నారు. బ్రతికి ఉండగానే వాటి కాళ్లు నరికి, తోలు ఒలిచి తోళ్ల పరిశ్రమకు అమ్మడం మొదలైనవి చేస్తున్నారు. ప్రభుత్వం ఆలోచించి దీని మీద తప్పనిసరిగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి గోవధకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. గోవధను నిర్మూలించి గోశాలలకు ఎక్కువగా నిధులు ఇచ్చి వాటిని సంరక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మోహన్(మానుకొండూరు)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో గోసంపద పెరగడానికి కారణం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు. ఆయన ఇతర రాష్ట్రాల నుండి గోవులను తెప్పించడం ద్వారా గోసంపద పెరిగిన మాట వాస్తవము. వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు 1000 ఖాళీలున్నాయి. వెటర్నరీ కోర్సు చదివిన వారు 250 మంది ఉన్నారు. వారికి ఉపాధి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పశువుల భీమా చేస్తున్నారు. ప్రభుత్వం కొంత షేర్, రైతు కొంత షేర్ వేసుకొని భీమా చేస్తున్నారు. ఈ తరుణంలో ఎస్‌సిలకు పశు క్రాంతి పథకం క్రింద భీమా మొత్తం సొమ్ము ప్రభుత్వమే భరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.జయప్రకాష్ నారాయణ(కూకట్‌పల్లి)ః ఈ పశుపోషణలో రెండు అంశాలున్నాయి. ఉత్పత్తి పెంచడం, రైతుకు రేటు వచ్చేట్టు చేయడం . ఈ రాష్ట్రంలో 1955లో ఒక చట్టం చేశారు. రైతు సహకార సంఘాలకు పూర్తిగా స్వయం ప్రతిపత్తిని ఇస్తే పాడి పరిశ్రమ పెరుగుతుంది. రైతుకు రేటు వస్తుంది. న్యాయం జరుగుతుంది. ఆ విధంగా దానిని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి జాతీయ స్థాయిలో కీలకమైన అంశాలతో వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు. కాని మన రాష్ట్రంలో పాడి పరిశ్రమను, సహకార సంఘాలను నిర్వీర్యం చేసి ఇబ్బందులపాలు చేసి వారి ఒళ్లు హూనం చేస్తున్నారు. వారి ఆస్తులను జప్తు చేస్తామంటున్నారు. పాకిస్థాన్, భారత దేశం లాగం కోర్టులలో యుద్ధప్రకటన చేస్తున్నారు. కోర్టులలో కేసులు పెట్టారు. హైకోర్టులో కొట్టివేసినా, సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లారు. రైతుల మీద దయ ఉంటే వారు స్వయంగా తమ సంఘాలను తామే నడుపుకుంటే, వారే ఉత్పత్తి చేసుకుంటే బాగుంటుంది. వారితో ఫెడరేషన్ ఏర్పాటు చేయడానికి సహకారం ఇచ్చే బదులు వారి మీద ఎందుకు యుద్ద ప్రకటన చేస్తున్నారు? ఇప్పటికైనా ఈ అనుభవం నుండి పాఠాలు నేర్చుకొని రైతుల సహకార సంఘాలను 1995 చట్టం ప్రకారం పెంచే ఏర్పాటు చేస్తారా, లేదా?

శ్రీ పి. రాములు(అచ్చంపేట)ః రాష్ట్రంలో పశుసంపదను పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? పశుక్రాంతి పథకం ద్వారా పశువులను బలహీన వర్గాల వారికి ఇవ్వడం జరుగుతుంది. పశువులను కొనుగోలు చేసే క్రమంలో హర్యానా, తమిళనాడు నుండి పశువులను తీసుకువస్తున్నారు. అందువల్ల అక్కడి వాటికి, ఇక్కడి వాతావరణం పడక పశువులు చనిపోతున్నాయి. మన రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు పశుసంపదను ఉత్పత్తి చేసి, కొనుగోలు చేసే విధంగా అవకాశాలు కల్పిస్తే , వారికి నిరుద్యోగం తీరుతుంది. పాల ఉత్పత్తి కూడా ఎక్కువయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎల్.రమణ(జగిత్యాల)ః మానవ మనుగడకు పశుసంపద ఎలా ఉపయోగపడుతుందో, అదే విధంగా, చిన్న, సన్నకారు రైతుకు పాడిపరిశ్రమ ప్రధాన ఆదాయవనరుగా ఉంది. పశుసంపదను కాపాడుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులలో ఒక పశువుకు నాలుగు కిలోల గడ్డి అవసరం పడితే లక్ష టన్నుల గడ్డి పశువులకు అవసరం అవుతుంది. దాని కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందా? గతంలో 2002లో కరువు ఉన్నప్పుడు చెరువులలో ఉండే భూములలో సాముహిక గడ్డి పెంపకం ద్వారా పశుగ్రాసం పెంచడం జరిగింది. ఈ సంవత్సరం కూడా అటువంటి ప్రణాళిక ఏమైనా చేశారా?

ఉ 10.10

ఈ విధంగా వున్నటువంటి పరిస్థితులలో నా నియోజక వర్గం అయిన జగిత్యాలలోని రాయకల్ మండ లంలో ఈ మధ్య ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నాను. అక్కడ వున్న మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్‌కు వున్న భవనం శిథిలావస్థలో వుంది. కనుక దాని పైన చర్యలు చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER : We had a thorough discussion.

శ్రీ కె. పార్థసారధి ః సర్, కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ పశు సంపద తగ్గిపోతుందని ఆందోళన చెందు తున్నారు. వారికి మనవి చేసేదేమంటే మన రాష్ట్రంలో పశు సంపద తగ్గిపోవడం లేదు, ఇన్‌ఫ్యాక్ట్ పెరుగుతుంది. లైవ్ స్టాక్ సెన్సస్ ప్రకారం మన రాష్ట్రంలో 1999వ సంవత్సరంలో క్యాటిల్ అంటే ఆవులు 106 లక్షలు వుంటే 2003 సెన్సస్ ప్రకారం అవి తగ్గిపోయి 94 లక్షలు అయింది. మళ్లీ 2007లో సెన్సస్ తీస్తే అది 112 లక్షలకు పెరిగింది. బఫెలోస్ అంటే గేదెలు 1999లో 96.58 లక్షలు, 2003లో 107.68 లక్షలు, 2007లో 132.71 లక్షలు. ఈ విధంగా పశు సంపద మన రాష్ట్రంలో పెరుగుతుంది తప్ప ఎక్కడ కూడా తగ్గడం లేదు. అదే విధంగా పాల ఉత్పత్తి తగ్గిపోతుందని అంటున్నారు. అది కూడా తప్పు.

మిస్టర్ స్పీకర్ ః సత్యదూరం

శ్రీ కె. పార్థసారధి ః 1999-2000 తీసుకుంటే మన దేశంలో 51.52 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి ఈ రాష్ట్రంలో పెరిగింది. 2003-04లో 69.59 మెట్రిక్ టన్నులు, 2008-09లో 95.69 లక్షల మెట్రిక్ టన్నులతో ఈ దేశంలో పాల ఉత్పత్తిలో రెండవ స్థానంలో వుంది. పాల ఉత్పత్తి తగ్గిపోవడం లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. తరువాత డాక్టర్ల వేకెన్సీల గురించి చెప్పారు. నేను ఇందాక కూడా చెప్పాను. డాక్టర్ల వేకెన్సీలు ఫిలప్ చెయ్యడానికి మేము పూర్తిగా ప్రయత్నం చేస్తున్నాము. అవ కాశం వున్న అన్ని పాజిబిలిటీస్ కూడా చేసి వాటిని ఫిలప్ చెయ్యాలని, చాలా మందిని ఇతర రాష్ట్రాల నుండి కాంట్రాక్ట్ బేసిస్ మీద కూడా చెయ్యాలని అనుకుంటున్నాము. రెండు కొత్త కాలేజీలు ఏర్పాటు చేశాము. ఇప్ప టికే VCA నుండి కాలేజీ సీట్లు పెంచడానికి పర్మిషన్ కూడా అడగడం జరిగింది. గౌరవ సభ్యులు వెటర్నరీ అసి స్టెంట్స్‌ను అపాయింట్‌మెంట్ చెయ్యమని అడిగారు. వారిని అపాయింట్‌మెంట్ చెయ్యడానికి ఫైల్ ఆల్‌రెడీ

రన్ అవుతుంది. ప్రభుత్వానికి పర్మిషన్ కోసం వచ్చింది. అది కూడా తప్పకుండా చేస్తాము. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గురించి అడిగారు. మరి వారే ఒప్పుకున్నారు. రాజశేఖర రెడ్డి గారు మొట్టమొదటగా వారి నియోజక వర్గంలో స్టార్ట్ చేశారని చెప్పారు. మిగతావి రెండు గవర్నమెంటు నిర్ణయంలో వున్నాయి, అతి త్వరలో అవి కూడా ప్రారంభించబడతాయి. విజయవాడలో ఒక సూపర్ స్పెషాలిటీ, మిగతా మూడు రీజియన్స్‌లో మూడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాము. విజయవాడలో అయితే పూర్తి కావస్తుంది, త్వరలో అది కూడా స్టార్ట్ చేస్తాము. గోవధకు సంబంధించి వారు అడిగారు. ఇందాక చెప్పాను. A.P. State Animal Welfare Board, A.P. State Cow Protection and Preservation Committee, A.P. State Gosala Committee, District and Division Animal Welfare Societies. ఇవన్నీ కూడా ఈ గోవధను పర్యవేక్షించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వం కూడా అన్ని స్లాటర్ హౌసెస్‌లలో గవర్నమెంట్ డాక్టర్ల నుండి ఒక డాక్టర్‌ను పెట్టి ఈ చట్టాన్ని అమలు చెయ్యడానికి ప్రయత్నం చేస్తుంది. గోవధ మాత్రం మన రాష్ట్రంలో నిషేధించబడింది. గోవధ పూర్తిగా నిషేధించబడింది. గేదెలు మాత్రం ప్రొడక్షన్, నాన్-ప్రొడక్టివ్ యానిమల్స్ వుంటే, నాన్-ప్రొడక్టివ్ అని డాక్టర్స్ సర్టిఫై చేసిన తరువాత వాటిని స్లాటర్ చెయ్యడానికి పర్మిషన్ ఇస్తున్నారు. కాబట్టి స్లాటర్ హౌసెస్‌లో అది కూడా చర్యలు తీసుకుంటామని చెప్పి గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఇన్సూరెన్స్ అవన్నీ కూడా యస్‌సి, యస్‌టిలకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ మీద చేస్తుంది. యస్‌సి, యస్‌టిలకు ఫ్రీగా చేయాలన్నారు, తప్పకుండా అది కూడా పరిశీలన చేస్తాము.

ప్రశ్న నెం.212(1700)

MR. SPEAKER : Question No. 212(1700) is postponed at the request of the Member.

ప్రశ్న నెం.211(2003) మరియు ప్రశ్న నెం.214(1806) (కొనసాగింపు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : సర్, మీ చిత్తూరు జిల్లా పశువులకు చాలా ప్రాముఖ్యత చెందింది. పశువుల పట్ల, గోవుల పట్ల సానుభూతితో వుండాలి.

మిస్టర్ స్పీకర్ : చాలా సానుభూతితో వున్నాను. ఒక గంటా 15 నిమిషాలు చర్చ చేశారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : పశు సంపదకు, పాలకు కేంద్రం, మీరు దానిలో పోరాటం చేశారు. పెరిగాయని మంత్రి గారు చెప్పారు. సర్ ఒక్కటి, మీరు బెంచ్ మార్క్‌గా 2004 ఒక్కటే తీసుకుంటారు ఏ విషయమైనా. ఈ శాసన సభలో 6 సంవత్సరాల నుండి చూస్తున్నాము. Today they will take 2004 as Benchmark for any issue. వెటర్నరీ పాలీ క్లినిక్స్ 22 వుంటే, ఈ రోజూ అంతే వుంది. 2004లో వెటర్నరీ హాస్పిటల్స్ 281 వుంటే ఈ రోజు కూడా అంతే వుంది. వెటర్నరీ డిస్పెన్సరీస్ 100 పెరిగాయి. యానిమల్ హెల్త్ సెంటర్స్ 22 వుంటే ఈ రోజు అంతే వున్నాయి. కాబట్టి అప్పటికి, ఇప్పటికి ఏ విధమైన మార్పు లేదు. నేను కోరేది ఒక్కటే. గోశాలలు ఎన్ని వున్నాయి, వాటికి ఎంత నిధులు కేటాయించారు? చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు గోవులు అనేక రకాలుగా వందలాది సంఖ్యలో చిన్న,చిన్న పిల్లలు కూడా, లేగ దూడలు కూడా స్లాటర్ హౌసెస్‌కు వెళుతూ వుంటే, రోడ్ల మీద పోతుంటే వాటిని ఎవరు పట్టుకుంటున్నారు, వాటిని ఎవరు రక్షిస్తున్నారు, ఏ రకమైన ప్రొటెక్షన్ కల్పిస్తున్నారో చెప్పాలి. ఒక చిన్న విషయం గాంధీ మహాత్ముడు చెప్పాడు. భారత భూమిపై గోవుల రక్తం చిందిస్తే, చిందిస్తున్నంత వరకూ మన దేశంలో సుఖశాంతులు, ధనధాన్యాలు వుండవని చెప్పారు. అంతే

కాదు, సుఖ సమృద్ధులు గోవుతో ముడిపడి వున్నాయి అని గాంధీ మహాత్ముడు చెప్పారు. రానున్న రోజుల్లో మనం చిన్న పిల్లలను పట్టణ ప్రాంతాలలో జూకి తీసుకువెళ్లి పశువులను చూపిస్తాము. ఈ పశువులు కూడా పాలిచ్చేవి, దీని పేడతో ఎరువులను వాడుకొనేవాళ్లము. దీని చర్మం మనం వాడుకొనే వాళ్లము అని చెప్పవలసిన పరిస్థితి వస్తుంది. పశు సంపదను రక్షించడం కోసం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలి? గోశాలలు ఎన్ని వున్నాయి, ఎన్ని నిధులు కేటాయించారో చెప్పవలసిందిగా కోరుతు న్నాను.

جناب محمد مقتدا خاں (Sri Mohd.Muqtada Khan, Karwan Constituency): جناب اسپیکر صاحب! یہ جو question چل رہا ہے، جتنے بھی لوگ سوال کر رہے ہیں، اور ان کا جواب دیا جا رہا ہے، میں ان سے کہنا چاہتا ہوں کہ میرا تعلق اسی Dairy Farm کے کاروبار سے ہے۔ میں آج سے نہیں بلکہ پچھلے تیس سال سے یہ کاروبار کر رہا ہوں۔ آج حیدرآباد میں دودھ کی جو قیمتیں بڑھ رہی ہیں، اس کی وجہ یہ ہے کہ Dairy Farmers کو حکومت سے کوئی بھی سہولت حاصل نہیں ہے، جس کی وجہ سے لوگ جانوروں کو کاٹ رہے ہیں۔ اس میں یہ ہو رہا ہے کہ بڑی مچھلی چھوٹی مچھلی کو کھا رہی ہے۔ آپ دیکھئے کہ حیدرآباد میں لاکھوں لیٹر دودھ گاؤوں سے لا کر بیچا جا رہا ہے، اور دودھ کا shortage ہونے کی وجہ سے دودھ میں ملاوٹ ہو رہی ہے۔ میں نے اس سے پہلی بھی اس ایوان میں دودھ میں ملاوٹ کے بارے میں ایک مسئلہ اٹھایا تھا۔ آج میں یہ بات کہنا چاہتا ہوں کہ دیہاتوں میں تو جانوروں کے دواخانے بہت ہیں، لیکن حیدرآباد میں جانوروں کے دواخانوں کی قلت ہے۔ حیدرآباد میں چھوٹے چھوٹے کاروبار کرنے والے اپنے کاروبار بند کر چکے ہیں، اس لئے کہ جانوروں کے فیڈ کی قیمت، یعنی بھینس کو جو دانہ ڈالا جاتا ہے، اس دانہ کی قیمت آج چاول کی قیمت کے برابر ہو چکی ہے۔ تو میری آپ سے گذارش ہے کہ حکومت کو سب سے پہلے اس کے دانہ کی قیمت پر control کرنا چاہئے۔ اگر اس کے دانہ کی قیمت کم ہوگی، تو دودھ کی قیمت میں بھی کمی ہوگی۔ آج حیدرآباد میں بڑے بڑے ساہوکار یا کٹ کا جو دودھ بیچ رہے ہیں، یہ تمام دیہاتوں میں جا کر غریب لوگوں سے دس یا بارہ روپئے فی لیٹر دودھ خرید کر کے یہاں پر اسے چالیس روپئے فی لیٹر فروخت کر رہے ہیں۔ تو یہ ایسا ہی ہے جیسے بڑی مچھلی چھوٹی مچھلی کو کھا رہی ہے۔ تو اس پر control کرنا بہت ضروری ہے۔ میری حکومت سے درخواست ہے کہ دودھ کے چھوٹے کاروبار کرنے والوں کو بھی حکومت کی جانب سے سہولت دی جائے، اور جانور کے چارے کی قیمت پر control کیا جائے۔

శ్రీ కె. పార్థసారధి : Cow Slaughters ను కంట్రోల్ చెయ్యడానికి డాక్టర్స్‌ను ప్రతి చోట పెట్టి చట్టప్ర కారం చేయమని చెప్పాము. అంతేకాకుండా లారీలలో ట్రాన్స్‌పోర్ట్ చేసే వాటికి మేము పోలీస్ కేసులు పెడుతు న్నాము. ఇప్పటికే చాలా కేసులు రిజిస్టర్ అయ్యాయి. కాబట్టి వీటిని సంరక్షించడానికి ప్రభుత్వం తరపు నుండి అన్ని చర్యలు తీసుకుంటాము. గౌరవ సభ్యులు నకిరేకల్‌లో ల్యాండ్స్ గురించి అడిగారు. అక్కడ ప్రస్తుతం ఎటువంటి యాక్టివిటీ జరగడం లేదు. వాటి యాక్టివిటీస్ స్టార్ట్ చెయ్యడానికి ప్రభుత్వ పరిశీలనలో వుంది. అక్కడ త్వరలో ఏదో ఒక యానిమల్ హస్బెండరీ రిలేటెడ్ యాక్టివిటీ స్టార్ట్ చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను. వెటర్నరీ డిస్పెన్సరీస్, ఆర్ అండ్ డి యూనిట్స్ గురించి చెప్పాలి. ఇవన్నీ గ్రామాలలో పెడతామని ఇందాకే చెప్పాను. వీటన్నింటినీ గ్రామాలలో పెంచాము. దానికితోడు ప్రభుత్వం వాటి మీద చాలా చర్యలు తీసు కుంటుంది. వెటర్నరీ యూనివర్శిటీని పెట్టడం గానీ, Quality Assessment Laboratory, Modern

Vaccination Unitను పెట్టడం, అదే విధంగా I.G కాలనీ International standardsతో ఒక Research Instituteను కూడా ప్రారంభిస్తున్నాము.

ఉ.10.20

అదే విధంగా పాల ఉత్పత్తి గురించి అడిగారు. పాల ఉత్పత్తిదారులకు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నాము. హెల్త్ కవరేజ్, ఫీడ్‌ని సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. రైతుల సంక్షేమానికి కావలసిన అన్ని చర్యలూ తీసుకుంటున్నాము.

MR. SPEAKER: Question No. 1700 has been postponed at the request of the Member. Now, Question No. 2065.

## ప్రకాశంజిల్లాలో కొత్త పాలిటెక్నిక్ కళాశాలలు

ప్రశ్న నెం. 213(2065)

సర్వశ్రీ జి. రవికుమార్(అద్దంకి), ఎం.మహీధర్ రెడ్డి(కందుకూరు) –గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. ప్రకాశం జిల్లాలో సరిపోని ప్రైవేటు అద్దె భవనాలలో నడుపుతున్నట్టి కొత్తగా మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలలకు మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా,

ఆ. అయితే, భవనాలు మొదలగు వాటిని నిర్మించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా,

ఇ. ప్రస్తుతమున్న పరిమిత కోర్సుల నుండి కోర్సుల సంఖ్యను పెంచడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా,

ఈ. అయితే, దానిని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖ మంత్రి (శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు):**

అ. ప్రకాశం జిల్లాలోని అట్టి పాలిటెక్నిక్ కళాశాలలతోపాటు కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం దశల వారీగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నది.

ఆ. తగిన భూమిని గుర్తించిన తరువాత ప్రభుత్వ భవనాలను నిర్మించడమవుతుంది.

ఇ. లేదండి.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. రవికుమార్: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల తరువాత గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలను శాంక్షన్ చేసినందుకు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కాలేజీలకు సంబంధించిన భూసేకరణ విషయంలో జిల్లా కలెక్టర్ల దగ్గర జాప్యం ఎందుకు జరుగుతుంది, అందుకు సంబంధించి మంత్రి గారు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని అడుగుతున్నాను. ప్రస్తుతం మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ కోర్సులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఏ సంవత్సరం ఏ కోర్సులకు డిమాండ్ ఉంటే ఆ కోర్సులను వెనువెంటనే ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం శాంక్షన్ చేయించుకుంటున్నారు. గవర్నమెంట్ కాలేజీలలో డిమాండ్ ఉన్న కోర్సులను ఎందుకు అనుమతించడం లేదు? మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ కోర్సు చేసిన వారికి ఉద్యోగాలు ఎక్కువగా ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులు ఈ కోర్సుల పట్ల ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ప్రకాశం జిల్లాకి సంబంధించి కందుకూరు, అద్దంకి పాలిటెక్నిక్ కాలేజీలలో ఈ సంవత్సరంలో ఈ కోర్సులను ప్రవేశపెట్టే అవకాశం ఉందా, ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఎన్ని పాలిటెక్నిక్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది, వాటికి సంబంధించి ఎన్ని బిల్డింగ్స్ ఇవ్వడం జరిగింది, అద్దంకి, కందుకూరు ప్రాంతాలలోని పాలిటెక్నిక్ కాలేజీలకు బిల్డింగ్స్ ఇవ్వడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి బి. సత్యవతి: అధ్యక్షా, దివంతగ ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారి దయవల్ల 2009-10 సంవత్సరంలో మాకు పాలిటెక్నిక్ కాలేజి శాంక్షన్ అయ్యింది. దానికి సంబంధించి స్థలాన్ని కూడా మేము అక్వైర్ చేశాము. మంత్రి గారు దయతలచి ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి స్థాయి భవన నిర్మాణానికి గ్రాంట్ రిలీజ్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రాజేష్ కుమార్ : అధ్యక్షా, 2009-10 సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతమైన జంగారెడ్డి గూడెంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీని శాంక్షన్ చేయడం జరిగింది. ఆ కాలేజీని ప్రైవేట్ భవనంలో నడుపుతున్నారు. దానికి సంబంధించి ల్యాబ్ ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల పేద విద్యార్థులు సంపూర్ణ స్థాయిలో ఆ విద్యను అందుకోలేకపోతున్నారు. జంగారెడ్డి గూడెం పాలిటెక్నిక్ కాలేజీకి ఈనాటి వరకూ ల్యాండ్ అక్విజిషన్ చెయ్యలేదు. ల్యాండ్ అక్విజిషన్ని తొందరగా కంప్లీట్ చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రాజన్న దొర : అధ్యక్షా, గత విద్యా సంవత్సరంలో గిరిజన విద్యార్థులకు ఎంట్రన్స్ లేకుండా పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్ కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో పాడేరులో తప్ప మిగిలిన గిరిజన ప్రాంతాలలో పాలిటెక్నిక్ కళాశాలలు లేవు. ఇప్పుడు గిరిజన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో ఎక్కడైనా కొత్తగా పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా, ఒకవేళ లేకపోతే ఆ దిశగా పరిశీలించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి డి. అనసూయ (ములుగు): అధ్యక్షా, రాజన్నదొరగారు చెప్పినట్లు పాలిటెక్నిక్ కాలేజీలు ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. చాలా మంది గిరిజన యువకులు పదవతరగతితోనో లేక మధ్యలోనో చదువును ఆపివేయడం జరుగుతుంది. వారికి ఉపాధి పరమైన విద్యను అందించడం కోసం పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కాలేజీ అనుమతి గురించి మంత్రి గారికి ఒక అప్లికేషన్ ఇస్తున్నాను. ములుగు నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడం కోసం అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య(మచిలీపట్నం): అధ్యక్షా, మచిలీపట్నం జిల్లా కేంద్రంగా ఉన్న విజయవాడలో ఒక పాలిటెక్నిక్ కాలేజి ఉండేది. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉండగా 2009-10 సంవత్సరంలో పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ కాలేజీకి బిల్డింగ్ లేక టెంపరరీగా ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో కాలేజీని నడుపుతున్నారు. ల్యాబ్ ఫెసిలిటీ కూడా లేదు. దూరంగా ఉన్న ప్రైవేట్ కాలేజీలలో విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయిస్తున్నారు. రేపు సెకెండ్ ఇయర్ స్టార్ట్ అయితే క్లాసులను ప్రారంభించడానికి రూమ్స్ లేవు. జిల్లా కలెక్టర్ గారు ఆ కాలేజీకి పది ఎకరాల సైట్‌ను ఎలాట్ చేశారు. రాబోయే ఎండాకాలంలో బిల్డింగ్ నిర్మించనట్లయితే రెండవ సరవత్సరం క్లాసులను ప్రారంభించడం కష్టం అవుతుంది. దీనికి కావలసిన డబ్బు రిలీజ్ చెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. అది అద్దె భవనంలో ఉన్నందువల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. శాంక్షన్ చేసిన పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి నిధులిచ్చే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా అని అడుగుతున్నాను. కాలేజీలు ఇచ్చామని చేతులు దులుపుకుంటే దాని వల్ల ప్రయోజనం లేదు. కచ్చితంగా భూసేకరణకు నిధులిచ్చి, శాశ్వత ప్రాతిపదికన భవనాలు కడితే తప్ప ప్రయోజనం ఉండదు. అద్దె భవనాలలోని అరకొర సౌకర్యాలతో కాలేజీలును నడిపితే విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది.

సొంత భవనాలను నిర్మించేందుకు ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎప్పటిలోగా ఈ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు : అధ్యక్షా, గడచిన రెండు సంవత్సరాల నుండి టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఇంజనీరింగ్ కాలేజీలతోబాటు ప్రపోర్షనేట్‌గా ఈ డిప్లమా కోర్సులను కూడా డెవలప్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో 49 పాలిటెక్నిక్ కాలేజీలను గవర్నమెంట్ సెక్టార్‌లో ప్రారంభించడం జరిగింది. గౌరవసభ్యులు రవికుమార్ గారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు సంబంధించినటువంటి పాలిటెక్నిక్ కాలేజీల భూసేకరణ వివరాలు అడిగారు. 2010-11 సంవత్సరంలో ప్రకాశం జిల్లాకు సంబంధించి కందుకూరు, అద్దంకి లలో రెండు కాలేజీలను ప్రారంభించడం జరిగింది. ప్రత్యేకించి అద్దంకి కాలేజీకి సంబంధించి భూసేకరణ నిమిత్తం గౌరవసభ్యులు చూపించిన స్థలం మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కి చెందినది. వారి దగ్గర నుండి కొన్ని అనుమతులు రావలసి ఉంది. ఎన్ని కాలేజీలు శాంక్షన్ చేశారు, ఎంత అమౌంట్ రిలీజ్ చేశారని గౌరవసభ్యులు అడిగారు. 2010వ సంవత్సరానికి సంబంధించినంతవరకూ శాంక్షన్ అయిన 21 కొత్త కాలేజీలకు సంబంధించి ఏ ప్రాంతాలలో భూసేకరణ జరిగి ,భవనాలు నిర్మించడానికి భూమి అందుబాటులో ఉందో అలాంటి పాలిటెక్నిక్ కాలేజీలకు భవనాలను నిర్మించడానికి ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక మీటింగ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. బేసిక్‌గా ఎక్కడైతే కొత్త కాలేజీలను శాంక్షన్ చేసామో, భూమి అందుబాటులో ఉన్న ప్రతి కాలేజీకి బిల్డింగ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చెయ్యాలని నిర్ణయించాము. అందులో భాగంగా 21 కొత్త పాలిటెక్నిక్ కళాశాలలకు 148.28 కోట్ల రూపాయలు శాంక్షన్ చెయ్యడం జరిగింది. శాంక్షన్ చేసిన సెంటర్స్‌ను తెలియజేస్తున్నాను. అదిలాబాద్ జిల్లా నిర్మల్, అనంతపురం జిల్లా లోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, చిత్తూరు జిల్లాకు సంబంధించి నగరి, సత్యవేడు, కనిగిరి , కడప జిల్లాకు సంబంధించి జమ్మలమడుగు, రాయచోటి, కమలాపురం, రాజంపేట, ఖమ్మం జిల్లాకు సంబంధించి మధిర, కృష్ణా జిల్లాకు సంబంధించి గన్నవరం, మెదక్ జిల్లాకు సంబంధించి సిద్ధిపేట, నల్గొండ జిల్లాకు సంబంధించి తుంగతుర్తి, యాదగిరిగుట్ట, నిజాంబాద్ జిల్లాకు సంబంధించి నందిపేట, కోటగిరి, కరీంనగర్ జిల్లాకు సంబంధించి కోరుట్ల, విశాఖపట్నం జిల్లాకు సంబంధించి అనకాపల్లిలలో సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ.10.30

ఈ ప్రాంతంలో భూమి అందుబాటులో ఉండడంవల్ల తక్షణమే బిల్డింగ్‌ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. మిగిలిన కాలేజీల గురించి గౌరవసభ్యులు పేర్ని నానిగారు, నరేంద్రకుమార్‌గారు, రాజేశ్‌కుమార్‌గారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ కళాశాలలో రన్ చేయడవం వల్ల ల్యాబ్

ఫెసిలిటీస్‌తోబాటు ఇతర సౌకర్యాలు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ఆయా ప్రాంతాలలో గౌరవసభ్యులు కూడా చొరవ తీసుకొని భూసేకరణకు సంబంధించి దాతల నుండి భూమి తీసుకొంటే ఆ ప్రక్రియ సులభమవుతుంది. భూసేకరణకు వెళ్లి పూర్తి చేయాలంటే చాలా సమయం పడుతుంది కాబట్టి ఆయా ప్రాంతాలలో గౌరవసభ్యులు చొరవ తీసుకుని చేసినట్లయితే బిల్డింగుల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. మిత్రులు రాజన్నదొరగారు, శ్రీమతి అనసూయగారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో కొత్త పాలిటెక్నిక్ కాలేజీల ఏర్పాటు ప్రతిపాదన ఏమైందని అడిగారు. ప్రస్తుతానికి ఇప్పటివరకు గడచిన రెండు సంవత్సరాలలో మంజూరుచేసిన పాలిటెక్నిక్ కళాశాలలను పూర్తి స్థాయిలో పటిష్టం చేసిన తరువాత మాత్రమే కొత్త కాలేజీల స్థాపన గురించి ఆలోచించాలని నిర్ణయించాం. అవసరాన్ని బిట్టి అక్కడి వాస్తవ పరిస్థితులను బట్టి ప్రతిపాదనలు ఇచ్చినట్లయితే ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను. ఇందాక గౌరవసభ్యులు రవికుమార్‌గారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలల్లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టే ఆలోచన ఉందా అని అడిగారు. ఇప్పటివరకు కొత్త కోర్సులు అదనంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను కూడా అవసరాన్ని బట్టి ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది కాబట్టి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరమనుకొంటే తప్పనిసరిగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం .మహీధర్‌రెడ్డిః అధ్యక్షా, కందుకూరుకు మంజూరుచేసిన పాలిటెక్నిక్ కాలేజి ప్రస్తుతం నడుస్తుంది అద్దె భవనంలో కాదు. మూతపడిన అప్పర్ ప్రైమరీ పాఠశాలలో తాత్కాలికంగా ఈ కళాశాలను ఈ సంవత్సరం నుంచి ప్రారంభించడం జరిగింది. కానీ ఈ కాలేజికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా ప్రకాశం జిల్లా ఈతముక్కలలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌ను వేశారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు సరిగా రావడంలేదు. ఆ అవకాశం కూడా వారికి లేదనుకుంటాను. రెండోది, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరూ కూడా కాంట్రాక్టు బేసిస్‌మీద పనిచేస్తున్నవారిని మాత్రమే ఈ కళాశాలలో నియమించడం వాస్తవమా, కాదా? ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా నియమితులైనవారు నెలకు కేవలం రెండు రోజులు మాత్రమే కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు వస్తున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. పాలిటెక్నిక్ కళాశాలను కందుకూరుకు మంజూరు చేసినపుడే, ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, భవన నిర్మాణానికై నిధులు మంజూరుచేయమని ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్‌గారు లేఖ రాయడం జరిగింది. కానీ ఆ ఉత్తరం ఎటు పోయిందో గానీ, మంత్రిగారు మీరు స్థలాలు ఇస్తే మేం భవనాలు నిర్మిస్తామని చెబుతున్నారు. వాస్తవంగా మీకు ఇవ్వడానికి ఇష్టం లేక వెనుకబడిన ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతంగానే ఉంచాలని అనుకుంటున్నారా? కందుకూరు, అద్దంకిలోని పాలిటెక్నిక్ కళాశాలల గురించి అడిగితే అద్దంకిలో భూమి మైనింగ్ భూమి అని చెప్పి, కందుకూరు కాలేజి విషయాన్ని పక్కన పెట్టారంటే దాంట్లోని మర్మం అర్థం అవుతుంది. దయచేసి ఇకనైనా భూమిలేదన్న పదజాలాన్ని ఆపివేసి మంజూరు చేసేటప్పుడే భూసేకరణను సంబంధిత కలెక్టర్‌ద్వారా చేయించి మంజూరు చేసి ఉండవలసింది. ఈరోజు కేవలం కుంటి సాకుతో వెనుకబడిన ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతాలుగా అలాగే ఉంచకుండా దయచేసి సిబ్బంది నియామకాలను కూడా కాంట్రాక్టు బేసిస్ మీద కాకుండా పర్మనెంట్ సిబ్బందిని నియమించి వెనుకబడిన ప్రాంతాలలోని విద్యనభ్యసించే విద్యార్థులు వెతలు పూర్తిగా తప్పించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డిః అధ్యక్షా, గత సంవత్సరం ప్రభుత్వం నారాయణఖేడ్‌లో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరుచేసింది. కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కూడా అప్పగించడం జరిగింది. కానీ ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాల ప్రైవేట్ బిల్డింగ్‌లో నడుస్తున్నది. పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా అప్పగించడం జరిగింది. ఆ స్థలంలో భవనాలు ఎప్పుడు నిర్మిస్తున్నారు, అవసరమైన స్టాఫ్‌ను ఎపుడు రిక్రూట్ చేస్తారని మీద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ చిత్తూరు జిల్లా నగరికి ఒక పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేశామని, భవన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేశామని చెపుతున్నారు. నగరిలో కాకుండా పక్కన్ను పిల్లారిపట్టు అనే గ్రామంలో కళాశాల భవన నిర్మాణం చేయాలని నిర్ణయించారు. కానీ ఆ గ్రామంలో భూమి అందుబాటులో లేదు. నేను ఆ విషయమై మంత్రిగారికి ఒక లేఖ రాశాను. నగరిలోనే పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించమని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాలా స్థలం ఉన్నందున అక్కడ పాలిటెక్నిక్ భవన నిర్మాణం చేపట్టవచ్చునని తెలిపాను. ప్రస్తుతం నగరి డిగ్రీ కళాశాలలోనే పాలిటెక్నిక్ కళాశాల నడుస్తున్నది. దానిపక్కనున్న స్థలంలో పాలిటెక్నిక్ కళాశాల బిల్డింగ్ నిర్మించమని చెప్పాను. అక్కడ సరైన సిబ్బంది కూడా లేరు. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరల్డ్ బ్యాంక్‌నుంచి దాదాపు 1500 కోట్ల రూపాయల రూపాయల రుణం పాలిటెక్నిక్ కళాశాలల మోడరనైజేషన్ కోసం వచ్చింది. ఆ మొత్తంలోనుంచి ఎంత మొత్తం అందుకోసం ఖర్చు పెట్టారు? మోడరనైజేషన్ పని ఎంతవరకు వచ్చింది, ఆ నిధులను పూర్తిగా వినియోగించారో లేదో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కాటసాని రామిరెడ్డి(బనగానపల్లి)ః అధ్యక్షా, బనగానపల్లె పట్టణంలో పెండేకంటి వెంకటసుబ్బయ్య పాలిటెక్నిక్ కళాశాల ఉంది. మా ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు కొత్తగా వస్తున్నాయి. కావున కాలేజిలలో సీట్ల సంఖ్య పెంచితే బాగుంటుంది. అవుకులో కూడా 2008-09 సంవత్సరానికి కొత్త ఐటిఐను ఏర్పాటుచేశారు. కానీ ఇంతవరకు భవనాలు లేక పిల్లలు చెట్ల కింద కూర్చుని చదువుకుంటున్నారు. మంత్రిగారు తొందరగా భవనాల నిర్మాణంకోసం నిధులు మంజూరు చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: You deal that ITIs also.

శ్రీ ఎం.వి.రమణారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు మహీధర్‌రెడ్డిగారు మాట్లాడుతూ కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలను భూసేకరణ చర్యలు చేపట్టకుండా ఏ విధంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభించారని అడిగారు. ఆరోజు మా ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, మా ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయండని, పది మంది పిల్లలకు ఆసరాగా ఉంటుందని, వారి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గౌరవసభ్యులు కోరినందున అప్పటి ముఖ్యమంత్రి కందుకూరుకు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరుచేసి ప్రారంభించారు. కాలేజి ప్రారంభించడంతో మా పని అయిపోయిందని గౌరవసభ్యులు అనడం సరైన విధానం కాదు. అనేక పర్యాయాలు గౌరవసభ్యులు వారి ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి భవనాలు ఎపుడు మంజూరు చేస్తారని అడగడం, ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ కొంత ఆలస్యమవుతుండడంతో, ఆ పనిని వేగవంతం చేయమని నేను చెప్పడం జరిగింది. కానీ ఇప్పటికి కూడా కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఆ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే తగు చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వ పరంగా మేం సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా అక్కడ ఇన్‌ఛార్జి

ప్రిన్సిపాల్‌ని నియమించారని గౌరవసభ్యులన్నారు. అది వాస్తవం. ఎక్కడైతే కొత్తగా పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటుచేశామో అక్కడ ప్రిన్సిపాల్స్‌ను నియమించడంలో జాప్యం కావడంతో పక్కనున్న కాలేజీల ప్రిన్సిపాళ్లను ఇన్‌ఛార్జిగా నియమించడం జరిగింది. అదే విధంగా అక్కడ అవసరమైన సిబ్బందిని కాంట్రాక్టు బేసిస్‌మీద తీసుకొనడం జరిగింది. కొత్తగా మంజూరు చేసిన 16 పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రిన్సిపాల్స్ పోస్టుల మంజూరుకు ఇటీవలనే ఆర్థికశాఖనుంచి క్లియరెన్స్ రావడం జరిగింది. ఆ కాలేజీలకు అవసరమైన లెక్చరర్లు తదితర పోస్టులు సుమారు 875 మంజూరు కావడం జరిగింది. అవి భర్తీచేసే ప్రకియను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు కిష్టారెడ్డిగారు మాట్లాడుతూ నారాయణఖేడ్ పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన స్టాఫ్ గురించి కూడా అడిగారు. అలాగే ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ నగరి పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేయడానికి అక్కడ డిగ్రీ కళాశాలలో అవసరమైన స్థలం ఉందని వారు లేఖ ద్వారా రాశారు కాబట్టి వారి ప్రతిపాదనలను పరిశీలించమని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. త్వరలోనే దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటాం. వరల్డ్ బ్యాంక్ నుంచి వచ్చిన నిధులకు సంబంధించిన పనులు ఎంతవరకు జరిగాయని వారు అడిగారు. టెక్నికల్ ప్రోగ్రాంలను విజయవంతంగా అమలుచేయడంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. ఆ కార్యక్రమం కింద కవర్ కాని కళాశాలలను కవర్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాం. మిత్రులు రాంరెడ్డిగారు బనగానపల్లెలో పెండేకంటి వెంకటసుబ్బయ్య కళాశాలలో ఆ ప్రాంతంలో ఉన్న సిమెంట్ పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని కొత్త కోర్సులు ప్రారంభించాలని అడుగుతున్నారు. అవసరమనుకుంటే కొత్త కోర్సులను ప్రారంభించడమే కాకుండా అక్కడున్న డిమాండ్‌ను బట్టి అవసరమైన విధంగా సీట్లు పెంచేందుకు ప్రభుత్వపరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.40

అట్లాగే ఔకుకు సంబంధించి వారడిగినటువంటి ఐటిఐ దీనికి సంబంధం లేకపోయినప్పటికీ, సంబంధిత మంత్రిగా మరి ఐటిఐకి సంబంధించి కూడానూ క్రొత్తగా బిల్డింగులు ఏర్పాటు చేయడానికి, అక్కడ అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి క్రొత్తగా ప్రపోజల్స్ తీసుకోవడం జరిగింది. త్వరలోనే ఎక్కడెక్కడైతే ఐటిఐ కాలేజీలకు అవసరమైన బిల్డింగులు కానివ్వండీ, అవసరమైన మిష్‌నరీకానివ్వండీ, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలనుకొంటున్నామో దానినంతటినీ కూడా డెవలప్ చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## అడవులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి

ప్రశ్న నెం.2118 (215)

శ్రీమతి డి.అనసూయ – గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వ్యాపారం కోసం అంతేగాక మైదాన ప్రాంతాల అభివృద్ధి కోసం అడువులను ధ్వంసం చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలోని అడువుల సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిట;

ఇ) వందలాది సంవత్సరాలుగా అడువులను అభివృద్ధిపరుస్తున్న గిరిజనుల కోసం రోడ్లు, కాలువల ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వ పనులకు అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలుపుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) తగురీతిన అడువులను సంరక్షిస్తూ, అడువులలో గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన చర్య ఏమిటి? అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ):**

అ) లేదండీ. అయితే, టేకు, యేగిస, నల్లమద్ది, ఎర్రచందనం వంటి వాణిజ్యపరంగా విలువైన చెట్లను కొంతమేర

దొంగ రవాణా వస్తువుల వ్యాపారులు స్వంత వినియోగం కోసం లేదా అక్రమ విక్రయం కోసం దొంగ రవాణా చేస్తున్నారు.

ఆ) అడువుల సంరంక్షణ కోసం, స్ట్రయికింగ్ ఫోర్సెస్, సాయుధదళాలు, డాగ్ స్క్వాడ్‌లను వినియోగించడం, దొంగ రవాణా కార్యకలాపాలకు గురయ్యే ప్రాంతాలలో బలగాల శిబిరాలు, చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం

వంటి అనేక చర్యలను శాఖ తీసుకున్నది. ఫ్లయింగ్ స్క్వాడ్ పార్టీలు, సంబంధిత ప్రాదేశిక సిబ్బంది నిరంతరాయంగా పెట్రోలింగ్‌ను చేస్తున్నారు. అడువుల సంరక్షణ కోసం 7992 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడమయింది. ఇవి అటవీ ప్రాంతంలోని 15.91 లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని సంరక్షిస్తూ, అభివృద్ధిపరుస్తున్నాయి.

ఇ) లేదండీ. గిరిజన ప్రాంతాలతో సహా అభివృద్ధి కార్యకలాపాలకై అటవీ భూములను భిన్నమైన విధాలుగా మార్చడం కోసం ప్రతిపాదనలు అందినప్పుడల్లా, ఆ ప్రతిపాదనలను ప్రాసెస్ చేసి, 1980 అటవీ సంరక్షణ చట్టం క్రింద ఆమోదం కోసం కేంద్రప్రభుత్వానికి పంపడమవుతున్నది.

ఈ) అడువుల సంరక్షణ, అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 7992 వనసంరక్షణ సమితులకుగాను, 3182

విఎస్ఎస్‌లలోని ప్రధానంగా గిరిజనులు ఉన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికై పలు జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడమయింది.

శ్రీమతి డి.అనసూయ : అధ్యక్షా, థ్యాంక్యు సార్, మంత్రిగారిని నేను అడిగేదేమిటంటే, ఫారెస్ట్ కవర్ ఎంత ఉండాలి, ఇప్పుడు ఎంత ఉంది? అదేవిధంగా సహజ అడువుల పెంపకం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతుందో చేప్పాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా మంత్రిగారు కూడా ఒప్పుకోవడం జరిగింది, స్మగ్లర్లు, వ్యక్తులు అనేది. ఈరోజు అటవి ప్రాంతాలనే ఆధారంగా చేసుకొని వందల సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నటువంటి ఆదివాసి ప్రజలు నివసించే ప్రాంతం దాదాపు 20 పర్సెంటు విస్తీర్ణంలో ఉంది. మరి ఇక్కడి

నుండే ఈ దేశానికిగాని, ఈ రాష్ట్రానికి గాని ఆయా వ్యక్తులకు గాని సంస్థలకుగాని బడా కాంట్రాక్టర్లకుగాని, కంపెనీలకు గాని ఖరీదైన సహజ వనరులు కూడా ఈ ప్రాంతాల నుంచే వస్తున్నాయి. అయినప్పటికీ ఇంకా ఇప్పటికి కూడా కనీస రహదారులుగాని స్కూల్ బిల్డింగులుగాని, ఆరోగ్య కేంద్రాలుగాని, లేనటువంటి గిరిజనుల దుస్థితి గురించి, మనం ఇప్పటికీ చర్చించుకోవడం జరుగుతుంది. మరి ఈ గిరిజన చట్టాలు, అటవి చట్టాలు ఉన్నప్పటికీ కూడా విచ్చలవిడిగా అక్కడ జీవిస్తున్నటువంటి వారి యొక్క బ్రతుకులను ధ్వంసంచేస్తూ, జరుగుతున్నటువంటి విధ్వాంసకరమైన అభివృద్ధికేమో పర్మిషన్లు దొరుకుతున్నాయి, మా గ్రామాలలో కనీసం రోడ్లు వేసుకోవాలంటే ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వడం లేదు. స్కూలు బిల్డింగులు కట్టుకోవాలంటే కూడా కనీసం ఫారెస్ట్ క్లియరెన్స్ దొరకడం లేదు. మరి ఎందుకు ఈ వివక్షత కొనసాగుతుందో చెప్పాల్సిందిగా నేను ప్రభుత్వం ద్వారా అడుగుతున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు వి.ఎస్.ఎస్.లను ఏర్పాటు చేసి సహజ వనరులను, అడవులను కాపాడుతూ, గిరిజనుల యొక్క యాజమాన్యాన్ని, భాగస్వామ్యాన్ని పెంచుతూ, జీవనాధారాన్ని కల్పిస్తూ అడవులను సంరక్షించడం జరిగింది. ఈరోజు వి.ఎస్.ఎస్.ల యొక్క భాగస్వామ్యం చాలా అంటే తిరస్కరించబడ్డట్లుగా తిరస్కరించబడింది. వి.ఎస్.ఎస్.లు ఎక్కడా కూడా పని చేయడం లేదు. మరి వి.ఎస్.ఎస్.లను బలోపేతం చేయడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టబోతున్నారు అనేది కూడా అడుగుతున్నాము. అదేవిధంగా, అక్కడ వందల ఏళ్లుగా జీవిస్తున్నటువంటి వారి అభివృద్ధి కోసం గ్రామ సభల యొక్క పర్మిషన్‌తోటి, తీర్మానంతోటి ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు అటవి శాఖ వారు అనుమతినివ్వాల్సిందిగా దానికి సంబంధించి ప్రభుత్వం కూడా సహకరించాల్సిందిగా మేము కోరుతున్నాం. ఇవ్వాళ పెద్ద ప్రాజెక్టులు కావాలంటే ప్రభుత్వం ముందుకెళ్లి తీసుకురాగలుగుతుంది. నా నియోజక వర్గంలో కొత్తగూడెం మండలంలో కనీసం కాలేజీ కట్టుకోవాలంటే ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వడం లేదు. ఎమ్మార్వో ఆఫీసుకి కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు. మొన్న మేడారం జాతరలో కనీసం రోడ్డు వేయడానికి కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు. మరి పర్మిషన్ లేక అనేక అటవి గ్రామాలలో దార్లు కూడా వెనుకకు మళ్లిపోతున్న పరిస్థితి ఉంది. కాబట్టి గ్రామ సభలకు, అది కూడా కమ్యూనిటి బేస్డ్, ట్రైబల్ కమ్యూనిటిస్ కోసం అంటే గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుటకు గ్రామ సభకు అనుమతినివ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, ఈ అటవీ హక్కుల చట్టం పేరుతో రాష్ట్రంలో పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా అడవుల నరికివేత జరుగుతున్నది. అటవి హక్కుల చట్టం మంచిదే అయినప్పటికీ కూడా మనం ఓట్ల కోసమో.. వేరే రకంగానూ.. ఉన్న అడవులన్నీ అంతరించిపోతే రేపు ఏరకమైన పరిస్థితి ఉంటుందో అందరం కూడా అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. అందుకనే ఇది ఓట్ల వేట కోసం కాకుండా, వర్షాలు పడక, ఏజన్సీ ఏరియాలలో కూడా ఈరోజు వర్షాలు లేవంటే.. ఖమ్మం జిల్లాలో, ఈ యొక్క అడవుల నరికివేత తీవ్రంగా జరుగుతున్నది. తీవ్రమైన మంచి నీటి కొరత ఈరోజు వచ్చిందంటే పర్యావరణానికి ముప్పు వచ్చింది. అందుకనే ప్రభుత్వం బాధ్యతతో ఇది ఓట్ల యొక్క సమస్య కాకుండా పర్యావరణాన్ని రక్షించేదానికోసం అడవులను నరికివేస్తున్న స్మగ్లర్ల మీద కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. పర్యావరణాన్ని కాపాడేదానికోసం అడవులను సంరక్షించే దాని కోసం అటవీ హక్కుల పేరుతో వేలాది ఎకరాలు ఎవరైతే కొట్టేస్తున్నారో, దానిని మనం కాపాడవలసిన అవసరం ఉన్నది. అందుకనే ప్రభుత్వం తక్షణం స్పందించి, అడవుల నరికివేతను అరికట్టేవిధంగా ఎవరైతే స్మగ్లర్లు ఉన్నారో, వారిని శిక్షించే దాని కోసం రవాణా చేస్తున్న డ్రైవర్ల మీదనో, క్లీనర్ల మీదనో, ఎవరో చిన్న స్థాయి వాళ్ల మీద కేసులు పెడుతున్నాం. దాని వెనుక ఉన్న బడా వ్యక్తుల

మీద కేసులు పెట్టి, కలప అక్రమ రవాణాను, ఎర్రచందనం యొక్క అక్రమ రవాణాను స్మగ్లింగ్ వ్యవస్థను అరికట్టాలంటే డ్రైవర్లు క్లీనర్ల మీద కాకుండా వాటిని సప్లై చేస్తున్న బడా వ్యక్తుల మీద కేసులు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేలకు పైగా హెక్టార్లలో అడవుల నరికివేత జరిగింది. ముఖ్యంగా ఖమ్మం వరంగల్ జిల్లాలలో ఈ రకంగా అడవులను నరికివేస్తున్నా చూస్తున్న ప్రభుత్వం, గిరిజనులకు కావలసిన స్కూలు బిల్డింగుకు చిన్న రోడ్డు కావాలంటే మనం పర్మిషన్ ఇవ్వడం లేదు. గుడి కట్టుకోవాలంటే పర్మిషన్ ఇవ్వడం లేదు. ఈరోజు వేలాది ఎకరాలు ఈరకంగా నరికేస్తుంటే, చూస్తున్న ప్రభుత్వం గిరిజనుల యొక్క మౌలిక వసతుల కోసం కావలసిన సందర్భంలో ఎందుకు ఈ రకంగా చేస్తున్నారో ప్రభుత్వం ఆలోచించి అడవుల నరికివేతను ఆపేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అటవీ హక్కుల పేరుతో అడవుల నరికివేసి దుర్వినియోగం చేసే పరిస్థితిని కాపాడవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోసూరి కాశీ విశ్వనాథ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (రంపచోడవరం): అధ్యక్షా, రంపచోడవరం ఏరియాలో యూకలిప్టస్ ప్లాంటేషన్ పెంచడానికి అడవులను నరికివేస్తున్నారు. నరికేటప్పుడు, మా ట్రైబల్ ట్రెడిషన్స్‌కి సంబంధించిన చింత చెట్టు, కరక చెట్లు, మిగిలిన వనమూలికల చెట్లన్నింటినీ నరికేస్తున్నారు. దానివల్ల మా ట్రైబల్ ట్రెడిషన్ చాలా దెబ్బతింటుంది. అదేవిధంగా ఈ యూకలిప్టస్ ప్లాంటేషన్ పెంచేబదులు మామిడి చెట్లుగాని, జీడి మామిడిగాని చింత చెట్లనుగాని పెంచి, దాని వల్ల ఆక్షన్ వేసి మా ట్రైబల్స్‌కి ఉపయోగపడేలా చేస్తారని, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తెల్లం బాలరాజు(పోలవరం) : అధ్యక్షా, ఈరోజు గిరిజనులకు అటవీ హక్కుల చట్టం రావడం ఒక వరం లాటింది. ఈరోజు ఈ చట్టం వల్ల 150 సంవత్సరాల పోరాటం, ఉధ్యమాల వల్ల కేంద్రప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీగారి నాయకత్వంలో ప్రధాన మంత్రి శ్రీ మన్మోహన్ సింగ్‌గారి సారధ్యంలో ఈ యొక్క చట్టం వచ్చింది. ఈరోజు వేలాది మంది, లక్షలాది మంది గిరిజనులు ఎంతో సంతోషంతో, ఆనందంతో ఉన్నారు. గిరిజనులు అడవులతో మమేకపడి ఉంటారు. వారి జీవనవిధానం కూడా అడవుల మీద ఆధారపడి ఉంటుంది. వారి యొక్క నివాసాలు కూడా అడవి ప్రాంతాలలో ఉంటాయి. కాని ఈరోజు ఆ అడవి ప్రాంతాల నుంచి, ఆ అడవి గ్రామం నుంచి బయటకు రావడానికి వాళ్లకు రహదారులు లేని పరిస్థితి ఉన్నది. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గత ఏడాది నాబార్డ్ నిధులతో ఎన్నో రోడ్లను మంజూరు చేశారు. కేవలం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ లేకపోవడం వల్ల ఆ రోడ్లన్నీ ఆగిపోయాయి. నా యొక్క నియోజక వర్గంలో రెడ్డి గణపారం గరగలూరు రోడ్డు ఒకటి, పులి రామానుగూడెం గడ్డపల్లి రోడ్డు, మూడు నాలుగు కోట్ల రూపాయలు మంజూరైనా గాని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి పర్మిషన్ లేకపోవడం వల్ల ఆ రోడ్లు ఆగిపోయాయి. సంబంధిత మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఇలాంటి పర్మిషన్ లేక ఆగిపోయిన రోడ్లను సత్వరమే అనుమతినిచ్చి, ఈ రోడ్లు పూర్తయ్యేలాగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.50

Dr. B.Chandracvathi (Vaira): Thank you Speaker Sir, మనకిప్పుడు డీ ఫారెస్టేషన్ వల్ల జరుగుతున్న పరిణామాలను కళ్లారా చూస్తున్నాము. ఎందుకంటే, మనకిప్పుడు ఆర్టియాలజీ కండీషన్స్ ఉన్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం మూడు నుంచి నాలుగు శాతం రెయిన్‌ఫాల్ తగ్గుతున్న పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రతి మనిషికి దాదాపు పదకొండు వేల లీటర్ల ఆక్సీజన్ అవసరమైతే ప్రస్తుత పరిస్థితులలో కేవలం అయిదు వేల లీటర్లు కూడా అందని పరిస్థితి ఉన్నది. కాబట్టి దీనికి సంబంధించి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఎకో టూరిజాన్ని డెవలప్ చేసే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉన్నదా? ఒకవేళ ఉంటే గనుక అందులో ఎన్విరాన్‌మెంటల్ అవేర్‌నెస్ గ్రూప్స్‌ను ఇన్‌వాల్వ్ చేసి ఎకో టూరిజాన్ని డెవలప్ చేస్తే అక్కడున్న ట్రైబల్స్‌కి ఎకనామిక్ గ్రోత్‌తోపాటు వాళ్ల కల్చర్‌కి కూడా మనం అసిస్టెన్స్ ఇచ్చినట్లుంటుంది.

అదే విధంగా, ల్యాండ్ ఐడెంటిఫికేషన్‌ను చేసేటప్పుడు ఇండస్ట్రీస్ గాని, అగ్రికల్చర్ గాని మనం రకరకాల పద్ధతులలో చేస్తున్నాము. ల్యాండ్ ఐడెంటిఫికేషన్‌ను చేసేటప్పుడు శాలిడరీ పాలసీ ప్రకారం ఎంత మేరకు డైవర్ట్ చేస్తే అంత మేరకు వేరొక చోట మనం డెవలప్ చేయాల్సిన అవసరమున్నది. మరి ఆ ప్రకారంగా జరుగుతున్నదా, ఒకవేళ జరుగుతుంటే ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎన్ని ఎకరాలు ఆ విధంగా చేశారు?

అదే విధంగా బయో డైవర్సిటీ ప్రొటెక్షన్ యాక్ట్‌ను 2002 సంవత్సరంలో సెంట్రల్ గవర్నమెంటు ఏర్పరచింది. బయో డైవర్సిటీ ప్రొటెక్షన్ యాక్టు ప్రకారం ఎనిమల్స్‌ను అదే విధంగా మెడిసినల్ ప్లాంట్లకు కూడా ప్రొటక్షన్ ఇప్పించాల్సిన అవసరమున్నది కనుక ప్రభుత్వం దీని గురించి ఏమైనా ఆలోచన చేస్తున్నదా?

శ్రీ జోగు రామన్న (అదిలాబాదు): అధ్యక్షా, మా ఆదిలాబాద్ డివిజన్‌లో అటవీ రక్షణ అనేది పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోయింది. ఆదిలాబాద్ జిల్లాలో నలభై శాతం అటవీ ప్రాంతం ఉన్నప్పటికీ అడవిని నాశనం చేసే విధంగా స్మగ్లింగ్ చేస్తున్నారు. కేవలం ఆదిలాబాద్ జిల్లాలోనే వివిధ రకాల పోస్టులకు సంబంధించిన స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోకపోవడం వల్ల అటవీ ప్రాంతాన్ని పూర్తిగా నరికేస్తుంటే కంట్రోల్ చేయలేని పరిస్థితులలో ఉన్నారు. మంత్రిగారి సమాధానంలోనేమో అటవీ శాఖలో పోలీసు ఫోర్సులు పెట్టి అటవీ ప్రాంతాన్ని రక్షిస్తామని చెబుతున్నారు గాని ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే మొత్తం అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసరు పోస్టులు తొంబై ఉంటే కేవలం పద్దెనిమిది మంది మాత్రమే పని చేస్తున్నారు. 72 అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్కడ ఖచ్చితమైన నిబంధనలు లేకపోవడం వల్ల స్మగ్లింగ్ వ్యాపారం చేసేవారందరూ గూండాయిజం చేస్తూ అక్కడి సెక్షన్ ఆఫీసర్ల మీద కూడా దాడి చేయడం వల్ల గత సంవత్సరం ఇద్దరు సెక్షన్ ఆఫీసర్లు చనిపోవడం జరిగింది. ఎందుకంటే వారికి వెపన్స్ మరియు వెహికిల్స్ లేకపోవడం వల్ల రక్షణ లేకుండా పోతుంది కాబట్టి స్టాఫ్‌ను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే ఇన్ని వేకెన్సీలుంటే రాష్ట్రం మొత్తం మీద ఎన్ని వేకెన్సీలున్నాయి? ఏవైతే అటవీ హక్కుల చట్టం క్రింద భూములిచ్చారో ఆ భూములలో అటవి అనేది రోజు రోజుకు తగ్గిపోతున్నది కాబట్టి వారికి ఇచ్చిన భూములలో కూడా ఫారెస్టును ఏర్పాటు చేస్తే, రైతులను కాపాడటమే కాకుండా వాతావరణ కాలుష్యంలో కూడా తోడ్పడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రాములు: అధ్యక్షా, అచ్చంపేట అటవీ ప్రాంతం ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఫారెస్టు. మంత్రిగారి జవాబులో దొంగ వ్యాపారం చేసే వారిపైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఏం చర్యలు తీసుకున్నారన్నది స్పష్టంగా చెప్పాలి. అదే విధంగా 7,992 వన సంరక్షణ సమితులున్నాయన్నారు. ఈ వన సంరక్షణ సమితులు నాకు తెలిసినంత వరకు పని చేయడం లేదు. పదహారు లక్షల హెక్టార్లలో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఏ అభివృద్ధి కార్యక్రమాలు వన సంరక్షణ

కార్యక్రమాల ద్వారా చేపట్టారు, దీనికి ఎన్ని నిధులు కేటాయించారు, అదే విధంగా అచ్చంపేట ఫారెస్టు ప్రాంతంలో ఎన్ని వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేశారు.

అంతే కాకుండా, గిరిజనుల పంటలను అడవి జంతువులు చాలా నష్టపరుస్తున్నాయి. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా, ఉంటే అది ఎంత వరకు అమలు చేశారు?

అభివృద్ధికి సంబంధించి చెరువుల పనుల విషయంలో ఫారెస్టులో ఉండే వారికి అభివృద్ధి చేయకపోతే వాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉంటుంది? నా నియోజక వర్గంలో వటవర్లపల్లి నుంచి శ్రీశైలం వెడుతుంటే ఎనిమిది కిలో మీటర్ల దూరంలో మల్లెల తీర్థం అనే పుణ్యక్షేత్రం ఉంది. అక్కడ రోడ్డు వేయడానికి రూ.40 లక్షలు ఖర్చు చేశారు. మామూలుగా మెటల్ రోడ్డు, మొరం వేయడానికేమో అనుమతినిచ్చి బి.టి కి మాత్రం అనుమతినివ్వడం లేదు. ఇదెక్కడి న్యాయం సార్?

అటవీ ప్రాంతంలోని గిరిజన ప్రాంతాలలో ఉండే చెంచు పెంటలు వంటి వాటిని తొలగించి ఇతర మైదాన ప్రాంతంలో నిర్మించాలని కార్యక్రమం చేపడుతున్నారు. దీని గురించి సర్వే జరుగుతుందన్నారు, ఇది ఎంత వరకు వాస్తవం. వారికి తగిన పునరావాసం కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఊకే అబ్బయ్య(ఇల్లందు)ః అధ్యక్షా, అటవీ ప్రాంతాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. మంత్రిగారు చెప్పిన సమాధానంలో ప్రధానంగా పదవ పంచవర్ష ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాల అమలు విషయం చెప్పలేరు. అట్లాగే, పదకొండవ పంచవర్ష ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలు కూడా అటవిని రక్షించేందుకు ఇంత భాగం అంటే 33%, 20% అని తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు ఎంత మేరకు దానిని రక్షించారు? స్క్వాడ్స్, డాగ్ స్క్వాడ్స్ వన సంరక్షణ సమితుల మీద ఆధారపడ్డాయని మంత్రివర్యులు చెబుతున్నారు. నేను సూటిగా వారిని అడిగేదేమిటంటే ఇంత వరకు వన సంరక్షణ సమితులు 7,992 ఉన్నాయని చెబుతున్నారు. ఇవన్నీ నిర్వీర్యమయ్యాయి. ఎందుకంటే వాస్తవ పరిస్థితుల్లోకి వెడితే అటవిని రక్షించాలంటే అక్కడి వాళ్లకు పనులు కల్పించాలి. ఇప్పుడు ఆ పనులకు నాబార్డ్ నిధులు, ఇతర నిధులు రావడం లేదు కనుక అటవీ ప్రాంతానికి వెళ్లి గతంలో పెట్టిన చెట్లను రక్షించే పరిస్థితి లేదు.

అంతే గాకుండా, చింత, చిల్ల గింజలు, పప్పు గింజలు, లేదంటే శీతాఫలాలు వంటివి వేయాలి. అటువంటి ఆధారాలేమీ చూయించకుండా అక్కడున్న వన సంరక్షణా సమితులకు కేవలం 3, 182 మంది వెళ్లి వన సంరక్షణ సమితులను ఎలా రక్షించగల్గుతారు? అందువల్ల దీన్ని కూడా పరిగణలోనికి తీసుకోవాలని కోరుతున్నాను.

చివరగా , నేను కోరేదేమిటంటే అటవీ ప్రాంతంలో ఇంతకు ముందు మెంబర్లు చెప్పినట్లుగా చిన్న చిన్న చెక్ డ్యాములు కట్టారు. కాల్వలు లేవు. అక్కడ రోడ్డు వేయడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది, అంతే కాకుండా ప్రతి దానికి 1986 చట్టం ప్రకారం గవర్నమెంటు దగ్గరకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉన్నది కాబట్టి దాన్ని రిలాక్జేషన్ చేయడానికి ఇంకొక మార్గమేదైనా ఆలోచిస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎస్. వేణుగోపాలాచారి(ముథోల్)ః అధ్యక్షా, కేవలం రెండు మూడు స్పెసిఫిక్ పాయింట్లు అడుగుతాను. మన సభ్యులు ఆవేదన చెందుతున్నట్లుగా రోడ్లకు, డిస్ట్రిబ్యూటర్లకు అటవీ శాఖ అనుమతి లేదు. ఉదాహరణకు శ్రీరాం సాగర్ క్రింద డి.25, డి.26, డి.28 వరకు పర్మిషన్ కొరకు పది సంవత్సరాలు పడుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో BOT క్రింద KNR కన్‌స్ట్రక్షన్స్ అని ఆదిలాబాద్ బైపాస్ రోడ్డు చేసేటప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న రాస్తాపూరు అదే విధంగా నేరేడుగొండ మండలంలోని దాదాపు పద్దెనిమిది గ్రామాలలో టోటల్‌గా పర్మిషన్ లేకుండా అడవిని నరికి రోడ్డు వేస్తున్న విషయం గౌరవ మంత్రిగారి దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

అదే విధంగా, ఆరెల్లి పోచమ్మ టెంపుల్‌కు పది సంవత్సరాల నుంచి పర్మిషన్ లేకున్నా కూడా అనుమతి లేకుండా రోడ్డు ఆగిపోయిన విషయం వాస్తవమేనా? మరొక ప్రక్కన KNR కన్‌స్ట్రక్షన్స్ అని చెప్పి BOT క్రింద దాదాపు 85 ఎకరాలు రాస్తాపూరు, తాండ్ర, గాజెపల్లి, నేరేడుగొండ మండలాలన్నింటిలో కూడా అక్రమ కట్టడాలు జరిగిన విషయం వాస్తవమేనా? ఎందుకంటే జూబ్లిహిల్స్‌లో గాని బంజారాహిల్స్‌లో గాని ఎవరు ఇళ్లు కట్టుకోవాలన్నా ఆదిలాబాదు కట్టె కావాలి. ముఖ్యంగా గోదావరి నదీ ప్రాంతంలో స్మగ్లర్లు యధేచ్చగా కట్టె వేసుకుని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఆదిలాబాదు జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల అటవీ భూమి ఉన్నది కనుక అటవీ ప్రాంతాన్ని రక్షించేందుకు స్పెషల్‌గా స్పెషల్ ఫోర్స్‌ను ఏమైనా ఇస్తారా? అంతే కాకుండా పోలీస్ ఫోర్సును కూడా పెట్టేటందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలి. KNR కన్‌స్ట్రక్షన్స్ మీద ప్రభుత్వం చర్యలేమైనా తీసుకున్నదా లేదా అనేది చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

ఉ.11.00

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు, శ్రీమతి డి.అనసూయ గారు ఫారెస్ట్ కవరేజ్ గురించి అడిగినారు. మన రాష్ట్రంలో మొత్తం జియాగ్రిఫికల్ ఏరియా రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల హెక్టార్లుంది. ఫారెస్ట్ ఏరియా 63,81,400 హెక్టార్లుంది. టోటల్‌గా పర్సంటేజిలో చూసినట్లైతే మన రాష్ట్రంలో 23.20% మొత్తం ఫారెస్ట్ కవరేజ్ వుంది. తరువాత చాలా మంది గౌరవ సభ్యులు అడిగినారు. ఏమిటంటే, రోడ్లకు, ఇతర గ్రామాల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలన్నింటికి ఫారెస్ట్ ల్యాండ్ ఇవ్వాలని కోరారు. ఆ విషయంలో 1980, ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ క్రింద రోడ్లకు గానీ, ఇతర గ్రామాల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ఒక హెక్టారు వరకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వగల్గుతుంది. అంతకంటే ఎక్కువ హెక్టార్లు కావాల్సివస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోరుతూ ఉత్తరం వ్రాసి అక్కడి నుంచి అనుమతిని తీసుకోవల్సి వుంటుంది. ఆ విధంగా మన రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వానికి ఇప్పటి వరకు 57 ప్రపోజల్స్ వచ్చాయి. భారత ప్రభుత్వం దానికి మొదట స్టేజ్-1 క్లియరెన్స్ ఇస్తుంది. స్టేజ్-1 క్లియరెన్స్ తరువాత అర్హులైన వారెవరైతే యూజర్ ఏజెన్సీ వున్నారో, వాళ్లు ప్రి రిక్విజిట్స్ అంటే ఈక్వలెంట్ ల్యాండ్ గానీ, డబ్బులు గానీ కట్టవలసి వస్తే, వాటినన్నింటిని ఫుల్‌ఫిల్ చేసిన తరువాత వాళ్లకు స్టేజ్-2 క్లియరెన్స్ వస్తుంది. ఆ విధంగా ఇప్పటికి 21 ప్రపోజల్స్‌కు స్టేజ్-1 మరియు స్టేజ్-2 క్లియరెన్స్ భారత ప్రభుత్వం నుంచి పర్మిషన్ రావడం జరిగింది. 24 ప్రపోజల్స్‌కు స్టేజ్-1 క్లియరెన్స్ రావడం జరిగింది. భారత ప్రభుత్వం వద్ద ఇంకా ఇప్పటికి 12 ప్రపోజల్స్ పెండింగ్‌లో వున్నాయి.

తరువాత వరంగల్ జిల్లాలో దాదాపు ఎనిమిది రోడ్లకు స్టేజ్-1 క్రింద పర్మిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మొత్తం ఎనిమిదింటిలో ఏడు ఆర్ అండ్ బి, మరొకటి పంచాయతీరాజ్ క్రింద వున్నాయి. వీటికి ఇంకా స్టేజ్-2 క్లియరెన్స్ రావల్సివుంది.

ఇరిగేషన్ విషయానికి వస్తే, మొత్తం మూడు ప్రాజెక్టులకు పర్మిషన్ రావల్సివుంది. అందులో ఇప్పటికే దేవాదుల ప్రాజెక్టుకు ఫైనల్ అప్రూవల్ కూడా రావడం జరిగింది. మిగితా రెండు ప్రాజెక్టులకు స్టేజ్-1, స్టేజ్-2 క్లియరెన్స్ రావల్సి వుంది.

తరువాత వి.ఎస్.ఎస్.లు (వనసంరక్షణ సమితి) సక్రమంగా పనిచేయడం లేదని చాలా మంది గౌరవ సభ్యులు వారి అసంతృప్తిని తెలియజేసారు. కానీ, ఇవి బాగా పనిచేస్తున్నాయి. మన రాష్ట్రంలో మొత్తం 7,992 వనసంరక్షణ సమితులకు గాను, 3182 వి.ఎస్.ఎస్.ల లోని సభ్యుల్లో ప్రధానంగా గిరిజనులే వున్నారు. వి.ఎస్.ఎస్.లో గిరిజన సభ్యులు దాదాపు 6,20,000 మంది రాష్ట్రంలో వున్నారు. ఇప్పటిదాక వాళ్ల కోసం ఖర్చు చేసినటు వంటి మొత్తం రూ. 535,52,33,000 కోట్లు. అనేక రకాలుగా, వివిధ కార్యక్రమాలకు అదేవిధంగా ఫారెస్ట్ ఉత్పత్తులను పెంచడానికి, అదేవిధంగా వారికి ఫలసాయం అందించడానికి, ఆర్థికంగా వారికి లబ్ధి చేకూర్చేవిధంగా ప్రభుత్వం కృషిచేస్తోంది. 2002వ సంవత్సరం నుంచి 2009 వ సంవత్సరం వరకు మొత్తం వి.ఎస్.ఎస్.ల ద్వారా ప్రభుత్వానికి రూ. 180.90 కోట్ల ఆదాయం రావడం జరిగింది. అదే విధంగా ట్రైబల్ మెంబర్‌షిప్ వున్న ఈ 3182 వి.ఎస్.ఎస్.ల్లో రూ. 124.19 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ పథకమైన ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. (National Rural Employment Guarantee Scheme) క్రింద ఆరు వేల వనసంరక్షణ సమితిలకు ఆరు లక్షల చొప్పున నిధులవ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు, శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, ఆర్.ఓ.ఎఫ్.ఆర్.యాక్ట్ క్రింద భూములన్నింటిని ప్రభుత్వం అక్రమంగా ఓట్ల కోసం ఇచ్చేసి, అటవీ భూములన్నింటిని నాశనం చేస్తున్నారని చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలను చేపట్టింది. అదే కోవలో మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఆ కార్యక్రమాలను చేపట్టింది. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. యాక్ట్ క్రింద మన రాష్ట్రంలో దాదాపు 13,93,378 ఎకరాల భూమిని 1,53,657 మంది లబ్ధిదారులకు పంచి ఇవ్వడం జరిగింది. అనేక రకాల కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులను ఖర్చుచేస్తోంది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద ల్యాండ్ డెవలప్‌మెంట్ గానీ, మైక్రో ఇరిగేషన్ గానీ, అదేవిధంగా కాఫీ, రబ్బర్, పెప్పర్ వంటి ట్రీ ప్లాంటేషన్స్‌కు గానీ, రూ. 864.00 కోట్లను ప్రభుత్వం ఖర్చుచేస్తోంది. కాఫీ, పెప్పర్ ప్లాంటేషన్స్ విశాఖపట్నం జిల్లా పాడేరు గిరిజన ప్రాంతంలో రూ.350.00 కోట్లతో, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలో రబ్బర్ ప్లాంటేషన్‌ను రూ.166.00 కోట్లతో, హార్టికల్చర్ క్రాప్స్ కోసం ఆదిలాబాద్ జిల్లాలో రూ.150.00 కోట్లు, ఖమ్మం జిల్లాలో రూ.128.00 కోట్లు, వరంగల్ జిల్లాలో రూ.48.00 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.28.00 కోట్లు, ఇవిగాక మొత్తం వి.ఎస్.ఎస్. క్రింద రూ.1200.00 కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయడం జరిగింది. మొత్తం వున్న 7,1992 వి.ఎస్.ఎస్.లకు గాను ఆరువేల వి.ఎస్.ఎస్. లకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఫండ్స్ క్రింద వచ్చిన ఆరు లక్షల రూపాయలను ప్రభుత్వం ఏ విధంగా ఖర్చుచేస్తుందో, మిగిలిన 1,992 వి.ఎస్.ఎస్.లకు కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో (under Central Government sponsored schemes) వివిధ కార్యక్రమాల క్రింద ఖర్చుచేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు అటవీ శాఖలో అటవీ వస్తువుల దొంగ రవాణా, అక్రమ రవాణా క్రింద ఎన్ని కేసులను నమోదు చేశారని ప్రస్తావించారు. ఆ విషయంలో, ముఖ్యంగా ఎర్రచందనంనకు సంబంధించి గత మూడు సంవత్సరాల్లో 2,068 కేసులు నమెదు చేస్తే, 2899.323 టన్నుల ఎర్రచందనాన్ని సీజ్ చేయడం జరిగింది. 976 వెహికల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా 1646 మంది మీద కేసులు నమోదు చేయడం జరిగింది. దీని విలువ దాదాపు రూ. 14.48 కోట్లు. మిగిలిన టేకు, కలప, నల్లమద్ది, యేగిస వంటి దొంగ, అక్రమ రవాణా క్రింద నమోదు చేసినవంటి కేసుల్లో, Undetected registered offences 14,484, material seized value Rs. 32,81,05,000/-. Offences registered cases 79,689, వాళ్ల దగ్గర కాంపౌండింగ్ ఫీజు క్రింద వసూలు చేసిన మొత్తం రూ. 48,73,66,000/-లు.

గౌరవ సభ్యులు, శ్రీ సత్యనారాయణరెడ్డి గారు తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరంలో రబ్బర్ ప్లాంటేషన్ గురించి ప్రస్తావించారు. ప్రభుత్వం ఇప్పటికే ఆర్.ఓ.ఎఫ్.ఆర్. యాక్ట్ క్రింద ఇచ్చిన భూముల్లో రబ్బర్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. అక్కడ యూకలిప్టస్ తదితర చెట్లను నరికివేస్తున్నారని కూడా వారు ప్రస్తావించారు. కానీ, అది వాస్తవం కాదు. యూకలిప్టస్ మొక్కలను కేవలం ఎక్కడైతే బీడు భూములున్నాయో, అక్కడే వాటిని నాటడం జరగుతోంది.

గౌరవ సభ్యులు, శ్రీ బాలరాజ్‌గారు రోడ్ల పర్మిషన్ గురించి ప్రస్తావించారు. ఆ విషయాన్ని ఇప్పటికే నేను తెలియజేయడం జరిగింది. ఏదేని ఒక హెక్టారుకు పైన పర్మిషన్ ఇవ్వాలంటే తప్పనిసరిగా భారత ప్రభుత్వ అనుమతిని ఆ ప్రపోజల్‌కు తీసుకోవాల్సివుంటుంది.

గౌరవ సభ్యురాలు, డా.బాణోత్ చంద్రావతి గారు ఎకో టూరిజమ్ గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎకో టూరిజమ్ క్రింద అనేక ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఇప్పుడు కూడా ఇక్కడ బొటానికల్ గార్డన్, నైట్ సఫారి, బర్డ్ పార్క్, ఒక్కొక్కటి చొప్పున ఎకో టూరిజమ్ ప్రాజెక్టులను పి.పి.పి. మోడల్ (Public and Private Partnership) క్రింద 110 హెక్టార్ల భూమిలో సుమారు రూ.70.00 కోట్లు ఖర్చుచేసి ఆ కార్యక్రమాలను చేపడుతోందీ ప్రభుత్వం. అంతేగాకుండా ఇంకా ఆమెగారు ప్రస్తావిస్తూ, ఫారెస్ట్ ల్యాండ్‌ను అభివృద్ధిచేసేందుకు ఏ విధమైన చర్యలను, ప్రభుత్వం చేపట్టిందని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వానికి కంపెన్‌సేషన్ క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ.13.00 కోట్ల నిధులు రావడం జరిగింది. ఆ మొత్తాన్నంతటిని ఖర్చుచేసి బాధితులకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల్ని అభివృద్ధిపర్చడం జరిగిందని నేను మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు, శ్రీ రామన్న గారు ప్రస్తావిస్తూ, అటవీ శాఖలో చాలా ఖాళీ పోస్టులు చాలా కాలం నుంచి భర్తీ కాకుండా వున్నాయని, అధికారులకు వాహనాలు లేవని, సరైన సౌకర్యాలను అటవీ సిబ్బందికి కల్పించడం లేదని చెప్పారు. కానీ అటవీ శాఖలో, రేంజర్ స్థాయి నుంచి క్రింది లెవెల్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్స్, బీట్ ఆఫీసర్స్ వరకు గానీ, వాచర్స్ గానీ, ఇలాంటి పోస్టులు రాష్ట్రం మొత్తం మీద 6,975 వున్నాయి. అందులో 613 పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని ఫేజ్డు మ్యానర్‌గా భర్తీ చేయడం జరుగుతుందని మీద్వారా సభకు తెలియ జేస్తూ, అదేవిధంగా అటవీ శాఖలోని అధికారులకు, సిబ్బందికి వాహనాల విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ప్రస్తుతం ఆ విషయానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద, ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో

వున్నది. త్వరలోనే మంజూరు అవుతాయి. మంజూరైన వెంటనే అటవీ శాఖలో 300 జీపులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు, శ్రీ పి.రాములు గారు మాట్లాడుతూ, కేసుల నమోదు గురించి అడిగారు. వాటి వివ రాలను ఇదివరకే నేను సభకు తెలియజేశాను. ఆయన గారు ఇంకా క్రాప్ కంపెన్‌సేషన్ గురించి అడిగారు. క్రాప్ కంపెన్‌సేషన్ క్రింద గానీ, లేదా మ్యాన్ ఎనిమల్ కాన్‌ఫ్లిక్ట్ క్రింద గానీ ఎవరైనా ప్రజలు మరణిస్తే, వారందరికి కూడా ప్రతి సంవత్సరం క్రాప్ కంపెన్‌సేషన్, అలాగే మరణించిన వారందరికి నష్టపరిహారాన్ని కూడా అందించడం జరుగుతోంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, శ్రీ పి.రాములు మైదాన ప్రాంతాల అభివృద్ధి కోసం అడవులను ధ్వంసం చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు)

(అంతరాయం)

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి: రాములు గారు చెబుతాను. శ్రీ ఊకే అబ్బయ్య గారు ఫారెస్ట్ క్లియరెన్స్ గురించి ప్రస్తావించారు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు, మీదగ్గర సమాధానం అందుబాటులో వుంటే తెలియజేయండి. లేకుంటే తరువాత వ్రాసి సభ్యులకు పంపండి.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి: సరే సార్.

శ్రీ అబ్బయ్య గారు వి.ఎస్.ఎస్.ల గురించి ప్రస్తావిస్తూ, అవి పనిచేయడం లేదని చెప్పారు. ఆ విష యాన్ని నేను సవివరంగా చెప్పాను. ఏ విధమైన ఆదాయం ప్రభుత్వానికి వాటి వల్ల కల్గుతున్నది, వాటివల్ల లాభాలే మిటనేది, ఆ ఆదాయాన్ని ప్రభుత్వం ఏ రకంగా ఖర్చు చేసింది, ఎంత మొత్తం ఖర్చు చేసిందనేటటువంటి వివ రాలను నేను సభకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వారు ఫారెస్టు క్లియరెన్స్ గురించి కూడా ప్రస్తా వించారు. ఫారెస్టు క్లియరెన్స్ విషయంలో ఒక హెక్టారుకు పైబడి వుంటే, తప్పనిసరిగా భారత ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి వుంటుందని, అది కూడా రెండు స్టేజీల్లో తీసుకోవాల్సి వస్తుందని, మొదటి స్టేజిలో పర్మిషన్ వచ్చిన తరువాత రెండవ స్టేజీలో ఎవరైతే యూజర్ ఏజెన్సీగా వుంటారో, వారు దానికి కావల్సిన ప్రి రిక్విజిట్స్ అంటే ఈక్వలెంట్ ల్యాండ్ గానీ, డబ్బులు గానీ కట్టవలసి వస్తే, వాటినన్నింటిని ఫుల్‌ఫిల్ చేసిన తరువాత వారికి స్టేజ్-2 క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుంది.

ఉ.11.10

వేణుగోపాలచారి గారు B.O.T., క్రింద KNR Constructions 85 ఎకరాలు పర్మిషన్ లేకుండా నష్టం చేశారని చెప్పడం జరిగింది. ఇది వాస్తవం కాదు. వారికి కూడా పర్మిషన్ వచ్చిన తర్వాత ఏదైన ఫారెస్ట్‌లో ఏ activity అయిన కాని నాన్ ఫారెస్ట్ activity జరుగుతుంది తప్ప, పర్మిషన్ లేకుండా చేయలేదని వేణుగోపాలచారి గారికి తెలియజేస్తున్నాను.

డా. ఎస్. వేణుగోపాలచారిఃఅధ్యక్షా, ఒక submission సార్.

MR. SPEAKER: You send it to the minister. Take the mike.

డా. ఎస్. వేణుగోపాలచారిఃఅధ్యక్షా, కె.ఎన్.ఆర్.కన్‌స్ట్రక్షన్స్ 85 ఎకరాలలో అక్రమంగా అడవిలో చెట్లను నరికి వేశారు. టోటల్‌గా ఈ రోజు ఇల్లీగల్‌గా 18 గ్రామాలలో ఉన్న ఫారెస్ట్ మొత్తం కడిగేశారు. శివశంకర్ గారు విజిలెన్స్ కొరకు వచ్చారు. ఆయన వెళ్లకుండా గెస్ట్‌హౌస్‌లో కూర్చొని వ్రాసుకొని వచ్చారు. నేను కావాలంటే అది రుజువు చేస్తాను. మీరు స్పెషల్ టీమ్‌ను పంపండి, మేము రుజువు చేస్తాం.

MR. SPEAKER: Venugopala Chary Garu, You are a senior member. You were Central Minister. You send the representation to me. I will send it to the minister. Yes. He will get back to you with the reply.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిః అధ్యక్షా, ఫారెస్ట్ వారు వారికి ఏదైతే ఇచ్చారో ఆ కాగితాలు అన్ని కూడా మీకు పంపిస్తాం. రాములు గారు అడిగారు ఈ wild life sanctuary లో ఉండే critical wild life areaలో గ్రామాలను షిఫ్ట్ చేస్తామని అన్నారు కదా, ఎన్ని గ్రామాలను షిఫ్ట్ చేస్తారని అడిగారు. tiger sanctuary లో గాని, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో ఉండే వారిని షిఫ్ట్ చేయడానికి వారిని ఒప్పించి వారిని బయటకు షిఫ్ట్ చేసి వారికి కావాల్సిన సౌకర్యాలు అన్ని కల్పించడానికి కృషి చేస్తున్నాం. ఇంకా ఈ ప్రక్రియ ఇప్పటి వరకు మొదలు కాలేదు.

## కాకినాడలోని పరిశ్రమలలో ప్రమాదాలు

ప్రశ్న నెం.216 (2023)

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ రూరల్), శ్రీమతి వంగ గీతా విశ్వనాథ్ – గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో ఇటీవల ప్రమాదాలు సంభవించాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ విషయంలో ఏవైనా భద్రతా చర్యలను తీసుకోవడం జరిగిందా;

ఇ) రసాయనిక, చమురు పరిశ్రమల పట్ల ప్రజలలో గల ఆందోళన భావాన్ని తొలగించేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

**సహకార, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ రాంరెడ్డి వెంకట్ రెడ్డి ) ః ,**

అ) అవునండీ.

ఆ) కాకినాడలోని ఫ్యాక్టరీల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు సంవత్సరంలో కనీసం ఒకసారి ఫ్యాక్టరీలను తనిఖీ చేస్తారు. 1948, ఫ్యాక్టరీల చట్టం క్రింద నిబంధనలు, 1950, ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల నియమావళి ప్రకారం తీసుకోవలసిన భద్రతా చర్యలను స్పష్టంగా వివరిస్తూ యాజమాన్యాలకు తనిఖీ నివేదికలను జారీ చేయడమయింది. భద్రతా పరమయిన ఆడిట్లను థర్డ్ పార్టీ నిపుణులచే వార్షికంగా నిర్వహించడమవుతున్నది. సిఫార్సుల పాటింపును శాఖీయ అధికారులు పర్యవేక్షించడమయింది. తీవ్రమయిన, ప్రాణాంతక, అగ్ని ప్రమాదాలకు సంబంధించిన వాటితో సహా కొన్ని తీవ్రమయిన ఉల్లంఘనలకు కొన్ని ఫ్యాక్టరీల యాజమాన్యాలపై ప్రాసిక్యూషన్‌లకు ప్రారంభించడమయింది.

ఇ) (1) ఫ్యాక్టరీలలో సంభవించడానికి వీలున్న పెద్ద ప్రమాదాలను నివారించడానికి గాను కెమికల్స్ పెట్రోలియం ఉత్పత్తులు మొదలగునటువంటి ప్రమాదకర పదార్థాలను సురక్షితంగా నిర్వహించడంలో పర్యవేక్షణ సిబ్బంది, కార్మికులకు భద్రతా పరమయిన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రమాదకర ఫ్యాక్టరీల యాజమాన్యాలను కోరడమయింది.

(2) ప్రమాదకర ఫ్యాక్టరీల కోసం ఆన్‌సైట్ అత్యవసర ప్రణాళికలను తయారు చేయడమయింది. ఆన్ సైట్ అత్యవసర ప్రణాళికలకు సంబంధించి శాఖీయ అధికారుల పర్యవేక్షణ క్రింద నియతకాలికంగా మాక్ డ్రిల్స్‌ను నిర్వహించడమయింది.

(3) మానవ ప్రాణాలకు, ఆస్తికి ఏదేని పరికరం లేదా ప్రాసెస్‌ల వినియోగం వల్ల ప్రమాదం సంభవించవచ్చునని కనుగొనిన సందర్భంలో శాఖ అట్టి ప్రాసెస్‌లు లేదా పరికరాల తదుపరి వినియోగాన్ని నిషేధిస్తుంది.

(4) సమీపంలో నివసిస్తున్న ప్రజలకు భద్రతా పరమయిన అవ గాహన శిబిరాలను నిర్వహించవలసిందిగా

యాజమాన్యాలకు సలహా ఇవ్వడమయింది.

(5 ) జిల్లాల కోసం ఆఫ్‌సైట్ అత్యవసర ప్రణాళికలను తయారు చేయడమయింది.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా, కాకినాడ ప్రాంతంలో చాలా పరిశ్రమలు వస్తున్నాయి. గతంలో కూడా ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు వచ్చాయి. కాని, పరిస్థితి చూస్తుంటే ఈ పరిశ్రమల పేరు ఎత్తుతేనే స్థానికులు భయాందోళనకు గురి అయ్యే పరిస్థితి ఉంది. వరుసగా భారీ ప్రమాదలు జరుగుతున్నా కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదు. ఈ మధ్య కాలంలో కోరమాండల్ ఫర్టిలైజర్స్‌లో అమ్మోనియా గ్యాస్ లీక్ అయి చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున ఆ గ్యాస్‌ను పీల్చడం వల్ల వందల మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఇద్దరూ టెక్నీషియన్స్ అక్కడే చనిపోయారు. అంతకు ముందు Kedia Oil refinery తగలబడిపోయింది. ఇటీవలి కాలంలోనే Stembergger అనే ఒక ఇంటర్నేషనల్ కంపెనీ యొక్క యార్డ్‌లో Lead battery containers పేలిపోయాయి. వరుసగా జరుగుతున్న ఈ ప్రమాదాలతో చాలా భయాంధోళనలు నెలకొన్నాయి. దీనిలో చాలా ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. పరిశ్రమలు వస్తున్నాయంటే చాలా ఆనందమే కాని, అవి పర్మిషన్స్ ఏ విధంగా ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి. Radiation active materials డంప్స్‌లో పెట్టుకొనే అవకాశం ప్రభుత్వం ఎట్లా ఇచ్చింది? ఆవాసాల మధ్య, గ్రామాల మధ్య ఈవాళ Radiation active materials డంప్స్ పెట్టారు. దీనికి సంబంధించి మేము అడిగితే మాకు పర్మిషన్ ఉందని చెబుతున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మెటీరియల్‌ను అక్కడ డంప్ చేసే అవకాశం, అధికారం ఆ సంస్థలకు ఉందా అనేది ప్రభుత్వం చెప్పాలి. అదేకాకుండా ఇచ్చిన సమాధానంలో చాలా తీవ్రమైన

ఉల్లంఘనలకు కొన్ని ఫ్యాక్టరీలు పాల్పడాయని పేర్కొన్నారు. అలాంటి తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడ కర్మాగారాల మీద కేవలం ఏదో ప్రాసిక్యూషన్ చేస్తున్నామని చెబితే సరిపోదు. రెండవది కాకినాడ ప్రాంతంలో ఈ రోజు పెట్రోలియం బేస్డ్ ఇండ్రస్ట్రీస్ కాని, నేచురల్ గ్యాస్ ఇండ్రస్ట్రీస్ గాని వస్తున్నాయి. దానితో పాటు పోర్ట్ ఉండడం వల్ల కొన్ని పోర్ట్ పోలియో ఇండ్రస్ట్రీస్ వస్తున్నాయి. ఇప్పుడు ఉన్న factories directorate కు దీనికి సంబంధించిన expertise ఉందా? ఎవరో ఒకరూ, ఇద్దరూ inspectors ను పెట్టి ఇన్ని కర్మాగారాలను periodical గా తనిఖీలు చేసే అవకాశం ఉందా? సార్, వీరికి నైపుణ్యం లేదు. తర్వాత థర్డ్ పార్టీ నిపుణులచే చెక్ అని అంటున్నారు. దానికి సంబంధించి ఏ సంస్థలతో చేయిస్తున్నారు? వాళ్లకు ఉన్న నైపుణ్యం గురించి కూడా అనుమానం. 603 కిలో మీటర్ల దూరంలో పెట్రో కెమికల్ కారిడార్ తీసుకొని వస్తున్నారని అంటున్నారు. అసలు ఈ కెమికల్ కారిడార్ ఏమిటి? దీనికి సంబంధించిన వివరాల గురించి ప్రజలకు ఏమి తెలియదు. ఇప్పుడు ఉన్న నాలుగు ఫ్యాక్టరీల లోనే ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే ఏ విధంగా దీనిని ప్రజలు నమ్మగలుగుతారు? ఎలాంటి విధానాలు ఉన్నాయనే దాని మీద స్పష్టత మేము కోరుతున్నాం. దీని మీద మినిస్టర్ గారు respond కావాలి. మరొక విషయం అధ్యక్షా, ప్రభుత్వం సలహాలు ఇవ్వడం ఏమిటి? సమాధానంలో ఏమి చెబుతున్నారంటే ప్రజలకు భద్రతపరమైన అవగాహన కల్పించమని యాజమాన్యాలకు సలహాలు ఇస్తున్నామని చెబుతున్నారు. సలహాలు ఇస్తే జరుగుతుందా? ఆదేశాలు ఇవ్వమని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా, ఇప్పుడు కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాలలో సుమారు మూడు, నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి కొత్తగా ఫ్యాక్టరీలు వస్తున్నాయి. ఈ ఫ్యాక్టరీలు పూర్తిగా జనావాసాలకు దూరంగా ఉన్నాయి. చాలా గ్రామాల మధ్యలో ఈ ల్యాండ్ acquisition చేయడం వలన ఈ ఫ్యాక్టరీలు అన్ని జనాల మధ్యన ఉన్నాయి. సోదరులు చెప్పినట్లుగా ఈ ఫ్యాక్టరీల్లో జరిగిన ప్రమాదాల్లో, అంతకు ముందు కొన్ని నోటీస్ చేయకుండా కూడా చాలా మంది కార్మికులు అందులో చనిపోయిన సందర్భంలో మధ్యవర్తిగా చేసి కొన్ని సెటిల్ చేసిన వ్యవహారాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా 1948 ఫ్యాక్టరీస్ యాక్ట్ గాని, 1956 ఏపీ ఫ్యాక్టరీస్ యాక్ట్ రూల్స్‌కు సంబంధించి గాని మేము నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతుంది. ముఖ్యంగా భద్రతాపరమైన ఆ ఆడిట్‌లను మేము థర్డ్ పార్టీ నిపుణులచే చేస్తున్నామని చెబుతున్నారు. అయితే వారు సిఫార్సులు చేస్తున్నారు. ఈ సిఫార్సులు అన్ని కేవలం ఫార్స్‌గా మారుతున్నాయి. కాని, ఈ సిఫార్సులను ఎవరూ పాటించే వాళ్లు లేరు. అయినప్పటికి ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి గారు చెప్పడం జరిగింది, ఇవి ప్రకృతి వైపరీత్యాలు కావు. ఇవి man made disasters. భద్రత చర్యలు తీసుకోకపోవడం వల్ల సంభవించే ప్రమాదాల వల్ల ప్రజలు నష్టపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఏ విధమైన చర్య తీసుకుంటుంది?

ఉ.11.20

ప్రభుత్వం ఏ విధంగా దీని మీద శ్రద్ధ తీసుకుంటుంది? ఏ విధమైన భరోసా ప్రజలకు ఇస్తుందో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : అధ్యక్షా, బాధకరమైన విషయమే. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ తీర ప్రాంతంలో వివిధ భారీ స్థాయి కర్మాగారాలు ఉన్న మాట యదార్థమే సార్. మొత్తం కర్మాగారాలు 29 ఉన్నాయి. ఇటీవలి కాలంలో మూడు పరిశ్రమలలో పెద్ద ప్రమాదాలు సంభవించాయి. ముఖ్యంగా కోరమాండల్ ఇంటర్నేష నల్ లిమిటెడ్ పేరుతో ఉన్న ఎరువుల కర్మాగారంలో తేది 1-2-2010 రాత్రి పూట అమోనియా గ్యాస్ లీకై, అందులో పని చేస్తున్న ఇద్దరు కార్మికులు ప్రమాదస్థలిలోనే మరణించారు. కన్నబాబు గారు చెప్పినట్లు దీని ప్రభావం మూలంగా చుట్టు పక్కల నివసించే 39 మంది నివాసితులు అస్వస్థతకు గురైనారు.

అయితే ఫ్యాక్టరీల శాఖ ఏటేటా జరిపే తనిఖీలలో భాగంగా ప్రమాదం జరిగిన ముందు నెలలోనే తని ఖీలు చేసి, వివిధ భద్రతా లోపాలను గుర్తించి కర్మాగార యాజమాన్యంపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు ప్రస్తుతం పెండింగులో ఉంది. మరణించిన ఇద్దరు కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన పరిహారం ఇ.ఎస్. ఐ.తో బాటుగా, ఫ్యాక్టరీల శాఖ యాజమాన్యంతో చర్చించి, ఆపద కుటుంబాలను మరింతగా ఆదుకోవాలనే ఉద్దే శ్యంతో వారిగి తగిన నష్ట పరిహారంగా రూ. 20 లక్షలు చెల్లించడం జరిగింది. అస్వస్థతకు గురైన ఇన్‌పేషెంట్సుకు రూ.10 వేల చొప్పున, అవుట్‌పేషెంట్సుకు రూ.15 వేల చొప్పున కాకినాడ ఆర్‌డివో గారి ద్వారా చెల్లించడమైనది.

అసలు ప్రమాదానికి కారణమైన పైపుల ద్వారా జరిగే అమోనియా గ్యాస్ సరఫరాను ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీల శాఖ వారిచే సరఫరా ప్రక్రియను నిషేధించడమైనది. సంభవించిన సంఘటనల దృష్ట్యా పూర్తి మరమ్మతులు జరిపిన పిదపనే జాతీయ, అంతర్జాతీయ అనుభవజ్ఞులచే పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహించి వారి సలహాలు, సూచనలు అమలు పరచిన అనంతరమే తిరిగి ఈ కర్మాగారంలో అమోనియా సరఫరా పున: ప్రారంభించడానికి ఫ్యాక్టరీల శాఖ సీనియర్ అధికారులతో కూడిన విచారణ కమిటీ పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోబడుతుంది.

అదే విధంగా ప్రమాదాలు నివారించడానికి ఫ్యాక్టరీల శాఖ చేపట్టిన నిరంతర చర్యలు ఈ విధంగా ఉన్నాయి అధ్యక్షా.

1. ఈ శాఖ వారిచే ప్రతి సంవత్సరం పని చేస్తున్న ఫ్యాక్టరీలను పరిశీలించి తనిఖీలు నిర్వహించి ప్రమా దాలను నివారించుటకు తగు సూచనలు సలహాలు ఆయా యాజమాన్యాలకు ఇవ్వడం జరుగుతుంది.

2. వివిధ సందర్భాలలో జరిగే ప్రమాదాలు నివారించడానికి నిరంతరం జాగరూకత పాటించడానికి కార్మికులకు సూచనలు, సలహాలు మరియు తగు ట్రైనింగ్సుతో పాటుగా, శారీరక భద్రతను పాటించడానికి వివిధ సురక్షితమైన సాధనాలు ధరించి పని చేయడానికి ప్రయత్నిస్తుంది.

3. సేఫ్టీ ఆడిట్‌ను నిర్వహింపజేసి భారీ ప్రమాదాలు సంభవించినచో తీసుకోవలసిన చర్యలు ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్రణాళికలను రూపొందించటానికి చర్యలు తీసుకొనుచున్నారు.

4. ఫ్యాక్టరీలలో ఉత్పత్తితో పాటుగా తగిన భద్రతా ప్రాధాన్యతను కార్మికులకు విశదీకరించడానికి ఫ్యాక్ట రీల శాఖ తగు చైతన్యవంతమైన చర్యలు చేపడుతుంది.

5. ఫ్యాక్టరీల చట్టం 1948 మరియు ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల నియమావళి 1950 ప్రకారం నిబంధనలు పాటించని కర్మాగారాలపై తగు చర్యలు తీసుకుని, వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడుతుంది.

6. రకరకాల ప్రమాదాలు జరిగిన కర్మాగారాలలో ప్రాణనష్టం, అంగవైకల్యం కలిగిన వారిని గుర్తించి, ప్రమాదాలు నివారణకు తగు సూచనలు, సలహాలు అందజేసి ఆపద కుటుంబీకులను ఆదుకోవడంలో ఈ శాఖ నిరంతరం కృషి చేస్తున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కన్నబాబు : రేడియో యాక్టివ్ పదార్థాలను అక్కడ డంపు పెడుతున్నారు సార్. అలా పెట్టవచ్చా? ఎందుకంటే, ప్రాణాంతకమైన మెటీరియల్‌ను అక్కడ దాచిపెడితే రేపు ప్రమాదం ఏదైనా జ రిగితే గ్రామాలు గ్రామాలే తుడిచిపెట్టుకుపోతాయి అధ్యక్షా. ఈ రేడియో యాక్టివ్ పదార్థాలను డంప్ చేసే అధికారం వారికుందా? వారికి పర్మిషన్ ఎవరిచ్చారు? ఫ్యాక్టరీల డైరెక్టరు ఇవ్వవచ్చా? దయచేసి క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి, పొరబాటున ప్రమాదాలు ఏవైనా జరిగితే యాజమాన్యాలపై ఖచ్చితంగా కేసులు పెడతాం అధ్యక్షా.

## ఎస్.సి., ఎస్.టి.లకు బ్యాంకు లింకేజి రుణాలు

ప్రశ్న నెం. 217 (1590)

శ్రీ పీడిక రాజన్న దొర – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వర్గాల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఆ. ఆయా వర్గాల వారికి బ్యాంకు అనుసంధాన రుణాలను మంజూరు చేయడంలో విపరీత జాప్యానికి గల కారణాలు ఏమిటి?

ఇ. త్వరితంగా రుణాలను మంజూరు చేయడం కోసం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ) :**

అ. వివిధ ఆదాయాలు ఒనగూరే పథకాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన వున్న షెడ్యూల్డు కులాలు,

షెడ్యూల్డు తెగల కుటుంబాలకు ఆర్థిక సహాయం సమకూర్చాలనే ప్రధాన ఉద్దేశ్యంతో '' ఆంధ్రప్ర
దేశ్

షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ '' ను, '' ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సహాయ సంస్థ'' ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కుటుంబాల ప్రయోజనం కోసం వివిధ పథకాలతో ఇమిడి ఉన్న షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక, షెడ్యూల్డు తెగల కార్యాచరణ ప్రణాళిక పేరిట ఏటేటా కార్యా
చ

రణ ప్రణాళికలను రూపొందించడమవుతున్నది. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి లక్ష్యాలను సాధించడానికి కృషి చేయడమవుతున్నది.

ఆ. లక్ష్యాల ప్రకారంగా ఆర్థిక సహాయం అందించడానికి బ్యాంకులతో సంప్రదించడానికి అవసరమైన చర్యలను తీసుకోవడమవుతున్నది.

ఇ. బ్యాంకు అనుసంధానం గరిష్టంగా ఉండేటట్లు చూసే ఉద్దేశ్యంతో, రుణ భాగాన్ని తగ్గించడానికి,
ఒక్కో

లబ్ధిదారునికి రూ.10,000 నుంచి రూ.30,000 లకు లేదా యూనిట్ వ్యయంలో 50 శాతంకు
ఈ

రెండింటిలో ఏది తక్కువ అయితే, ఆ మొత్తానికి సబ్సిడీ భాగాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వు
లను

జారీ చేసింది. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో వరుసగా జెఎంఎల్‌బిసి, డిసిసి, డిఎ
ల్

ఆర్‌సి, స్టీరింగ్ కమిటీలు, ఎస్ఎల్‌బి అనే వివిధ ఫోరంల వద్ద 2009-10 షెడ్యూలు కులాల కార్యాచరణ ప్రణాళిక క్రింద బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను సాధించడం కోసం క్రమం తప్పకుండా సమీక్షలు జరపడానికి, ప్రగతిని పర్యవేక్షించడానికి తగిన చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న '' ఆయా వర్గాల వారికి బ్యాంకు అనుసంధాన రుణాలను మంజూరు చేయడంలో విపరీతమైన జాప్యానికి కారణాలు ఏమిటి '' అంటే దానికి గౌరవ మంత్రి గారి సమాధానం లేదు. మంత్రి గారు చెప్పిన ప్రకారం హరిజనుల కోసం గిరిజనుల కోసం ఎస్‌సి కార్పొరేషన్, డిఆర్‌డిఎ, ట్రైకార్, ఐటిడిఎ, జిసిసి వంటివి వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం ఉన్నాయి. అలాగే కాంగ్రెసు ప్రభుత్వం వచ్చేక ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి సంక్షేమ, ఆర్థిక పథకాల విషయంలో స్వర్ణయుగం అని చెప్పక తప్పదు. దీనిలో కొన్ని లోపాలున్నాయి. బ్యాంకులిచ్చే రుణాలతో కూడిన పథకాలున్నాయి. మంత్రి గారు గాని, వారి కింది అధికారులు గాని ఎకనామిక్ సపోర్టుతో కూడిన అనేక పథకాలు మంజూరు చేశారు. బ్యాంకుల వద్దకు హరిజనులు వెడితే వాళ్లకు డ్యూటీ లేదనో, సెక్యూరిటీ లేదనో ఒకసారి; మీ గ్రామంలోనో, వీధిలోనో లోన్ తీసుకున్నారు కాబట్టి లోన్ ఇవ్వమని ఒకసారి; సరైన ఆధారాలు చూపించలేదని మరొక సారి - ఇలా ఏదో విధంగా రకరకాలుగా తిప్పించి వేధిస్తున్నారు అధ్యక్షా . దీనికి కారణాలు ఏమిటి? జాప్యానికి కారణాలు ఏమిటి? ఈ విధంగా సపోర్టివ్ స్కీమ్సు పెట్టేటపుడు ముఖ్యంగా రాజీవ్ యువశక్తి కావచ్చు, యువక్రాంతి

కావచ్చు, కిరాణా షాపు కావచ్చు, పశువులు, పాడి పరిశ్రమ, బోర్లు కావచ్చు ఇలా అనేక స్కీమ్సు ఉన్నాయి. సబ్సిడీ ఇస్తున్నారు. మార్జిన్ మనీ ఇస్తున్నారు కాని అమలు జరపడంలో మాత్రం జాప్యం జరుగుతోంది.

అందుకే నేరుగా మూడు ప్రశ్నలు మంత్రి గారిని అడుగుతున్నాను. బ్యాంకుల లింకేజి లేకుండా నేరుగా ప్రభుత్వమే అన్ని ఆర్థిక పథకాలను హరిజన, గిరిజనులకు మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా? రెండవది, హరిజన, గిరిజనుల నిస్సహాయత కారణంగా బ్యాంకు లింకేజి పథకాలు అమలు జరిపి, అది గ్రౌండు అయ్యే బాధ్యత ప్రత్యేక అధికారులకు అప్పగిస్తారా? కేవలం అధికారులు పర్యవేక్షిస్తే జరగదు అధ్యక్షా. మూడ వది, మంత్రి గారు చెప్పారు జెఎంఎల్‌బిసి, డిసిసి, డిఎల్ఆర్‌సి స్టీరింగు కమిటీలు అన్నారు. ఈ కమిటీల సూప ర్‌విజన్ సక్రమంగా వుంటే ఫరవా లేదు అధ్యక్షా. లేదు కాబట్టే అడుగుతున్నాం. ఇక ముందు కనీసం ప్రతి 3 నెలలకొకసారి సంక్షేమ ఆర్థిక పథకాల అమలుపై జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బ్యాంకు అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పిల్లి **సుభాష్‌చంద్ర**బోస్ : అధ్యక్షా, ప్రధానంగా సభ్యులు ఈ బ్యాంకులు సహకరించడం లేదని అన్నారు.

ఉ.11.30

The allegation made by the Hon'ble Member is not correct. The main object of A.P.S.C.Cooperative Finance Corporation is to provide financial assistance to the SC families, various income generating schemes. దీంట్లో స్మాల్ మరియు పెట్టీ బిజినెసెస్ ఉన్నాయి. స్మాల్ ఎంట్రప్రైజ్‌లో బోర్‌వెల్స్, సబ్మెర్సిబుల్ పంప్స్, అదే విధంగా ఎక్స్‌టెన్షన్ సఫాయి కర్మచారీస్, సబ్సిడీపై పవర్ టిల్లర్ ఇవన్నీ ఇస్తున్నారు. సభ్యులన్నది ఎందుకు కరెక్టు కాదంటున్నానంటే, బ్యాంకులు లోన్స్ ఇవ్వడానికి చాలా ముందుకు వస్తున్నాయి. సబ్సిడీని పది వేల రూపాయల నుండి 30వేల రూపాయలకు పెంచడం వల్లనూ, పావలా వడ్డీకే ఋణాలు ఇవ్వడం వల్ల, లబ్దిదారులు సులువుగా లోన్స్ చెల్లించడానికి అవకాశం ఉంది. కాబట్టి, బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. 2008-09 అలాగే 2009-10 సంవత్సరాలకు సంబంధించిన ఎఛీవ్‌మెంట్స్‌ని మీ దృష్టికి తీసుకువస్తాను. 2008-09వ సంవత్సరంలో ఫిజికల్ టార్గెట్ ఒక లక్షా 48వేల405 మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొంటే, ఫైనాన్షియల్ అవుట్‌లే రూ. 337.21 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకొన్నారు. గ్రౌండింగ్ అయినవి.... 2లక్షల54వేల357 మందికి రూ.376.57కోట్లు ఇచ్చారు. రూ.337 కోట్లు లక్ష్యం కాగా, రూ.376 కోట్లు ఇచ్చారు. లక్ష్యానికి మించే బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయి. బ్యాంక్ లింకేజీ రూ. 176.63 కోట్లు లక్ష్యం కాగా, రూ.193.19 కోట్లు బ్యాంకు వారు ఇచ్చారు. బ్యాంకులు ఇతోదికంగా ముందుకు వస్తున్నాయి. ప్రస్తుత సంవత్సరానికి ఫిజికల్ టార్గెట్ 2లక్షల40వేలు కాగా, ఫైనాన్షియల్ అవుట్‌లే 346.24. గ్రౌండైనవి 2,79,626 instead of 2,40,094 crores. Financial outlay చూస్తే, 340.45, instead of 386.24 ఇప్పటి వరకు. అందుకని బ్యాంకులు ముందుకు రావడం లేదని అనడం అవాస్తవం. బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. ఈ సంవత్సరం బ్యాంక్ లింకేజీ చూస్తే, అవుటాఫ్ రూ. 182.50 కోట్లకు గ్రౌండింగ్ చూస్తే, రూ.150.81కోట్లు వచ్చింది. అంటే, బ్యాంకులు ముందుకు రావడం

లేదన్నది అవాస్తవం. పావలా వడ్డీకి ఋణాలు ఇవ్వడం వల్ల, సబ్సిడీని రూ.30వేలకు పెంచడం వల్ల, బ్యాంకులు ఇతోదికంగా ముందుకు వస్తున్నాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## బత్తాయి రైతులకు నష్టపరిహారం

ప్రశ్న నెం.218 (1991)

శ్రీ కె.నారాయణరెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని బటేవియా రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించడంలో తీవ్ర జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా :

ఆ) అరటి మొక్కల రైతులతో పోల్చుకుంటే బటేవియా రైతులకు మంజూరు చేసిన నష్ట పరిహారం చాలా తక్కువన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా:

ఇ) బటేవియా రైతులకు నష్ట పరిహారాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా:

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

అ) లేదండి.

ఆ) లేదండి. రెండు పంటలను పోల్చడానికి వీలు లేదు.

ఇ) ఈ) బత్తాయితో సహా ఉద్యానవన పంటలకు సహాయాన్ని పెంచడం కోసం 12.10.2009 తేదీన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడమయింది. కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందవలసి ఉంది.

శ్రీ కందుల నారాయణరెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రి గారు పెద్ద భూస్వామి అని అందరూ అనుకొంటారు. ఆయన అన్ని రకాల పండ్లతోటలు కల వారికి సమ న్యాయం చేస్తూ, మా బత్తాయి రైతుల విషయంలో ఆయన తీరని అన్యాయానికి గురిచేస్తున్నారని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి. మంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ కందుల నారాయణరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలోని బటేవియా రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించడంలో తీవ్ర జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా అని అడిగితే మంత్రిగారు లేదండి అని సమాధానం చెప్పారు. ఇది పచ్చి ★★ *

మిస్టర్ స్పీకర్ : మీరు కొత్తగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు . 'సత్యదూరమైనది' అని చెప్పాలి. ★★అన్న పదాన్ని వాడరాదు. It is unparliamentary. It will not go on record.

---

* Expunged as ordered by the Chair

శ్రీ కందుల నారాయణరెడ్డి : సరే. సత్యదూరం సార్. గతంలో ప్రభుత్వం రూ.46 కోట్లను పండ్ల తోటలకు నష్ట పరిహారం క్రింద మంజూరు చేసింది. ఏప్రియల్, మే, జూన్ మాసాల్లో వచ్చిన డ్రౌట్ పిరియడ్‌లో చనిపోయిన పండ్లతోటలకు నష్ట పరిహారాన్ని అనౌన్స్ చేశారు. దాంట్లో బత్తాయి తోటలకు ఇతర తోటలకు కూడా సాంక్షన్ చేయడం జరిగింది. రైతులు ఈ నష్ట పరిహారం సొమ్మును తీసుకోడానికి ఆశతో ట్రెజరీలకు వెళితే, వారు ప్రభుత్వం నుండి మాకు ఆర్డర్స్ రాలేదు, ఫ్రీజింగ్ ఉందని చెపుతున్నారు. నేటి వరకు బత్తాయి రైతులకు ఒక్క రూపాయి కూడా రాలేదు. ఇది వాస్తవం. మన రాష్ట్రంలో 50వేల ఎకరాల్లో బత్తాయి తోటలు చనిపోవడం జరిగింది. అరటి మొక్కల రైతులతో పోల్చుకుంటే, బటేవియా రైతులకు మంజూరు చేసిన నష్ట పరిహారం చాలా తక్కువన్న విషయం వాస్తవమేనా అని అడిగితే, ఆ విధంగా పోల్చడం తగదని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇది ఎంతవరకు సమంజసమో మీరూ ఒకసారి ఆలోచించాలి. ఒక బత్తాయి చెట్టుకి గుంత తీసి ఐదు సంవత్సరాలు....

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి. పాయింట్‌ని డైరెక్టుగా అడగండి.

శ్రీ కందుల నారాయణరెడ్డి : ఈ బత్తాయి చెట్లకు తొలుత గుంట తీయాలి, తరువాత చెట్లు నాటాలి. ఎరువులు వేయాలి. ఈ విధంగా ఐదు సంవత్సరాలు కాపాడితే గానీ.... ఇంట్లో సొంత పెళ్లాన్ని చక్కగా చూసుకొన్నాట్లు చూసుకోవాలి. కాకపోతే, రైతులు ఈ బత్తాయి చెట్లను పెళ్లాం కంటే కూడా ఎక్కువగా చూస్తారు. ఇది వాస్తవం సార్. నాకు కూడా పది ఎకరాల్లో బత్తాయి తోట ఉంది. దీనికి ఎకరానికి ఐదు సంవత్సరాలకు రూ. 50వేలు అవుతుంది. అరటి తోటకు కూడా రూ.50 వేలు అవుతుంది. అయితే, నష్ట పరిహారం ఇచ్చే సమయంలో హెక్టారు బత్తాయి చెట్లకు తొమ్మిదివేల రూపాయలు, అరటి చెట్లకు 24 వేల రూపాయలు ఇస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. హెక్టారుకి తొమ్మిది వేలు అంటే చెట్టుకి 36 రూపాయల చొప్పున వస్తుంది. ఒక చెట్టుకి 36 రూపాయలంటే.... కిలో కంది పప్పు కూడా రాదు.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ వేయండి.

శ్రీ కందుల నారాయణరెడ్డి : ఈ పరిస్థితుల్లో బత్తాయి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందా లేదా? ఈ బత్తాయి చెట్ల నష్టపరిహారం అంచనా వేయడంలో కూడా విపరీతమైన అన్యాయం చేస్తున్నారు. నష్ట పరిహారం అంచనాలు వేయమని అధికారులను ....

మిస్టర్ స్పీకర్ : బత్తాయి తోటల నష్ట పరిహారం పెంచాలి అంతేనా ఇంకేమైనా ఉందా?

శ్రీ కందుల నారాయణరెడ్డి : అంతేనండి. కొత్త సభ్యులం. మమ్మల్ని చెప్పనీయండి. నష్ట పరిహారాన్ని అంచనా వేసే నిమిత్తం అధికారులను ఫీల్డ్‌పైకి పంపించారు. ఏప్రియల్, మే మాసాల్లో బత్తాయిలు చనిపోతే ఆ చెట్లను రైతులు కొట్టేసుకొని, ఆ పొలంలో వుడ్ పెట్టుకొంటాడు. పొగాకు ఫ్యాక్టరీలకు ఆ వుడ్‌ని అమ్ముకొంటే రెండు, మూడు వేలు వస్తాయి, వాటిని ఎందుకు అట్టే పెట్టుకోవాలని, అమ్ముకొంటే, అధికారులు ఆలస్యంగా వచ్చి 'మీరు అసలు బత్తాయి చెట్లు వేయలేదు, మోసం చేస్తున్నారు.' అంటున్నారు. రైతులను పరిగణనలోకి తీసుకోకుండా మోసం చేయడం జరిగింది. ఈ విధంగా రైతులకు నష్టం జరుగుతోంది. అరటి రైతుకి 24వేల

రూపాయలు ఏరకంగా ఇస్తారో, అదే మాదిరిగా బత్తాయి రైతుకి నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. నష్టపోయిన రైతాంగానికి చెల్లింపులు జరిపేందుకు ట్రెజరీల్లో బిల్స్ విడుదల చేయాలని కోరుతున్నాను.

ఉ. 11.40

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, 16,998 హెక్టార్స్ భూమిలో ఈ బత్తాయి తోటలు కరువు వల్ల ఎండిపోవడం జరిగింది అధ్యక్షా. దానికి సంబంధించి రూ. 43 కోట్ల 57 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీని రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పటికే మెదక్, క ర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ఆ ఇన్‌పుట్ సబ్సిడీ డిస్ట్రిబ్యూషన్ జరుగుతున్నది. మిగిలిన జిల్లాలలో ట్రెజరీ నుంచి బిల్స్ రిలీజ్ కావలసి వుంది. అది కూడా రిలీజ్ చేయించి మిగిలిన జిల్లాలలో రైతులకు యివ్వడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి జేస్తున్నాను.

గౌరవ సభ్యులు అరటికి రూ. 24 వేలు యిస్తున్నారు. బత్తాయికి రూ. 9 వేలు మాత్రమే యిస్తున్నారు, అంటే అరటికి ఎక్కువ యిస్తున్నాము, బత్తాయికి యివ్వడం లేదు అంటున్నారు. నేను అరటిని బత్తాయిని పోల్చడానికి వీలు లేదని నారాయణ రెడ్డి గారితో ఎందుకన్నానంటే, అరటి ఒక హెక్టారులో సాగు చేయాలంటే రూపాయలు రెండున్నర లక్షలు ఖర్చు వస్తుంది. బత్తాయిని సాగు చేసేందుకు ఒక లక్షా 30 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. అందుకని పోల్చవద్దు అన్నాను. అది కంపేరిటివ్‌గా చెప్పాను. కాని ఒక రైతుగా నన్ను అడిగితే ఈ రూ. 24 వేలూ, ఆ రూ. 9 వేలూ కూడా తక్కువే అని చెబుతాను. నష్టపోయింది పూర్తిగా గతంలో యిచ్చిన సందర్భంలేదు. ఇప్పుడు కూడా అంతా యివ్వడం సాధ్యం కాదు. కాకపోతే యిదే బత్తాయికి గతంలో హెక్టారుకు రూ. 3 వేలు వుండేది. ఇప్పుడు దానిని రూ. 9 వేలకు పెంచడం జరిగింది. దీనిని మరింత పెంచాలి రూ. 15 వేలకు పెంచాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి యిప్పటికే మేము రాయడం జరిగింది. We are awaiting for their orders. అలాగే గౌరవ సభ్యులు ఈ ఎన్యుమరేషన్ సరిగా చేయడం లేదని చెప్పారు. వాళ్లు ఎన్యుమరేట్ చేయడానికి వెళ్లే లోపు పొగాకు బ్యారెల్స్‌ను కట్టెల కోసం అమ్ముకున్నారని చెబుతున్నారు. దయచేసి గౌరవ సభ్యులను కోరేది అలాంటి వివరాలుంటే మాకు యివ్వండి. మళ్లీ మా ఆఫీసర్సుకు, కలెక్టర్సుకూ పంపించి, అది వెరిఫై చేయించి అటువంటివుంటే తప్పకుండా ఎన్యుమరేట్ చేయిస్తాము.

## ఆదర్శ గిరిజన ఆశ్రమ పాఠశాలలు

ప్రశ్న నెం . 219

సర్వశ్రీ ఎ.సురేష్ (ఎర్రగొండపాలెం), , ఎం. ఉగ్రనరసింహా రెడ్డి(కనిగిరి), ఎ. కృష్ణ మోహన్(చీరాల – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) కేంద్ర ప్రభుత్వ నిధుల కింద రాష్ట్రంలో మోడల్ గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలను ఆరంభించడానికి

ప్రతిపాదనలేవైనా వున్నాయా;

ఆ) అయితే, ఎప్పటిలోగా వాటిని ప్రారంభించడమవుతుంది. ;

ఇ) ఇటువంటి పాఠశాలలలో ఒక దానిని యెర్రగొండపాలెంలో లేదా ప్రకాశం జిల్లాలో ఆరంభించేందుకు ప్రతిపాదన ఏదైనా వుందా?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పి. బాలరాజు ):**

అ) అవునండీ.

ఆ) ఎనిమిది ఏకలవ్య మోడల్ స్కూళ్లు ఇదివరకే పని చేస్తున్నాయి. 3 నూతన స్కూళ్లకోసం ప్రతిపాదనను 06.01.2010 తేదీన సమర్పించడమయింది. సదరు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం

చురుకుగా పరిశీలిస్తున్నది.

ఇ) అవునండీ. ప్రకాశం జిల్లా దోర్నాల వద్ద ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ ఎం. ఉగ్ర నరసింహా రెడ్డి : థేంక్యూ సార్. ప్రకాశం జిల్లాలో ఈ ట్రైబల్స్ ఎర్రగొండపాలెం నియోజక వర్గం, అదే విధంగా గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాలలో ఎక్కువ వుంటారు సార్. ముఖ్యంగా మా ప్రకాశం జిల్లాలో 2 వేల 970 మంది విద్యార్థులు గిరిజన విద్యార్థుల వసతి గృహాలలో వుంటున్నారు సార్. గత బడ్జెటులో రూ. 3 కోట్లు శాంక్షన్ చేస్తే, రూ. 3 కోట్ల 10 లక్షల ఎక్స్‌పెండిచర్ పెట్టడం జరిగింది. దానిని కూడా యింకా పెంచవలసిందిగా మంత్రి వర్యులను కోరుతున్నాం సార్.

అదే విధంగా 7 వ తరగతి వరకూ రూ. 475 స్కాలర్‌షిప్‌గా యిస్తున్నారు సార్. మీకు తెలుసు సార్, ఆర్థికంగా ఈ గిరిజన విద్యార్థులు ఎంత యిబ్బం దులు పడుతున్నారో. వారికి మనం యిచ్చే స్కూల్ యూనిఫార్మ్స్ తప్ప వేరే బట్టలు లేక, మనం యిచ్చే బట్టలను ఉపయోగిస్తున్నారు. అవి చిరిగి పోయి స్కూల్సుకు రావడానికి కూడా బాగా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి మనం యిచ్చే బట్టలను కూడా పెంచాలని కోరుతున్నాను సార్. 8 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ రూ. 575 యిస్తున్నారు. అదే విధంగా బాగా చదువుకునే వారికి కార్పొరేట్ స్కూల్స్‌లో ఎడ్యుకేషన్ యిప్పిస్తామని చెప్పి వున్నారు. ఇంతవరకూ ఎంత మంది విద్యార్థులకు ఆ అవకాశం కల్పించారు, ఎంతమంది అక్కడ చదువుతున్నారన్న వివరాలను కూడా మంత్రి గారు తెలియజేయాలి సార్.

అదే విధంగా అది అటవీ ప్రాంతం కాబట్టి, డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ఎక్కువగావస్తూ వుంటాయి. కాబట్టి ఆరోగ్య పరంగా కూడా అక్కడున్న విద్యార్థులకు, అంటే ఈ ట్రైబల్ స్కూల్సులో చదివే విద్యార్థులకు ప్రైవేటు హాస్పటల్స్‌లో ఉచితంగా వైద్యం చేయించాలని పోతే ఇన్స్యూరెన్సు వుందా అని

అడుగుతున్నారు. ప్రభుత్వం ప్రైవేటు హాస్పటల్స్‌లో ఆ ప్రొవిజన్ పెట్టి వున్నారు. కాని అక్కడి వారు ఎవరూ దానిని ఆచరణలో పెట్టడం లేదు. విద్యార్థులు వెళ్లినప్పుడు తప్పనిసరిగా డబ్బు చెల్లించవలసిందిగా కోరుతున్నారు. కాబట్టి అలా డబ్బు చెల్లించే విధానం లేకుండా వుండేట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి సార్.

అలాగే, మంత్రి గారు తమ సమాధానంలో ఆల్ రెడీ ఎగ్జిస్టింగ్ 8 స్కూల్సు వచ్చాయని చెప్పారు. ఈ స్కూల్సుకు ఎన్నింటికి ప్రభుత్వ భవనాలు వున్నాయి? అలాగే పర్మినెంట్ భవనాలు లేక ప్రైయివేటు బిల్డింగ్సులో వుండటం మూలంగా , అదంతా అటవీ ప్రాంతం కావడం మూలంగా పాములు, పురుగులు కుట్టి చాలా మంది విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారు.

అంతేగాకుండా,అక్కడ ఆ స్కూల్సులో పర్మినెంట్ స్టాఫ్ లేరు. ఉన్న స్టాఫ్ కూడా ఎక్కడో వుండటం జరుగుతోంది. వారు స్కూల్సుకు రావడంలో ఆలస్యం జరుగుతోంది. దానితో స్టాఫ్ స్కూలుకు వచ్చే సరికి పిల్లలు స్కూలులో వుండని పరిస్థితి అక్కడ వుంటోంది. దయచేసి మంత్రి గారు ఈ విషయాలన్నిటినీ నోట్ చేసుకుని తగు విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు యిక్కడ 8 ఏకలవ్య గురుకుల పాఠశాలలు , 3 కాలేజీలు వున్నాయని తెలియజేస్తున్నాను. వాటిన్నిటికీ కూడా ప్రభుత్వ పరంగా భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది అధ్యక్షా. చాలా మటుకు ప్రభుత్వ భవనాలలోనే పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయి.

ఒక్క కరీంనగర్ జిల్లా మర్రివాడలో వున్నటువంటి పాఠశాల భవనం పని మాత్రమే యిప్పుడు జరుగుతున్నది. వాటికి సంబంధించి నిధులు మంజూరు చేసినటువంటి తూర్పు గోదావరి జిల్లా పై రామవరం బాలికల కొరకు రూ. 3.30 కోట్లు, నెల్లూరు కొడవలూరు బాలికల కొరకు రూ. 3.30 కోట్లు, వరంగల్ లో కొరవి బాలికల కొరకు రూ. 3.30 కోట్లు, కరీంనగర్ ఎల్లారెడ్డి పేట బాలురకు రూ. 3 కోట్లు, కరీంనగర్ మర్రిమళ్ల బాలురకు రూ. 3 కోట్లు, మహబూబ్‌నగర్ – బాలానగర్ బాలురకు రూ. 3 కోట్లు, నిజామాబాద్ గాంధారీ బాలుర కొరకు రూ. 3 కోట్లు, ఆదిలాబాద్ – నాగోలు బాలుర కొరకు రూ. 3 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది.

అలాగే 10 వ తరగతిలో ఎవరికైతే మంచి మార్కులు వచ్చాయో వారు బాలురు గాని, బాలికలు గాని వారందరికీ కార్పొరేట్ కాలేజీలలో ఉచిత ప్రవేశం కల్పించి ,మంచి విద్యను వారికి అందించడం జరుగుతోంది. ఆ రకంగా 4 వేల 600 పై చిలుకు గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఈ రోజు విద్యను పొందుతున్నారని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, రాజీవ్ గిరి బాల రక్షా స్కీం ద్వారా గురుకులాలలో చదువుతున్న గిరిజన బాలబాలికులకు ఇన్స్యూరెన్సు స్కీమ్‌ను కూడా వర్తింపజేయడం జరుగుతోంది. దాని ద్వారా వారికి వైద్య సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను . అలాగే ప్రైవేటు హాస్పటల్స్‌లో కూడా వారికి చికిత్స అందజేయడం జరుగుతుందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రెవిన్యూశాఖలో రికార్డుల నిర్వహణ

ప్రశ్న నెం.**220(1502)**

సర్వశ్రీ ఎం . చంద్ర శేఖర్ రెడ్డి(ఉదయగిరి),ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు రూరల్), ఎం. మహీధర్ రెడ్డి, జి. రవి కుమార్, ఎం . ఉగ్ర నరసింహా రెడ్డి, కె. వెంకటరామి రెడ్డి(ధర్మవరం), ఎం . శ్రీధర కృష్ణా రెడ్డి (నెల్లూరు సిటి) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని రెవిన్యూ శాఖలో రికార్డులను సక్రమంగా నిర్వహించడం లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో రికార్డులు కనపడకుండా పోతున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని రెవిన్యూ శాఖ ఇపరిపాలనా భవనాలు శిథిలావస్థలో వున్నాయనే విషయం కూడా వాస్తవమేనా;

ఈ) ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాద రావు) :**

అ) లేదండీ.

ఆ) అవునండీ. 10 శాతంఫీల్డ్మ్యాపులు,(టిప్పన్‌లు/ఎఫ్.ఎమ్.బి.లు) 4 శాతం గ్రామ మ్యాపులు, 16.8 శాతం సెట్వారులు/ ఆర్ఎస్ఆర్‌లు మాత్రమే కనిపించడం లేదు.

ఇ) అవునండీ. వాకాడు, నాయుడుపేటలలోని రెండు భవనాలు శిథిలావస్థలో వున్నాయి.

ఈ) పాత భవనాలకు మరమ్మత్తులను దశల వారీగా చేయడం కోసం చర్యను ప్రారంభించడమవుతుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా రెవిన్యూ మినిస్టరుగా ధర్మాన ప్రసాద రావు గారు అయినప్పటి నుంచీ కూడా ఈ కంప్యూటరైజేషన్ అనే దానినిప్రారంభించారు. అదే విధంగా శిథిలావస్థకు చేరినటువంటి కొన్ని రెవిన్యూ బిల్డింగ్సును ఆధునికీకరించడంలో వారు చేసిన సహాయానికి మీ ద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఒక్క విషయాన్ని నేను మీ ద్వారా తెలియజేయ దలచుకున్నాను. రెవిన్యూ శాఖలో వుండేటువంటి రికార్డుల విషయం వారికి తెలియజేయదలచుకున్నాను. ' పరవాణ్ణంచెడ్డా, మాగాణీ చెడ్డా అవి పక్కానికి పనికి రావు ' అనే సామెత ఎంత కరెక్టో, ఈ రెవిన్యూ రికార్డులు సరైనటువంటివి కనుక లేకపోతే ఆ శాఖకు కూడా అదే విధమైనటువంటి చెడు జరుగుతుందనే మాట వాస్తవం .

ఉ.11.50

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: కం. : రెవెన్యూ శాఖలో వస్తున్న మార్పులు, మునసబ్‌లు, కర్ణాలు, గ్రామసహాయకులు ఎ.ఓ.లుగా, పంచాయితీ కార్యదర్శులుగా, వి.ఆర్.ఓ.లుగా పలు రకాలుగా మార్పులు జరిగే క్రమంలో కొన్ని వందల ఎకరాల ప్రాపర్టీ నష్టపోయిన మాట వాస్తవం. రెవెన్యూ శాఖలో ఉదాసీనత ఉంది ముఖ్యంగా ఈ ఉదాసీనత ఎందులో ఉందంటే, సిబ్బందిపై ఉండే అధిక పనిభారం. ఉద్యోగులకు చేతకాక కాదు, చేయలేక కాదు. పనిభారం వ్యక్తి శక్తికి మించిపోతుంది. ఉదాహరణకు 6,01,600 జనాభా ఉన్న నెల్లూరులో ఏడుగురు మాత్రమే పనిచేస్తున్నారు. తహసిల్దారు, డెప్యూటి తహసిల్దారు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆర్.ఐ.లు, ముగ్గురు అటెండర్‌లు ఉన్నారు. సుమారు 7 లక్షలమంది జనాభా అవసరాన్ని తీర్చటం చాలా కష్టంగా ఉన్నది. అందుకే మా రూరల్ ప్రాంతానికి తాలూకా ఆఫీస్ ఇచ్చే అవకాశం ఉన్నదా? ఈనాడు నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఇక్కడ ఉన్న రెవెన్యూ ల్యాండ్, ఎసైన్డ్ ల్యాండ్, బి-ఫామ్ పట్టా ల్యాండ్‌లు పరాధీనం అవుతున్నాయి. వీటిని అదుపుచేయటంలో అధికారులు విఫలమవుతున్నారు. ముఖ్యంగా నెల్లూరులో 1967లో, 1952లో చనిపోయిన తహసిల్దార్ సంతకంతో ఈరోజు పట్టాలు, పాస్ పుస్తకాలు పుట్టిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. వీటన్నింటికీ కారణం ఇకా కంప్యూటరైజేషన్ కార్యక్రమం పూర్తికాకపోవటమే. మంత్రివర్యులు చాలా ప్రాంతాలలో కంప్యూటరైజేషన్ చేయటం జరిగింది. నెల్లూరులో కూడా కంప్యూటరైజేషన్ ఎప్పటిలోగా మొదలుపెడతారో తెలియచేయవలసినదిగా కోరుతున్నాము. రూరల్ ప్రాంతానికి తాలూకా ఆఫీస్ తప్పకుండా శాంక్షన్ చేయాలని కోరుతున్నాము. రెవెన్యూ తాలూకా ఆఫీసులలో సిబ్బంది కొరత నివారించటానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఇతర శాఖలతో రెవెన్యూ శాఖను అనుసంధానించే ఆన్‌లైన్ విధానాన్ని ఏదైనా చేపడతారా అని అడుగుతున్నాను. ముఖ్యంగా రూరల్ ప్రాంతానికి కావలసిన తాలూకా ఆఫీస్ మరొకదానిని శాంక్షన్ చేయమని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు మంచి పద్ధతిని ఎంచుకున్నారు. శాసనసభలో ఆయన ఏదైనా ఒకటి సాధించుకోవాలనుకుంటే ముందు మంత్రిగారితో నాలుగు మంచి మాటలు మాట్లాడటం, తరువాత ఒక డిమాండ్ పెట్టటం చేస్తున్నారు. మంచి పద్ధతే, అందరు సభ్యులు వారిని ఆదర్శంగా తీసుకోవాలి అనుకుంటున్నాను. వారు ఇప్పుడు అడిగిన ప్రశ్నలో ఒక క్రొత్త తహసిల్‌ను క్రియేట్ చేయమని అడిగారు. నెల్లూరు జిల్లా హెడ్‌క్వార్టర్ కనుక పనిభారం పెరిగింది, రెవెన్యూ వినియోగదారుల సౌకర్యార్థం ఇంకొక తహసిల్ క్రియటే చేయమని అడుగుతున్నారు. దీనిపై ప్రభుత్వంలో ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకోవటం జరిగింది. రూరల్

ఏరియాస్‌నుండి పెద్దయెత్తున అర్బన్‌కు మైగ్రేషన్ ఉంది కనుక, రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన తహసిల్స్‌లో కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సీనియర్ ఆఫీసర్స్‌తో ఒక కమిటి వేసింది, వారి రికమండేషన్స్ తీసుకున్నది. దాని ప్రకారం కొన్ని అర్బన్ ఏరియాస్‌లో తహసిల్స్ ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నెల్లూరును కూడా అందులో కన్సిడర్ చేస్తామని వారికి మనవిచేస్తున్నాను. తహసిల్ వారికి వస్తుంది. అయితే ఈ సంవత్సరమే ఇవ్వటానికి ఒక చిన్న ఇబ్బంది ఉన్నది. మొన్ననే ఒక క్వశ్చన్ సందర్భంలో చెప్పాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు దేశంలో 2010 స్టాటిస్టిక్స్ కలెక్ట్‌చేసే కార్యక్రమంలో ఉన్నారు. అందువలన ఫ్రీజింగ్ అమలులో ఉన్నది. ఏ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌లోనైనా మార్పులు చేయటానికి వీలులేదు కనుక, ఈ ఫ్రీజింగ్ మార్చ్ 31, 2011కు అయిపోతుంది కాబట్టి తరువాత వెంటనే నెల్లూరుకు ఇంకొక తహసిల్ ఇచ్చి వారి పనిభారం తగ్గించి, ఆ ప్రాంతంలో ఉండేటువంటి రెవెన్యూ వినియోగదారులకు సౌకర్యం కల్పించటం సభ్యుల కోరిక మేరకు చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రెవెన్యూ రికార్డ్స్‌గురించి వారు అడిగారు. చాలా ఇన్ఫర్మేషన్ ఉంది. గడచిన 5 సంవత్సరాలుగా పెద్ద ఎఫర్ట్ చేశాము. వారు చెప్పినదానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. రాష్ట్రం అంతటిలో సమగ్రమైన సర్వే జరపవలసిన అవసరం ఉన్నది. కొన్ని ప్రాంతాలలో 80, 90, 100 సంవత్సరాలు అయినది. కాబట్టి రెవెన్యూ రికార్డ్స్‌ను అప్ టు డేట్ చేయటానికి ఒక పెద్ద ప్రక్రియను చేపట్టాము. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ జరుగుతున్నది. ఇది చాలా కష్టమైన పని. కాని ఇది చేయకపోతే ఇప్పుడు ఉన్న సమస్యలకు పరిష్కారం దొరకదు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క విధంగా కొన్ని బేస్ రికార్డ్స్ మాయం అయిపోయాయి. అవన్నీ వెరిఫైచేసి రెక్టిఫై చేయటానికి చేయవలసిన ప్రయత్నం అంతా చేస్తున్నాము. సర్వే మాత్రమే దీనికి శాశ్వత పరిష్కారం కాబట్టి ఈ సర్వేకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. అవసరమైన డబ్బు ఫేజ్డ్ మ్యానర్‌లో రిలీజ్‌చేసి రెక్టిఫైచేసే కార్యక్రమం జరుగుతున్నది. నెల్లూరులో అప్‌డేషన్‌గురించి చెప్పారు. నెల్లూరులో ఎవైలబుల్‌గా ఉన్న రికార్డ్స్‌ను చాలావరకు ఇప్పటికే స్కానింగ్ చేయటం జరిగింది. ఉన్నవన్నీ ఇప్పటికే భద్రపరచటం జరిగింది. ఎక్కడైనా మిస్ అయినవి ఉంటే ఏమిచేస్తున్నామంటే మద్రాస్ ప్రెసిడెన్షియల్ ప్రకారం ఉన్నవాటిని తీసుకుని రెక్టిఫైచేసే ప్రయత్నం చేస్తున్నాము. మనవద్ద ఉన్న సిబ్బందితోనే ఆ ప్రయత్నం చేస్తున్నాము. ఈ ప్రయత్నంవలన కొంత రికార్డ్ బిల్డప్ అవుతుంది, అప్‌డేషన్ కొంత సాధ్యమౌతుంది. దీనికి కొంత సమయం పడుతుంది. వాకాడు, నాయుడుపేటలలో రెండు బిల్డింగ్స్‌గురించి అడిగారు. ఇవి శిథిలావస్థలో ఉన్నాయి. అవకాశం ఉన్న మేరకు ఈ రెండు బిల్డింగ్స్‌ను టేకప్‌చేసి వినియోగదారులకు అనుకూలంగా చేసే ప్రయత్నం చేస్తాము.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

MR. SPEAKER: Short Notice Questions postponed for a further date. We are moving on to Zero Hour, T. Narasimham garu.

# జీరో అవర్

శ్రీ తోట నరసింహం (జగ్గంపేట): అధ్యక్షా, మా జగ్గంపేట నియోజకవర్గంలో దాదాపు 30, 40 గ్రామాలు ఉన్నాయి. ఇది అప్‌ల్యాండ్ ఏరియా. అక్కడ ఫైర్ స్టేషన్ necessity చాలాచాలా ఉన్నది. ఇటీవల కాలంలో చాలా ప్రమాదాలు జరగటం, ఫలితంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతున్నది. దీనిపై నేను గత అసెంబ్లీలో ప్రస్తావించటం, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికి కూడా రిప్రజెంటేషన్ ఇవ్వటం కూడా జరిగింది. అక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వ సమయంలోనే కోరటం జరిగింది. చాలా పేద గ్రామాలు, మరీ ముఖ్యంగా పూరి గుడిసెలలో అనేకమంది పేదలు నివాసం ఉంటున్న ప్రాంతం మా ప్రాంతం. జగ్గంపేటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయటం కోసమని కొన్ని నెలల క్రితం రాష్ట్ర స్థాయి అధికారులు కూడా పర్యటించారు. జగ్గంపేటలో ఫైర్ స్టేషన్ శాంక్షన్ అయినదని ఎనౌన్స్ చేయటం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన జగ్గంపేటలో ఈ ఫైర్ స్టేషన్‌ను యుద్ధప్రాతిపదికమీద ఏర్పాటుచేయవలసినదిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత(హోంశాఖమంత్రి): గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. తగు సమాధానం పంపించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎమ్. రాజేష్‌కుమార్: పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతానికి సంబంధించిన వ్యవసాయరంగం అంతా విద్యుత్‌మీద, బోర్లమీద ఆధారపడి ఉంది. మనం ఇస్తున్న ఈ ఫ్రీ విద్యుత్‌వల్ల సన్న, చిన్నకారు రైతులు, అంటే అర ఎకరం, ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులు కూడా బోర్లు వేసుకుని, బోర్లమీద వ్యవసాయం చేస్తున్నారు. రెండు పంటలు కాదు, మూడు పంటలు కూడా పండించుకోవటానికి రెడీగా ఉన్నారు. కాని సమ్మర్ స్టార్ట్ అయిన దగ్గరనుండి ఈ మెట్ట ప్రాంతంలో విద్యుత్ సమస్యలు పెరిగి రైతులందరూ కొంచెం ఇబ్బందులుపడుతున్న మాట వాస్తవం. పశ్చిమగోదావరి జిల్లా మెట్ట ప్రాంతానికి సంబంధించి విద్యుత్ సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వం ఏదైనా ప్రత్యేక ప్రణాళికతో ముందుకువచ్చి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(చిన్నతరహానీటిపారుదల శాఖమంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాము, తగు సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: అధ్యక్షా, జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలకు సమాధానాలు రావటంలేదు.

MR. SPEAKER: Members are complaining that answers to the issues raised by them during Zero Hour are not reaching them. I am once again directing the Government to take necessary care about this aspect and see that the answers should reach the concerned Members within the specified time. It is very important. I am directing the Government to take note of it.

Dr. J. GEETHA (Minister for information ): Sir, we certainly make sure that your directions are implemented scrupulously.

శ్రీ కె. శ్రీనివాస్ (కోడూరు): అధ్యక్షా, మా కడప జిల్లాలో మా రైల్వేకోడూరు నియోజకవర్గంలో కోడూరు-బొమ్మవరం 25 సంవత్సరాలనుండి బస్సు సర్వీసు నడుస్తున్నది. 2009 జనరల్ ఎలక్షన్ అయిన తరువాత రెండు కమ్యూనిటీలమధ్య గలాటావలన బస్ సర్వీస్ స్టాప్ చేశారు. మేము ఆర్.ఎమ్., ఆర్టీసివారిని పదేపదే అడిగాను, లెటర్ పెట్టాము. కాని ఆర్.ఎమ్. సరిగా రెస్పాండ్ అవ్వలేదు. ఇటీవలన మంత్రిగారికి కూడా నేను ఒక లెటర్ పెట్టాను. అక్కడ బస్ సౌకర్యం లేనందువలన ప్రైవేట్ ఆటోలు, జీపులు తిరుగుతున్నాయి. ఆ ఏరియా మంగంపేట గనులకు సంబంధించినది. ఆటోలు, ప్రైవేటు వెహికిల్స్‌వలన అనేక యాక్సిడెంట్స్ అక్కడ జరుగుతున్నాయి. 5 రోజుల క్రితం కూడా యాక్సిడెంట్ జరగటంవలన స్విమ్స్‌లో ఎనిమిదిమందిని జాయిన్ చేశారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. బస్ సర్వీస్‌ను పునరుద్దరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ రెండు కమ్యూనిటీలమధ్య గొడవలు జరిగాయి. 25 సంవత్సరాలనుండి కోడూరు-బొమ్మవరం బస్ సర్వీస్ ఉన్నది. గలాటా జరిగే మూడు నెలలముందు అరుంధతివరకు వేశారు. అక్కడ కమ్యూనిటి వార్ జరిగింది. మూడు నెలలుపాటు బస్‌ను అక్కడ వరకు నడిపారు. బస్ సర్వీస్‌ను అక్కడవరకు కాకుండా 25 సంవత్సరాలపాటు నడిస్తున్న కోడూరు-బొమ్మవరం వరకు పునరుద్దరించమంటున్నాము. ఈ బస్ ఎంత త్వరగావేస్తే అంత త్వరగా యాక్సిడెంట్స్, గలాటా నివారించినవారము అవుతాము.

శ్రీమతి పి. సబిత: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. సంబంధిత మంత్రిద్వారా తగు చర్య తీసుకోవటం జరుగుతుంది.

మ.12.00

శ్రీ డి.కృష్ణ దాస్(నర్సన్నపేట)ః అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలో అన్ని క్రీడాంశాలకు సంబంధించి అనేక మంది క్రీడాకారులున్నారు. అయితే వారి ప్రావీణ్యతను పెంచటానికి అవసరమైన కోచెస్ లేని కారణంగా వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దటానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. నేను సంబంధిత మంత్రి గారిని కోరేదేమంటే అన్ని క్రీడాంశాలకుసంబంధించిన కోచెస్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అట్లాగే మా నరసన్నపేట నియోజకవర్గంలో ఒక మిని స్టేడియం ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి.బాలరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా గౌరవ సభ్యులకు తగు సమాచారం పంపించడం జరుగుతుంది.

శ్రీ ఆర్.కాంతారావు(పినపాక)ః అధ్యక్షా, జీరో అవర్‌లో నాకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఖమ్మం జిల్లాలోని మారుమూల నియోజకవర్గమైన పినపాకలోని మణుగూరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ అందులో సరియైన సౌకర్యాలు లేవు. కనీసం ఒక్క బెడ్ కూడా లేని దారుణమైన పరిస్థితి అక్కడుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రి అన్న కారణంగా ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చినప్పటికి అక్కడ సరియైన సౌకర్యాలు లేకపోవటం వలన ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడాఎన్నో ఉన్నాయి. అక్కడ పోస్ట్ మార్టం రూమ్ కూడా లేని పరిస్థితి ఉన్నది. అక్కడ సౌకర్యాలు లేని పరిస్థితుల్లో పేద ప్రజలు వైద్య సేవల కోసం దూరంగా ఉన్నటువంటి భద్రాచలం, కొత్తగూడెంలలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తప్పనిసరిగా వెళ్లాల్సి రావటం వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాధ్యమైనంత త్వరలో అక్కడ బెడ్ మరియు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ(ఆరోగ్యశ్రీశాఖమంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి జవాబు పంపించటం జరుగుతుంది.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ః అధ్యక్షా, ఇది కాకినాడ ఎస్ఇజడ్ బాధిత ప్రజలు, రైతులకు సంబంధించిన సమస్య. 2005 డిసెంబర్‌లో వారి నుండి బలవంతంగా భూములను తీసుకోవటం జరిగింది. పిఠాపురం నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం, మరియు తుని నియోజకవర్గంలోని తొండంగి మండలాలకు సంబంధించిన రైతులు, రైతు కూలీలకు, ప్రజలకు బ్యాంకుల నుండి కాని, ప్రభుత్వ పరమైన సహకార సంఘాల నుండి కాని ఆర్థికపరమైన ఎలాంటి వెసులుబాటు లేని పరిస్థితి ఉంది. దీనివల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి ప్రైవేటు అప్పులు కూడా లభించటం లేదు. ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల ఆడపిల్లల పెళ్లిళ్లు కూడా చేయలేని పరిస్థితి ఉంది. అందువల్ల వాళ్లు తమ భూములను అమ్ముకోవటానికి కాని లేదా ఇతర రుణ సౌకర్యాలు పొందే విధంగా కాని వాళ్లకు తక్షణమే వెసులుబాటు కల్పించి వాళ్లను ఆదుకోవాల్సిన అవసరముందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.బాలరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి ద్వారా వారికి తగు సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ ఉజ్జిని యాదగిరి రావు(మునుగోడు)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలోని రైతాంగం మొత్తం విద్యుచ్ఛక్తి సమస్యపైన ఆందోళన చెందుతున్నది. ఎందుకంటే 15 రోజుల నుండి నెల రోజులలో రైతులకు పంట చేతికి వస్తుంది. కాని ఈ రోజు రైతాంగానికి ఏడు గంటల పాటు కరెంటును ప్రభుత్వం ఇవ్వడం లేదు. రాష్ట్రమంతటా రైతాంగం ఈ సమస్యపైన సబ్‌స్టేషన్ల ముందు ఈ రోజు ధర్నాలు చేస్తున్నారు. కనీసం ఈ నెల రోజుల పాటైనా ప్రభుత్వం రైతాంగానికి రోజుకు ఏడు గంటల చొప్పున విద్యుత్ సరఫరా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.బాలరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రివర్యుల ద్వారా వారికితగు సమాధానం పంపించటం జరుగుతుంది.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency):
جناب اسپیکر صاحب! مجلس بلدیہ،حیدرآباد کی جانب سے جوبس شیلٹرس ڈالے جارہے ہیں،وہ نا مناسب مقامات پر ڈالے جا رہے ہیں۔ اس میں خاص بات یہ ہے کہ بس شیلٹرس کے لئے ایم ۔ایل ۔ایز،ایم ۔پیز ۔ یا دیگر عوامی نمائندے جس مقام کی نشاندہی کرتے ہیں،وہاں ڈالنے کے بجائے پرائیویٹ ایجنسیاں اپنی پسند کے مقامات پر ان بس شیلٹروں کو ڈال رہے ہیں۔ جیسا کہ مہدی پٹنم رائیتو بازار کے پاس دوکانوں کے بالکل سامنے بس شیلٹرس ڈال دئے گئے۔ ان ایجنسیوں کے advertisements کے لئے ٹرافک اور دوکانوں کے کاروبار میں رکاوٹ ہورہی ہے۔ اسی طرح سے نئی سڑک،شاہ علی بنڈہ پر تین سال سے کوشش کی جارہی ہے کہ وہاں پر بس شیلٹر ڈالا جائے۔ یہ بات سمجھ میں نہیں آتی کہ ہماری بلدیہ ایجنسیوں کے بھروسہ پر چل رہی ہے یا پھر یہ ایجنسیاں بلدیہ کے تحت چل رہی ہیں۔ ایجنسیوں والے اپنے advertisements کی خاطر پبلک کے مقامات پر،اپنا فائدہ دیکھ کر بس شیلٹرس ڈال رہے ہیں۔ ایم ۔ایل ۔ایز وغیرہ کی شفارش کے مطابق جہاں عوام کی ضرورت ہے،وہاں بس شیلٹرس نہیں ڈالے جارہے ہیں۔ بلدیہ کس طرح سے اتنی محکوم اور مجبور ہوگئی ہے کہ وہ ان ایجنسیوں کے تابع ہو کر چل رہی ہے؟ میں آپ کے ذریعہ اس بات پر سخت احتجاج کرتا ہوں،اور مطالبہ کرتا ہوں کہ عوامی منتخب نمائندوں کی سفارش کے مطابق جہاں پر عوام کی سہولت اور ضرورت ہو،وہاں پر بس شیلٹرس ڈالے جائیں۔ بلدیہ صرف ایجنسیوں کے اشارے پر کام کررہی ہے،اس کو ختم کیا جانا چاہئے۔ عوام کی سہولت کے لئے شہر میں کئی جگہ بس شیلٹرس کی ضرورت ہے۔ وہاں پر ایم ۔ایل ۔ایز وغیرہ جس جگہ کی نشاندہی کرتے ہیں،اسی جگہ پر بس شیلٹرس ڈالنا چاہئے۔ GHMC کے علاقہ میں بے شمار بس شیلٹرس کی ضرورت ہے۔ لوگ دھوپ میں سوکھ رہے ہیں،پانی میں بھیگ رہے ہیں،اور بس شیلٹرس کے بغیر گھنٹوں بسوں کا انتظار کررہے ہیں۔ تو میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ پبلک کی سہولت کے مقامات پر بس شیلٹرس ڈالے جائیں۔ شکریہ۔

శ్రీమతి పి.సబితః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. రాష్ట్రంలో ఈ రోజున సుమారు 33 వేల మంది హోమ్‌గార్డ్స్ పని చేస్తున్నారు. వారుపోలీసు స్టేషన్లలోనూ, ట్రాఫిక్, క్రైమ్ బ్రాంచ్, గ్రేహౌండ్స్, జైళ్లలోనూ, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్స్‌లోనూ, ఫైర్, ఏసిబి, ఆర్‌టిసి, ఎయిర్‌ఫోర్స్ వంటి అనేక శాఖలలో పని చేస్తున్నారు. వారికి రోజుకురు. 130/-ల చొప్పున మాత్రమే చెల్లిస్తున్నారు. వాళ్లకు ఆదివారాలలో కూడా సెలవు ఉండదు. సెలవు దినాలలో కూడా పని చేస్తున్నారు. మామూలుగా కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం ఆదివారం సెలవు ఉంటుంది. కాని పోలీసు శాఖలో పని చేస్తున్న వీరికి హాలిడే ఉండదు. ఒకవేళ ఆదివారం విధులకు రాకపోతే వీరికి జీతం కట్ చేస్తున్నారు. ఈ రోజు జైళ్లలో పని చేస్తున్న మహిళా హోమ్‌గార్డులు అనేక వేధింపులకు గురవుతున్నారు. వీరు ప్రతి రోజూ దాదాపు 20 కిలోమీటర్ల పైబడిన దూరం నుండి వస్తున్న పరిస్థితి ఉన్నది. వీరికి బస్ పాస్ సౌకర్యం కూడా లేదు కాబట్టి వీరికి ప్రతిరోజూ వచ్చే రు. 130/-లలో ప్రతి రోజూ 20,30 రూపాయలు కేవలం ట్రాన్స్‌పోర్టేషన్ కోసమే ఖర్చు పెట్టాల్సి వస్తున్నది.

మ.12.10

వాళ్లు వేసుకునే డ్రెస్ రోజూ వాష్ చేసుకోవడానికి రూ.20లు పోతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ.130లో రూ.40,50లు రోజూ ఖర్చవుతుంటే ఇక ఏరకంగా వాళ్లు కుటుంబాన్ని పోషించుకుంటారు? ప్రభుత్వం వీరికి మినిమమ్ వేజెస్ యాక్ట్ కూడా ఇంప్లిమెంటు చేయడం లేదు. మహిళా హోంగార్డులకు ప్రభుత్వపరంగా ఏరకమైన సహాయం అందడం లేదు. ప్రైవేటు ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో పని చేస్తున్న వారికి కూడా ప్రసూతి సమయంలో సెలవులతో కూడిన వేతనాన్ని ఇవ్వాలని యాక్ట్‌లో వుంది. అసెంబ్లీ భద్రత కోసం కాకినాడ నుంచి వచ్చి సుమారుగా 30మంది మహిళాగార్డులు ఈరోజు ఇక్కడ పని చేస్తున్నారు. కానీ ఈ మహిళా హోంగార్డులకు మాత్రం ప్రసూతి సమయంలో కూడా సెలవులు లేవు. మానవతా దృక్పథానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం పని చేస్తోంది. హోంగార్డుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వం ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేసి, మానవతా దృక్పథంతో వారికి సహాయం అందించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన సమాధానం కూడా పంపడం జరుగుతుంది.

డాక్టర్ యన్.జయప్రకాశ్ నారాయణ ః అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు పరిధిలో రెండు రకాల పరిపాలన నడుస్తోంది. ఒకటి- గతంలో వున్న మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాదు, ప్రధానంగా హైదరాబాదు రెవెన్యూ జిల్లాకు చెందినటువంటిది. రెండు-గ్రేటర్ హైదరాబాదులో కొత్తగా చేర్చబడి హైదరాబాదు నగరంలో పూర్తిగా విలీనం అయినటువంటి, గతంలో మున్సిపాలిటీలుగా వున్నవి ఇప్పుడు నగరంలో భాగంగా వున్నాయి. 37 లక్షలు, 40 లక్షలు కాస్త అటూ ఇటూ సగం సగం జనాభా వుంది. ఈ రెండూ విడివిడిగా ఉండడం చేత ఒక రోడ్డుకు అటుప్రక్కగా వుంటే అది యంసిహెచ్ ప్రాంతం-హైదరాబాదు జిల్లా . ఇటుప్రక్క వుంటే అది రంగారెడ్డి జిల్లా . దీని వల్ల ఒక ప్రాంతంలో నివాసం వుండి మరొక ప్రాంతంలో పని చేయవచ్చు. ఒక ప్రాంతంలో నివాసం వుంటే ఇంకొక ప్రాంతంలో వ్యాపారం ఉండవచ్చు . ఒక జిల్లాలో వుండి మరొక జిల్లాలో పని చేయడమవుతోంది. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదాహరణకు సివరేజ్ విషయం చూస్తే- రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో జిహెచ్‌యంసి పరిధిలో దాన్ని చూసే బాధ్యత మున్సిపల్

కార్పోరేషన్‌ది. హైదరాబాదు ప్రాంతంలోనైతే ఆ బాధ్యత హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై బోర్డుది. ఇక స్కూల్స్ విషయానికి వస్తే- రంగారెడ్డి జిల్లాలో జిహెచ్‌యంసి పరిధిలో జిల్లాపరిషత్, మండలపరిషత్ స్కూల్స్ వున్నాయి. అదే యంసిహెచ్ పూర్వభాగంలో హైదరాబాదు జిల్లాలో ఉన్నవన్నీ ప్రభుత్వ స్కూల్స్ . అక్కడేమో హెల్త్‌సెంటర్లన్నీ కూడా పిహెచ్‌సిలు, ఇక్కడేమో అర్బన్ హెల్త్ సెంటర్స్. పోలీసు విభాగానికి వస్తే- క్రైమ్ ఎక్కడైనా జరగవచ్చు, Investigation jurisdiction ఎవరిదో అర్థం కాక గందరగోళ పరిస్థితులున్నాయి. ఎంప్లాయిమెంట్ విషయానికి వస్తే- జిల్లా స్థాయిలో రిక్రూట్ కావలసిన వాళ్లు ఇక్కడ వాళ్లు అక్కడ, అక్కడి వాళ్లు ఇక్కడ, ఏమీ అర్థంగాక గందరగోళం జరుగుతోంది. గ్రామాలు, పట్టణాల మధ్య తేడా వస్తోంది. రంగారెడ్డి జిల్లాలో వున్న నగర ప్రాంతంతో రంగారెడ్డి జిల్లాలోని గ్రామ ప్రాంతాలు పోటీపడలేకపోతున్నాయి. గ్రామాలలో వున్న వాళ్లు జిల్లా ఉద్యోగాలకు పోటీ పడలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో జిహెచ్‌యంసిలో వున్న నగరం మొత్తాన్ని ఒక రెవెన్యూ జిల్లాగా ప్రకటించడం చాలా అవసరం . ఇప్పటికే చాలా ఆలస్యమయింది. పట్టించుకోకుండా తాత్సారం చేశాం . జిహెచ్‌యంసి పరిధి మొత్తాన్ని ఒక రెవెన్యూ జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రిద్వారా వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ గంపా గోవర్థన్(కామారెడ్డి) : అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వుంది. నా కామారెడ్డి నియోజకవర్గంలో గత రెండున్నర, మూడు సంవత్సరాల క్రితం సుమారు రూ.5కోట్లు ఖర్చుపెట్టి 25 గ్రామాల లో OHSR లు నిర్మించడం జరిగింది. అప్పటి నుంచి ఎలాంటి పంపింగ్ మెయిన్, డిస్ట్రిబ్యూషన్ పైపులైన్స్ లేకుండా ఆ OHSR లు ఉత్సవ విగ్రహాలుగా, దిష్టిబొమ్మలుగా మిగిలిపోయాయి. వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకరావాలి. వర్షాకాలంలో వర్షాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి సుమారు రూ. 5కోట్లు ఖర్చుపెట్టి 25 గ్రామాలలో కట్టిన OHSR లు నిరుపయోగంగా వున్నాయి. ఎస్టిమేట్స్ తయారుచేసి ఇయన్‌సి మరియు మంత్రిగారి దృష్టికి తీసుకరావడం జరిగింది. నాలుగు మండలాలలో వున్న 25 గ్రామాలకు రూ. 1.25కోట్లు వెంటనే ఖర్చు చేస్తే ఇవి వినియోగంలోకి వస్తాయి. వెంటనే ఆ మొత్తాన్ని మంజూరు చేసి మూడు సంత్సరాల క్రితం కట్టిన ఆ OHSR లను ఉపయోగంలోకి తీసుకరావాలి. గతంలో మీరు కూడా చెప్పారు, జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలకు సమాధానాలు పంపాలని ఎన్నిసార్లు చెప్పినా మంత్రులు తమ దగ్గరే పెట్టుకుంటున్నారు, పేపర్లమీదే వుండిపోతున్నాయి, ఛేంబర్లు నిండిపోతున్నాయి. మంత్రుల నుండి సమాధానాలు రావడం లేదు.

MR. SPEAKER: I have already given direction.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ వై. శ్రీనివాసరావు (గురజాల): అధ్యక్షా, 2009 అక్టోబరులో వచ్చిన వరదల వల్ల గుంటూరు జిల్లా, గురజాల నియోజకవర్గంలో దాదాపు రెండు వేల ఎకరాలలో మిర్చి పంట నష్టపోవడం జరిగింది. దాంతోబాటు ఒక రెండు వేల ఎకరాలలో ప్రత్తి పంటకు నష్టం జరిగితే ఈ మధ్యన ప్రత్తికి ఎకరాకు రూ.1800 ల నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. కానీ మిర్చి పంటకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. అదేమని అడిగితే, హార్టికల్చర్

డిపార్టుమెంటు వాళ్లు ఇవ్వాలని ఆపేశారు. కారణాలు ఏమిటో తెలియదు. ఆ వరదలలో మొత్తం పంట కొట్టుకునిపోయి రైతాంగం పూర్తిగా నష్టపోవడం జరిగింది. అక్కడ వాళ్లు కట్టుబట్టలతో మిగిలిన పరిస్థితి వుంది. కాబట్టి ఈ మిర్చిపంటకు ఎకరాకు రూ. 20వేలు తక్కువ గాకుండా హార్టికల్చర్ డిపార్టుమెంటు నుంచి నష్టపరిహారం ఇప్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వెంటనే ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రి ద్వారా సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, 2004వ సంవత్సరంలో స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు ఆదిలాబాదు జిల్లా హెడ్‌క్వార్టర్‌లో రూ.111కోట్లతో రిమ్స్ హాస్పిటల్‌ను మంజూరు చేశారు. ఆ రూ.111కోట్లలో ఇప్పటి వరకు కేవలం రూ. 45కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. రిలీజ్ చేసిన రూ.45కోట్లలో రూ.12కోట్లతో అవసరమైన ఎక్విప్‌మెంటు కొనుగోలు చేయడం జరిగింది. అయితే బిల్డింగ్స్ ఇప్పటి వరకు పూర్తి కాకపోవడంతో సదరు ఎక్విప్‌మెంటు నిరుపయోగంగా పడివుంది. ఇప్పటి వరకు కాంట్రాక్టర్ రూ. 15కోట్ల విలువ చేసే పనులు పూర్తి చేస్తే, రిలీజెస్ ఏమీ లేవు. రిమ్స్‌కు 151మంది ప్రొఫెసర్స్ గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ గానీ, ట్యూటర్స్ అవసరముంటే, ఇప్పటి వరకు కేవలం 60మంది మాత్రమే పని చేస్తున్నారు. 59 ట్యూటర్ పోస్టులు గానీ, ప్రొఫెసర్స్ పోస్టులు గానీ ఖాళీగా వున్నాయి. ఆదిలాబాదు జిల్లా తెలంగాణా ప్రాంతంలో చాలా వెనుకబడిన జిల్లా, అక్కడి నుంచి హైదరాబాదుకు రావాలంటే 300 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి రావలసి ఉంటుంది కాబట్టి అక్కడి ప్రజలు చాలా కష్టాలుపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదప్రజలే చికిత్సకోసం వెళతారు. ఐదు సంవత్సరాలైనా కేవలం రూ. 111 కోట్లు పెట్టి రూ. 45కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. రిమ్స్‌లో ఖాళీగా వున్న ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్,ట్యూటర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలో వారికి లిఖితపూర్వక సమాధానం పంపించడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీమతి పి.యం . కమలమ్మ(బద్వేల్): సార్, కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో బద్వేల్ మేజర్ పంచాయితీ. అది మున్సిపాలిటీగా డిక్లేర్ చేయబడింది. అయితే ఎలక్ట్రికల్ టారిఫ్ కన్‌సెషన్ విషయంలో సంబంధిత అధికారులు – కన్‌సెషన్ ఇస్తున్నట్లుగా మొదటి జీఓ లో చెప్పారు, అయితే అది క్యాన్సిల్ చేసినట్లుగా రెండో జీ.ఓ. ఇచ్చారు. కాబట్టి మొదటి జీ.ఓ. ను తిరిగి restore చేయవలసిందిగా ఈ పిటిషన్ ద్వారా కోరుతున్నాను.

# ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ గవిరెడ్డి రామానాయుడు (మాడుగుల): అధ్యక్షా, మా మాడుగుల నియోజకవర్గంలో మూడు మైనర్ ఇరిగేషన్ పనులున్నాయి. అవి ఒకటి- ఉర్కగెడ్డ రిజర్వాయర్, రెండు-గోరిగెడ్డ రిజర్వాయర్, మూడు-పాలగెడ్డ రిజర్వాయర్. ఉర్కగెడ్డ రిజర్వాయర్‌కు సంబంధించి మిగిలిపోయిన ఆనకట్ట డ్యాము పూర్తి చేయడానికి రూ. 183లక్షల రిక్వైర్‌మెంటు ఉంది. గోరిగెడ్డ రిజర్వాయర్‌కు రూ. 30లక్షల రిక్వైర్‌మెంటు వుంది. పాలగెడ్డ రిజర్వాయర్‌కు రూ. 29.50లక్షల రిక్వైర్‌మెంటు ఉంది.

మ.12.20

మా నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతము. వేరే వ్యవహారం లేదు. ఇది చాలా చిన్న రిజర్వాయర్. అయితే ప్రక్కన పెద్ద రిజర్వాయర్లు ఉన్నాయి. ఆ రైతులు బాగున్నారు. ఈ రిజర్వాయర్ల దగ్గర ఉన్న రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ చిన్న రిజర్వాయర్ ఎప్పటికి కంప్లీట్ అవుతుందో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: స్పెషల్ మెన్షన్.

శ్రీ ఎస్. వేణు గోపాలాచారి: అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్ నియోజకవర్గంలో దాదాపు 45 గ్రామాలలో పైప్‌లైన్ లేక వేరే సోర్సు లేక గత రెండు సంవత్సరాల నుండి పెండింగులో ఉంది. ఆరు మండలాలలో, భైంసా పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. శుద్దవాగు, గడ్డిఅన్న వాగు ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని కొమరంభీమ్ ప్రాజెక్టు ద్వారా డ్రింకింగ్ వాటర్ నీటి సరఫరా చేస్తున్నారో అదేవిధంగా 214 గ్రామాలకు, ఆరు మండలాలకు నీటిసరఫరా చేయాలని కోరుతున్నాను. సిపిడబ్ల్యు స్కీమ్ క్రింద ప్రపోజల్ గవర్నమెంట్‌కు పంపడం జరిగింది. దయచేసి ఆర్‌డబ్ల్యుఎస్ మినిస్టర్‌గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. కమల(మంగళగిరి) : అధ్యక్షా, ప్రకాశం బ్యారేజి మీద బస్సుల రాకపోకలను పునరుద్దరించుట గురించి పిటిషన్. 2005 ఆగస్టు మూడవ వారం నుండి ప్రకాశం బ్యారేజ్ మీద ఆర్‌టిసి బస్సుల రాకపోకలను నియంత్రించడం జరిగింది. దీనివల్ల యాక్సిడెంట్సు అయితే విజయవాడ వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది అవుతుంది. ప్రకాశం బ్యారేజ్‌కు ఒక వైపు విజయవాడ, ఇంకొక వైపు నా నియోజకవర్గం మంగళగిరి ఉంది. తాడేపల్లి మండలం నుండి విజయవాడ రావాలంటే గంటల తరబడి జర్నీ చేయవలసి వస్తుంది. ప్రకాశం బ్యారేజ్ మీదుగా విజయవాడ పది నిమిషాలలో వెళ్తాము. స్కూలు పిల్లలకు కూడా చాలా ఇబ్బంది అవుతుంది. ఆర్‌టిసి బస్సులను పునరుద్ధరించడం వీలుకాకపోతే సెట్‌విన్ బస్సులను నడిపించాలని, అంబులెన్సులకు, స్కూల్ బస్సులకు పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాము. అలా వీలుకాకపోతే లో లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్: ఒక్క సబ్జక్ట్ మాత్రమే చెప్పాలి. ఐదారు సబ్జక్ట్స్ చెబితే కష్టం .

శ్రీ పల్లె రఘునాధరెడ్డి(పుట్టపర్తి): అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం . ఒడిసి అమరగోడు ప్రాంతంలో సైన్స్ సిటీని రు.1.10 లక్షల కోట్ల పెట్టుబడితో 65వేల ఎకరాలలో ఏర్పాటు చేస్తామన్నారు. 25లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఈ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటన చేసింది. జురాంగ్ ఇంటర్నేషనల్, స్ప్రింగ్‌ఫీల్డ్ కార్పోరేషన్ ఇస్తామని చెప్పారు. రాజశేఖర్ రెడ్డిగారు శాసనసభలో, శాసనమండలిలో, బహిరంగసభలలో సైన్స్ సిటీని తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు.ఆ ప్రాంత ప్రజలంతా సైన్స్‌సిటీ వస్తుందని చాలా సంతోషపడ్డారు. ఆ ప్రకటన వచ్చి సంవత్సరం అయినా ఇంతవరకు అతీగతీ లేదు. ఎవరూ దీని గురించి పట్టించుకోలేదు. ఆ ప్రాంతంలో సైన్స్‌సిటీని ఏర్పాటు చేయండి. దీనిగురించి ఆ ప్రాంత ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు 14 – ఎఫ్‌ను తొలగిస్తూ కేంద్రానికి అసెంబ్లీ ద్వారా చర్చ లేకుండా ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. దానిని ప్రజారాజ్యం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మేము ఎంత గట్టిగా పట్టుపట్టినా చర్చకు అనుమతించలేదు. ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసనసభ అంటే అత్యున్నత స్థానం. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చర్చకు అనుమతించకపోవడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. రాష్ట్రపతి ఉత్తర్వులోని 14 – ఎఫ్‌ను తొలగించడం వల్ల రాష్ట్ర రాజధానిలో ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాలు చేసే అవకాశాన్ని కోల్పోతారు. ఇది తెలంగాణాలోని వారికి కూడా వ్యతిరేకంగా ఉంటుంది.

(అంతరాయం)

స్పెషల్ మెన్షన్ ఏదైనా చేయవచ్చు. ప్రక్కనే ఉన్న మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఇం కా ఇతర జిల్లాలలోని వారు హైదరాబాదులో ఉద్యోగం చేసే అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి ప్రభుత్వం దీనిని పునరాలోచించి చర్చకు అవకాశం కల్పించాలని , దీనిమీద పునరాలోచన చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

MR. SPEAKER: Tea break for 10 minutes.

(The House then adjourned for tea break for 10 minutes at 12. 25 P.M.)

మ 12.40

( సభ తిరిగి గం.12.45 నిమిషాలకు సమావేశమైనది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

MR.SPEAKER: Now, discussion on Demands for Grants.

## 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

**(కొనసాగింపు)**

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, డిమాండ్స్ మీద ముఖ్యంగా సాంఘిక సంక్షేమం, వెనుక బడిన తరగతులు, మైనారిటీ వెల్ఫేర్, మహిళల గురించి మాట్లాడేటటువంటి అవకాశం ఇచ్చినందుకు మీకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

సంక్షేమం, శ్రేయో రాజ్యం ఈ సామాజిక వర్గీకరణలో అనేక సంవత్సరాలుగా వెనుకబడి వున్నటువంటి ఈ తరగతుల అభివృద్ధి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి ఒక సారి మనం గుర్తు చేసుకోవలసినటువంటి అవసరం కూడా వుందని నేను భావిస్తున్నాను. ఈ బడ్జెట్‌లో ఈ పద్దుల మీద మాట్లాడుకొనేటప్పుడు తప్పనిసరిగా పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను కూడా ఒకసారి మనం పరిశీలన చేసినట్లయితే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉత్పన్నం అయినటువంటి పరిస్థితులు గానీ, దేశ వ్యాప్తంగా ఏర్పడిన టువంటి కరువు గానీ, అలాగే ఈ రాష్ట్రంలో అనుకోని రీతిలో అకాలంలో వచ్చిన వరదల దృష్ట్యా గానీ ఇంత పెద్ద బడ్జెట్‌ను పెడతారని, ఇంత పెద్ద భారీ బడ్జెట్ వుంటుందని ఎవరూ ఊహించలేదు. ఇటువంటి పరిస్థితులలో కూడా వాటన్నింటిని తట్టుకొని అత్యంత భారీ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య గారిని ముందుగా నేను అభినందిస్తున్నాను.

ఒకసారి ఈ బడ్జెట్ గురించి మాట్లాడుకొనేటప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉత్పన్నం అయినటువంటి ఈ ఆర్థిక మాంద్యం పరిస్థితుల ప్రభావం ఏ విధంగా వుందో కూడా మనం ఒకసారి చూసుకోవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను.

ఉదాహరణకు ఈ వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ ప్రకారం ప్రపంచ ఆర్థిక మాంద్యం ప్రభావం వల్ల అభి వృద్ధి చెందినటువంటి దేశాలలో, అభివృద్ధి చెందుతున్న దేశాలలో, అలాగే ఒకనాడు భూతల స్వర్గంగా చెప్పుకు న్నటువంటి అమెరికాలాంటి దేశాల పైన కూడా ఈ ఆర్థిక మాంద్యం ప్రభావం ఏ విధంగా పడిందో మనం ఒక సారి చూసుకొనేటటువంటి ఈ పరిస్థితులలో కూడా ఈ రాష్ట్ర బడ్జెట్‌ను, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక ఆర్థిక

క్రమశిక్షణతో, ఒక అపారమైన అనుభవం కలిగినటువంటి ముఖ్యమంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తప్పనిసరిగా మనం అభినందించేటటువంటి దిశలోనే వుందని భావించవలసి వస్తుంది.

ఉదాహరణకు వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ ప్రకారం ఒకనాడు భూతల స్వర్గంగా అనుకున్నటువంటి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జియస్‌డిపిని 2009లో చూసినట్లయితే మైనస్ 2.5 వుంది. అలాగే ప్రొజెక్టెడ్ 2010లో చూసినట్లయితే 2.7 శాతం వుంది. యునైటెడ్ కింగ్‌డమ్ చూసినట్లయితే మైనస్ 4.8 వుంటే, 2010కి 1.3 వుంది. యూరో ఏరియా తీసుకుంటే మైనస్ 3.9 జియస్‌డిపి వుంది. అలాగే 2010 ప్రొజెక్టెడ్ చూసినట్లయితే 1 శాతం వుంది. అలాగే ఎమర్జింగ్ అండ్ డెవలపింగ్ ఎకనామిక్స్ చూసినట్లయితే 2009కి జియస్‌డిపి 2.1 శాతం. 2010కి 6 శాతం వుంది. ఇటువంటి పరిస్థితులలో కూడా మన రాష్ట్రంపైన ఈ ఆర్థిక మాంద్యం ప్రభావం గానీ, ఈ కరువు ప్రభావం గానీ పడనీయకుండా ఈ రాష్ట్ర ప్రజలను కాపాడడం కోసం ఎంతో అపార అనుభవం కలిగినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక క్రమశిక్షణతో ఈ ఆర్థిక మాంద్యం కోర లలో పడనీయకుండా ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పనిసరిగా కాపాడుకుంటూ వచ్చిన వైనాన్ని తప్పనిసరిగా అభి నందించవలసినటువంటి అవసరం వుందని నేను భావిస్తున్నాను.

మ. 12.50

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(కం): అధ్యక్షా, రెవెన్యూ సర్‌ప్లస్‌తో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ సర్‌ప్లస్‌తో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని ఉదహరించడానికి అనేక కారణాలున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ, అపారమైన అనుభవం, భవిష్యత్ తరాలకు సుపరిపాలనను అందించేవిధంగా రాష్ట్రాన్ని పరిపాలించినట్లయితే, ఏ విధమైన రక్షణ ఈ రాష్ట్రప్రజానికి కల్పించవచ్చో, కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుండి నేటివరకూ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ల ద్వారా చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2003-04లో ఆనాటి ప్రభుత్వం, రెవెన్యూ డెఫిసిట్‌తో ఈ ప్రభుత్వానికి పరిపాలనను అందించారు. 2004 నుండి 2010-11 వరకూ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్స్‌లో ఆ రెవెన్యూ డెఫిసిట్‌ని తగ్గించుకుంటూ వచ్చినటువంటి వైనాన్ని మనం ఒకసారి చూసుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. 2003-04 లో 2962 కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌తో ప్రభుత్వాన్ని అప్పగించడం జరిగింది. 2004-05 లో దానిని 2557 కోట్ల రూపాయల తగ్గించడం జరిగింది. 2005-06లో కేవలం 64 కోట్ల రూపాయల రెవెన్యూ డెఫిసిట్‌ని తగ్గించడం జరిగింది. 2007-08 నుండి ఇప్పటివరకూ నిత్యం రెవెన్యూ సర్‌ప్లస్‌తో బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకుంటూ వచ్చారు. రెవెన్యూ సర్‌ప్లస్‌తో బడ్జెట్ ప్రవేశపెట్టడం అంటే ఇది చాలా ఆరోగ్యకరమైన బడ్జెట్ అని నేను భావిస్తున్నాను. FRBM యాక్ట్ ఒకటి ఉంది. రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌కి రెవెన్యూ రిసీట్స్ ద్వారా వచ్చిన ఆదాయంతో ఖర్చుపెడుతున్నాము. క్యాపిటల్ రిసీట్స్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ కోసం ఖర్చుపెట్టడం లేదు. ఈ FRBM యాక్ట్ ప్రకారం GSDP ఫిస్కల్ డెఫిసిట్‌ని కూడా మూడు శాతం లోపు ఉండే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రోశయ్య గారిని తప్పనిసరిగా అభినందించాలని మీ ద్వారా సభలో ఉన్న సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇన్ని సమస్యలున్నప్పటికి, FRBM యాక్ట్ ప్రకారం ప్రధానమైన మూడు సూత్రాలను అతిక్రమించకుండా, ఈ విధమైన అనేక క్లిష్ట పరిస్థితులున్నప్పటికీ ఈ సమాజంలో ఉన్న వర్గాల సంక్షేమం దృష్ట్యా శ్రేయో రాజ్యం గురించి ఏ మాత్రం అలక్ష్యం చేయకుండా భారీ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఈ వర్గాల కోసం కావలసిన కేటాయింపులను భారీఎత్తున చేసిన రోశయ్య గారిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పనిసరిగా అభినందించాలి.

అధ్యక్షా, ప్రజాస్వామ్య రాష్ట్రంలో నాకు తెలిసినంతవరకూ ప్రజల కోరిక మేరకు , ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రజల అవసరం మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీరుస్తూ బడ్జెట్‌ను తయారుచేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంటే, 2004-05 సంవత్సరం నుండి ఈనాటి వరకూ చూస్తే, బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో, ఈ సమాజంలో వర్గీకరణ ద్వారా అనేక సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని, శ్రేయస్సుని దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అత్యంత పేద వాడికి సైతం అభివృద్ధి ఫలాలను అందించాలనే లక్ష్యంతో పనిచేసిన ప్రభుత్వమని స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సంక్షేమం కోసం, శ్రేయో రాజ్యం కోసం, ఈ వర్గాల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వ నేతల ఆలోచనా విధానం ఏ విధంగా ఉందనేది తప్పనిసరిగా బేరీజు వేసుకోవాలి. మా ప్రభుత్వాలు నిత్యం ఈ సంక్షేమం కోసం, శ్రేయో రాజ్యం కోసం ఈ వర్గాల కోసం ఆలోచించి వారికి బడ్జెట్‌లో పెద్ద పీట వేసింది. వెనుకబడిన వర్గాల కోసం, దళితుల, గిరిజనుల, మైనారిటీల సంక్షేమం కోసం మాట్లాడుతున్నామని చెప్పుకున్నటి వంటి ఈనాటి ప్రతిపక్ష పార్టీలకి చెందిన ఆనాటి ప్రభుత్వ నేతల ఆలోచనా విధానాన్ని ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. కేవలం ప్రపంచ బ్యాంక్ యొక్క ఆలోచనా సరళిని, అలాగే బహుళ జాతి సంస్థల ఆలోచనా విధానాలను దృష్టిలో పెట్టుకొని వారు పనిచేశారు. ధనస్వామ్య వ్యవస్థకు పునాదులు వేస్తూ, సంక్షేమ రాజ్యాన్ని, శ్రేయో రాజ్యాన్ని పూర్తిగా వదిలేసినటువంటి దురదృష్టకరమైన పరిస్థితులలో, ఈ రాష్ట్రాన్ని రక్షించి ఈ సంక్షేమం కోసం, ఈ వర్గాల కోసం ఆలోచన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఒక మహనీయుడు, ఒక మహానుభావుడు, ఒక రాజనీతిజ్ఞుడు ఆలోచించి, అనేక సంక్షేమ కార్యక్రమాలను మొదలుపెట్టారు. అసాధ్యమైనటువంటి వాటిని సుసాధ్యం చేస్తూ , అయిదారు సంవత్సరాలలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది. అందుకే మా రాజ్యంలో saturation mode కి ఇందిరమ్మ గృహాలను తీసుకురావాలని చూస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ, స్కాలర్‌షిప్స్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ , పెన్షన్స్ ఉన్నాయి. వారికి ఆ ఆలోచనా ధోరణి లేదు. ఆనాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నతంగా ఆలోచించారు కాబట్టి మా రాజ్యంలో ఈ సంక్షేమ కార్యక్రమాలున్నాయని తెలుపుతున్నాను. వారు ఆ విధంగా ఆలోచించలేదు. వాళ్లు బహుళ జాతి సంస్థల ఆలోచనా విధానంతో ధనస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చెయడం కోసం ప్రవర్తించారు. ఏ ఒక్క రోజూ పేదవాడికి ఆరోగ్యాన్ని అందించాలని ప్రయత్నించలేదు. మేము చేసిన కార్యక్రమాల్ని స్పష్టంగా రాష్ట్రప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం ఉంది కాబట్టి నేను స్పష్టమైన అంకెలతో మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండ్స్ గురించి కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడారు. సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు, ఈ కాంగ్రెస ప్రభుత్వం ఏమీ చేయలేదని మాట్లాడిన పైనాన్ని చూస్తే చాలా బాధ అనిపిస్తోంది. సంక్షేమం గురించి, వెనుకబడిన వర్గాల గురించి ఏమాత్రం వారికి ఆలోచన ఉన్నా, అనేక సంవత్సరాలు పరిపాలన చేసిన వీరు ఈ సంక్షేమ రంగాన్ని విస్మరించేవారు కారు. ఉదాహరణకి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ని తీసుకున్నట్లయితే, 2004 నుండి 2010 వరకు కేటాయించిన నిధుల్ని, వారి పరిపాలనలో కేటాయించిన నిధులని చూస్తే అర్థం అవుతుంది. హాస్టల్స్, స్కాలర్‌షిప్స్‌ని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో పోలిస్తే, వారి పరిపాలన ఏ విధంగా ఉందో మా పరిపాలన ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. బహుళజాతి సంస్థల కోసం వాళ్లు ఆలోచించారు. అభివృద్ధి కోసం మేము ఆలోచిస్తున్నాము. ఈ వర్గాల ఉన్నతి కోసం మేము ఆలోచించాము. వారు, ఈ వర్గాలను ప్రపంచబ్యాంకుకి పణంగా పెట్టి రాష్ట్రాన్ని పూర్తిగా తాకట్టు పెట్టారు. ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. పుట్టినటువంటి ప్రతి బిడ్డను చదివించాలని తల్లిదండ్రులకి ఉన్నప్పటికీ,

ఆర్థిక భారంతో చదివించలేని పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం బాధ్యత తీసుకొని, వారిని చదివించి భవిష్యత్‌లో ఈ రాష్ట్రానికి, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తుంది. వాళ్ల హయాంలో ఒక్క హాస్టల్‌ని కూడా ప్రవేశపెట్టలేదు. 2004-05 నుండి 2008-09 ప్రాంతంలో మేము 46 హాస్టల్స్‌ని ఏర్పాటుచేస్తే, 1999-2004 వరకూ వాళ్లు ఒక్క హాస్టల్‌ని కూడా స్థాపించలేదు.

మ.1.00

అలాగే ముఖ్యంగా కాలేజి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం. కాలేజీ విద్యార్థులు బాగా చదువుకొని తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలకు, ప్రవేశపరీక్షలకు పోటీపడి యూనివర్సిటీ స్థాయికి వెళ్లి ఈ దేశానికి సేవ అందించాలని ప్రయత్నిస్తున్న వారికి మీ హయాంలో ఏమి చేయాలో మీరు ఒక్కసారి కూడా ఆలోచించలేదు. 1994 నుంచి 2003–04 ఒక్క నూతన హాస్టల్ కూడా మీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించలేదని సభాముఖంగా చెప్పడానికి, మనమందరం ప్రభుత్వపరంగా సంక్షేమ ఆలోచన చేసే మనమందరం కూడా సిగ్గుపడాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగా 2004–05 నుంచి 2009వరకు 469 హాస్టళ్లను మా ప్రభుత్వం మొదలుపెట్టిన వైనాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రాష్ట్రంలో సామాజిక వర్గీకరణలో వివిధ వర్గాలుగా విడిపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఒక దగ్గరకు తీసుకొచ్చి వారికి కావలసిన సమగ్రమైన విద్యావకాశాలను, మౌలిక వసతులను కల్పిస్తూ ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లాలని పెద్దఎత్తున ఆలోచించి, అప్పటి మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. అందులో భాగంగానే ఈ రాష్ట్రంలో దాదాపు 125 ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేయడమే కాకుండా వాటికి కావలసిన బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. కొంచెం ఎక్కువ వడ్డీ అయినా హడ్కో నుంచి రుణం తీసుకొని ఈ వర్గాలకు సంబంధించి సమగ్రమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కూడిన హాస్టల్ వసతులను కల్పించడంతోబాటు మంచి మానవ వనరులు తయారుచేయాలనే ఆలోచనతో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను రూపొందించడం జరిగింది. అంతే కాదు, మీ హయాంలో అనేకసార్లు మెస్ ఛార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులు ఉద్యమాలు చేసినప్పటికీ కూడా మీరు పరిపాలనలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో వారిపట్ల కనీస కనికరం చూపలేదు, మెస్ ఛార్జీలు పెంచలేదు. కానీ ఇపుడు ప్రతిపక్ష స్థానంలో ఉండి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఒక్కరోజు కూడా వారి గురించి మీరు ఆలోచించలేదు. మా ప్రభుత్వ హయాంలో మేం దాదాపు మూడు సార్లు మెస్ ఛార్జీలు పెంచాం. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు మీ ప్రభుత్వ హయాంలో 250 రూపాయలు మెస్ ఛార్జీలుగా ఉంటే, మా ప్రభుత్వ హయాంలో దానిని 475 రూపాయలకు పెంచడం జరిగింది.

(తెదేపా సభ్యులు శ్రీ ఎల్.రమణచే అంతరాయం)

MR.SPEAKER: Please sit down.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు: అధ్యక్షా, నేను చెబుతున్నవన్నీ వాస్తవాలు. దయచేసి ఈ వాస్తవాలను జీర్ణం చేసుకోవడానికి మీరు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను.

(తెదేపా సభ్యులు శ్రీ ఎల్.రమణచే అంతరాయం)

ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో సహా విద్యార్థులకు కావలసిన సదుపాయాలను అందించవలసిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో మీరు ఒక్కసారి కూడా ఆలోచన చేయకుండా కేవలం 330 రూపాయలు మెస్ ఛార్జీలుగా సరిపోతుందని భావించారు. ఆనాడు విద్యార్థులు అనేక ఉద్యమాలు చేసినా కూడా మీరు పట్టించుకోలేదు, మెస్ ఛార్జీలను పెంచాలనే ఆలోచన చేయలేదు. అటువంటి దురదృష్టకరమైన ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం. కానీ ఈనాడు మా ప్రభుత్వం ఏడవ తరగతి నుంచి పదవ తరగతివరకు మెస్ ఛార్జీలను 535 రూపాయలకు పెంచడం జరిగింది. ఈ విధంగా రెండు సార్లు మెస్ ఛార్జీలు పెంచి, వారికి కావలసినవి మా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. అంతే కాదు, హాస్టళ్లలో చదువుకొనే విద్యార్థులకు గత ప్రభుత్వం రెండు జతల బట్టలు ఇస్తుంటే, అవి సరిపోవని విద్యార్థులు ఎన్నిసార్లు ఉద్యమాలు చేసినా, దేహీ అన్నా వినిపించుకోకుండా, కనీసం కనికరం చూపడానికి కూడా అప్పటి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. కానీ ఇప్పటి ప్రతిపక్ష నాయకులు వాటి గురించి మాట్లాడుతుంటే నాకు బాధాకరంగా ఉంది. ఆనాటి మా నాయకుడు డా.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పేదల సంక్షేమం గురించి, వెనుకబడిన వర్గాల గురించి, పేదవర్గాల చదువు గురించి ఆలోచించి వారికి ఇస్తున్న రెండు జతలు బట్టలు చాలవని, వారికి కనీసం నాలుగు జతల బట్టలు ఇవ్వాలని అప్పటికప్పుడే నిర్ణయం తీసుకొని హాస్టల్ విద్యార్థులందరికీ మంజూరు చేసిన వైనాన్ని కూడా మీరు గుర్తు చేసుకోవాల్సిన అవసరముందని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. అంతే కాదు, మనం కల్పించే వసతులు, పరిస్థితులు సంక్షేమ రంగంద్వారా ఇచ్చే అనేక కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు కూడా వారి ఆర్థిక పరిస్థితి మీద ఆధారపడి ఉంటాయి. అటువంటి పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం ఆదాయ పరిమితిని యాభై వేల రూపాయలుగా విధించగా, మా ప్రభుత్వం దానిని లక్ష రూపాయలకు పెంచడం జరిగింది. ఆ ఆదాయంలోపు ఉన్న వారందరికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం అందించే కార్యక్రమాలను కూడా తప్పకుండా అందించే ఆలోచన చేశాం. నేను వాస్తవాలు చెబుతున్నాను. దయచేసి సభ్యులందరూ నేను చెపుతున్నవి వినాలి. ఎక్కడా కూడా తప్పుడు లెక్కలు చెప్పడంలేదు.

(అంతరాయం)

దయచేసి వినాలి. సంక్షేమం గురించి, శ్రేయోరాజ్యం గురించి మీరు వినవలసిన అవసరముందని సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. సంక్షేమం గురించి మాట్లాడుతున్న పెద్దలు ఒకసారి ఆలోచించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమంకోసం మీ ప్రభుత్వ హయాంలో మీరు కేటాయించిన నిధుల లెక్కలన్నీ చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. 1999 నుంచి 2004 వరకు మీరు కేటాయించిన మొత్తం రూ.6883.77 కోట్లు కాగా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని రెట్టింపు మొత్తం అనగా 14975.09 కోట్ల రూపాయలు 2004 నుచి 2009వరకు ఆ వర్గాలకోసం కేటాయించిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అలాగే 20010-11లో వీరి సంక్షేమంకోసం రూ.4687.83 కోట్లు కేటాయించింది. సోషల్ సెక్యూరిటీ మరియు సంక్షేమంకోసం వారి ప్రభుత్వ హయాంలో కేటాయించిన నిధులను చూస్తే చాలా ఆశ్చర్యకరమైన విషయాలు సభ దృష్టికి వస్తాయి. సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్‌కు 1999 నుంచి 2003 వరకు కేటాయించిన నిధులను చూస్తే కేవలం రూ.8234.61 కోట్లు కాగా, మేం అధికారంలోకి వచ్చిన తరువాత 2004 నుంచి 2009-10 వరకు రూ.23532 కోట్ల రూపాయలు ఈ వర్గాలకోసం కేటాయించామని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాను.

(పర్సంటేజి చెప్పాలని తెదేపా సభ్యులు శ్రీ ఎల్.రమణ కోరారు)

2010-11 ఆర్థిక సంవత్సరంలో సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్‌కోసం రూ.7629 కోట్లు కేటాయించడం జరిగింది. మీరు ఒకసారి ఆలోచించండి. మీరు కేటాయించిన నిధులనుబట్టి ఈ వర్గాలపై మీకు ఎంత ప్రేమ ఉందో, వారి అభ్యున్నతికి మీరు ఏవిధమైన ఆలోచన చేశారో ఆ లెక్కలను చూస్తే చాలా స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే ఈ లెక్కలు చూడాలని మీద్వారా నేను సభ్యులందరికీ, రాష్ట్ర ప్రజానీకానికి స్పష్టంగా తెలియజేస్తున్నాను. దళితుల, గిరిజనుల, బలహీనవర్గాల, అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమంకోసం మా ప్రభుత్వం కంకణబద్ధులమై, చిత్తశుద్ధితో, సంకల్పబలంతో వారిని అభివృద్ధి చేయడంకోసం పనిచేయడానికి సిద్ధంగా ఉందని చెబుతున్నాను. ఈ లెక్కలను అందుకే నేను తెలియజేస్తున్నాను. మీరు ఈ వర్గాల ప్రయోజనాలను ఫణంగా పెట్టి బహుళ జాతి సంస్థలకు ఏవిధంగా భూములను దోచిపెట్టాలా అని, ప్రపంచ బ్యాంకుకు ఈ రాష్ట్ర ప్రజలను ఏవిధంగా తాకట్టు పెట్టాలని ఆలోచన చేశారు తప్ప రాష్ట్రంలోని దాదాపు 80 శాతం ప్రజల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం ఒక్క రోజు కూడా ఆలోచన చేయలేదు.

(అంతరాయం)

నాకు ఎటువంటి సందేహం లేదు. నేను లెక్కలతో సహా మీ అందరికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

MR.SPEAKER: Ramana garu, take your seat. When you get an opportunity, you can react.

శ్రీ భట్టివిక్రమార్క, మల్లు: అధ్యక్షా, లెక్కలతో సహా నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ ఉపకారవేతనాల విషయానికొస్తే, మీ హయాంలో 2003-04 సంవత్సరంలో..........

(అంతరాయం)

MR.SPEAKER: Please note down. When you get an opportunity, you can talk.

ము.1.10

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : నేను ఎక్కడా ఎటువంటి కాంట్రవర్షియల్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చారని చెప్పలేదండి, ఏమైనా ప్రాబ్లం ఉంటే నోట్ చేసుకొని, మరలా మాట్లాడమని చెబుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. మా ఆలోచన విధానం ఏ విధంగా ఉంది, ఆ నాటి ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం ఏవిధంగా ఉందనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈ దేశంలో ముస్లింలకుగాని, వెనుకబడిన వర్గాలకు గాని, దళితులకుగాని, గిరిజనులకుగాని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక వరంలాటివని చెప్పడానికి ఈ లెక్కల్ని నేను సోదాహరణంగా మీకందరికీ వివరించదలచుకున్నాను. ఎంటువంటి తప్పుడు లెక్కల్ని నేను ఇవ్వడం లేదు. ఈ స్కాలర్‌షిప్పుల

అంశాన్ని తీసుకున్నట్లయితే, సోషల్ వెల్ఫేర్‌లో మీ హయాంలో 2,555 ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఉంటే, మా హయాంలో 8590 స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాం. అలాగే ట్రైబల్ వెల్ఫేర్‌లో తీసుకున్నట్లయితే, 2003-04లో కేవలం 5783 ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్పులుంటే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 8936 స్కాలర్‌షిప్పులు ఉన్నాయి. ఇంతకంటే ఎక్కువ లెక్కలు ఏం కావాలి. మీరు ఈ వర్గాలను పూర్తిగా ఫణంగా పెట్టారని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు.

అలాగే, ల్యాండ్ అక్విజిషన్ గురించి మాట్లాడుతున్నారు. ల్యాండ్ అక్విజిషన్ గురించి మాట్లాడేటప్పుడు.. నేను ఒక్కమాట గతంలో కూడా మీ అందరి దృష్టికి తీసుకువచ్చాను. ఒక మహానుభావుడు ఒక ఉన్నతమైన రాజనీతిజ్ఞుడు ఆలోచన చేశాడు కాబట్టే, శాట్యురేషన్ మోడ్‌లో ఈరోజు ఈ రాష్ట్రంలో మా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్క పేద కుటుంబంగాని, ఏ ఒక్క మహిళగాని, ఏ ఒక్క రైతుగాని, పేదరికంలో ఉన్నటువంటివాడు ఇల్లు లేకుండా ఈ రాష్ట్రంలో నివసించడానికి వీలులేదనేటువంటి ఆలోచనతో, ఒక ఉన్నతమైన భావన మా నాయకుడికి, మా ప్రభుత్వాలకి కలిగింది కాబట్టే, శాట్యూరేషన్ మోడ్‌లో అడిగినటువంటి ప్రతి వాళ్లకి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి మా ప్రభుత్వాలు సిద్ధపడ్డాయి. మీ హయాంలో ఇళ్ల కోసం చెప్పులరిగిపోయేటట్లు తిరిగినటువంటి దృష్టాంతాలు అనేకం ఉన్నాయి. అందులో కూడా ఇచ్చినటువంటి నాలుగు ఇళ్లు కూడా పసుపు చొక్కాలకి పరిమితం చేసినటువంటి ధాఖలాలు కోకొల్లలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఒక్కసారి ఆలోచన చేయండి. దీనిని కాదని చెప్పగలిగినటువటి అవకాశంగాని, అవసరంగాని, విషయంగాని మీ దగ్గర ఏదైనా ఉంటే దానిని నేను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక్కసారి ఆలోచన చేయండి. ఆనాడు శాసనసభ్యులుగా ఉన్నటువంటి మీరు, ఆనాడు ప్రభుత్వాన్ని నడిపినటువంటి మీరు, ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి ఇళ్లు లేని, దిక్కులేని నిరుపేద ప్రజలు ఎవరైనా మీ దగ్గరకు వస్తే, మీరు ఏమి చేశారు? మీ ఇంటి పైన పచ్చ జెండా కట్టుకుంటే ఇళ్లిస్తామని చెప్పారు. మాకు ఓటేస్తే ఇళ్లిస్తామని చెప్పారు. మా దగ్గరకు తిరిగితే ఇళ్లిస్తామని చెప్పారు. కాని మా నాయకుడు.. మా నాయకుడుగాని, మా ప్రభుత్వంగాని అధికారంలోకి వచ్చిన తరువాత చాలా స్పష్టంగా చెప్పాం. ఇది చాలా స్పష్టంగా చెప్పాం. ఇక్కడ కులాలు లేవు, మతాలు లేవు, ప్రాంతాలు లేవు, రాజకీయాలు లేవు, ఏ పార్టీ అయినా పర్వాలేదు. అతనికి ఉండాల్సినటువంటి అర్హత ఒక్కటే.. పేదరికంలో ఉండి, గుడిసెలో నివసిస్తాఉంటే అతనికి ఇల్లు ఇవ్వండని చాలా స్పష్టంగా చెప్పారు. గౌరవ శాసన సభ్యులు అందరూ ఇక్కడ ఉన్నారు. ఇది కాదని ఎవరైనా చెప్పగలరా అని తమరి ద్వారా సభలో ఉన్న సభ్యుల్ని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నాయకులందరినీ కూడా నేను ప్రశ్నిస్తున్నాను. మేం ఇచ్చామని, మీరు ఏమైనా గొప్పలు చెప్పుకుంటే, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ గ్రామంలోకి వెళ్లినా గాని చాలా స్పష్టంగా చెబుతారు. చివరకు తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు, సీపీఎం పార్టీకి చెందిన వాళ్లు, చివరకు సీపీఐ పార్టీకీ చెందినటువంటి వాళ్లు.. వాళ్లే చెబుతున్నారు.. మా ప్రభుత్వ హయాంలో కూడా మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా వారికి ఊడిగం చేపించుకున్నప్పుడు కూడా మేము ఇల్లు సంపాదించుకోలేకపోయాము. మీకు ఓటు వేయకపోయినప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో పేదవాడిగా ఉన్నందుకు ఈ రాష్ట్రాన్ని ఉన్నతంగా పరిపాలన చేసినటువంటి మహా నాయకుడు ఉండబట్టి, రాజకీయలకు అతీతంగా మాకు కూడా ఇల్లు ఇస్తున్నారు. అందుకే, ఈ ప్రభుత్వాన్ని ఈ నాయకుడిని డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిని అభినందిస్తున్నామని అనేకసార్లు ఈ రాష్ట్రంలోని ప్రజానీకం మీ కార్యకర్తలు కూడా చెప్పినటువంటి దాఖలాలు అనేకం ఉన్నాయని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు. ఉదాహరణకు ఇందిరమ్మ స్థలాలు లేనటువంటి వాళ్లకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడం కోసం వారికి స్థలాలు లేకపోతే, ఇళ్లు కట్టించాలనే ఒక ఉన్నతమైన ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి, ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ల్యాండ్ అక్విజిషన్

చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. మీ హయాంలో అరకొరగా ఇచ్చినటువంటి ఇళ్లకు కూడా ఇళ్ల స్థలాలు లేకపోతే ల్యాండ్ అక్విజిషన్ చేయలేనటువంటి పరిస్థితిలో మీరు ఉన్నారని చెప్పడానికి నాకు చాలా సిగ్గుగా ఉంది.

ఉదాహరణకు, ల్యాండ్ అక్విజిషన్ కోసం 2003-04లో మీరు ఖర్చు పెట్టినటువంటి డబ్బుల్నిగాని, తీసుకున్నటువంటి ఇళ్లనుగాని ఒక్కసారి చూస్తే, కేవలం 2.12 లక్షల బెనిఫిషరీస్‌కి 2003-04లో కేవలం రూ.10 కోట్లు ఖర్చు పెడితే, మా హయంలో 11 లక్షల బెనిఫిషరీస్‌కి రూ.8 వందల కోట్లు ల్యాండ్ అక్విజిషన్ కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఇంతకంటే స్పష్టమైన ఆధారాలు ఏమి కావాలి? ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుపేద ప్రజల సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పడానికి ఇంతకంటే స్పష్టమైన ఆధారాలు ఏమి అవసరం లేదని నేను భావిస్తున్నాను. పెద్దలు మాట్లాడారు.. ల్యాండ్ అక్విజిషన్ గురించి ఆలోచని చేసి, ఇళ్ల ప్లాట్ల కోసం ఆలోచన చేయాలని వారు చెప్పారు. మా ప్రభుత్వం చాలా స్పష్టంగా ఇప్పటికే ఆదేశాలివ్వడం జరిగింది.

ఎవరికైతే ఇళ్లులేవో వాళ్లదగ్గరకే, గుడిసెల దగ్గరకు వెళ్లి, మా ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు వాళ్ల ఇంటి ముందు ఆ కుటుంబ సభ్యులను నిలబెట్టి ఫొటో తీసి, ఇంటర్ నెట్‌లో పెట్టి, అవసరమైతే, వాళ్లకు స్థలాలను కూడా ఇప్పించమని స్పష్టమైన ఆదేశాలను కూడా ఇప్పటికే ఇవ్వడం జరిగింది. మీరు స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ గురించి మాట్లాడారు. ఆనాటి ప్రధాని ఈ దేశంలో ఉన్నటువంటి కోట్లాది మంది ప్రజానీకానికి ఆరాధ్య దైవమైనటువంటి శ్రీమతి ఇందిరమ్మగారు ప్రధానమంత్రిగా ఉండి, ఈనాటి ప్రధాని ప్లానింగ్ కమీషన్ వైస్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఇచ్చినటువంటి ఆదేశాలను మీ తొమ్మిదేళ్ల హయాంలో ఏ ఒక్క రోజు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహంలేదు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ గురించి ఈరోజు మా నాయకుడు ఆనాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద, ట్రైబల్ ప్లాన్ క్రింద ఈ రాష్ట్రంలోని వర్గాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయింటాలి, ఈ నిధుల్ని ఖర్చు పెట్టాలనేటువంటి ఆలోచనతో నోడల్ ఏజన్సీని పెట్టి, ఎపెక్స్ బాడీని పెట్టి, పెద్దఎత్తున ఈ నిధుల్ని 16 పర్సెంట్‌గా, మిగతా 7 పర్సెంట్ నిధుల్ని ఈ వర్గాల కోసం ఖర్చుపెట్టడం కోసం ఆయన ఆలోచన చేసినటువంటి వైనాన్ని ఈ సభ తప్పనిసరిగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఆవశ్యకతవుంది. మరి ముఖ్యంగా దళితుల సంక్షేమం కోసం, గిరిజన సంక్షేమం కోసం ఆలోచన చేసినటువంటి ప్రతి నాయకుడు కూడా గుర్తు పెట్టుకోవలసిన అంశంగా నేను భావిస్తున్నాను. అందుకే, ఈ డిమాండ్స్ గురించి మాట్లాడేటప్పుడు తప్పనిసరిగా స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌ని అలాగే ట్రైబల్ ప్లాన్, నోడల్ ఏజన్సీ ఎపెక్స్ బాడీగా పెట్టి, ఆయన జీవోలు ఇష్యూ చేసినటువంటి ఆ మహనీయుడిని గుర్తుచేసుకోకపోతే చాలా పొరపాటని నేను భావిస్తున్నాను. ఎవరు తప్పనిసరిగా ఈ వర్గాల గురించి ఆలోచన చేయకుండా స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఖర్చు పెట్టకుండా ఎపెక్స్ బాడీనిగాని నోడల్ ఏజన్సీనిగాని నియమించకుండా 9 సంవత్సరాలు కాలం వెళ్లబుచ్చుకున్నటువంటివాళ్లు ఈరోజు తప్పు ఒప్పుకొని చెంపలేసుకోవాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఇది తప్పు మీకు సిగ్గుచేటని కూడా నేను చెబుతున్నాను. మీరు ఒక్కసారి ఈ నోడల్ ఏజన్సీ డేట్లు చూడండి అధ్యక్షా, ఎపెక్స్ కమిటీ జీవో ఎంఎస్ నెం.77 తేది.18.09.2007 నాడు ఇష్యూ చేశారు. అలాగే నోడల్ ఏజన్సీ జీవో ఎంఎస్ నెం.117, తేది.05.11.2007 నాడు ఇష్యూ చేశారు. ఇది మా హయాంలో చేసినటువంటి అంశం దాని మీద నిత్యం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్యగారి ఆధ్వర్యంలో, అలాగే సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌గారి ఆధ్వర్యంలో నిత్యము రెవ్యూ జరుపుతూ, ఈ రాష్ట్రంలో ఈ నోడల్ ఏజన్సీ ద్వారా ఎపెక్స్ బాడీ

ద్వారా ఈ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ ద్వారా వచ్చిన నిధుల్ని ఏ రకంగా ఏ ఏ రంగాలకు ఖర్చు పెట్టాలనేది నిత్యము ఆలోచన చేసినటువంటి ప్రభుత్వం మాది. ఈ విధంగా ఆలోచన చేసినటువంటి ప్రభుత్వాల గురించి ఒక్క మంచి మాట కూడా చెప్పకుండా వాటిని విమర్శిస్తూ వుంటే నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంది, సంక్షేమం గురించి, శ్రేయస్సు గురించి, వెనుకబడిన వర్గాల గురించి, మహిళల గురించి మైనారిటీల గురించి నిజంగా ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లకుమాట్లాడే అర్హత ఉందా? నైతిక బాధ్యత ఉందా, వారికి హక్కు ఉందా? వాళ్లు నిజంగా సిగ్గు పడాల్సిన అంశంగా నేను భావిస్తున్నాను. అంతేకాదు అధ్యక్షా, మీరు చూడండి..

మ.1.20

నేను మరొక విషయం కూడా చెప్పదల్చుకున్నాను. నిత్యం ప్రపంచ బ్యాంకు బహుళ జాతి సంస్థల గురించి ఆలోచించి, బహుళ జాతి సంస్థలకు ద్వారాలు తెరిచిన నాయకుడు, ప్రపంచ బ్యాంకుకు ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన నాయకుడు, రాష్ట్రాన్ని మొత్తం అప్పుల కోరల్లో నింపిన నాయకుడు, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల ద్వారా చదువుకున్న విద్యార్థులకు బహుళ జాతి సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి కావలసిన ఇంగ్లీష్ మీడియం చదువు గురించి ఏ ఒక్కరోజు ఆలోచన చేసిన పాపాన పోలేదు. గ్లోబలైజేషన్ సందర్భంలో whole world is a small village. బహుళ జాతి సంస్థలలో ఉద్యోగాలు కావాలంటే తప్పనిసరిగా మాంద్యం ప్రధానమైనదని అందరం భావిస్తున్నాము. నా దృష్టిలో సమాజంలో చదువుకునే వారు రెండు రకాలుగా ఉంటారు. కొంత మంది చదువుకునేవారు, వారి విజ్ఞానం సంపాదించుకోవడం కోసం లేకపోతే విజ్ఞానం ద్వారా వారికున్నటువంటి రకరకాల వ్యాపకాలను నడుపుకోవడం కోసం చదువుకుంటారు. ఈ దేశంలో ఉన్న సామాజిక వర్గీకరణలో అనేక సంవత్సరాలుగా అణగదొక్కి, వెనుకబడిన వర్గాలవారు ఈరోజు వారు చదువుకునేది విజ్ఞానం కోసంకంటే కూడా ఎక్కువగా ఉద్యోగావకాశాలు సాధించుకొని వారి పొట్టకూడు నింపుకోవడం కోసం మరియు వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను పోషించుకోవడం కొసం పెద్దయెత్తున రాష్ట్రంలో చదువుకుంటున్నారు.

ఆ విధంగా చదువుకునే విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుంటే వారు చదువుకున్న చదువుకు సార్థకత చేరి వారికి ఉద్యోగావకాశాలు మెండుగా వస్తాయని ఆనాటి పాలకులకు తెలిసి కూడా ఏ ఒక్క రోజూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టాలని గాని, వారికి కావలసిన మోడ్రన్ ఎడ్యుకేషన్‌ను అందించాలనే ఆలోచన చేసిన పాపాన పోలేదు. వారికి తెలియక కాదు వెనుకబడిన వర్గాల గురించి ఆలోచన చేయవలసిన అవసరం లేదనే దౌర్భాగ్యపు ఆలోచనతోనే వారిని గాలికి వదిలేశారు. అందుకే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దయెత్తున చదువు గురించి ఆలోచన చేశారు. రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన వర్గాల కోసం నిత్యం ఆలోచన చేసి, వారి గుండె చప్పుళ్లకు అనుగుణంగా పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. అందుకే 6,500 గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి వెనుకబడిన వర్గాలందరికి మోడ్రన్ ఎడ్యుకేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి భవిష్యత్తులో ప్రైవేటు సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా, వారి అవసరానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసిందని చెప్పడానికి నేను చాలా గర్విస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులందరికి ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

అదే విధంగా, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల వారి గురించి హౌసింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు సంబంధించి 9 లక్షల 33 వేల మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు రాష్ట్రంలో ఏర్పాటు చేసి భారీయెత్తున నిధులను గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద ప్రజానీకానికి అందించడం కోసం కావలసిన చర్యలు తీసుకున్నది. డ్వాక్రా మహిళల గురించి, నిరుపేద ప్రజల గురించి మేమే చేశామని ఈ మధ్య కాలంలోనే సభలో పెద్దలు చెప్పారు. అందుకే నేను మీ ద్వారా సభలో ఉండే సభ్యులందరికి, రాష్ట్ర ప్రజానీకానికి గుర్తుచేయదల్చుకున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు ఇచ్చిన రుణాలు కేవలం 752 కోట్ల రూపాయలు మాత్రమేనని 2003-2004 సంవత్సరం వరకు చేసిన లెక్కల ద్వారా స్పష్టంగా చెబుతున్నాయి. వెనుకబడిన వారి అభివృద్ధి కోసం మా కాంగ్రెస్ ప్రభుత్వానికి అమితమైన ప్రేమ, గౌరవం ఉన్నదని చెబుతున్నాను. రూ. 6,649 కోట్లకు పైబడి రాష్ట్రంలో ఉన్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులన్నింటికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు, రోశయ్యగారి నాయకత్వంలో మేం అందించగలిగామనని చెప్పడానికి నేను చాలా గర్విస్తున్నాను.

అవకాశం దొరికినప్పుడల్లా, సాధ్యమైనంత వరకు మైకు దొరికినప్పుడల్లా సంక్షేమం గురించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష నాయకులు తప్పనిసరిగా ఈనాటి లెక్కలు చూసుకోవలసిన అవసరం, ఆవశ్యకత ఉన్నదని ఈ సభ ద్వారా గుర్తు చేస్తున్నాను.

మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడితే నాకు తెలిసి మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద వరంలాంటిదని నేను భావిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆనాడు సమాజంలో ముఖ్యంగా దళితులు, గిరిజనులతోపాటు మైనారిటీలు కూడా వెనుకబడి ఉన్నారు. అందువల్ల మైనారిటీల గురించి కూడా ఆలోచన చేయాలి. ఒకవేళ మైనారిటీలకు సంబంధించి ఆ రకమైన ఆలోచన ఉండి ఉంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు శాతం రిజర్వేషన్‌ను తెలుగు దేశం ప్రభుత్వం హయాంలోనే ఆలోచించి ప్రవేశపెట్టేవారు. అంతే కాకుండా వారికి అనేక సంవత్సరాలుగా బోధన చేస్తున్న మదర్సా స్కూళ్లలో కూడా మోడ్రన్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను, ఉపాధ్యాయులను అందించాలనే ఆలోచన చేసేవారు. గత ప్రభుత్వం అది చేయలేకపోతే మా ప్రభుత్వం మైవారిటీల గురించి పెద్దయెత్తున ఆలోచన చేసి అభివృద్ధి చేస్తుంటే మీరు ఎంతో అభినందించాలి. ఆనాటి తెలుగు దేశం ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి గురించి చేయలేనివి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది, వీరు ఈ రకంగా చేసుకుంటూపోతె అందరూ బాగుపడతారేమోనని ఏదో ఒక రకంగా అడ్డుపడాలనే ఆలోచనతో అడ్డంకులు కల్గించడానికి ప్రయత్నం చేస్తున్నారనే భావన మాకందరికీ అనిపిస్తున్నది.

రాష్ట్రంలో ఉన్న మైనారిటీలకు వ్యతిరేక భావన రానివ్వకుండా ఉంచవలసిన అవసరం, ఆవశ్యకత ఉత్పన్నమౌతుందని మీ ద్వారా సభలో ఉన్న సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

అదే విధంగా గిరిజన సంక్షేమం గురించి చెప్తాను మీరు దయచేసి వినండి. ఎందుకంటే మీరు చేయనటువంటి, మేము చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన వర్గాల కోసం

ఎంత ఉన్నతంగా ఆలోచన చేసి బడ్జెట్‌ను కేటాయించామో, ఆ వర్గాల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం పని చేస్తున్నామని మీకు లెక్కలతో సహా తెలియజేయడం జరిగింది. వట్టిగా గాలి పోగు చేసి ఏదో ఒక రకంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఆలోచన చేస్తే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకమంతా ఆలోచన చేసే మమ్మల్ని, మా వర్గాలను, మా గిరిజనులను, మా మైనారిటీలను, మా దళితులను మీరెవరూ పట్టించుకోరనే ఉద్దేశ్యంతోనే మా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు.

మ. 1.30

దయచేసి మీరు ఇప్పటికైనా తెలుసుకోవల్సినటువంటి అవసరం వుందని తెలియజేస్తూ, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ''ఆకులో ఆకై, మట్టిలో మట్టై'' అనేక సంవత్సరాలుగా అడవుల్లో నివసిస్తున్నటువంటి గిరిజనుల కోసం కేంద్రంలో అధికారంలో వున్నటువంటి మా పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని కూడా భారత దేశంలో వున్నటువంటి ఏ రాష్ట్రంలో అమలు చేయనంత పెద్దయెత్తున మన రాష్ట్రంలో ఆనాటి మా నాయకుడైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, ఈనాటి మన ముఖ్యమంత్రిగారైన డా.కె.రోశయ్య గారి నాయకత్వంలో అమలుచేయడం జరుగుతోంది. పెద్దయెత్తున గిరిజనులకు భూముల పంపిణి చేసినటువంటి సంఘటనలను కూడా మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సందర్భంగా నేను తప్పనిసరిగా జరిగిన ఒక సంఘటనను గుర్తుచేయవలసినటువంటి బాధ్యత నాపైన వుందని నేను భావిస్తున్నాను.

ఏమిటంటే, ఆనాటి మన దివంగత ముఖ్యమంత్రి, మన అందరి నాయకుడు, ఈ రాష్ట్రంలో వున్నటువంటి కోట్లాది మంది నిరుపేద ప్రజల హృదయాల్లో దేవుడిలాగ నిలిచిపోయినటువంటి, రాజశేఖరరెడ్డి గారి చివరి సమావేశం ఈ గిరిజనుల కోసమే జరిగిన పెద్దయెత్తున పబ్లిక్ మీటింగ్‌ను అందరం గుర్తుచేసుకోవాలి. ఆనాడు ఈ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఖమ్మం జిల్లా భద్రాచలంలో పెద్దయెత్తున బహిరంగ సభను ఏర్పాటు చేసి, ఈ దేశ, ఈ రాష్ట్ర చరిత్రలో పెద్దది బహుశా నేననుకుంటున్నాను ఏమిటంటే, గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా ఎక్కడానికి అవకాశం వున్నటువంటి విషయం అది, పెద్దయెత్తున దాదాపు పద మూడు లక్షల ఎకరాలకు పైనా భూమిని ఆనాడు గిరిజనులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకే ఒక రోజున పంపిణిచేసినటువంటి సంఘటనను ఈరోజు సభ తప్పనిసరిగా గుర్తుచేసుకోవాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను.

(సభలో ట్రెజరీబెంచ్ వైపు నుంచి చప్పట్లు)

ఈ విధంగా ఈరాష్ట్రంలో వున్నటువంటి గిరిజనుల సంక్షేమం కోసం, దళితుల సంక్షేమం కోసం, వెనుకబడినటువంటి వర్గాల సంక్షేమం కోసం, మైనారిటీల సంక్షేమం కోసం ఈ దేశంలో ఆలోచన చేసినటువంటి ప్రభుత్వాలుగానీ, పార్టీలుగానీ ఏమైనా వున్నాయంటే, అవి కాంగ్రెసు ప్రభుత్వం అది కేవలం డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్పూర్తితో, రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తితో, ప్రజల సంక్షేమం కోసం, అట్టడుగున వున్నటువంటి అత్యంత పేదవాడికి సైతం చేయూతనందించి, వాళ్లను పైకి తీసుకునివచ్చి, ఈ అభివృద్ధిఫలాలను అందరికి సమానంగా అందించాలనేటటువంటి ప్రజాతంత్ర, గణతంత్ర, సామ్యవాద భావజాలంతో పనిచేసేటటువంటి పార్టీలు గానీ, ప్రభుత్వాలు ఏమైనా వున్నాయంటే, కేవలం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రమే అని చెప్పడానికి నాకెటువంటి సందేహం లేదు.

నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నదేమిటంటే, నిత్యం బహుళ జాతి సంస్థల ఆలోచన విధానమున్న వారు (శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు) ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అనేక పర్యాయాలు వారు, ''నేను సి.ఇ.ఓ. ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్'' అని స్పష్టంగా పత్రికా ముఖంగా చెప్పడం జరిగింది. నాకు తెలిసినటువంటి బాషలో బహుళ జాతి సంస్థల్లో వ్యాపారాత్మక ధోరణితో పరిపాలన చేసి, లాభనష్టాలను బేరీజు వేసుకుని, లాభాలు వచ్చేటటువంటి సంస్థలను చేతుల్లో వుంచుకుని, నష్టాలు వచ్చే సంస్థలన్నింటిని పూర్తిగా మూసివేసేటటువంటి ఆలోచన కల్గినటువంటి ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం, ఆలోచన కల్గినటువంటి పార్టీ ఆ పార్టీ అని చాలా స్పష్టంగా మీద్వారా సభలో వున్నటువంటి సభ్యులకందరికి తెలియజెబుతూ, అటువంటి దురదృష్టకరమైనటువంటి పరిస్థితులు, అటువంటి గడ్డు పరిస్థితులు, అటువంటి ఆలోచన కల్గినటువంటి పార్టీలు తిరిగి ఈ సంక్షేమం గురించి, ఈ వర్గాల గురించి ఆలోచన చేస్తుందంటే, కేవలం అధికారదాహంతో, ఏదోరకంగా అధికారంలోకి రావాలనేటటువంటి ఆలోచనతో మొసలికన్నీరు కారుస్తుంది తప్ప, ఈ వర్గాల గురించి మీరు ఆలోచన చేయలేరు, చేయరు, చేయబోరని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహంలేదని తెలియజెబుతూ, శెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యు వెరీమచ్.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్: అధ్యక్షా, ఈరోజు ఈ యొక్క డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం నాకొచ్చింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ గురించి ప్రస్తావించదలచాను. ఈ శాఖ ద్వారా రాష్ట్రంలో అనేక రకాలుగా యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పులు గానీ, హాస్టల్ భవనాలు గానీ, వీటన్నింటిని నిర్మించుటకుగానీ, అదేవిధంగా వాటిని మెయింటెన్ చేయడానికి అవకాశం కల్పిస్తుండడం జరిగింది. రాజ్యాంగ నిర్మాతలు ఏమైతే ఆశించారో, ఆశించిన స్థాయిలో మాత్రం ఇప్పటివరకు ఆ ఫలితాలు వారికి అందలేదనేది మనకు తెలుస్తోంది. పథకాలైతే చాలా పేర్లున్నాయి, ప్రభుత్వం పథకాలు చాలా పెట్టింది. కానీ ఫలితాలను చూసినట్లైతే మాత్రం చాలా తక్కువగా మనకు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్కాలర్‌షిప్పులు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయాలను చూసినట్లైతే, వాటిల్లో అంకెలు చూస్తే మాత్రం మనకు కంటికి చాలా ఎక్కువగా కనబడుతున్నాయి, కానీ నిధుల విడుదలను చూసినట్లైతే, చాలా నామమాత్రంగా వుండడం మాత్రం మనకు స్పష్టంగా కనబడుతోంది. దాని పర్యవసానంగా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికావడం, మరీ ముఖ్యంగా స్కాలర్‌షిప్పులు వారు అనుకున్న సమయానికి అందకపోవడం, కాలేజీ యాజమాన్యాలతో ఫీజుల రీఇంబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు ఛీత్కారింపబడడం, దాని మూలంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకపోవడం, అదేవిధంగా వారిని పరీక్షలు వ్రాయడానికి అనుమతించకపోవడంవంటివన్నీ కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ముఖ్యంగా మన రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల్లో వున్నటువంటి బడ్జెట్ ఈరోజున లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రూ.1,13,660 కోట్లతో మన బడ్జెట్‌ను 2010-11వ సంవత్సరానికి పెట్టుకోవడం జరిగింది. అయితే, పెట్టుకున్నటువంటి బడ్జెట్‌లో సంక్షేమానికి కేవలం రూ.4,774.00 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే బడ్జెట్ మొత్తంలో కేవలం 4.20 శాతం నిధులను మాత్రమే సంక్షేమానికి కేటాయించబడడం చూస్తే, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి వున్న శ్రద్ధ కూడా మనకు తెలుస్తోంది.

అంతేగాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీ, మరియు ఇ.బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్పుల కోసం, అదేవిధంగా విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంటు కోసం, మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో అదనంగా రూ.1804.00 కోట్లు అవసరమని రాష్ట్ర ఆర్థిక శాఖ కోరడం జరిగింది. ఇప్పటివరకు యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీ విద్యార్థుల చదువు కోసం, అదేవిధంగా విద్యార్థుల స్కాలర్‌షిప్పుల విష యంలోగానీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో గానీ, ఆ, యా శాఖలకు రూ. 954.00 కోట్లు మాత్రమే వ్యయం చేయడం జరిగింది. అంటే, ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో కూడా, నిధుల విడుదలలో సుమారు 20 నుంచి 25 శాతం మేరకు కోత విధించడం జరుగుతోంది. ఆ విధంగా ఇ.బి.సి. విద్యార్థుల సంక్షే మానికి సంబంధించిన బడ్జెట్‌లో రూ.350.00 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు కూడా వారికి అందనటు వంటి పరిస్థితి వుంది. అదేవిధంగా విద్యార్థుల ఆందోళన, పాఠశాలలనుంచి, కళాశాలల నుంచి గానీ వచ్చిన అభ్య ర్థనల మేరకు రూ.177.00 కోట్లు విడుదల చేయగా, అవి కూడా ఇప్పటి వరకు ఇంకా ట్రెజరీల్లోనే విడుదలకు నోచుకోకుండా పెండింగ్‌లో వుండడం మనకు బాధకల్గించే విషయం. అంతేగాకుండా, రూ.837.00 కోట్ల బిల్లుల్లో యాభై శాతం మేరకే క్లియరెన్స్ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్టుగా ప్రభుత్వాధికారులు చెప్పడం జరుగుతుంది. కాబట్టి దీన్ని ఈవిధంగా చూసినట్లైతే, అవసరమైన సమయానికి, అనుకున్న సమయానికి, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ మొత్తాలు అందకపోవడం వల్ల, వాళ్లు ఆందోళన చెందడం జరుగుతోంది.

తరువాత 2008-09వ సంవత్సరంలో రాష్ట్రం మొత్తంలో ఇరవై లక్షల మంది వివిధ వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు స్కాలర్‌షిప్పుల కోసం ధరఖాస్తు చేసుకోగా, అందులో కేవలం 16.80 లక్షల మందికే స్కాలర్‌షిప్పులను మంజూరు చేయడం జరిగింది. ఇందులో మూడు లక్షల మంది విద్యార్థులను స్కాల ర్‌షిప్పులకు అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది. దీనివల్ల అనుకున్న సమయానికి, అనుకున్న విద్యార్థులకు, అర్హులైన విద్యార్థులకు కూడా నిధులు లేవనే నెపంతో వాళ్లను అనర్హులుగా ప్రక్కన పెట్టడం చాలా దురదృష్టకరం. అందరు కూడా పదే, పదే స్యాచ్యురేషన్ గురించి మాట్లాడుతుంటారు. ఎవరి నోట విన్నా కూడా అదే మాట్లాడుతుంటారు. కానీ, తీరా అక్కడ చూసినట్లైతే, అర్హులైన విద్యార్థులకు కూడా నిధులు లేని కారణాన వాళ్లను అనర్హులుగా ప్రకటించి ప్రక్కన పెట్టి, వారికి స్కాలర్‌షిప్పుగానీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌గానీ ఇవ్వకపోవడం చాలా ఇబ్బందికరం.

అంతేగాకుండా, 2009-10వ సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల విద్యార్థులకు బడ్జెట్‌లో రూ.2,488.00 కోట్లు కేటాయించడం జరిగింది. అయితే, అందులో ఇప్పటి వరకు కేవలం రూ. 1,300.00 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. మరీ విడుదల చేసిన మొత్తంలో కేవలం రూ.720.00 కోట్లు మాత్రమే ఇప్పటివరకు విద్యార్థులకు చేరింది. విద్యార్థులకు ఇంకా మిగిలిన మొత్తం చేరాల్సిన అవసరం వుంది.

ముఖ్యంగా ఇ.బి.సి. విద్యార్థులైతే చాలా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇ.బి.సి. విద్యార్థుల విషయంలో, చాలా అంశాలపై ప్రభుత్వం విడుదల చేసినటువంటి కొన్ని జి.వో.ల్లో, ఇప్పటి వరకు కూడా అమలు జరగనటువంటి పరిస్థితి వుంది. 1994వ సంవత్సరంలో జి.ఓ.ఎం.ఎస్. నెంబర్స్: 18 మరియు 19లను రెండింటిని ఆనాటి ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. 1994వ సంవత్సరం నుంచి 2004 వసంవత్సరం వరకు కనీసం ఎవరికి కూడా ఆ రెండు జి.ఓ.ల ద్వారా లాభం చేకూరలేదు. అవి కేవలం కంటితుడుపు కోసం, కొంత మంది అడిగిన విద్యార్థుల నుంచి గానీ, లేదా ఆ, యా వర్గాల నుంచి వచ్చిన వత్తిడి మేరకు ప్రభుత్వం

రెండు జి.ఓ.లను విడుదల చేసి, ఆ జి.ఓ.లను ప్రక్కన పెట్టడం జరిగింది తప్ప, ఆ జి.ఓ.ల ద్వారా ఆ యా వర్గాల విద్యార్థులకు ఏ మాత్రం న్యాయం జరగలేదు. మళ్లీ 2004వ సంవత్సరం తరువాత, అంటే పది సంవత్సరాల తరువాత మరల ఆ యా వర్గాల నుంచి వచ్చిన వత్తిడి మేరకు, ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా, ఎన్నికల్లో ఆ యా వర్గాల నుంచి ఓట్లు రావేమోననే ఉద్దేశంతో, ఆ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి, 2004వ సంవత్సరంలో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు రెండు జి.వో.లను విడుదల చేయడం జరిగింది.

మ. 1.40

1. జీఓఎంఎస్ నెం.121 2. జీఓఎంఎస్ నెం. 122 విడుదల చేయడం జరిగింది. దీనిలో 13 కులాలను చేర్చుతూ ఆ 13 కులాలకు కూడా సపరేట్‌గా స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. వారికి ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని 2004వ సంవత్సరంలో జీఓలు విడుదల చేసిన తర్వాత మళ్లీ మొదలు అయింది, సంవత్సరం పాటు పోరాడిన తర్వాత 2005-06వ సంవత్సరంలో నిధులు కేటాయించడం జరిగింది. 2006-07వ సంవత్సరంలో నిధులు కేటాయించడం జరిగింది. 2007-08వ సంవత్సరంలో నిధులు కేటాయించడం జరిగింది. 2008-09వ సంవత్సరంలో నిధులు కేటాయించడం జరిగింది. 2009-10వ సంవత్సరంలో ఆ జీఓ ను ప్రక్కన పెట్టడం జరిగింది. ప్రతిసంవత్సరం కూడా జూలై మాసంలో నోటిఫికేషన్ ఇవ్వవల్సి ఉండగా 2010వ సంవత్సరంలోకి వచ్చినప్పటికీ కూడా ఇప్పటి వరకు చదువు అయిపోయింది. సంవత్సరం అయిపోయింది, విద్యార్థులందరికీ పరీక్షలు అయిపోయి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి వచ్చినప్పటికీ కూడా ఇప్పటి వరకు ఆ జీఓ ను అమలు చేయకపోవడానికి కారణం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి ఆ విద్యార్థులను ఆదుకోవాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాకుండా దీని ద్వారా సుమారు 25 వేల మందికి స్కాలర్‌షిప్‌లు అందడం జరిగింది. ఇప్పుడు ఈ 25 వేల మందికి డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో ఉన్న వారికి సెకండ్ ఇయర్ వచ్చినప్పటికీ, ఇప్పటికీ కూడా స్కాలర్‌షిప్‌లు అందని పరిస్థితి ఉంది. రెండవది జీఓఎంఎస్ నెం.18 2. జీఓఎంఎస్ నెం. 19 లప్రకారం టెన్త్ తర్వాత ఇంటర్మీడియేట్‌కు, డిగ్రీ కి అందించవల్సి ఉండగా కేవలం డిగ్రీ కి మాత్రమే స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది. ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఇప్పటి వరకు కూడా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదు. నేను మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. తప్పకుండా ఇంటర్మీడియేట్ విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా జీఓఎంఎస్ నెం. 19 లో కూడా ఆర్థికపరమైన సహకారాన్ని ఈ వర్గాలకు అందించాలని, ఈ వర్గాలలో అట్టడుగు వర్గాలు ఎవరైతే వున్నారో ఆర్థికపరమైన సహకారాన్ని బీసీ సంక్షేమం ద్వారా అందించాలని ఆ జీఓ ను పాస్ చేయడం జరిగింది. సుమారు 16 సంవత్సరాలు గడిచినప్పటికి కూడా ఇప్పటి వరకు బీసీ సంక్షేమ ద్వారా ఈ జీఓ ద్వారా ఒక లోన్ కూడా మంజూరు చేయకపోవడం ఈ వర్గాలకు అన్యాయం చేసినట్లు అవుతుందని నేను మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంతేకాకుండా సాంఘిక సంక్షేమ హాస్టళ్లను చూసినట్లైతే రాష్ట్రంలో మొత్తం 2,358 సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయి, అందులో 1691 హాస్టల్స్ బాలలకు ఉంటే, 667 హాస్టల్స్ గర్ల్స్‌కు ఉన్నాయి. ఇంకా చాలా మంది ఆడ పిల్లలు హాస్టల్‌లో సీట్లు దొరికితే చదువుకుందామని, హాస్టల్‌లో సీట్లు దొరకకపోవడం వల్ల వాళ్లు 5వ తరగతి, 6వ తరగతి దాటిన తర్వాత వాళ్లను ఇంటి దగ్గరనే పనులకు ఉపయోగించడం జరుగుతుంది. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆడ పిల్లలకు ఎక్కువ హాస్టల్స్‌ను మంజూరు చేయండి. ఆడ పిల్లలకు ప్రత్యేకంగా హాస్టల్స్‌ను మంజూరు చేసినట్లైతే ఆడ పిల్లలందరూ కూడా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని నేను ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా

సాంఘిక సంక్షేమ శాఖ బడ్జెటు ఫలితాల వివరణలో కూడా ఇవ్వడం జరిగింది. ఎవరైతే హాస్టల్స్‌లో ఉన్నారో వారికి ట్యూటర్స్ కోసం రూ.500 ఇవ్వడం జరుగుతుంది. ఈ ట్యూటర్స్ ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులను చెప్పాలి. బయట చూస్తే ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు వేలాది రూపాయలకు జీతం ఇవ్వడం జరుగుతుంది. రూ.500 లకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కు వచ్చినట్లైతే ఆ ట్యూటర్ ఏమి చదువు ఆ విద్యార్థులకు చెప్పగలుగుతారు. దాని ద్వారా ఈ విద్యార్థులు ఏమి చదువుకొని పాసు అవుతారనేది అర్థం చేసుకొని ట్యూటర్స్‌కు ఏదైతే గౌరవ వేతనం ఉందో దానిని పెంచవలెనని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. అంతేకాకుండా సోషల్ వెల్ఫేర్ మంత్రి గారు మా జిల్లాకు సంబంధించిన మంత్రి గారు. ఆయన కూడా అనేక కార్యక్రమాల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారు. పిఠాపురంలో Integrated Hostels ను చాలా చక్కగా నిర్మించడం జరిగింది. దానిని కొంత కాలం క్రితం చక్కగా ఓపెన్ కూడా చేసుకోవడం జరిగింది. అయితే ఈ Integrated Hostel బైపాస్ రోడ్ అందేవిధంగా నేషనల్ హై వే కు ప్రక్కన ఉంది. దానికి చుట్టూ ప్రక్కల ఏ యొక్క జనావాసాలు లేని ప్రాంతంలో ఉంది. సుమారు 500 మంది గర్ల్స్ ఉండే ఆ Integrated Hostelకు కంపౌండ్ వాల్స్ లేకుండా పూర్తిగా బహిర్గతంగా ఉండడం వల్ల అమ్మాయిల భద్రతకు చాలా విఘాతం కలిగే పరిస్థితులు ఉన్నాయి. కనుక, ఆ Integrated Hostelకు పూర్తిగా కంపౌండ్ వాల్స్ నిర్మించడానికి నిధులు వెంటనే మంజూరు చేసి వారికి భద్రత కల్పించాలని నేను కోరుతున్నాను. అంతేకాకుండా ముఖ్యముగా ఈ ఎస్.సి., కార్పొరేషన్‌ల గురించి ప్రతి జిల్లా పరిషత్ సమావేశంలో, ప్రతి డిడిఆర్‌సి సమావేశంలో ఎప్పుడు చర్చ జరుగుతూనే ఉంటుంది. ఈ ఎస్.సి., కార్పొరేషన్‌ల లోన్‌ల విషయంలో మాత్రం లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రెండు, మూడు సంవత్సరాలు అయితే గాని ఈ యొక్క లబ్ధిదారులకు లబ్ధి చేకూరని పరిస్థితి ఉంది. ఈ ఎస్.సి., కార్పొరేషన్ ద్వారా వచ్చే లోన్స్ విషయంలో కేవలం ఎస్.సి., కార్పొరేషన్ నుంచి margin money ఏదైతే ఉందో, సబ్సిడీ ఏదైతే ఉందో అది మాత్రమే విడుదల చేయడం జరుగుతుంది. బ్యాంకులు సహకరించని పరిస్థితి ఉంది, కేవలం margin money, సబ్సిడీ తీసుకొని లోన్ ఇచ్చినట్లుగా వ్రాసుకొని వారిని పంపించడం జరుగుతుంది. దీని వల్ల ఆ ఎస్.సి, మరియు బీసీ వర్గాల వారు ఎవరైతే ఉన్నారో, అన్ని వర్గాలకు కూడా ఈ యొక్క కార్పొరేషన్‌ల ద్వారా అనుకున్న విధంగా పూర్తిగా ఫలితాలు సాధించని పరిస్థితి ఉంది. ఎన్నిసార్లు బ్యాంకర్స్‌తో మీటింగులు పెట్టినా, ఎన్నిసార్లు జిల్లా పరిషత్తు సమావేశాలలో చర్చలు జరిగినా , మంత్రులు సైతం దీని మీద చాలా ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ చక్కబడని పరిస్థితి ఉంది. కాబట్టి ఆచరణలో చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవల్సిన అవసరం కూడా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేకాకుండా మహిళా సంక్షేమం గురించి, మహిళలకు సంబందించిన బడ్జెటు విషయంలో కూడా నేను మీ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని రాదలచాను. ముఖ్యంగా మహిళాభ్యుదయం, శిశు మరియు వికలాంగుల సంక్షేమం, ఈ సంక్షేమం గురించి చూసుకున్నట్లైతే ముఖ్యంగా మహిళలకు సంబందించిన వాటిలో అంగన్‌వాడీ వర్కర్స్ విషయంలో కాని, వారి యొక్క జీతాల విషయంలో , వారి సేవలను వినియోగించుకోవడం విషయంలో నేను మీ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొని రాదలచాను. అంగన్‌వాడీ బిల్డింగులలో చాలా వరకు ఉన్న వాటిలో సుమారు 30,40 వేల మంది వరకు ఉన్నారని నిన్నే మంత్రి గారు చెప్పడం జరిగింది. ఇన్ని వేల బిల్డింగులకు పక్కా భవనాలు లేని పరిస్థితి ఉంది. ఎక్కడో అద్దె భవనాలలో ఉండ వల్సిన పరిస్థితి ఉంది. నా పిఠాపురం నియోజక వర్గంలోనే 2005వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 45 అంగన్‌వాడీ కేంద్రాలు సగంలోనే ఆగిపోయి అలాగే ఉండడం జరిగింది. దానిని పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. పూర్తిగా నిధులు వెచ్చించని పరిస్థితి ఉంది. మధ్యలోనే ఈ అంగన్‌వాడీ భవనాలు నిలిచిపోయిన పరిస్థితి ఉంది. తక్షణమే అసంపూర్తిగా

ఉన్న అంగన్‌వాడీ భవనాలను సంపూర్తిగా వినియోగంలోకి తీసుకొని రావాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా గృహ హింస నిరోదక చట్టం గురించి మహిళలు అనేక హింసలకు గురవుతున్నారు. మహిళలకు సంబంధించిన విషయంలో మనం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నాం. ఆడ పిల్లలు విషయంలో గాని, అమ్మాయిల విషయంలో గాని, మహిళల విషయంలో గాని అనేక హింసలకు గురవుతున్నారు. అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. వీరి సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉండాల్సిన అవసరం కూడా ఉంది. ముఖ్యంగా గృహ హింస నిరోదక చట్టం అమలు కోసం రూ.50 లక్షలు, వయోవృద్ధుల సంక్షేమానికి 50 లక్షల రూపాయలు ఇవి ఎక్కడ సరిపోతాయి. ఇంత పెద్ద రాష్ట్రంలో దీని కోసం కేవలం కంటి తుడుపుగా కొన్ని లక్షలు పెట్టినంత మాత్రమున వారికి న్యాయం జరగదని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా మధ్యాహ్న భోజనం విషయంలో బిల్లులు అందక మహిళలంతా ఎంతో ఇబ్బందికి గురవుతున్నారు. అనేక ఉద్యమాలు చేశారు, అనేక విషయాలను ప్రభుత్వం దృష్టికి మహిళలు తీసుకొని రావడం జరిగింది. వారికి లాఠీ దెబ్బలు మిగిలాయి తప్ప ఇంకా బిల్లులు రాని పరిస్థితులలో మహిళలు ఉన్నారు. పెరిగిన నిత్యావసర సరకుల దృష్ట్యా వారు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలంటే బిల్లులు సక్రమంగా రావాలి పేద వర్గాల వారు, అట్టడుగు వర్గాల వారు, బలహీన వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళలు ఈ యొక్క పథకాన్ని నిర్వహిస్తున్నారు. రోజు వారిగా ఇటు ప్రభుత్వం నుంచి బిల్లులు రాక, అటు రేట్లు పెరిగిపోవడం వల్ల ఒక రోజు గుడ్డు తగ్గించారు, ఒక వారం అరటి పండు తగ్గించారు, ఇంకొక్క వారం పప్పు తగ్గించారు, మొత్తం చారు నీరుతో కొన్నాళ్లు పెట్టే పరిస్థితి ఉంది. దీని వల్ల మనం ఏదైతే పౌష్టికాహారమనో లేకపోతే పిల్లలు బడి మానివేయకుండా ఉంటారనో ఏ మంచి ఉద్దేశాలతో మనం ఈ పథకాలను ప్రవేశ పెట్టామో, ఆ ఉద్దేశాలకు పూర్తిగా విఘాతాలు కలిగే విధంగా ఈ యొక్క అమలు తీరు ఉంది. దీనిని సరిదిద్దాలని చెప్పి నేను కోరుతున్నాను. అంతేకాకుండా ఇద్దరూ ఆడపిల్లలు జన్మిస్తే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం ఇస్తుందని ఆదేశాలున్నా అనేక వందల మంది, వేల మంది కేసులు ఇంకా పెండింగులో ఉన్నారు. రెండు, మూడు సంవత్సరాల నుంచి వారికి ఇంకా సర్టిఫికేట్ ఇవ్వని పరిస్థితి ఉంది. ఇద్దరూ ఆడపిల్లలు పుట్టారని చెప్పి ఆ ఆడ పిల్లల తల్లిదండ్రులు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే ఈ ఇద్దరూ ఆడపిల్లల పథకాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని నేను కోరుతున్నాను.

మ.1.50

అంతే కాకుండా జెఎస్ఐ పథకం. ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. ఈ జెఎస్ఐ పథకాన్ని కేంద్రమూ, రాష్ట్రమూ రెండూ కూడా కలిపి మాచింగ్ గ్రాంటుతో అమలు చేయాలి అధ్యక్షా. మొదట్లో అయితే ఎక్కడైతే ఇనిస్టిట్యూషన్సులో డెలివరీ అవుతుందో వారి అందరికీ ఇవ్వమన్నారు. తర్వాత కేవలం ప్రభుత్వ హాస్పిటల్ అన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వ హాస్పిటల్‌లో కూడా ఈ సంవత్సరం ఎవరైతే వారికే డబ్బులు ఇస్తామన్నారు. గత 3-4 సంవత్సరాలలో ఎవరైతే ఇనిస్టిట్యూషన్సులో డెలివరీ చేసుకున్నారో వారికి డబ్బులు ఇవ్వము అంటున్నారిపుడు. 3-4 సంవత్సరాల చిన్న పిల్లల్ని తీసుకుని హాస్పిటల్సు చుట్టూ తల్లులు తిరిగే పరిస్థితి. కాబట్టి పెండింగు బిల్సు వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

అలాగే ముఖ్యంగా శిశువులకు సంబంధించి, పౌష్టికాహార లోపం, భరోసా లేని బాల్యం. మొన్న మంత్రి గారు హౌసులో సమాధానం చెప్పారు, స్కూలు బయట ఉన్న పిల్లల సంఖ్య 1 లక్షా 40 వేల మంది అని. అనేక పథకాలు ఉన్నప్పటికీ కూడా ఇంకా బడి బయటే పిల్లలున్నారు. వారందరినీ బడిలో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

1979లో గురుపాద స్వామి గారి సారధ్యంలో ఏర్పడిన కమిటీ పనిలో, గనిలో, కార్ఖానాలలో పనిచేసే పిల్ల లందరికీ కూడా రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, బాల్యాన్ని బుగ్గిపాలు చేయవద్దు అని అనేక కమిటీలు నివేదికలు ఇవ్వడం జరిగింది. వీటిని అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా ముఖ్యంగా విమెన్ ఫైనాన్సు కార్పొరేషన్. ఇది పూర్తిగా నిర్లక్ష్యం చేయబడు తోంది. ఈ కార్పొరేషనుకు ఎక్కడా నిధులు మంజూరు చేయని పరిస్థితి. ఈ కార్పోరేషను ద్వారా మహిళలకు న్యాయం జరగని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విమెన్ ఫైనాన్స్ కార్పొరేషనును పూర్తిగా పరిపుష్టం చేసి, దాని ద్వారా మహిళలకు న్యాయం చేయాలి. అంతేకాకుండా అనేక విభాగాలున్నాయి కాబ ట్టి, విమెన్ కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసి, మహిళలకు రక్షణ కల్పించే విధంగా, ఎవరైనా బాధితులు వచ్చి మహిళలకు చెప్పుకునే విధంగా విమెన్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మద్యం షాపులు చాలా వున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెల్టు షాపులున్నాయి. వీటి వల్ల చాలా బాధలకు గురి అవుతున్నారు. బడి దగ్గర, గుడి దగ్గర ఎక్కడ చూసినా ఇవి ఉన్నాయి. అలాగే యాక్సిడెంట్సు. ఈ రోజు వందలాది యాక్సిడెంట్సు జరుగుతున్నాయి అంటే వాటిలో 80 శాతం కేవలం మద్యం వల్ల సంభవించి నవే. పేద వారికోసం అనేక పథకాలు పెట్టారు. బియ్యం పథకం, ఆరోగ్యశ్రీ వంటివి. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాది రూపాయలు ఒక్క పక్క వారికి ఖర్చు చేస్తూ, మరొక పక్క వారిని తాగిస్తూ వుంటే దాని వల్ల ఫలితం లేదు. కనీసం బెల్టు షాపులనైనా తగ్గించమని ఒక మహిళగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. ఈ బెల్టు షాపుల వల్ల చిన్న పిల్లలు కూడా తాగే పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి వీటిని కొనసాగించవద్దని కోరుతున్నాను.

మెనారిటీలకు సంబంధించి రెండు అంశాలున్నాయి అధ్యక్షా. ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులు చాలా చోట్ల దుర్వినియోగం అవుతున్నాయి. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులకు సంబంధించి చాలా మంది బినామీ పేర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, బోగస్ డాక్యుమెంట్సు క్రియేట్ చేసి, తిరిగి ప్రభుత్వానికే హౌసింగ్ కొరకు ఆ భూముల్ని అమ్మి, లక్షలాది రూపాయలు తీసుకున్న సంఘటనలు చాలా వున్నాయి. కాబట్టి వక్ఫ్ ఆస్తులను కాపాడాలి.

మైనారిటీలకు సంబంధించి ఒక అంశం ప్రస్తావించాలి. ఎవరైతే క్రిష్టియన్ మైనారిటీస్ ఉన్నారో వారి కోసం అనేకమంది దాతలు ఎంతో సదుద్దేశంతో పిల్లల చదువు నిమిత్తం , వృద్ధుల సంక్షేమం నిమిత్తం, హాస్టళ్ల కోసం భూముల్ని కేటాయించారు. ఆ భూములిపుడు రియల్ ఎస్టేట్‌గా మారుతున్నాయి. వీటి మీద వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గత అసెంబ్లీలో ఆనం వివేకానందరెడ్డి గారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరి గింది. దాని ద్వారా అనేక అంశాలు ప్రస్తావిస్తూ, ఆ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, రూ.10 వేల కోట్ల ఆస్తులు దుర్వినియోగం జరిగాయని, దురాక్రమణకు గురి అయ్యాయని చెప్పడం జరిగింది. మా జిల్లాలో కాకినాడ, రామచంద్రపురం, అమలాపురం లో భూములు కూడా అన్యాక్రాంతం అయ్యాయని ఈ రిపోర్టులో పేర్కొనడం జరిగింది. ఇన్ని సంవత్సరాలు గడచినా ఆ రిపోర్టు మీద ఏ రకమైన చర్యలూ తీసుకోకపోవడం దురదృష్టం. తప్పనిసరిగా ఆ ఆస్తులను కాపాడటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తర్వాత, గిరిజన సంక్షేమం నిమిత్తం కేటాయించిన 6 శాతం బడ్జెటు నిధులను జిల్లా పరిషత్తు నిధులలో కొరత వల్ల గాని, మండల పరిషత్తులో నిధుల కొరత వల్ల గాని, రాష్ట్రంలో ఎక్కడా రాజ్యాంగపరంగా వారి హక్కు గా ఇచ్చిన ఆ నిధులను ఖర్చు పెట్టకపోవడం దురదృష్టకరం. నిధులు పూర్తిగా ఖర్చు పెట్టకపోవడం వల్ల గిరిజన సంక్షేమం కుంటుపడుతోంది. ముఖ్యంగా గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి,

ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కడైతే ఉన్నారో వారి ఆరోగ్యం కాపాడటం కోసం ప్రతి ఒక్క హాస్టల్‌లోనూ కూడా ఒక హెడ్ నర్సు ఉండాలని జీవో పాస్ చేశారు. ఎక్కడా కూడా ఈ హెడ్ నర్సులున్న సందర్భాలు లేవు. కాబట్టి తప్పని సరిగా వీరిని నియామకం చేయాలని కోరుతున్నాను.

ఇక గృహ నిర్మాణం. ఈ గృహ నిర్మాణం విషయంలో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వ లక్ష్యం మంచిదే. ఉద్దేశ్యం మంచిదే. ఇందిరమ్మ గృహాలు అందరికీ ఇవ్వాలని కోరుతున్నారు. నేను కూడా కోరు తున్నాను. 75 లక్షల ఇళ్లల్లో కేవలం 25 లక్షల ఇళ్లు మాత్రమే కట్టడం జరిగింది. ఒకటవ ఫేజు, రెండవ ఫేజు, మూడవ ఫేజులు వచ్చినప్పటికీ ఇంకా మొదటి ఫేజు వాళ్లు పెండింగులో ఉన్నారు. దీని ఆచరణలో అనేక అవక తవకలు జరుగుతున్నాయి. ఈ గృహ నిర్మాణం అయితే చాలా మందికి ఇది ఎటిఎం కార్డులుగా మారింది. ఎవ రికి ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు తెచ్చుకునే విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నేను ఆరోపణలు చేయడం లేదు అధ్యక్షా. ఒక గ్రామంలో విచారణ చేసి చూస్తే, 250 ఇళ్లు ఒక గ్రామంలో ఇవ్వడం జరిగింది. ఆ 250 ఇళ్లనీ కూడా నేను స్వయంగా వెళ్లి విచారించడం జరిగింది. ఇందులో 90 ఇళ్లు పూర్తిగా బినామీ పేర్లతో, ఆ వూరిలో లేని వారి పేర్ల మీద ఉన్నాయి. ఒక వ్యక్తి 3 ఇళ్లు తీసుకున్న సంఘటన కూడా వుంది. మీకు సబ్మిట్ చేస్తాను అధ్యక్షా. మీ ద్వారా మంత్రి గారికి సబ్మిట్ చేస్తాను అధ్యక్షా. స్పెషల్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయించి, ప్రభుత్వ డబ్బుని నిజమైన బెనిఫిషరీస్‌కి వెళ్లేలా చూడాలి అధ్యక్షా. ఇది పిఠాపురం నియో జకవర్గంలో గొల్లప్రోలు మండలంలో చిన్న జగ్గంపేట గ్రామం. అంతే కాకుండా కొడవలి అనే గ్రామం ఉంది అధ్యక్షా. ఇందులో 400 కుటుంబాలు ఉంటే 450 ఐఎస్ఎల్ శాంక్షను చేశారు అధ్యక్షా. మొన్న పల్లెబాటకు వెడితే 300 మంది మాకు ఐఎస్ఎల్ కావాలని అన్నారు అధ్యక్షా. మండలాఫీసు వారిని కోరితే ఆల్‌రెడీ ఆ గ్రామానికి 450 శాంక్షను చేసినట్టు ఉంది. ఇటువంటి అవకతవకలు జరుగుతున్నాయి. ఇవి జరగకుండా చూడాలని కోరుతున్నాను.

ఆఖరుగా మా ప్రజారాజ్యం పార్టీ తరపున, నా తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పథకాలు ఎన్ని ఉన్నాయన్నది కాదు అధ్యక్షా, ఫలితాలు ఎలా వున్నాయన్నది ప్రధానం. మొన్న ప్రణాళికా సంఘం కూడా చాలా తీవ్రమైన కామెంట్సు చేయడం జరిగింది. ఆచరణలో చాలా లోపాలున్నాయి. ఆచరణ బాగా చేయండి. నిర్వ హణ బాగా చేయండి. ఎన్ని పథకాలున్నాయన్నది కాదు, ఫలితాలు ప్రజలకు ఎలా అందుతున్నాయని చెప్పడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని ప్రజల తరపున డిమాండు చేస్తున్నాను లోపాలు లేకుండా అందవలసింది అందవల సిన వారికి అందేలా చేస్తే, వారికి ఉపయోగ పడుతుంది అధ్యక్షా. లేకపోతే మానసిక క్షోభ పడతారు. అందువల్ల ఈ పథకాలన్నీ సరైన రీతిలో అమలు చేసి, నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని కోరుతున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

## ప్రభుత్వ బిల్లు

## 2010, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SMT. GALLA ARUNA KUMARI (ON BEHALF OF CHIEF MINSITER) (MINISTER FOR ROADS AND BUILDINGS) : Sir, with your permission, on behalf of Hon'ble Chief Minister, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employment (Amendment) Bill, 2010".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER : Now, Statement by the Chief Minister.

మ.2.00

## ప్రకటన

## తెలుగుకు ప్రాచీనభాషహోదా అమలు విషయం గురించి ముఖ్యమంత్రి ప్రకటన

డా.కె. రోశయ్య(ముఖ్యమంత్రి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో తేదీ22.2.2006న అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా దానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినది. ఈ మేరకు తేదీ 31.10.2008న కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పిస్తూ, ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, ఈ నోటిఫికేషన్ మద్రాసు హై కోర్టులో వున్నటువంటి ప్రజా ప్రయోజన వ్యాజ్యం తీర్పునకు లోబడి వుంటుందని కూడా తెలియపర్చినది.

ఇటీవల సాంస్కృతిక శాఖామాత్యులు డాక్టర్ జె. గీతారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన తెలుగు భాషావేత్తల ఉన్నతస్థాయి సమావేశంలో దీనిని గురించి చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో మన రాష్ట్ర పార్లమెంట్

సభ్యులకు ఈ సమస్యపై ప్రధానమంత్రికి, న్యాయశాఖ మంత్రికి లేఖలు వ్రాసి, ఈ సమస్యను పరిష్కరించడంలో దోహదపడమని సాంస్కృతిక శాఖామాత్యులు పార్లమెంట్ సభ్యులను కోరారు.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు తమ సంతకాలతో ప్రధానమంత్రి గారికి, న్యాయశాఖ మంత్రిగారికి తక్షణమే తెలుగుకు ప్రాచీన భాష హోదా అందజేయాలని తమ లేఖలలో కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం లేఖ నెం.8-81/2009 ఎల్-11, తేదీ9.3.2010 ద్వారా మైసూరులోని భారతీయ భాషల అధ్యయన సంస్థ సంచాలకులకు, విశ్వవిద్యాలయ విరాళాల సంఘం అధ్యక్షులకు వెంటనే తగిన చర్యలు చేపట్టమని ఆదేశాలు జారీ చేసి వున్నారు. దీనితో తెలుగువారి చిరకాల కోరిక నెరవేరింది. తెలుగతల్లి గళసీమలో తెలుగు ప్రాచీన భాషా హోదా మాలను అలంకరించుకున్నాము.

తెలుగు ప్రాచీన భాష హోదా అమలులో కేంద్ర ప్రభుత్వం కోరినటువంటి అన్ని సౌకర్యాలను, సహాయాలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సదా సిద్ధంగా వుంటుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. మన ప్రాచీన భాష హోదా సమస్యను సహృదయంతో అర్థం చేసుకొని పరిష్కరించిన ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి, మిగిలిన కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ప్రయత్నంలో సహకరించిన శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, భాషావేత్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : The House is adjourned to meet again at 5.00PM today.

(The House then adjourned at 2.03 PM to meet again at 5.00PM today. )

సా.5.00

(The House re-assembled at 5.00 P.M. with the Hon'ble Dy. Speaker in the Chair)

## చట్టబద్ధ తీర్మానం

## 2010 ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) ఆర్డినెన్సు గురించి

MR. DEPUTY SPEAKER : Very good evening. We have lot of Bills on the Agenda. First we will take up the A.P. Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010, (L.A. Bill No. 7 of 2010.)

I request Sri Julakanti Ranga Reddy to move the Statutory Resolution :

SRI JULAKANTI RANGA REDDY : Sir, I beg to move:

" That this House disapproves the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Ordinance, 2010 promulgated by the Governor on 30th Januay, 2010."

MR.DEPUTY SPEAKER : Motion moved.

Now I request the Minister for Major and medium Irrigatin to move the motion for taking into consideration the A.P. Farmers management of Irrigation Systems (Amendment) Bill, 2010.

## ప్రభుత్వబిల్లు (కొనసాగింపు)

## 2010, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు గురించి

(ఆమోదించబడినది)

SRI PONNALA LAKSHMAIAH : Sir, I beg to move :

"That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010 be taken into consideration."

MR. DEPUTY SPEAKER : Motion moved. Now Discussion on the Bill.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మన రాష్ట్రంలో నీటి వినియోగం విషయంలో సమర్థవంతంగా నీటిని వాడుకోవడానికి , అదే విధంగా పొదుపుగా వాడుకోవడానికి, సక్రమమైన పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని 1991 సంవత్సరంలో రైతుల భాగస్వామ్యాన్ని ఈ నీటి పారుదల ప్రాజెక్టులలో చేపట్టే విధంగా చట్టం తీసుకు రావడం జరిగింది. నీటి తీరువ సంఘాల ఎన్నికలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలను జరపడం జరిగింది. ఇందులో దాదాపు 10,750 నీటి తీరువ సంఘాలు, 323 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 60 ప్రాజెక్టు కమిటీలు వున్నాయి. వాటికి ఎన్నికలు జరుపబడ్డాయి. ఇందులో 23 మేజర్ ప్రాజెక్టులకు, 60 మీడియం ప్రాజెక్టులకు ఎన్నికలు జరపబడ్డాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మొదట నిర్ణయించిన మేరకు ఈ సంఘాల పదవీ కాలాన్ని ఒక సంవత్సరం వుండేది. దానిని ఒక సంవత్సరం పాటు పొడిగించినట్లైతే ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, elections coterminous గా వుండే విధంగా అన్నింటికీ కూడా రెండు సంవత్సరాల కాలపరిమితి యిచ్చి ఎన్నికలు నిర్వహించే విధంగా చేయవలసి వచ్చిన నేపథ్యంలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంఘాల ,డిస్ట్రిబ్యూటరీ కమిటీల, ప్రాజెక్టు కమిటీల అధ్యక్షులూ అందరూ కోరిన మేరకు చట్టంలో సవరణ తీసుకు రావడం జరిగింది. ఆ సవరణలో ఎన్నికైన అధ్యక్షులందరికీ కూడా రెండు సంవత్సరాల కాలపరిమితి తర్వాత తిరిగి ఎన్నికలు నిర్వహించవలసి వస్తుంది. ఆ విధమైన సవరణ మేం చేయడం జరిగింది. దీనివల్ల ఈ నీటితీరువ సంఘాల భాగస్వామ్యం ఈ రాష్ట్రంలో చాలా గణనీయంగా పెరిగింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలోనే రైతుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం బాగా జరుగుతున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేయక తప్పదు. ముఖ్యంగా ఈ భాగస్వామ్యం వల్లనే వాటర్ యూజర్స్ ఎఫిషియన్సీ బాగాపెరిగింది. అలాగే మొన్నటి వరదలలో కృష్ణా డెల్టాలో, కృష్ణా, గుంటూరు జిల్లాలలో వారందరూ కూడా నిరంతరం అంటే 24 గంటలూ కూడా ప్రభుత్వానికి తమ సహాయసహకారాలను అందజేస్తూ, ప్రజల ఆస్తులను కాపాడటానికి కృషి చేసి, నీటి నిర్వహణ జరిపిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా శ్లాఘించ వలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే, కాబట్టి దీనిని బలోపేతం చేయడానికి మేం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఇందులో దాని ఉద్దేశ్యాలూ, కారణాలూ చాలా స్పష్టంగా పేర్కొనబడ్డాయి. ఇది చిన్న సవరణ మాత్రమే, దీనిని

గురించి వేరే కోణంలో ఆలోచించవలసిన అవసరం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఇంతమంది రైతుల భాగస్వామ్యంతో ఏర్పడిన సంఘాల అధ్యక్షుల ఎన్నికల కాలపరిమితిని ,అవసరమైన మేరకు ఒక సంవత్సరం పొడిగించడం జరిగిన నేపథ్యంలో , వేరే కారణాలతో కాకుండా, అవసరాన్ని గుర్తించి వెంటనే ఆమోదించవలసిందిగా నేను సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : It is a very simple amendment. Yes, Venkata Veeraiah garu…...

శ్రీ ఎస్.వెంకట వీరయ్య : అధ్యక్షా, పొడిగించడం సంతోషమే. గతంలో రైతుల యొక్క భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాలలోనూ పురోభివృద్ధి సాధించలేదు. అందుకనే గౌ. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ నీటి సంఘాల వ్యవస్థను తీసుకు రావడం జరిగింది. అయితే, మంత్రి గారికి ఒకటే సూచన. ఈ రోజు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా , అనేక ప్రాజెక్టులకు మోడ్రనైజేషన్ కింద నిధులు యిస్తున్నారు. నీటి సంఘాల యొక్క పర్యవేక్షణ వాటిమీద వుంచి, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు గాని, ప్రాజెక్టు కమిటీలు గాని ప్రాథమిక స్థాయిలో వున్న నీటి సంఘాల వద్ద జరుగుతున్న పనులు నాణ్యతగా జరిగే విధంగా వాటి మీద యింకా మానిటరింగ్ విజిలెన్సు సక్రమంగా వుండే విధంగా చూడాల్సి వుంది.

ఉదాహరణకు మా ఎడమ కాల్వ ను తీసుకుంటే రూ. 2 వేల కోట్లతో మోడ్రనైజేషన్ కింద ఒక మంచి పథకాన్ని ప్రవేశపెట్టారు. మన రైతులు, మన కోసం జరుగుతున్న కార్యక్రమం కనుక, దానిని శాశ్వతంగా గుర్తుంచుకునే విధంగా , పనులు నాణ్యతగా జరిగే విధంగా ఈ పొడిగించిన నీటి సంఘాల అధ్యక్షుల యొక్క పదవీ కాలం ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వాళ్ల యొక్క సహకారం కూడా తీసుకుని ఇందులో వాళ్లకు కూడా భాగస్వామ్యం కల్పించే విధంగా చూడాలి. పనులలో నాణ్యత,నీటి పంపిణీ విధానం, ఎక్కడైతే చివరి భూములకు కాల్వలను మోడ్రనైజ్ చేస్తూ నీరు పోయే విధంగా చేశామో అక్కడకు , ఆ రైతులకు నీరు అందించే విధంగా చేసినప్పుడే ఈ నీటి సంఘాలను ఏర్పాటు చేసిన ఉద్దేశ్యమూ, దాని లక్ష్యమూ నెరవేరుతుందని తెలియజేస్తున్నాను. మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను. నేను యిచ్చిన ఈ చిన్న సూచనను కూడా వారు పరిగణనలోకి తీసుకున్నట్లైతే, నాణ్యతతోబాటు, కాల్వల చివరి భూములకు కూడా నీరందే అవకాశం వుంటుందని , అందుకోసం ఒక విజిలె న్సు మానిటరింగ్‌ను కూడా ఆ సంఘాల మీద పెట్టవలసిందిగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ బిల్లును ఆమోదిస్తున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్: థేంక్యూ సార్. ఇది చిన్న సవరణ అని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నేను రెండు విషయాలు నేను మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అనేక కోట్ల రూపాయలను క్లోజర్ వర్క్స్ పేరిట ప్రతి సంవత్సరం,ఏ డిపార్టుమెంటుకైనా నిధుల కేటాయింపు వుండదుకాని, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు మాత్రం క్లోజర్ పనులకు కేటాయింపులు వుంటాయి. అయితే, దీని మీద చాలా ఆరోపణలు వస్తున్నాయి. చాలా రాజకీయాలు కూడా జరుగుతున్నాయి. చేసిన పనులే మళ్లీ మళ్లీ చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం అయిన పనులకే మళ్లీ సంవత్సరం అదే పనులకు పెడుతున్నారు. ఇందులో ట్రాన్స్‌పరెన్సీ గానీ, అకౌంటబిలిటీ గాని లేకపోవడం జరుగుతోంది. కాబట్టి, ఈ నీటి సంఘాల మీద కొన్ని రకాలైన యిబ్బందులు, ఆరోపణలు వస్తున్నాయి. కాబట్టి రైతులకు తెలిసే విధంగా , ఎక్కడెక్కడ పనులు పెడుతున్నారు? ఏ ఏ పనులు పెడుతున్నారు అన్నది ఏ రైతులకూ తెలియడం లేదు సార్.

లాస్ట్‌లో ఎప్పుడు ఎక్కువ నీరు వదులుతారో అప్పుడు ఆ పనులు చేస్తున్నట్లుగా రైతులు ఆరోపణ చేస్తున్నారు. కాబట్టి , రైతులకు తెలిసే విధంగా పనులు చేయాలి.

సా.5.10

మాకు ఏలేరు, పి.బి.సి. రెండూ ఉన్నాయి. కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయిగాని షట్టర్స్ ఏర్పాటుచేయటంవంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు ఎప్పుడూ జరగటంలేదు. కోట్ల రూపాయలు బిల్స్ అయిపోతున్నాయి, రెండవ సంవత్సరానికి ఏమాత్రం ఉపయోగపడటంలేదు. ఉపయోగపడేవిధంగా చేయమని మంత్రిగారిని మీద్వారా కోరుతు ఈరోజు సభలో ప్రవేశపెట్టిన సవరణను మేము సమర్ధిస్తున్నాము.

శ్రీ పి. వెంకటేష్(రాజానగరం): మంత్రిగారు ఏదైతే కాలపరిమితి పెంచారో దానిని మేమందరం కూడా సమర్ధిస్తున్నాము. నీటిసంఘాల పనితీరు విషయంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎప్పుడు నీటిసంఘాల మీటింగ్ పెట్టినా అధికారులు సరిగా హాజరుకాకపోవటం, హాజరైనప్పటికీ వారు నమ్మినదే చేస్తున్నారు తప్ప నీటిసంఘాలు చేసిన తీర్మానాలు అమలుచేయటంలేదు. పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నీటిసంఘాలు చక్కగా పనిచేస్తున్నప్పటికీ plough back funds సకాలంలో అందకపోవటంవలన కార్యక్రమాల నిర్వహణలో వారు పూర్తిగా విఫలం చెందుతున్నారు. గవర్నమెంట్‌ను మీద్వారా కోరేదేమంటే plough back funds రిలీజ్ చేయటమేకాకుండా నీటిసంఘాలు తీర్మానాలుచేసి అడిగిన పనులు పూర్తిచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు ముగ్గురూ దీనిని ఆమోదిస్తూ తగు సూచనలు చేశారు, చాలా సంతోషం. మోడ్రనైజేషన్ వర్క్సులో పార్టిసిపేషన్ కావాలని, ఇన్‌వాల్వ్‌మెంట్ ఉండాలని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమాలు కూడా ఉన్నాయి. ఫార్మర్స్ ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లు కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. క్వాలిటి విషయం, విజిలెన్స్ విషయం కూడా ప్రస్తావించారు. A Committee under the Engineer-in-Chief is established to monitor the works. O&M Works, Modernization works అన్నీ కూడా ఉన్నాయి. గౌరవసభ్యులు వంగా గీతగారు మాట్లాడుతూ ట్రాన్స్‌పరెన్సీ లేదు, క్లోజర్ పీరియడ్‌లోనే పనులుచేస్తున్నారని, రైతులెవరికీ తెలియటంలేదనే విషయం ప్రస్తావించారు. All the works are placed on the web-site and also discussed in Project Committee and Distributory Committee meetings. క్రిందిస్థాయిలో కూడా తెలిసేవిధంగా ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రాజెక్ట్ కమిటీలు, డిస్ట్రిబ్యూటరి కమిటీల మీటింగ్‌లలో ఆమోదింపబడిన తరువాతే ఇవి వస్తాయి. నీటితీరువా సంఘాల ఆమోదంతోనే ఈ పనులు చేపడుతున్నాము. ఇంజనీర్స్ ఈ సమావేశాలకు సరిగా రావటంలేదని, అధికారులు

స్పందించటంలేదని, plough back funds విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవాలని సభ్యులు చెప్పారు. తప్పనిసరిగా అధికారుల పర్యవేక్షణతోపాటు plough back funds రూపంలో ఇప్పటికే పెద్దయెత్తున వచ్చిన ఫండ్స్‌ను మెయింటెనెన్స్‌కోసం నీటితీరువా సంఘం అధ్యక్షుల సూచనలమేరకే పనులు జరుగుతున్న విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను. మీ సూచనలను గౌరవిస్తూ మెరుగుపరచటానికి కావలసిన అన్ని కార్యక్రమాలు ప్రభుత్వం తప్పనిసరిగా చేస్తుంది.

MR. DEPUTY SPEAKER : The question is :

" That this House disapproves the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Ordinance, 2010 promulgated by the Governor on 30th January, 2010."

(PAUSE)

The Motion was negatived and the Statutory Resolution was lost.

MR. DEPUTY SPEAKER : Now, the question is :

"That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010, be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title :**

MR. DEPUTY SPEAKER : I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PONNALA LAKSHMAIAH : Sir, I beg to move :

" That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010, be passed."

MR. DEPUTY SPEAKER : Motion moved. The question is :

" That the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2010, be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

Now I request Sri Julakanti Ranga Reddy to move the Statutory Resolution for L.A. Bill N o. 4.

## చట్టబద్ధ తీర్మానము(కొనసాగింపు)

## 2010, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు గురించి

SRI JULAKANTI RANGA REDDY : Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2010 promulgated by the Governor on 5th February, 2010."

MR. DEPUTY SPEAKER : Motion moved.

Now I request the Minister for Panchayat Raj to move the motion for taking into consideration of the A.P. Excise (Amendment) Bill, 2010 on behalf of the Chief Minister.

## ప్రభుత్వబిల్లులు (కొనసాగింపు)

## i) 2010, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

SRI BOTSA SATYANARAYANA (MINISTER FOR PANCHAYAT RAJ): (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Sir, I beg to move :

"That the A.P. Excise (Amendment) Bill, 2010, be taken into consideration."

MR.DEPUTY SPEAKER : Motion moved. Now discussion on consideration of the Statutory Resolution and the Bill.

శ్రీ బొత్స సత్యన్నారాయణ: అధ్యక్షా, 1968 ఆంధ్రప్రదేశ్ అబ్కారి చట్టానికి సంబంధించి కొన్ని సవరణల నిమిత్తం ఈ బిల్లు ప్రతిపాదించటమైనది. ముఖ్యంగా ఎ.పి. ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 20 క్లాజ్(1), సెక్షన్ 20 క్లాజ్(2) ప్రకారం కొన్ని ప్రత్యేకమైన నిర్దేశిత సమయాలలో శాంతిభద్రతలు మరియు ఇతర ప్రజాసంబంధిత కారణాల దృష్ట్యా మద్య దుకాణాలు మూసివేయాలంటే అధికారాలను జిల్లా మెజిస్ట్రేట్‌కు, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌కు అధికారాలు దఖలుపరచడమైనది. ఈ సందర్భంగా ఎ.పి. ఎక్సైజ్ చట్టంలో సెక్షన్ 30 క్లాజ్ (సి) ప్రకారం మద్యం దుకాణాలు మూసివేసినప్పుడు ఆ కాలానికిగాను ఆయా దుకాణదారునికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించబడదు. అయితే ఆ మూసివేసిన కాలానికి దామాషా ప్రకారం లైసెన్స్ ఫీజు వాపసుచేసే

విషయానికి ఈ చట్టంలో అవకాశం కల్పిస్తుంది. 2005 సంవత్సరం రూల్స్ మనం పెట్టినప్పుడు ఈ రూల్స్‌లోని 50వ క్లాజ్ ప్రకారం ఇలా మూసివేసిన సందర్భాలలో దుకాణదారులకు ఎటువంటి రాయితీగాని, నష్టపరిహారంగాని ఇవ్వవలసిన అవసరం లేదని స్పష్టం చేయటం జరిగింది. దీంట్లో కొంత కాంట్రడిక్టరి ఉండటంవలన కొందరు లైసెన్స్‌దారులు 29 ఆగస్ట్ 2007 నాడు హైకోర్ట్‌కు వెళ్లారు. ఈ కాంట్రడిక్టరి ఉండటంవలన లైసెన్స్‌దారులకు లైసెన్స్ ఫీజు వాపసు చేయాలని న్యాయస్థానం అభిప్రాయపడటం, మన ప్రభుత్వం ఫర్‌దర్‌గా పై కోర్టుకు వెళ్లటం, ఈ వాజ్యం మూలంగా చట్టంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో సవరణను ప్రతిపాదించాము. 2005 ఎ.పి. ఎక్సైజ్ రూల్స్ ఏవైతే ఉన్నాయో 2005 సంవత్సరంనుండి రిట్రాస్పెక్టివ్‌గా దీనిని తీసుకురావాలని చట్ట సవరణను ఈ బిల్లు రూపంలో ప్రవేశపెట్టాము. ఇది ఆమోదించవలసినదిగా కోరుతున్నాము.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ : అధ్యక్షా, ఈ సవరణమీద పెద్ద అభ్యంతరం లేకపోయినప్పటికీ ఈ సందర్భంగా రెండు విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను. రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్‌షాప్‌లవలన చాలామంది మహిళలు ఇబ్బందిపడుతున్నారు. ఈ సభలో ఉన్న అందరినీ అడగండి, ఎవరైనా బెల్ట్ షాప్‌లు లేవని చెబుతారేమో అడగండి. ప్రతిచోట బెల్ట్‌షాప్‌లవలన చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఒక్క బెల్ట్‌షాప్ కూడా లేకుండా చేస్తానని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు కూడా ప్రామిస్ చేయటం జరిగింది. అనుకూలతనుబట్టి ఈరోజు కోర్టుకు వెళుతున్నారు, సవరణలు తెస్తున్నారు, కాని బెల్ట్‌షాప్‌ల విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోవటంలేదు. బార్స్, షాప్స్ ప్రక్కనపెట్టి కనీసం బెల్ట్‌షాప్‌లైనా తగ్గించమని చెప్పండి సర్. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పెట్టటం కాదు, ఒక్క బెల్ట్‌షాప్‌ల సంఖ్య తగ్గిస్తే చాలావరకు మహిళలకు, కుటుంబాలకు న్యాయంచేసినట్లు అవుతుంది. అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడినా అరణ్యరోదన క్రింద ఉంటుంది. మహిళలపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. బెల్ట్‌షాప్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టి వీటిని తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎక్సైజ్ మీద ఉన్న శ్రద్ధ ప్రొహిబిషన్‌మీద ఉండటంలేదు. ప్రొహిబిషన్ ప్రచారంకోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నామని లెక్కలు చెబుతున్నారుగాని ఎక్కడా ప్రొహిబిషన్‌కు సంబంధించిన ప్రచారం జరగటంలేదు. కనుక ప్రభుత్వాన్ని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని, మహిళలపక్షాన నిలబడమని కోరుతున్నాను. ఈ బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంవలన ముఖ్యంగా చిన్న పిల్లలు గ్రామాల్లో చాలా పాడైపోతున్నారు. యాక్సిడెంట్స్, అనారోగ్యం వీటివలనే జరుగుతున్నాయి. కాబట్టి వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టమని మీద్వారా ప్రభుత్వానికి ఈ సందర్భంగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

సా.5.20

శ్రీ వై.వెంకటేశ్వర రెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాను. వంగా గీత గారు చెప్పినట్లు ఇవ్వాళ బెల్ట్ షాపుల వలన ప్రజలు ఎక్కువగా త్రాగి యాక్సిడెంట్లకు, ప్రమాదాలకు

గురయ్యి చనిపోతున్న పరిస్థితి ఉంది. వాళ్ల కుంటుంబాలను పట్టించుకోని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రధానంగా ఆదాయం కంటే ప్రజల వెల్ఫేర్ పట్ల శ్రద్ధ చూపించాల్సిన అవసరముంది. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రచారం ద్వారా ప్రజల్లో మద్యపానం పట్ల డిస్కరేజ్‌ను కలిగించే చర్యలు చేపట్టాలి. అట్లాగే ఈ బెల్ట్ షాపులను తీసేసేందుకు చర్యలు చేపట్టాలి. అట్లాగే మద్యపానం వల్ల ఏ రూపంలో ప్రమాదాలున్నాయో తెలియజేస్తూ దానిని మెల్లిగా తగ్గించే విధంగా తగిన ప్రచారాన్ని విస్తృతం చెయ్యాల్సిన అవసరముందని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఈ బిల్లుకు నా మద్దతును ప్రకటిస్తూ నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిరెండు మూడు మౌలిక విషయాలను తెలియజేస్తాను. బందులు, ఉత్సవాలు, పండుగల సందర్భంలో మద్యం షాపులను మూసివేస్తామంటున్నారు. ఉదాహరణకు సిటీ కమీషనరేట్ పరిధిలోని షాపులను మూసివేస్తే రంగారెడ్డి జిల్లా పరిధి నుండి ప్రజలు మద్యం కొనుక్కునే అవకాశముంటుంది. మద్యం షాపులు మూసేస్తే మరి బెల్ట్ షాపుల సంగతేమిటి? బెల్ట్ షాపుల మీద ప్రభుత్వానికి ఎలాంటి అజమాయిషీ లేదు. మరి వాటిని మూసివేయడానికి సెపరేట్ వ్యవస్థ ఏర్పాటు చేస్తారా? జిల్లాలు, మండలాలు, గ్రామాలు..... ఇలా ఒక ప్రాంతంలో మూసేసినంత మాత్రాన మరొక ప్రాంతం నుండి తెచ్చుకునే దానిని ఏవిధంగా కంట్రోల్ చేస్తారు? కాబట్టి వీటికి సంబంధించి విధానపరమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరమున్నది. రాష్ట్రంలో వివిధ రంగాల రెవిన్యూ తగ్గిపోయినందువల్ల ఇవ్వాళ ప్రభుత్వం ప్రధానంగా మద్యం మీద వచ్చే ఆదాయం మీద ఆధారపడుతున్నది. అందుకే మద్యాన్ని ఇంపోర్ట్ చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చింది. మద్యం తయారీ కంపెనీలకు ఉదారంగా కోటాలను పెంచుకోవడానికి పర్మిషన్లు ఇచ్చారు. ఈ రకంగా ఒకవైపు ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నపుడు మద్యనిషేధానికి సంబంధించిన రిస్ట్రిక్షన్స్‌ను ఏవిధంగా అమలు చేస్తారు? ఇవ్వాళ ఎయిడ్స్ గురించి యునైటెడ్ నేషన్స్ నుంచి మన అసెంబ్లీ వరకు కమిటీలు వేసుకుని దాన్ని నివారించడానికి చర్యలు తీసుకుంటున్నాం. కానీ ఇవ్వాళ ఎయిడ్స్ కంటె ఎక్కువగా బస్తీ బస్తీలో, గ్రామ గ్రామంలో ప్రజలు తాగుడుకు అలవాటుపడి ఎంతోమంది చనిపోతున్నారు. అనేక కుటుంబాలలో మహిళల మంగళసూత్రాలు తెగిపోతున్నాయి. వారి పిల్లలు అనాధలవుతున్నారు. ఇది ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ – ఇందులో కేవలం ఎక్సైజ్ మాత్రమే వుంది గానీ ప్రొహిబిషన్ లేదు. కాబట్టి దీని పేరు మార్చుకుంటే బాగుంటుంది. ప్రొహిబిషన్ విషయంలో ప్రచారం కోసం బడ్జెటులో మీరెంత కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారు? ఇవ్వాళ మీరు ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడానికి అన్ని స్థాయిల్లోనూ అధికారులకు టార్గెట్లు పెట్టి ఆదాయం పెంచుకుంటున్నారు. ఒకవైపు జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయడం ద్వారా ఒక చేత్తో వాళ్లకు డబ్బులు ఇస్తూ, మరొక చేతితో మద్యం ద్వారా వారి నుంచి లాక్కొని మీ బొక్కసంలో వేసుకుంటున్నారు. ఈ మద్యపాన నిషేధానికి సంబంధించిన ప్రచారంపై మీరు ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి : సార్, సెక్షన్-20 సబ్‌సెక్షన్-3 కు అమెండ్‌మెంటు తీసుకొస్తున్నారు. దీన్ని ఆర్డినెన్స్‌గా తీసుకొచ్చారు. ఆర్డినెన్స్‌ను ఎందుకు తీసుకొచ్చారని అడుగుతున్నాను. ఆర్డినెన్స్ తీసుకరావాలంటే rarest of rare గా ఉండాలి, inevitable గా ఉండాలి తప్ప హ్యాబిట్‌గా ఉండకూడదు. ఈ ఆర్డినెన్స్ తెచ్చిన విధానాన్ని పునఃసమీక్షించుకోవాలని నా సూచన. అలాగే దీనికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఒక ప్రచార కమిటీ ఉండాలి. అది ఇప్పటికి వుందో లేదో నాకు తెలియదు. అది ఎక్కడ కూడా అడ్వర్టయిజ్ చేసిన సందర్భం నాకు కనబడలేదు. హైకోర్టు ఆర్డర్‌ను Nullify చేయడానికి మీరు ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చారు. హైకోర్టు అనేక

సందర్భాలలో గవర్నమెంటు మీద adverse comments చేసింది. Income generating సంస్థగా మీరు ఎక్సైజ్ డిపార్టుమెంటును తీసుకుంటున్నారు తప్ప social responsibility గురించి ప్రభుత్వం మరచిపోతోంది. ఈ బిల్లును సమర్థిస్తూనే ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. మద్యపాన నిషేధం గురించి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఊరూవాడా చేసిన ప్రచారాన్ని ఒకసారి గుర్తుచేసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ప్రచార కమిటీ ఉందో లేదో చెప్పాలని కోరుతున్నాను. అలాగే దేవాలయాల వద్ద, విద్యాలయాల వద్ద మరియు జాతీయ రహదారుల వద్ద కనీసం వంద గజాల దూరంలో ఈ షాపులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంటుంది. కానీ అవేమీ పట్టించుకోకుండా ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. పేరుకే ఇది చిన్న బిల్లు. కానీ ప్రభుత్వ ఆదాయం తగ్గిపోతున్న సందర్భంలో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడానికి దీనిని తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకొస్తున్న ప్రభుత్వంసామాజికంగా తన బాధ్యతను విస్మరించజాలదు. రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందనే భావన ప్రజల్లో రావడం మంచిది కాదు. ఇవ్వాళ మీరుంటారు, రేపు మేముంటాం లేదా ఎవరైనా ఉండవచ్చు. సమస్య అది కాదు. ఎక్సైజ్ శాఖ ద్వారా మీరు రూ. 13వేల కోట్లు సంపాదించాలని చూస్తున్నారు. నేను మొన్న బడ్జెటు ప్రసంగంలో ఇది మంచిది కాదని చెప్పాను. సినిమాలలో కూడా మద్యపానానికి సంబంధించి వ్యంగ్యమైన వ్యాఖ్యానాలు వస్తున్నాయి. నేను ట్యాక్స్ పేయర్‌ను కాబట్టి నన్ను గౌరవించాలనే పద్ధతిలో ఒక తాగుబోతు అంటున్నట్లుగా వ్యంగ్యమైన వ్యాఖ్యానాలు వస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ ఎక్సైజ్ ఆదాయం ద్వారానే రాష్ట్రాన్ని నడిపిస్తామంటే ఇది చెడు చేస్తుందో, మంచి చేస్తుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. అదే సమయంలో తన సోషల్ రెస్పాన్సిబిలిటీని ప్రభుత్వం విస్మరించకూడదని సూచిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చించుకుని ఈ హౌస్‌లో మనం బిల్లులను పాస్ చేసుకోవడానికి అవకాశం వుంది. కానీ ఇలా ఆర్డినెన్స్ తీసుకొచ్చే సాంప్రదాయం మంచిది కాదు. ఏ ప్రభుత్వమైనా ప్రజల శ్రేయస్సును చూడాలి. వారి ఆరోగ్యం, సంక్షేమం చూడాలి. కానీ ఈనాడు అనేకమంది ప్రజలు తాగుడుకు అలవాటు పడి అనారోగ్యానికి గురై వారి ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని వాళ్ల కుటుంబాలు పూర్తిగా చితికిపోయి, వారి జీవితాలు పాడైపోయి అనేక మంది చనిపోవడానికి కూడా ఈ మద్యపానం కారణమవుతున్నది. మనం ఎక్కడైనా ఎన్నికల సమయంలోగానీ, ఇతర సమావేశాలకు గానీ వెళ్లినపుడు తాగుడు అనేది కంట్రోల్ లేకుండా వున్న పరిస్థితిని మనం చూస్తున్నాం . అందుకనే ప్రైవేటు సారా, ప్రభుత్వ సారా, ప్రైవేటు మందు, ప్రభుత్వ మందు అని పేర్లు ఉండవచ్చు. కాకపోతే ఒకటి ఎక్కువ మత్తు ఇవ్వవచ్చు, మరొకటి తక్కువ మత్తు ఇవ్వవచ్చు . ఏదేమైనా ఇలాంటి వాటిని కం ట్రోల్ చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం తన ఆదాయం పెంచుకోవాలనే పేరుతో ఈ బిల్లు తెచ్చింది. విచ్చలవిడిగా ఎక్కడికక్కడ ఒక ఊర్లోనే నాలుగైదు బెల్టు షాపులను ఓపెన్ చేసి నడిపిస్తున్నారు.

సా.5.30

స్వేచ్ఛగా నడపిస్తున్నారు . అధికారులకు ఎక్కడికక్కడ లాలూచీ సంబంధాలు ఉండి ఆ రకంగా చేస్తున్నారు. లాభాలు ఎక్కువ రావాలనే పేరుతో పెద్ద ఎత్తున బెల్టు షాపులు అన్ని చోట్లా నడుస్తున్నాయి. దేవాలయాల ముందు, హైవేల మీద ఎక్కడ పడితే అక్కడ, ఇక్కడ వుంది అక్కడ లేదని గాకుండా అన్ని

ప్రాంతాలలో, పవిత్రమైన స్థలాలలో కూడా ఈరోజు బీరు, విస్కీలను అమ్మడం జరుగుతోంది. దీని వల్ల ప్రజల యొక్క ఆరోగ్యాలు బాగా దెబ్బతింటున్నాయి. ఒక ప్రశాంతమైన వాతావరణం లేకుండా పోతోంది. సాధారణంగా మనకు చాలా ఫోన్లు వస్తుంటాయి. అయ్యా, నాభర్త తాగొచ్చి దెబ్బలు కొడుతున్నాడనో, లేకపోతో తాగొచ్చి మమ్మలను బెదిరిస్తున్నారనో అనేక మంది మహిళలు చెబుతుంటారు. ఈవిధంగా అన్ని ప్రాంతాలలో శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు చెప్పుకుంటున్న పరిస్థితి వుంది. తగాదాల పంచాయితీలలో ఇవే ఎక్కువగా వుంటాయి. ఈరోజు ఏ హాస్పిటల్‌కు పోయినా ఈ తాగుడు ఎక్కువ కావడం వల్లే ఆరోగ్యాలు పాడు చేసుకుని రకరకాల జబ్బులు తెచ్చుకుంటున్నారని చెబుతున్న పరిస్థితి వుంది. ఏ దవాఖానాకు పోయినా కూడా ఈ తాగుడు వల్లే నీకు ఈ జబ్బు వచ్చింది, తాగుడు బంద్ చేయాలని డాక్టర్లు చెబుతున్న పరిస్థితులున్నాయి. నూటికి ఎనభై శాతం జబ్బులు ఈ తాగుడు మూలంగానే ప్రజలకు వస్తున్నాయి. మనం ఆదాయం ఒక్కటే చూసుకోకూడదు. ప్రజల ఆరోగ్యం ముఖ్యం, ప్రజల శ్రేయస్సు ముఖ్యం . దీనికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. దీన్ని ఒక వ్యాపారంగానే చూడాలే తప్ప ఆదాయం రావడం కోసం అనేక చెడ్డ మార్గాలు, విచ్చలవిడిగా అమ్ముకోవడానికి అవకాశం కల్పించవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ ఆర్డినెన్స్‌ను మేము వ్యతిరేకిస్తున్నాం . శాసనసభలో బిల్లులు గానీ, చట్టాలు గానీ ప్రజాస్వామ్య పద్ధతిలో, అందరికీ ఉపయోగకరంగా వుండేలా చేసుకోవచ్చును . ఈ ఆర్డినెన్స్ ఆనవాయితీ ఏదైతే ఉందో దాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం, అయితే ఈ బిల్లును మాత్రం సమర్థిస్తున్నాం .

శ్రీ బండారు సత్యానందరావుః అధ్యక్షా, అబ్కారీ చట్టానికి సవరణ చేస్తూ తీసుకొచ్చిన ఈ బిల్లుకు మేము ఆమోదం తెలుపుతున్నాం . ఈ బిల్లు విషయంలో గౌరవ సభ్యులందరూ మాట్లాడినట్లుగానే తమ ఆదాయానికి ఒక కామధేనువుగా అబ్కారీ శాఖను భావిస్తూ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోంది. అన్ని గ్రామాలలో అఫీషియల్ షాప్స్‌కన్నా బెల్ట్ షాపులు అధికంగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన యంఆర్‌పి కన్నా అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రధానమైన సమస్య ఇది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎక్సైజ్ అమ్మకాలు జరగాలి. కానీ వాళ్ల ఇష్టానుసారం ప్రాంతాల వారీగా ఈ అమ్మకాలు జరుగుతున్నాయి. ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుంటూనే మన ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కూడా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈ మధ్య మా జిల్లాలో కల్తీ సారా వల్ల 18 మంది చనిపోవడం జరిగింది. పండగలప్పుడు, ఎన్నికలప్పుడు షాపులు మూసేయడం వల్ల ప్రభుత్వం రూ. 300 కోట్ల ఆదాయం కోల్పోతోంది, ఆ నష్టాన్ని ప్రభుత్వం భరించాల్సి వస్తోంది కాబట్టి ఈ సవరణ తెస్తున్నామని చెబుతున్నారు. ఎలాంటి అనుమానం లేదు, దానికి మేము మనస్ఫూర్తిగా మద్దతునిస్తున్నాం . ఎందుకంటే ఆదాయం పోగొట్టుకోవడానికి మనం సిద్ధంగా లేము. దాంతోబాటుగా ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ఒక ప్రక్క ఆదాయం అంటున్నపుడు, టార్గెట్స్ పెట్టుకుంటూ ముందుకు వెళ్లడం కాకుండా, ఆదాయం కోసం ఆలోచన చేస్తున్నపుడు, ప్రజారోగ్య విషయాలు కూడా చూడాలని మీద్వారా కోరుతున్నాను. ఈ సవరణకు మాపార్టీ తరపున మద్దతునిస్తున్నాం .

శ్రీ కె. సాంబశివరావు(కొత్తగూడెం) ః అధ్యక్షా, మద్యపాన నిషేధాన్ని తిరిగి రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరపున మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అబ్కారీ చట్టాన్ని, ఈ చట్ట సవరణకోసం తెచ్చిన బిల్లును, తర్వాత ఈ బిల్లు చట్టరూపం దాల్చడాన్ని, టోటల్‌గా ఈ వ్యవస్థనే మేము వ్యతిరేకిస్తున్నాం కాబట్టి ఈ బిల్లుకు సంబంధించి మేము మా నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వంగా గీతగారు, వెంకటేశ్వరరెడ్డిగారు, రంగారెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు, అలాగే సిపిఐ సభ్యులు సాంబశివరావుగారు వీళ్లందరూ ఈ బిల్లు మీద మాట్లాడారు. అయితే సాంబశివరావుగారు తప్ప మిగతా సభ్యులందరూ కూడా ఈ బిల్లుకు తమ ఆమోదం తెలిపినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సాంబశివరావుగారు ఈ బిల్లును నిరశిస్తూ వాకౌట్ చేశారు. ఈ బిల్లును సమర్ధిస్తూనే రాష్ట్రంలో అబ్కారీ శాఖ పని తీరుకు సంబంధించి కొంతమంది గౌరవ సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా బెల్టు షాపుల విషయంలో వాళ్లందరూ తమ ఆందోళనను వ్యక్తం చేయడం జరిగింది. బెల్టు షాపులుండాలని చట్టంలో ఎక్కడా నిర్ధేశించలేదు. బెల్టు షాపుల విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు ప్రభుత్వం చూస్తూ ఊర్కోవడం లేదనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దశల వారీగా మద్యపాన నిషేధం, బెల్టు షాపులను తగ్గించాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందనే విషయం గౌరవ సభ్యులకు తెలియంది కాదు. ఎందుకంటే ప్రభుత్వమున్నది ఈరోజు పుట్టింది కాదు, రాష్ట్రం ఏర్పడిన దగ్గరి నుండీ జరుగుతున్న వాస్తవ విషయాలన్నీ అటు ప్రక్క, ఇటు ప్రక్క కూర్చున్న సభ్యులందరికీ తెలుసు. మద్యపాన నిషేధ ప్రచార కమిటీ పని చేస్తోందా అని గౌరవ సభ్యులు అడిగారు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ): దానికి మద్యపాన ప్రోత్సాహక కమిటీ అని పేరు పెట్టండి.

శ్రీ బొత్స సత్యనారాయణ : మీరు సూచిస్తే పరిశీలిస్తాం . చంద్రశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మద్యపాన నిషేధ ప్రచార కమిటీ ఉందా ఉంటే ఫంక్షనింగ్‌లో వుందా అని అడిగారు. 2009, ఆగస్టు నెల వరకు ఈ కమిటీ పని చేసింది. మల్లిఖార్జునశర్మగారు ఈ కమిటీకి అధ్యక్షులుగా వున్నారు. కమిటీ టెర్మ్ అయిపోయింది. కొత్త కమిటీని నియమించవలసివుంది. ఏవైతే సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలున్నాయో వాటిని పరిశీలించడం జరుగుతుంది. అబ్కారీశాఖకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంటును ఇంకా పెంచి ఎక్కడా కూడా తప్పులు జరగకుండా చూసే ఏర్పాట్లు ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. రాష్ట్రంలో మద్యపాన నిషేధం తిరిగి ప్రవేశపెట్టాలని సిపిఐ సభ్యులు సాంబశివరావుగారు కోరడం జరిగింది. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ వారు వాకౌట్ చేయడం పట్ల మేము చింతిస్తున్నాం . వారి విధానం వాళ్లు చెప్పవచ్చు . మద్యపాన నిషేధం అన్నది ప్రభుత్వ విధానంలో లేదనే విషయం వారికి తెలుసు . అయితే దశల వారీగా దీన్ని రూపుమాపాలనే ఆలోచన ప్రభుత్వంలో వుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ ఈ బిల్లుకు సంబంధించి ఏదైతే తమ తాలూకు మద్దతు తెలిపారో దానికి నేను మరొకసారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER : The question is :

" That the A.P. Excise (Amendment) Bill, 2010 be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR. DEPUTY SPEAKER : I shall now put the Clauses to vote. There is one non-official amendment to Clause 2 and it is before the House.

ె.5.40

CLAUSE-2

SRI.G.KISHAN REDDY: Sir, I beg to move:

“That the following be inserted as (iv) after (iii) in Clause 2:
“(iv) All the provisions in the Bill will be applicable to five stars and seven stars hotels also”.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

“That the following be inserted as (iv) after (iii) in Clause 2:
“(iv) All the provisions in the Bill will be applicable to five stars and seven stars hotels also”.

(PAUSE)

The Motion was negatived and the Amendment was lost.

The question is:

“That Clause 2 do stand part of the Bill”.

(PAUSE)

The Motion was adopted and Clause-2 was added to the Bill.

CLAUSE 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

There are no amendments to Clause 3 , Clause 1, Enacting Formula and Long Title.

The question is :

“That Clause 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill”.

(PAUSE)

“The Motion was adopted and Clause 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI BOSTA SATYANARAYANA: Sir, on behalf of Chief Minister I beg to move :

“That the Andhra Pradesh Excise (Amendment) Bill 2010 be passed”.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

“That the Andhra Pradesh Excise (Amendment) Bill 2010 be passed.

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## ii) 2010, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI MOPIDEVI VENKATA RAMANA RAO: Sir, I beg to move:

“That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill 2010 be taken into consideration”

MR.DEPUTY SPEAKER: Motion moved:

Minister garu please give brief statement on the objects and reasons:

శ్రీ మోపిదేవి వెంకటరమణారావు : అధ్యక్షా, ~~ఈ~~ బిల్లు దాదాపుగా ఆంధ్రరాష్ట్రములో న్యాయశాస్త్ర విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఒక సువర్ణావకాశం లాంటిది. దీనికి సంబంధించి ఒక బ్రీఫ్ స్టేట్‌మెంట్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1350 ఫ. క్రింద జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన పరిశోధనల ప్రవర్ధన మరియు పురోభివృద్ధి సంఘము అను పేరుతో రిజిస్టరు చేయబడిన సంఘము యొక్క అభ్యర్థనపై జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన మరియు పరిశోధనల అకాడమీ అను పేరుతో రాష్ట్రంలో ఒక విశ్వవిద్యాలయమును స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ చట్టం, 1998లోని 34వ ఆంధ్రప్రదేశ్ చట్టమును చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మౌలిక సదుపాయముల రూపంలో 50 ఎకరాల భూమి మరియు 41.96 కోట్ల రూపాయల సహాయక గ్రాంటును సమకూర్చింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మంచి నాణ్యమైన న్యాయశాస్త్ర విద్యను అందించడం విశ్వవిద్యాలయ లక్ష్యాలలో ఒకటి. వరున్ భగత్ వర్సెస్ భారత ప్రభుత్వము W.P.(C) NO. 681/2006, Dt.25.7.08 కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము విద్యార్థులను చేర్చుకొనుటకు ఉమ్మడి న్యాయ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని ఆదేశించింది. జాతీయ న్యాయశాస్త్ర విశ్వ విద్యాలయాలతో అవగాహనా ఒప్పందమును చేసుకోవడం ద్వారా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ మరియు విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషన్ గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము యొక్క ఉత్తర్వులను పాటిస్తూ కామన్ లా టెస్ట్ పేరుతో ఉమ్మడి న్యాయ ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతోంది. ప్రవేశపరీక్ష ఉమ్మడిగా నిర్వహించినప్పటికినీ, ప్రవేశ ప్రాధాన్యాలలో ఒక విశ్వవిద్యాలయానికీ మరొక విశ్వవిద్యాలయానికి మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి.

జాతీయ న్యాయ సంస్థ, విశ్వవిద్యాలయం, భోపాల్, మధ్యప్రదేశ్, హిదయతుల్లా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, రాయ్‌పూర్, ఛత్తీస్‌ఘడ్, డా.రామ్‌మనోహర్ లోహియా జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, లక్నో, ఉత్తరప్రదేశ్, గుజరాత్ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, గాంధీనగర్, గుజరాత్ మరియు రాజీవ్‌గాంధీ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, పాటియాలా, పంజాబ్‌వంటి కొన్ని విశ్వవిద్యాలయాలు ఆయా రాష్ట్ర నివాసితుకు రిజర్వేషన్లను కల్పించాయి.

నల్సార్ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన విద్యార్థులకు రిజర్వేషన్లను కల్పించనందున వారు మంచి నాణ్యమైన న్యాయశాస్త్ర విద్యను పొందలేకపోతున్నారు. నివాస ప్రాతిపదికపై విద్యాసంస్థలలో సీట్లను ప్రత్యేకించుటను భారత సంవిధానము అనుమతిస్తోందని ఇక్కడ చెప్పడం సముచితంగా ఉంటుంది. అందువలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థుల ప్రయోజనాలను దృష్టియందుంచుకొని ఇతర రాష్ట్రాలలో ఆయా న్యాయ విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల ప్రవేశానికైన విధానాన్ని సమీక్షించడం జరిగింది. కావున, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలోని సీట్ల సంఖ్యలో 20 శాతం సీట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న విద్యాసంస్థలు నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకించాలని నిర్ణయించడమైనది.

ఈ చట్టంలోని నిబంధనలు ఆ విధంగా నిబంధించబడలేదు. కాబట్టి చట్టమును తగిన విధంగా సవరించాలని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి అప్పుడు అధివేశనావసానమై అప్పట్లో సమావేశములో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ తే.4.2.2010న గవర్నర్ జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన మరియు పరిశోధన అకాడమీ విశ్వవిద్యాలయ అమెండ్‌మెంట్ బిల్లును జారీ చేయడమయింది.

బిల్లు సారాంశముః నల్సార్ విశ్వవిద్యాలయం అంటే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా అకాడమీ, విద్యార్థినీ విద్యార్థులకు న్యాయశాస్త్రం అభ్యసించడంలో భారతదేశంలోనే ప్రిస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్. దానిననుసరించి ఆంధ్ర రాష్ట్రంలో 50 ఎకరాల స్థలమును, ఓఈఐఎ.50 కోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఇచ్చినప్పటికీ కామన్ ఎంట్రెన్స్ వచ్చినప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఒక సెపరేట్ కోటా లేదు. నల్సార్ విశ్వవిద్యాలయమునకు ఆంధ్ర రాష్ట్రం న్యాయశాస్త్ర విద్యను అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు సెపరేట్ కోటా లేదు.ఆంధ్రరాష్ట్రం అన్ని రకాల ఫెసిలిటీస్‌ను ఇచ్చినప్పటికీ ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకమైన కోటా లేదు. అందుకని ఆ ప్రపోజల్ గురించి రాజశేఖర్ రెడ్డిగారు గడచిన సంవత్సరంలో ఎంతో కృషి చేశారు. దానిని వారు మూవ్ చేయడం జరిగింది. కొన్ని అభ్యంతరాల వల్ల అది ఆగిపోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రోశయ్యగారి చొరవతో నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌గారితో మాట్లాడి నల్సార్ యూనివర్సిటీలో సంవత్సరానికి ఉన్న 80 సీట్లలో 20 శాతం సీట్లను ప్రత్యేకించి ఆంధ్రరాష్ట్రానికి స్టేట్ కోటా క్రింద డిక్లేర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ ప్రపోజల్సు సభ ముందు ఉంచి సభ ఆమోదం పొందడానికి నిర్దేశించబడింది. రాష్ట్రంలో న్యాయశాస్త్రం అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు 20 శాతం కోటా రావడం అనేది గొప్ప సువర్ణావకాశంగా భావిస్తూ గౌరవసభ్యులందరూ దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI T.PRABHAKER RAO: Speaker Sir, Though there are series of lapses in the Statute, we will support the bill for amendment. Firstly, I want the concerned Minister to

clarify about the statement. In the statement he said that the National Academy of Legal Studies and Research University Act, 1998; Andhra Pradesh Act, No. 34 of 1998 was enacted by the Legislative Assembly of State of Andhra Pradesh for establishing in the State a University by name NALSAR Universality of Law. I want a clarification from the concerned Minister whether it is the Universality of Law or the University of Law. Secondly, I want to submit that in the National Academy of Legal Studies and Research University Act, 1998, the S.Cs. and S.Ts. were denied reservations in the University. The University started in the year 1998, for all these years, the S.Cs. and S.Ts . were denied reservations in the University. I want to know the reasons, why S.Cs. and S.Ts were denied reservations in the University for the last 12 years.

Lastly, I feel happy for providing reservation for women and challenged persons in the Act.

సా 5.50

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇది చాలా మంచి బిల్లు సార్. ఎందుకంటే నల్సార్ యూనివర్శిటీ దేశంలోనే ప్రము ఖమైనటువంటి న్యాయ విద్యాసంస్థలలో రెండవ స్థానంలో వుంది. ఇలాంటి ప్రెస్టేజియస్ ఇన్స్టిట్యూట్‌లలో మన రాష్ట్రానికి 20 శాతం సీట్లు కేటాయించినటువంటి పద్ధతి స్వాగతించవలసినటువంటి విషయం. స్టాఫ్‌లో కూడా ఖచ్చితంగా మన ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వాళ్లకు రిజర్వేషన్స్ తీసుకొనిరావాలి. ఈరోజు నల్సార్ యూనివర్శిటీకి వెళితే ఒక్కరు కూడా మన తెలుగు వాళ్లు వుండరు. అంతా నార్త్ ఇండియన్ వాళ్లు అక్కడ ఉద్యోగాలు చేస్తు న్నారు. కాబట్టి స్థానికంగా వుండేటటువంటి వాళ్లు, తెలుగు వాళ్లకు అందులో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రభుత్వం దీని మీద దృష్టిని కేంద్రీకరించవలసిందిగా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరకమైన విద్యా సంస్థలకు దీనికి సుమారు 50 ఎకరాల భూమి ఇచ్చాము, 42 కోట్ల రూపాయలు ఇచ్చాము మన స్టేట్ నుండి. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే స్టేట్ గవర్నమెంటు నుండి MOU చేసుకున్నటువంటి జార్జిటెక్ యూనివ ర్శిటీ గానీ, లేక ఆదాఖాన్ ట్రస్ట్‌కు సంబంధించిన ఇన్స్టిట్యూట్‌లకు టోటల్‌గా భూములు ఇచ్చాము. వాళ్లతో MOU చేసుకున్నాము. అక్కడ కూడా విద్యార్థులకు ఈ రకమైన స్థానికంగా మన తెలుగు వాళ్లకు ఈరోజు రిజ ర్వేషన్స్ కల్పించేటటువంటి సౌకర్యాన్ని అక్కడ కూడా అమలుచేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతు న్నాను. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రయోజనం పొందుతున్న అనేకమైనటువంటి ఇన్స్టిట్యూట్స్, భవిష్య త్తులో రాబోయే ఏ ఇన్స్టిట్యూట్ అయినా మన ప్రభుత్వ సహాయంతో ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చినటువంటి ఆల్ యూనివర్శిటీస్‌కు ఖచ్చితంగా, స్థానికంగా ఏదైతే మీరు బిల్లులో తీసుకువచ్చారో అదే విధమైనటువంటి ప్రయో జనం భవిష్యత్తులో కలిగే విధంగా మనం MOU చేసుకున్నప్పుడే, చట్టం చేసుకునేటప్పుడే తీసుకురావల సిందిగా మీద్వారా కోరుతున్నాను. అలాగే బిట్స్ పిలానీకి సంబంధించి కూడా ఏమైనా వుందా? ఈరోజు మన దగ్గర కూడా పెట్టాము. కాబట్టి ఆ బిట్స్ యూనివర్శిటీలో కూడా మన దగ్గర కూడా స్థానికంగా వున్న వాళ్లకు రిజర్వేషన్ సౌకర్యం పొందేలా దానికి ఏమైనా ఆలోచన చేస్తున్నారా చెప్పవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరు తున్నాను.

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ : థ్యాంక్యూ. 20 శాతం సీట్లను ఆంధ్ర రాష్ట్రంలో వున్న విద్యార్థులకు కల్పించడాన్ని నేను సమర్థిస్తున్నాను. నల్సార్ యూనివర్శిటీకి సంబంధించి దానికి ఫెసిలిటీస్ గానీ, దానికి ఇచ్చిన ల్యాండ్స్ గురించి మినిష్టరు గారు చెప్పడం జరిగింది. రాష్ట్రంలో వున్న ఇతర న్యాయ కళాశాలల్లో గానీ, లా కాలేజీ లలో చూసినట్లయితే అసలు ఏమీ సౌకర్యాలు లేకుండా చిన్న చిన్న షెడ్డులలో కూడా నడుస్తున్న పరిస్థితి వుంది.

అక్కడ కాలేజీ లెక్చరర్స్ ఎవరూ కూడా లేని పరిస్థితి వుంది. అంతేకాకుండా చాలా జిల్లాలలో ఇప్పటి వరకూ నడిచిన 5 సంవత్సరాల లా కోర్సును రద్దు చెయ్యడం జరిగింది. కాబట్టి వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి కాలేజీ లెక్చరర్స్ వుండేలా, అన్ని సౌకర్యాలు వుండేలా లా కాలేజీల మీద ప్రత్యేక దృష్టిని న్యాయ శాఖా మంత్రి గారు పెట్టి ఒక క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను లా స్టూడెంట్స్‌కు ఇవ్వాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను.

SMT. CHRISTINE LAZARUS(NOMINATED): Speaker Sir, I really appreciate the Bill No.2 of 2010 and congratulate our Hon'ble Chief Minister. It is right that reservations are there. It is also said that reservations are being provided not only to elect women but to clean up politics also. Now the same thing happened here. You have cleaned up the Courts as the pendency is heavy. It is said that it will take 10 years to clear off the cases in the Hon'ble Courts. I wish to appreciate the bill, but with a small request. Our Hon'ble Departed Leader Dr.Y.S. Rajasekhar Reddy garu had given many seats to Anglo Indian Community in Higher Education. So also, I would request the Government through you to provide reservation for Anglo Indians in the NALSAR University.

శ్రీ గుండ మల్లేష్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టిన దానికి ప్రభుత్వాన్ని అభినందించడం జరుగుతుంది. చాలా మంచి బిల్లు, ఉపయోగకరమైన బిల్లు. జాతీయ న్యాయశాస్త్రానికి సంబంధించినటువంటి అధ్యయనానికి అధ్యయన పరిశోధనా అకాడమీ అనేది మన రాష్ట్రంలో వుండడం చాలా సంతోషకరమే, అయితే మనం ఒక 50 ఎకరాల స్థలాన్ని ఇస్తున్నాము, 41 కోట్ల రూపాయల డబ్బులు ఇస్తున్నాము. మనం దానికి అవసరమైన రాయితీలు కల్పిస్తున్నాము. నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడిగేది మన ప్రభుత్వ కంట్రోల్‌లో కొన్ని సీట్లు వుండవలసిన అవసరం వుంది. కనీసం 25 శాతం సీట్లయినా చేయడమనేది బాగుంటుంది. అది ఇతర రాష్ట్రాలలో అమలు జరుపుతున్నటువంటి సమాచారం నా దగ్గర వుంది. ఎందుకంటే ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో సీట్లు వుండవలసిన అవసరం వుంది. దానిని ఎమెండ్‌మెంట్ చేసి ఆమోదించాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : You can lead a delegation there.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః మన రాష్ట్ర విద్యార్థులకు 20 శాతం వుండడం అనేది ఇది మనకు చాలా ఉపయోగకరమైన బిల్లు. బిల్లును సమర్థిస్తూ, ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్నాను. ఆర్డినెన్స్‌లు అనేవి మంచివి కావు. ఆర్డినెన్స్‌లు ఎందుకు సార్ ప్రజాస్వామ్య పద్ధతిలో? మనకు చట్ట సభలు వున్నాయి. ఏవైనా ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చించుకొని మనం చట్టాలు, బిల్లులు పాస్ చేసుకోవచ్చు. మనమందరమూ వుండి కూడా మళ్లీ ఆర్డినెన్స్. గవర్నమెంటు లేకపోతే, చట్ట సభలు లేకపోతే ఆర్డినెన్స్‌లు. కాబట్టి ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ, బిల్లును ఆమోదిస్తున్నాను. అదే విధంగా మౌలికమైనటువంటి సదుపాయాలు. అక్కడ 50 ఎకరాల ల్యాండ్ మనం ఇచ్చాము. మన విద్యార్థులకు గానీ, బయట నుండి వచ్చే విద్యార్థులకు గానీ మౌలిక సదుపాయాలు యూనివర్శిటీలో కల్పించవలసిన అవసరం వుంది. దాని వల్ల ఒక మంచి వాతావరణం స్టూడెంట్స్‌కు గానీ, అధ్యాపకులకు గానీ బాగా చదువు చెప్పడానికి, నేర్చుకోడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఈ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించే విషయంలో మన గవర్నమెంట్ ఒక ప్రత్యేకమైనటువంటి నిఘా, శ్రద్ధ పెట్టవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, నల్సార్ న్యాయశాస్త్ర విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఎమెండ్ మెంట్ బిల్లుకు సంబంధించి ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే పాలకులు సామాజిక న్యాయం అనేటటువంటి దృష్టితో లేకపోతే జరిగేటటువంటి పొరపాట్లను సరిదిద్దేటటువంటి క్రమంలో నాటి ముఖ్యమంత్రి, దివంగత నేత డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారితో, అలాగే నేటి ముఖ్యమంత్రి రోశయ్య గారు ప ట్టుదలతో, మోపిదేవి వెంకట రమణ గారి కృషితో చేస్తున్నటువంటి ఇలాంటి కృషిని మనసా, వాచా సభాముఖంగా మీద్వారా ప్రభుత్వాన్ని, మంత్రివర్యులందరినీ అభినందిస్తున్నాను. కారణం ఏమంటే ఇది 1998వ సంవత్స రంలోనే....

( అంతరాయం )

నేను అదే చెప్పబోతున్నాను. పాలకులకు సామాజిక న్యాయం చేయాలనే ఆలోచన గానీ, లేక ప్రభుత్వపరంగా ఇటువంటి విశ్వవిద్యాలయాలను పెట్టి ఇక్కడ స్థాపించేటప్పుడు మనం అందించే సహాయసహకారాలను కూడా విస్మరించి ఈ రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చాలనే ఆలోచన లేకపోతే జరిగేటటువంటి తప్పిదమే ఈ 20 శాతం సీట్లు స్థానికంగా వున్న విద్యార్థులకు రావలసిన రిజర్వేషన్ ఇంత ఆలస్యం అయినదని నేను భావిస్తు న్నాను. ఉదాహరణకు ఆ రోజు ఈ విశ్వవిద్యాలయానికి దాదాపు 50 ఎకరాల భూమిని, 50 కోట్ల రూపాయల సహాయక గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరిగింది. ఈ విధమైనటువంటి సహాయాన్ని అందించేట ప్పుడు తప్పనిసరిగా స్థానికంగా వున్న విద్యార్థులకు ఉన్నత న్యాయ శాస్త్ర విశ్వవిద్యాలయంలో అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి తగు నిర్ణయాలు చేయవలసిన అవసరం వుంది. అందులో భాగంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు వున్న ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నందుకు ఇప్పటికైనా నేను వారిని మనసా,వాచా అభినందిస్తూ దీనితోబాటు నేను సంబంధిత మంత్రిగా రికి సంబంధం లేకున్నా ప్రభుత్వం దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో ఇదే విధమైన టువంటి ఆలోచనతో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌ను కూడా ఇక్కడ పెద్దయెత్తున ఐయస్‌బిని స్థాపించిన సంఘటనను మనం మర్చిపోకూడదు.

సా. 6.00

రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి అత్యంత విలువైన భూమిని వారికి అందించడం జరిగింది. మనం ఇచ్చిన సహాయసహకారాల ద్వారా ఈ రాష్ట్రానికి సంబంధించిన విద్యార్థులకి అలాగే సామాజిక, న్యాయ పరంగా జరగవలసిన సమాజంలో అనేక సంవత్సరాలుగా ఈ విద్యావకాశాలకు దూరంగా ఉన్న దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాల వారికి వాటిలో రిజర్వేషన్స్ కల్పించేందుకు తగు నిర్ణయాలు చేస్తారని భావిస్తున్నాను. అలాగే ఇరవై శాతం స్థానికంగా ఉన్నటువంటి విద్యార్థులకు దీంట్లో రిజర్వేషన్స్ కల్పించినందుకు ప్రభుత్వాన్ని మనసా వాచా అభినందిస్తూ ఈ బిల్లును అభినందిస్తూ సమర్థిస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : అధ్యక్షా, చీఫ్ విప్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిసున్నామని అన్నారు. 1998 లో ఈ యూనివర్శిటీ వచ్చింది. ఇది దేశంలోనే

అత్యంత Prestigious University. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని హైదరాబాదుకు తీసుకురావడం జరిగింది. ISB గురించి మాట్లాడారు. ఇది ప్రపంచంలోనే అయిదవ స్థానంలో ఉంది. అది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వచ్చింది. ఇది నేషనల్ లెవల్ ఇన్స్టిట్యూషన్. ఆ ఇన్స్టిట్యూషన్ని పెట్టినప్పుడు, దేశవ్యాప్తంగా ఉన్న విధానాన్ని అనుసరిస్తూనే, రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని చెబుతూ యాభై ఎకరాల భూమితో నలభై కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్తో అప్పట్లో కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఇక్కడికి తీసుకురావడం జరిగింది. రిజర్వేషన్ గురించి రాష్ట్రప్రభుత్వం అప్పటి నుండి అడుగుతూనే ఉంది. జాతీయ స్థాయి ఇన్స్టిట్యూషన్ ప్రత్యేకించి హైదరాబాదుకు రావడం సంతోషదాయకం. ఆంధ్రప్రదేశ్కి కొన్ని సీట్లు కేటాయించాలని అప్పటి నుండి ప్రయత్నం చేయడం కరెక్టా కాదా మంత్రి గారు చెప్పాలి. మీ కృషిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇన్స్టిట్యూషన్ రావడానికి కృషి చేసిన వారిని కూడా అభినందించాలని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు : అధ్యక్షా, న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులకు ఉపయోగపడే ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఆ సందర్భంలో గౌరవసభ్యులు కొన్ని సూచనలను చేయడం జరిగింది. గౌరవసభ్యులు ప్రభాకర్ రావు గారు మాట్లాడుతూ ఇది యూనివర్శిటీనా, యూనివర్శలా అని అడిగారు. స్పెల్లింగ్ మిస్టేక్ అది. అది నల్సార్ లా యూనివర్శిటీ. అదే విధంగా ఎస్.సి, ఎస్.టిలకు రిజర్వేషన్ని పాటిస్తున్నారా లేదా అని అడిగారు. కచ్చితంగా ఆ రిజర్వేషన్ని పాటిస్తున్నాను. స్టేట్ కోటా కి సంబంధించి ఇరవై శాతం సీట్లు కేటాయించబడినవి. అందులో కూడా రిజర్వేషన్ని పాటిస్తున్నాము. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇది చాలా మంచి ఇన్స్టిట్యూషన్ అని మాట్లాడుతూ, ఏ విధంగా అయితే స్టేట్ స్టూడెంట్స్కి ఇరవై శాతం కోటా ఫిక్స్ చేశారో అదే విధంగా టీచింగ్ స్టాఫ్కి సంబంధించి కూడా ఇరవై శాతం లేక ఎంతోకొంత పర్సెంటేజ్ సీట్లు కేటాయించాలని అన్నారు. అది వాస్తవం. వాస్తవం అధ్యక్షా. ఆ ఇన్స్టిట్యూషన్లో టీచింగ్ స్టాఫ్ అంతా నార్త్ ఇండియన్స్ ఉన్నారు. గౌరవసభ్యులు సూచించిన సలహా ఆలోచించదగిన విషయం కాబట్టి తప్పనిసరిగా స్టేట్కి సంబంధించి టీచింగ్ స్టాఫ్ని కొంత పర్సెంటేజ్లో రిక్రూట్మెంట్ లో తీసుకోడానికి ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. వంగా గీతా గారు మాట్లాడుతూ ఈ యూనివర్శిటీ కాకుండా స్టేట్లో ఇప్పటికే స్టార్ట్ చేసిన కొన్ని యూనివర్శిటీలలో క్వాలిటీ ఎడ్యుకేషన్, వనరులు లేవని చెబుతున్నారు. వైజాగ్లో ఏర్పాటు చేసిన యూనివర్శిటీలో వంద శాతం సీట్లను ఫిలప్ చేయడం జరిగింది. మిగతా ప్రాంతాలలో ఉన్న యూనివర్శిటీలను కూడా ఆ దిశగా తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తాము. ఆ యూనివర్శిటీలను full-fledged గా ఎస్టాబ్లిష్ చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా ప్రభుత్వ పరంగా కల్పిస్తామని తెలియజేస్తాము. లాజరస్ గారు మాట్లాడుతూ ఆంగ్లో ఇండియన్స్కి కూడా రిజర్వేషన్ని కల్పించాలని కోరారు. ఈ రిజర్వేషన్ను పాటించాలంటే కొన్ని

ఇబ్బందులుంటాయి. కొన్ని సెక్షన్స్‌కి రిజర్వేషన్స్ పాటిస్తున్నప్పుడు వారు అడిగినట్లుగా ఆంగ్లో ఇండియన్స్‌కి సంబంధించి రిజర్వేషన్‌ని పాటించే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. మల్లేష్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ కంట్రోల్‌లో కొన్ని సీట్లుండాలని చెప్పారు. స్టేట్‌కి ఇరవై శాతం కోటాను తీసుకురావడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. స్టేట్ కోటానే ప్రభుత్వ కోటాగా భావించాలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వానికి కోటా అనే విధానం తీసుకొస్తే ఆ ఇన్‌స్టిట్యూషన్ యొక్క performance దెబ్బతినడమే కాకుండా దాని quality కూడా దెబ్బతింటుంది. ఆ విధంగా చేస్తే కాబట్టి దానికి నష్టం జరుగుతుంది. మెరిట్ స్టూడెంట్స్‌కి రాష్ట్రానికి సంబంధించి ఇరవై శాతం రిజర్వేషన్ కల్పించడంలో క్వాలిటీని తీసుకుంటాము. ప్రభుత్వ పరంగా కొంత కోటా ఉండాలంటే political involvement దాంట్లో రావడం వల్ల ఆ ఇన్‌స్టిట్యూషన్ యొక్క ప్రాధాన్యత దెబ్బతింటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రంగారెడ్డి గారు మాట్లాడుతూ మేము బిల్లుకు వ్యతిరేకం కాదు కాని ఆర్డినెన్స్‌కి వ్యతిరేకం అని అన్నారు. ఆర్డినెన్స్‌ని తప్పనిసరి పరిస్థితులలో తీసుకురావలసి వస్తుంది. ఎంట్రన్స్‌కి సంబంధించి సమయం ఆసన్నమయ్యింది. హౌస్‌లోనే చర్చకు పెట్టి, చర్చ ద్వారా బిల్లు పాస్ చేద్దామని ప్రయత్నం చేసాము. ఆనాడున్న పరిస్థితులలో ఈ బిల్లును ప్రవేశపెట్టలేకపోయాము. ఆర్డినెన్స్ ద్వారా ఈ బిల్లును తీసుకొచ్చి ఈరోజు సభలో చర్చించడం జరిగింది. ఆర్డినెన్స్‌కి వ్యతిరేకం అని వారు అంటున్నారు. భారత రాజ్యాంగమే ఆర్డినెన్స్‌ని గుర్తించింది. కాబట్టి ఆర్డినెన్స్ తీసుకొచ్చి చర్చించడంలో ఇబ్బంది ఏమీ లేదు.

అలాగే, చీఫ్ విప్ గారు మాట్లాడుతూ 1998 లో ఆ ఇన్‌స్టిట్యూషన్‌ని పెడితే ఇప్పటివరకు స్టేట్ రిజర్వేషన్‌ని పాటించకపోవడం వల్ల .. కొన్ని సందర్భాలలో పాలకులు తీసుకున్న నిర్ణయాల వల్ల ఎంత నష్టం జరుగుతుందో కోట్ చేసినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఒక ఇన్‌స్టిట్యూషన్ ని ఎస్టాబ్లిష్ చేయడమే కాదు. ఎస్టాబ్లిష్ చేసిన ఇన్‌స్టిట్యూషన్‌కి జాతియ స్థాయి గుర్తింపు ఉన్నప్పటికీ, దానికి సంబంధించి మన స్టేట్ ఇంట్రస్ట్, మన ఇంట్రస్ట్ అనేది కూడా కాపాడుకోవాలి. ఆ సందర్భంగానే దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు ప్రయత్నం చేయబట్టే ఈ యూనివర్శిటీలో ఇరవై శాతం కోటా మనకు లభించింది. చంద్రశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ 1998 లో ఈ యూనివర్శిటీని మా ప్రభుత్వమే తీసుకొచ్చిందని అన్నారు. BMI ని కూడా తెలుగుదేశం ప్రభుత్వమే తీసుకొచ్చిందని అన్నారు. దానిని ఎవరూ కాదనడం లేదు. ఇరవై శాతం సీట్లును రిజర్వ్ చేసుకునే విషయంలో మన స్టేట్ ఇంట్రస్ట్‌ని ఎంతవరకూ కాపాడుకున్నామో అది దృష్టిలో పెట్టుకోవాలి. గత అయిదు సంవత్సరాలలో ఎంతవరకూ ప్రయత్నం చేశారని ఈ సభలో చర్చించడం సరైనది కాదు. నేను ఈ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టినతరువాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి దగ్గర ఈ ప్రస్తావన తీసుకురావడం జరిగింది. అప్పుడు ఇన్ని రకాల ఫెసిలిటీస్ మనం కల్పించినప్పుడు మన స్టేట్ ఇంట్రస్ట్‌ని

కాపాడుకోవాలవలసిన అవసరం ఉందని మనకు రావలసిన వాటా గురించి ప్రయత్నం చేసాము. ఆనాడున్న చీఫ్ జస్టిస్, ఇది జాతీయ స్థాయి ఇన్‌స్టిట్యూషన్, మన రాష్ట్రానికి కోటా ఇచ్చుకుంటూ వెళ్తే దీని ప్రాధాన్యత దెబ్బతింటుందని అన్నారు. ఈ ప్రయత్నం సఫలీకృతం కావాలని రాజశేఖర రెడ్డి గారు చనిపోయే రెండు రోజుల ముందు, రమణా, నువ్వు ఏమి చేస్తావో తెలియదు నెక్స్ట్ కేబినెట్‌కి దీని ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని అన్నారు. ప్రత్యేకించి తన చాంబర్‌కి నన్ను, శ్రీధర్ బాబుని పిలిపంచి చెప్పడం జరిగింది. ఆ ఇన్సిడెంట్ జరిగిన వెంటనే మేము చాలా బాధపడ్డాము. పది మంది పిల్లలకు ఉపయోగపడే ది ఇది, మీరు ఏమి చేస్తారో తెలియదు, నెక్స్ట్ కేబినెట్‌కల్లా తీసుకురావాలని అన్నారు. ఆ మాటలు గుర్తుతెచ్చుకుంటుంటే చాలా బాధ అనిపిస్తుంది. కొన్ని ఇబ్బందులున్నప్పటికీ, రోశయ్య గారి చొరవతో, హైకోర్ట్ జడ్జితో, వైస్ ఛాన్సలర్‌తో, న్యాయశాఖ కార్యదర్శులతో co-ordinate చేసుకుంటూ దివంగత నేత కోరిక మేరకు ముందుకు వెళ్తున్నాము. న్యాయశాస్త్ర విద్యను రాష్ట్ర విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో మేము ఈ బిల్లును తీసుకురావడర జరిగింది.

సా.6.10

ఏంతో ప్రతిష్టాత్మకమైన ఈ బిల్లును ఈరోజు సభలో చర్చకు తీసుకొచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మేమందరం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం. ఇది చేయవలసిందే. ఇందులో సమస్య, సందేహం లేదు. నేను ఇంతకు ముందు చెప్పినట్లు మన రాష్ట్ర ప్రభుత్వం నగరానికి సమీపంలో విలువైన యాభై ఎకరాలను ఇవ్వడంతోబాటు 42 కోట్ల రూపాయలను గ్రాంట్–ఇన్–ఎయిడ్‌గా ఇచ్చింది. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అందులోని స్టాఫ్ గురించి మంత్రిగారు కూడా అంగీకరించారు. ఆ విషయాన్ని కూడా ఈ బిల్లులోనే చేర్చవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లును ఇప్పుడు ఆపివేసి, ఎలాగూ ఈ సమావేశాలు మరొక వారం రోజులు జరుగుతాయి కాబట్టి, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ విషయాన్ని అడుగుతున్నాను. ఈ బిల్లును మీరు ఇప్పుడు ఉపసంహరించుకొని, దీనికి సవరణలు తీసుకరావలసిందిగా కోరుతున్నాను. అందులో ఉన్న ఉద్యోగాలలో కూడా మన రాష్ట్రానికి చెందినవారిని తీసుకొనే విధంగా ఈ బిల్లును సవరణలతో ప్రవేశపెట్టవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావుః అధ్యక్షా, మిత్రులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కు కూడా ఇదే బిల్లులో ప్రతిపాదనలు తీసుకరావాలని కోరుతున్నారు. ఇది కొంచెం బాధాకరమైన విషయం. ఇంకొక నాలుగు సంవత్సరాలు ఇలాగే కాలయాపన చేసి ఈ రాష్ట్రంలో న్యాయశాస్త్రం పట్ల మక్కువ చూపుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఇంకా అన్యాయం చేద్దామనే తలంపులతో మీరు ఆలోచిస్తే మేం చేయగలిగింది ఏమీ లేదు. స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన ప్రతి అంశం విషయంలో జాతీయ స్థాయిలో నిర్ణయాలు జరుగుతాయి. దీనికి సంబంధించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం చాలా తక్కువగా

ఉంటుంది. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఫెర్మార్మెన్స్ ఉన్నవారు మన రాష్ట్రం నుంచి కూడా పోటీ పరీక్షల్లో పాల్గొనినప్పుడు వారు అన్ని రకాలుగా అర్హులైతే తప్పనిసరిగా వారు ఎంపికవుతారు. దానిని ఎవరూ కూడా కాదనడానికి వీలులేదు. కానీ మన రాష్ట్రం నుంచి స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌లో కోటాకు చొరవ తీసుకొని చేయాలంటే చాలా ఇబ్బందికరం. ఈ విషయాన్ని గౌరవసభ్యులు మరోసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER:- The question is—

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010 be taken into consideration."

( Pause )

The motion was carried and the Bill was considered.

CLAUSE 2 AND CLAUSE –3. CLAUSE-1 LONG TITLE AND ENACTING FORMULA

MR.DEPUTY SPEAKER:- There are no amendments to Clause 2 and 3 and Clause-1,Enacting Formula and Long Title are before the House.

The Question is :

"That Clause 2, Clause 3, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

Clause 2, Clause 3, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

SRI MOPIDEVI VENKATA RAMANA RAO (Minister for Law and Courts):- Sir, I beg to move that—

"The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010 be passed."

MR.DEPUTY SPEAKER :- The question is that

"The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2010 be passed."

( Pause )

The motion was adopted and the Bill was passed.

## iii) **2010,** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తులకు (నష్టము కలుగకుండా నివారించు మరియు నష్ట పరిహారమును వసూలుచేయు) బిల్లు

(సెలెక్ట్ కమిటీకి సమాలోచనకు పంపబడినది)

SRI SATRUCHARLA VIJAYA RAMA RAJU ( Minister for Transport):- Sir, I beg to move

"That the Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010 be taken into consideration."

MR.DEPUTY SPEAKER:- Motion moved. I request the Minister to make a brief statement on the objects and reasons.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, తమకు తెలుసు. మన రాష్ట్రంలో వివిధ కారణాల వల్ల, వివిధ పరిస్థితులవల్ల అనేకమైన ఆందోళనలు జరుగుతుంటాయి. ఈ ఆందోళనలలో ప్రభుత్వ ఆస్తులకు విపరీతమైన నష్టం కలుగుతుంది. టెలిఫోన్స్‌కు కానివ్వండి, రైల్వేలకు కానివ్వండి, ప్రధానంగా ఆర్టీసీకి సంబంధించి విపరీతమైన నష్టం జరుగుతుంది. మనం ఇటీవల కాలంలో చూస్తే ఆర్టీసీ బస్సులకు జరిగిన నష్టం అపారమైనది. ఇటీవల జరిగిన బంద్‌లవల్ల ఆర్టీసీకి సుమారు రూ.190 కోట్ల నష్టం జరిగింది. ఎవరైతే ఆర్టీసీకి నష్టం చేస్తున్నారో, ఆ విధంగా నష్టం కలిగించిన వ్యక్తులనుంచి నష్టపరిహారం వసూలు చేసే విషయంలో ఈ బిల్లును తీసుకరావలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సభకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తు ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఎవరైనా ప్రభుత్వ సంస్థలకు నష్టపరచినట్లయితే అటువంటివారిని కోర్టులలో హాజరుపరచినపుడు వారికి సామాన్య జరిమానా వేయడం, శిక్షలు విధించడం జరుగుతుంది కానీ వారి దగ్గరనుంచి నష్టపరిహారాన్ని వసూలు చేయడానికి సివిల్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం వీలులేదు. అందుకు ఈ నష్టాన్ని కలుగుజేసే వ్యక్తులు లేదా సంస్థలనుంచి నష్టపరిహారాన్ని వసూలు చేసే విషయంలో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుంది.

ఈ బిల్లులోని ముఖ్యాంశాలను ఈ సభ దృష్టికి తీసుకరావడం జరుగుతుంది. ఈ బిల్లుద్వారా ప్రభుత్వ సంస్థలకు జరిగిన నష్టాన్ని నిర్ణయించి రాబట్టుకొనేందుకు గాను ప్రభుత్వం ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ట్రిబ్యునల్‌ను ఎపుడైనా ఏర్పాటు చేసేందుకు గానీ, రద్దు చేసేందుకు గానీ, తిరిగి ఏర్పాటు చేసేందుకు గానీ ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంటుంది. జిల్లా జడ్జి స్థాయికి తక్కువ గాని వ్యక్తిని సదరు ట్రిబ్యునల్‌కు ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమిస్తుంది. జాయింట్ కలెక్టర్ హోదాకు తక్కువ కాని వ్యక్తులు ఇద్దరు గానీ, అంత కంటె ఎక్కువ మంది గానీ సభ్యులుగా వ్యవహరిస్తారు. ఇది కొత్త బిల్లు కాబట్టి ఇవన్నీ చెప్పవలసి వస్తుంది. ట్రిబ్యునల్‌కు నిర్ణయించిన పరిధిలో సివిల్ కోర్టులు కలుగజేసుకోవడానికి గానీ, తీర్పు వెలువరించడానికి గానీ, మధ్యంతర నిలుపుదల ఉత్తర్వులు వెలువరించడానికి గానీ అధికారం లేదు. అనగా సదరు క్లెయిమ్‌ల విషయంలో ట్రిబ్యునల్‌కు పూర్తి అధికారం ఉంటుంది. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు మరియు సంస్థలయందు గానీ, కంపెనీల యందు గానీ ప్రభుత్వ వాటా 51 శాతం పైన ఉన్నట్లయితే సదరు సంస్థలు, కంపెనీలు ఈ బిల్లు పరిధిలోకి వస్తాయి. సివిల్ కోర్టులకు ఉండే అధికారాలు ఈ ట్రిబ్యునల్‌కు ఉంటాయి, మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 ఛాప్టర్ 26 సెక్షన్ 195 ప్రకారం అన్ని విషయాల్లో ఈ ట్రిబ్యునల్‌ను సివిల్ కోర్టుతో సమానంగా పరిగణిస్తారు. ఈ ట్రిబ్యునల్ ముందు అన్ని సాక్ష్యాలు మరియు ఇతర ప్రొసీడింగ్స్ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పరిధిలో పరీక్షించబడతాయి. ప్రభుత్వ సంస్థకు వాటిల్లిన నష్టపరిహారం కొరకు రాష్ట్రప్రభుత్వానికి చెందినట్టి ఆస్తి విషయంలో శాఖాధిపతి ద్వారా గానీ, స్థానిక సంస్థలకు

సంబంధించి సదరు కమీషనర్ లేక కార్యనిర్వహణాధికారి గానీ, కంపెనీ లేదా కార్పోరేషన్‌కు సంబంధించి ఏదైనా సంస్థ విషయంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ ట్రిబ్యునల్‌నందు క్లెయిం కొరకు దరఖాస్తుదారుడు సంఘటన జరిగిన ఆరు నెలల లోపుగా దరఖాస్తు చేయాలి. సరైన కారణం చూపగలిగితే సమయాన్ని మరొక ఆరు నెలలవరకు పొడిగించవచ్చు. విచారణ జరిపిన తరువాత ఎంత నష్టపరిహారాన్ని రాబట్టుకోవచ్చో ట్రిబ్యునల్ నిర్ణయిస్తుంది. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు మీద 90 రోజుల్లో హైకోర్టులో అప్పీలు చేసుకోవచ్చు. వివాదంలో ఉన్నటువంటి నష్టంయొక్క విలువ ఇరవై వేల రూపాయలకు లోపు ఉన్నట్లయితే అటువంటివాటికి అప్పీలుకు ఆస్కారం కల్పించడంలేదు. ట్రిబ్యునల్ ఇచ్చిన నష్టపరిహారాన్ని రెవిన్యూ రికవరీ చట్ట పరిధిలో కూడా వసూలు చేయవచ్చును. ట్రిబ్యునల్ నిర్వహణలో విచారణకు సంబంధించి ఏదైనా విషయంలో ప్రత్యేకమైన పరిజ్ఞానం కలిగిన వ్యక్తిని లేదా వ్యక్తులను ఎంపిక చేసుకొని వారి సహాయాన్ని పొందవచ్చును. ట్రిబ్యునల్ విధి నిర్వహణకు సంబంధించిన నియమాలను అనగా చెల్లించవలసిన ఫీజు మరియు ఇతర విషయాలకు సంబంధించిన నియమాలను చేయుటకు ప్రభుత్వానికి అధికారం కలదు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి సమగ్రమైన నిబంధనలు ఏర్పరచి విధివిధానాలను ఏర్పాటుచేస్తాయి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ నిబంధనలను అనుసరించి మాత్రమే అపరాధిని నేరాన్ని రుజువు చేయడానికి వాగ్రూపమైన వీడియోద్వారా, పత్రికల్లో ప్రచురితమైన వార్తలు, ఫోటోలను పరిగణనలోకి తీసుకొని నేర నిర్ధారణ జరపబడుతుంది. ప్రభుత్వం సంస్థలకు ఎంత నష్టం జరిగిందో, ఏ వ్యక్తుల వలన నష్టం జరిగిందో, జరిగిన నష్టానికి ఎంత పరిహారం చెల్లించాలో మొదలైన విషయాలను నిర్ధారించడానికి ట్రిబ్యునల్‌కు పూర్తి అధికారాలు ఉంటాయి. విచారణ అనంతరం ట్రిబ్యునల్ ఆదేశించిన నష్టపరిహారాన్ని ఆదేశించిన రోజు నుంచి 30 రోజులలోగా చెల్లించవలసి ఉంటుంది. దీనిమీద కేంద్ర ప్రభుత్వం కూడా 2009లో జారీచేసిన ఇన్‌స్ట్రక్షన్స్ కానివ్వండి, ఇటీవల కాలంలో రాష్ట్ర హైకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఈ బిల్లును తయారుచేయడం జరిగింది.

సా.6.20

ఎవరికైనా నష్టం కలుగజేస్తే, ఆ నష్టాన్ని వసూలు చేయడానికి ఈ బిల్లు ముఖ్యంగా ఉద్దేశించబడింది. ఈ బిల్లుని దుర్వినియోగం చేయబడదు. ఎవరు ఎంతటి పెద్ద వ్యక్తి అయినా సరే ఈ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన ఆస్తులకు నష్టం కలుగ చేసినప్పుడు వాళ్లను విడిచిపెట్టేది లేదని ఈ సందర్భంగా మనవిచేస్తూ, సవినయంగా ఈ బిల్లును ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.లింగారెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయపార్టీలుగాని, సంస్థలుగాని సమర్థవంతంగా పనిచేటువంటి విధానంలో ఎన్నో రకాలైనటువంటి అందోళనలు, ఉద్యమాలు చేయాల్సివస్తుంది. మరి ఆ సందర్భంలో ఏదైనా ప్రభుత్వ ఆస్థికి నష్టం వాటిల్లినప్పుడు దానికి ఆందోళన కారులను బాధ్యులుగా చేసి, నష్టపరిహారాన్ని రికవరీ చేసే చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొట్టమొదట మంత్రిగారిని మేం ఒకటి అడుగుతున్నాం. ఇది మీ ఆర్‌టీసీకి సంబంధించిందా, మొత్తం అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, లోకల్ బాడీలకు సంబంధించిందా? మరి ఈ బిల్లులో ఆ విధంగా ఉండేటప్పుడు, అన్నింటికి సంబంధించినప్పుడు కేవలం రవాణా శాఖా మంత్రిగారే ఏ విధంగా ఈ బిల్లును ప్రవేశపెడతారు? What is his competence to introduce this Bill? నేను అంటున్నాను, ఆయన రవాణా మంత్రిగా ఈ బిల్లుని ప్రవేశ పెట్టడానికి ఆయనకు కాంపిటెన్స్ లేదు. ముఖ్యమంత్రిగారో లేకపోతే మరొక రకంగానో వస్తే

రావచ్చుగాని, ఇది కరెక్ట్ కాదు. చట్ట వ్యతిరేకం కూడా. మరొక విషయం సార్, మీరు దేనిని ఆధారంగా చేసుకొని నష్టపరిహారాన్ని రాబడతారు ఉదాహరణకు ఒక పోలీసు కేసు రిజిస్టర్ అవుతుంది, పోలీసు కేసు రిజిష్టరైనప్పుడు ఛార్జ్ షీట్ వేస్తారు, ఆ ఛార్జ్ షీట్‌లో పొందుపరిచిన ముద్దాయిల నుండి నేరుగా నష్టపరిహారాన్ని వసూలు చేస్తారా? ఆ ఛార్జ్‌షీట్‌కు ఆ క్రిమినల్ కేసుకు సంబంధంలేకుండా మీరు ట్రిబ్యునల్‌లో ప్రత్యేకంగా మొదటి నుంచి విచారణ జరిపి నష్టపరిహారాన్ని ట్రిబ్యునల్స్ ద్వారా విచారిస్తారా? అంతేకాకుండా ఆ క్రిమినల్ కేసు క్రిమినల్ కోర్టులో కొట్టివేసినప్పుడు, వాళ్లు నిర్దోషులుగా నిరూపించబడితే, వాళ్లపైన మీరు ఏ విధంగా నష్టపరిహారాన్ని ట్రిబ్యునల్స్ ద్వారా రాబడతారు? అంతేకాకుండా ఒక ఆందోళన జరిగేటప్పుడు ఒక రాజకీయ పార్టీ ఆదేశం మేరకు, ఒక సంస్థ ఆదేశం మేరకు కొంత మంది ఉద్యమాలు చేస్తారు. చేసినప్పుడు మీరు ఆ రాజకీయ పార్టీని గాని, సంస్థనిగాని బాధ్యులుగా చేస్తారా? ఎందుకంటే ఇది సివిల్ నేచర్ ఉంది కాబట్టి అడుగుతున్నాను. ఎందుకంటే, **Vicarious liability** అని కూడా చట్టంలో ఒకటుంది. ఆ వెకారియస్ లైబిలిటీ ప్రకారం మీరు ఆ సంస్థలను ఆ బాడీని బాధ్యలుగా చేస్తారా? లేదంటే పాల్గొన్నటువంటి వాళ్లను ఆ ఆందోళన కారులను బాధ్యలుగా చేస్తుారా? ఆ విధంగా చేసేటప్పుడు ఒకచోట రెండు వందల మంది ఉంటారు, మరి ఆ రెండు వందల మందితో మీరు నిష్పత్తి ప్రకారం ప్రపోర్షనేట్‌గా నష్టపరిహారాన్ని రాబడతారా? లేదంటే, కొంతమంది ఫలానా కార్యక్రమం ఉందని చెప్పి, సంబంధిత పోలీసు అధికారికి అర్జీ పెట్టుకుంటారు, ఆ అర్జీ పెట్టుకున్న ఆర్గనైజర్‌నిగాని, ఆ అర్జీ దారునిగాని బాధ్యునిగా చేస్తారా? అంతేకాకుండా, దీంట్లో ఒక ఉద్యమం జరిగేటప్పుడు **anti-social elements**, సంఘ విద్రోహశక్తులుగాని లేదా ఒక రాజకీయ పార్టీ ఉద్యమం చేసేటప్పుడు ప్రత్యర్థి వర్గాలకు సంబంధించిన వాళ్లుగాని, ఏదైనా చేసినప్పుడు మరి నిష్కారణంగా ఆ ఆందోళన కారులు దీని క్రిందకు వచ్చి నష్టపరిహారాన్ని చెల్లించేటువంటి పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అంతేకాకుండా, మీరు ఏవిధంగా నష్టపరిహారాన్ని మదింపు చేస్తారు? నష్టపరిహారాన్ని మదింపు చేయడంలో కూడా చాలా జాగ్రత్తలు అవసరం. ఎందుకంటే, ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండోచ్చు, రేపు మేము అధికారంలోకి రావచ్చు. మీరు రెగ్యులర్‌గా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌గాని, పంచాయితీరాజ్‌గాని ఇతర డిపార్ట్‌మెంట్లకు రెగ్యులర్ అధికారులచేతికి ఆ మదింపు చేసే అధికారాన్ని ఇస్తే, మరి అధికార పార్టీకి ప్రభుత్వంలో ఉన్నటువంటి వ్యక్తుల యొక్క ఒత్తిడికిలొంగి అధికార పార్టీ వాళ్లు చేస్తే రూ.10 వేలు వేసి, అదే డ్యామేజ్‌కు ప్రతిపక్షపార్టీల వాళ్లు చేస్తే రూ.4 లక్షలు లేక రూ.5 లక్షలు నష్టపరిహారం నిర్ధారించే అవకాశం ఉంది. కాబట్టి, ఆ నష్టపరిహారాన్ని నిర్దారించేటువంటి మదింపు చేసే దానికి ఒక స్వతంత్ర్యమైనటువంటి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అది కూడా ఒక ట్రిబ్యునల్ న్యాయమూర్తి యొక్క, ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రభుత్వానికి సంబంధం లేకుండా అటువంటి వ్యవస్థ ఉండాలనేది ఒకటి మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, దీంట్లో రూ.20 వేల రూపాయల లోపల నష్టపరిహారమైతే అప్పీల్ సార్.. దానికి కూడా అప్పీల్ ఉండాలి. మరిముఖ్యంగా మేము మనవిచేసేది, మీరు ఈ యొక్క రాజకీయ పార్టీల మనుగడకు, పనితీరుకు వివిధ అందోళనలకు పూర్తిగా ఇది ఒక ప్రశ్నార్థకంగా రాజకీయపార్టీల పనితీరునే ప్రజాస్వామ్య మనుగడనే ప్రశ్నించేటువంటి పద్ధతిలో ఉంది. ఈ యొక్క చట్టంలో దుర్వినియోగం అయ్యేదానికి అన్ని రకాలైనటువంటి అన్ని పద్ధతులకు అవకాశం ఉంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఉదాహరణకు నాపైన 144 సెక్షన్ కేసులు ఐదు ఉన్నాయి. రెండు వందల మంది కేసులు పెట్టారు. చిన్న కేసు అయినప్పటికీ కూడా అయిదేళ్లు పదేళ్లు కోర్టుల చుట్టూ తీరుగుతున్నాం. అదేవిధంగా, నేను ఒకటే అడుగుతున్నాను. ఈ యొక్క చట్టం దుర్వినియోగం కాకుండా ఎటువంటి రక్షణ, ఎటువంటి సేఫ్ గార్డ్స్‌ని మీరు తీసుకుంటున్నారు? ఆ సేఫ్ గార్డ్స్‌తో ముందుకు రావాలి. మదింపు చేయడానికి ఒక స్వతంత్ర్యమైన వ్యవస్థ ఉండాలి. మీరు కేసులు ఆధారంగా ఛార్జ్ షీట్ ఆధారంగా చేస్తున్నారా మరొక పద్ధతా? ఏ

పద్ధతిలో మీరు పోతున్నారు అనేటువంటి విషయాలన్ని కూడా క్లారిఫై చేయాలని చెప్పి తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU(VIZIANAGARAM): Mr. Deputy Speaker, Sir, it is an extraordinary thing here. The Courts are being barred. The Civil Courts are being barred. That is an extraordinary thing. Along with that the Minister has, himself, explained that any member also including whoever heads it can be removed at will by the Government. Replace, remove or whatever, it is. So, it is, in fact, the Government is taking the complete judicial power also in this.

MR. DEPUTY SPEAKER: It is Tribunal and not the Government.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Government is constituting the Courts. They will remove them at will also. The Government of the day. I have experience like this. నా పైన కూడా ఒక కేసు పెట్టారు. Luckily for me the Magistrate did not believe that I was parar.

MR. DEPUTY SPEAKER: Parar means absconding.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Magistrate also did not believe that I got a notice. For three years I went to the Court. Throughout, the case is frivolous. When we debar the judiciary – the Civil Magistrates and those things the Government takes extraordinary power to itself then there will be no checks and balances. There is a problem. Power corrupts and absolute power corrupts absolutely and then there is another angle to it. It is a question of public confidences also. It is not only public property but there is an other angle to it. Recently, on SMS there was violence on a large scale on private property and everybody knew which party was involved. So, that type of thing affects public confidence. So, all these angles have to be addressed. My request to the Minister is why does not he call for a meeting of all the Floor Leaders and interact with them? We understand the necessity for protecting the public property. But, we also understand that these things have to be properly balanced and it cannot be like this. Through this House the history should not falter us for bringing this piece of Legislation which leads to facism, Sir.

శ్రీ కె.కన్నబాబు : ముందుగా మీకొక చిన్న విన్నపం అధ్యక్షా, ఈ బిల్లులో తెలుగు భాషని కొంచెం సంస్కరించాల్సిన బాధ్యత ఉంది. ఇది చదివితే ఉన్న తెలుగుని మర్చిపోయి తలనొప్పి వచ్చే పరిస్థితి ఉంది. చాలాసేపటి నుంచి ట్రై చేశాను. కొద్దిగా టైం ఎక్కువే పట్టింది. దయ చేసి మీరు దీనికి సంబంధించి కొద్దిగా చర్యలు తీసుకోమని మిమ్మల్ని అడుగుతున్నాను. ఇక బిల్లు విషయానికొస్తే, తప్పకుండా ఈ బిల్లుని మేము స్వాగతిస్తున్నాం. కాకపోతే, పూర్తిగా సమగ్రంగా అధ్యాయనం చేయకుండా ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందనేది అంచనా వేయకుండా బిల్లుని ప్రవేశపెట్టినట్లు ఉంది. ఇది ప్రభుత్వ ఆస్తుల్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంది. అదేవిధంగా ప్రజల ఆస్తుల్ని, ప్రైవేటు ఆస్తుల్ని కూడా పరిరక్షించాలి.

సా. 6.30

ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఎప్పుడూ ఉన్నది. అదే విధంగా ప్రజల ఆస్తులను ప్రైవేటు ఆస్తులను కూడా పరరక్షించాలి. ఎవరైనా ఉద్యమాలు గాని లేదంటే ఆందోళనలు గాని చేస్తే వాళ్లను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యం తప్ప అమాయకులు ఇరుక్కుంటే ఏం చేయాలనేది దీంట్లో దృష్టి సారించినట్లుగా లేదు. దీనికి సంబంధించి ముందుగా ట్రిబ్యునల్స్ పెడతామని చెప్పారు. కాని కేసులు రిజిష్టర్

చేసే అధికారాలు ఎవరికి ఇవ్వబోతున్నారు. ఒక ఎస్సై స్థాయి అధికారికి కేసులు రిజిష్టర్ చేసే అధికారం వస్తే ఎవరినైనా సరే ఈ కేసుల్లో ఇరికించి నానా ఇబ్బందులు పెట్టే అవకాశమున్నది. పూర్తి స్థాయిలో ఇది రాజకీయ వేధింపులకు అవకాశం ఇచ్చే పరిస్థితులున్నాయని నాకు అనిపిస్తున్నది. హరాస్‌మెంట్‌కు పూర్తిగా అవకాశం ఇచ్చే విధంగా ఉందనడానికి మూడు నాలుగు అంశాలను ప్రస్తావించదలచాను. వీటికి సంబంధించి సివిల్ కోర్టులు జోక్యం చేసుకోకూడదని, ఇరవై వేల రూపాయలకన్నా జరిమానా అధికంగా వేస్తే తప్ప ట్రిబ్యునల్‌ను దాటి అప్పీల్‌కు వెళ్లడానికి అవకాశం లేదని చెబుతున్నారు. ఎవరినైనా అమాయకులను సంబంధిత కేసులతో గాని, విధ్వంసాలతో గాని సంబంధం లేకుండా ఇరికిస్తే ఏం చేయాలని ఆలోచన చేసినట్లుగా కనబడలేదు.

ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా ఆర్.ఆర్.యాక్ట్ క్రింద దీనిని రికవరీ చేయడం కోసం ఒక ప్రొవిజన్‌ను పెట్టారు. ఇది కూడా మరొక వేధింపుకు కారణమవుతున్నది. ఎందుకంటే ఇంతకు ముందు పెద్దలు అశోక్ గజపతిరాజు చెప్పినట్లుగా న్యాయపరమైన అంశాలలో ప్రభుత్వం అధికారాన్ని తన చేతులలో ఉంచుకునే ప్రయత్నం చేయడంలో మేం కూడా ఏకీభవిస్తున్నాం. దీనిని ఒకసారి పర్యవేక్షించి పరిశీలించాల్సిన అవసరం కనిపిస్తున్నది. ఇటీవలి కాలంలో కూడా జరిగిన ఉద్యమాలలో చాలా ప్రాంతాలలో విధ్వంసాలు జరిగాయి. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ కేసులు పెడుతున్నారు, కొన్ని ప్రాంతాలలో కేసులు పెట్టడం లేదంటే కేవలం నంబరు కోసం కేసులను పెంచిన పరిస్థితి చాలా జిల్లాలలో మాకు కనిపించింది. రేపు అలాంటి పరిస్థితి వస్తే చాలా మందిని కేసులలో ఇరికించే అవకాశం ఉంటుంది. మంత్రిగారు మరొక అంశాన్ని గురించి ప్రస్తావిస్తూ పత్రికలలో వచ్చిన వార్తలను, ఫోటోలను సాక్ష్యాలుగా తీసుకుంటామని చెప్పారు. మీరు ఫోటోలను సాక్ష్యాధారాలుగా తీసుకోండి గాని దయచేసి వార్తలను మాత్రం సాక్ష్యాధారాలుగా తీసుకోవద్దని మేం కోరుతున్నాం. ఎందుకంటే, ఒక్కొక్కసారి తప్పుడు సమాచారం రావచ్చు లేదంటే అక్కడ లేని వారి పేర్లు కూడా తప్పుడు సమాచారం వల్ల పత్రికలలో రావచ్చు. అటువంటప్పుడు పత్రికలలో పేర్లు వచ్చాయి కాబట్టి మేం కేసులు పెడతామనడం సబబు కాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ముఖ్యంగా ప్రభుత్వ ఆస్తులను, ప్రత్యేకించి ఆర్.టి.సి బస్సులను కాపాడేది ఒక ప్రయత్నమైతే బాగుంటుంది. At the same time దీనికి సంబంధించి ఇంతకు ముందు నుంచి ప్రభుత్వ ఆస్తులకు ఇన్సూరెన్స్ చేసే సిస్టమ్ మన దగ్గర ఏమున్నది. అసలు ఎందుకు ప్రభుత్వ ఆస్తులను మనం ఇన్సూరెన్స్ చేయించడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రతి సంవత్సరం ఎవరికి కోపం వచ్చినా కూడా ఆర్.టి.సి బస్సులను తగులబెడతారు. మరి దీనికి ఇన్సూరెన్స్ సిస్టమ్ అనేది ఉన్నదా? ఒకవేళ ఉంటే దీనికి ఏ మేరకు ఖర్చు అవుతున్నది, అసలు మనకు రికవరీస్ ఉన్నాయా అన్న విషయాలను తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలలో కంప్యూటర్లు ఇతర విలువైన పరికరాలు ఆసుపత్రులలో కూడా కోట్ల రూపాయల విలువైన పరికరాలను అమరుస్తున్నారు. ఎవరైతే వీటిని ధ్వంసం చేస్తారో వారికి రికవరీ చేసే కెపాసిటీ లేకపోతే అటువంటప్పుడు వారిని మీరు ఏం చేస్తారని అడుగుతున్నాను.

ఇది ప్రజా సమస్యలకు సంబంధించిన బిల్లు కనుక చాలా ముఖ్యమైనది. ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండవచ్చు, భవిష్యత్తులో వేరొక పార్టీ అధికారంలోకి రావచ్చు. అప్పుడు వారు కూడా రాజకీయ వేధింపులకు అనుగుణంగా మార్చుకునే అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి ఒకసారి పరిశీలించి అవసరమైతే

మరొక్కసారి సవరణ చేసినా తప్పు లేదు గాని దీన్ని పరిశీలించాల్సిన అసరమున్నది. ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని మా ప్రజారాజ్యం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే ఇది సంపూర్ణంగా, సమగ్రంగా లేదు. ఈ బిల్లులో ప్రస్తావించాల్సిన చాలా అంశాలు తర్వాత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి కాబట్టి దయచేసి దీన్ని సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయమని మేం మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. దీన్ని తేలిగ్గా తీసుకొని బిల్లును పాస్ చేస్తే చాలా మంది అమాయకులు నష్టపోతారు. ఈ మధ్య కాలంలోనే చిన్న చిన్న రైల్ రోకోలు, రాస్తా రోకోలు చేస్తేనే వాటిలో పార్టిసిపేట్ చేయని వారిని కూడా ఇరికించి జైలుచుట్టు తిప్పుతున్న పరిస్థితులలో ఇటువంటి వేగ్ బిల్లును పెట్టడం సరైనది కాదు. ప్రభుత్వ స్పూర్తిని మేం స్వాగతిస్తున్నాం గాని దీన్ని ఒకసారి పెద్దమనసుతో పరిశీలించి అవసరమైన సవరణలు చేయడానికి సిద్ధం కావాలని ముఖ్యమంత్రిగారిని ప్రజారాజ్యం పార్టీ తరఫున ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, రవాణా శాఖామాత్యులు ఏదైతే బిల్లును ముందుకు తీసుకొచ్చారో ఈ బిల్లు ఎలాంటి పరిస్థితులలో తీసుకురాబడిందనే విషయం హౌస్‌లో ఉండే వారికి, హౌస్ బయట ఉండే వారికందరికి తెలుసు. వారు స్పందించిన స్పందన చూస్తే నిజంగానే ఒక రకమైన భయం నుంచి ఆస్తులను రక్షించుకోవాలనే భావన నుంచి దీనిని కాపాడటానికి బిల్లు తప్ప మరొక మార్గం లేక ఈ బిల్లును మన ముందు పెట్టడం జరిగింది. అయితే దీంట్లో కొంచెం భావసారూప్యతను గమనించాల్సిన అవసరమున్నది.

కొన్ని సందర్భాలలో నిండు శాసనసభలో మనకే ఉద్రిక్తమైన వాతావరణం ఏర్పడుతుంది. ఏదో కొన్ని సమస్యల మీద ఉద్రిక్తమైన వాతావరణం వచ్చిన సందర్భంలో ఇటువంటి సంఘటనలు జరగడమనేది చరిత్రలో చాలా సందర్భాలలో చూశాము. నేను ప్రధానంగా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే ప్రభుత్వం దీని గురించి పునరాలోచించాల్సిన అవసరమున్నది. కొన్ని సందర్భాలలో కోపం వచ్చి అనుకోకుండా కొంత మంది కొన్ని సంఘటనలలో ఇన్‌వాల్వ్ అవుతారు. ఉద్దేశ్యపూరకంగా ఇన్‌వాల్వ్ అయ్యేది వేరు, అనుకోకుండా ఇన్‌వాల్వ్ అయ్యేది వేరు.

నేను ఉదాహరణకు ఒక సంఘటన చెబుతాను. నాకు నా మనుమడు అంటే కూతురు కొడుకు ఉన్నాడు. వాడు చిన్న పిల్లవాడు. వాడిని స్కూల్‌కి వెళ్లడం లేదని నేను మందలిస్తే నా సెల్‌ఫోన్ తీసుకొని నేలకు కొట్టినాడు. సెల్‌ఫోన్ విరిగిపోయింది. నాకప్పుడు వాడిని ఏం చేయాలో అర్థం కాలేదు. పిల్లవాడు మనవాడే, వాడు చేసింది తప్పే గాని అది భావోద్రేకంతో చేసినటువంటిది. క్రిమినల్ నేచర్ ఉండే స్వభావం కలిగిన వ్యక్తులు చేసే అరాచకం, గూండాయిజం, దౌర్జన్యం ఉండే వ్యక్తుల మీద చేస్తే బాగుంటుంది కాని ప్రత్యేకమైన అంశాలు జరిగేటప్పుడు కొంచం ఆలోంచాలి. ఇది ఇంత తొందరలో ఇప్పటికిప్పుడే నిర్ణయం చేయాలనుకోవడం మంచిది కాదు. నేను మనవి చేసేదేమిటంటే దీనిని సెలక్ట్ కమిటీకి పంపించి మళ్లీ ఒకసారి పునవరాలోచన చేసి అమలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, గౌరవ రవాణా శాఖ మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అది కేవలం ఆర్.టి.సి ట్రాన్స్‌పోర్టు వరకేనా అంటే కాదు మొత్తం ప్రభుత్వ ఆస్తులకు సంబంధించినదన్నారు. మొత్తం ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి బిల్లు పెట్టాలంటే గౌరవ ముఖ్య మంత్రిగారో, హోం మినిస్టర్‌గారో, లేదంటే రెవెన్యూ మినిస్టర్‌గారో పెట్టాలి. అది కూడా కొంచె కన్‌ఫ్యూజన్‌గా ఉన్నది.

సా.6.40

ఇప్పుడు ఈ బిల్లు అనేక అనుమానాలకు తావిస్తుంది. అదేవిధంగా కక్షసాధింపు చర్యలకు ఉపయో గించడానికి కూడా అవకాశం వుంది. ఎందుకంటే, ప్రభుత్వ ఆస్థులను గానీ, ఆర్.టి.సి. బస్సులనుగానీ, మిగితా ఏవేని ప్రభుత్వ ఆస్థులను ప్రజలు ద్వంసం చేసినా కూడా, క్రిమినల్ కేసులను నమోదు చేసేటటువంటి అధికారం ప్రభుత్వానికి వున్నది. క్రిమినల్ కేసులను ఇప్పటికే ప్రభుత్వం నమోదు చేస్తోంది.

సార్, రాష్ట్రంలో ఎక్కడ ఉద్యమాలు నడిచినా, ఇవాళ ప్రతిపక్షాలు కానివ్వండి లేకపోతే మరోపక్షం కాని వ్వండి అధికారంలోఒకసారి వీరుండొచ్చు, వారుండొచ్చు లేదా ఎవరైనా వుండొచ్చు. ఉద్యమాలు నడుస్తున్న సందర్భంగా ఎక్కడైనా అల్లర్లు జరిగి, ప్రభుత్వ ఆస్థులకు నష్టం జరిగితే, బాధ్యులైన వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడమనేది జరుగుతోంది. దాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఆ శిక్ష సరిపోతుంది. ఇవాళ ఒక మనిషి మీద దాడి చేసి, ఒకతను కొట్టినప్పుడు, అతనిపై కేసు నమోదు చేస్తున్నారు. అయితే, కొట్టిన దెబ్బలకు ఆ మనిషి గాయపడిన తరువాత, అతనికి చికిత్స నిమిత్తం లక్షో, రెండు లక్షల రూపాయలో ఖర్చు అవుతుంది. ఆ చికిత్స ఖర్చులను దెబ్బలు కొట్టిన వ్యక్తి వద్ద నుంచి ప్రభుత్వం వసూలు చేయడం లేదు కదా! కేవలం అతని మీద క్రిమినల్ కేసు మాత్రమే పెడుతున్నాం, కోర్టుకు పంపిస్తున్నాం, అతనికి కోర్టు ద్వారా శిక్ష పడుతున్నది. కాబట్టి, ఇటువంటి వాటిల్లో చాలా సమస్యలను పరిశీలించుకోవల్సిన అవసరం వుందనేది మొదటిది. రెండో వదేమిటంటే, ట్రిబ్యునల్ అన్నప్పుడు, దాన్ని గవర్నమెంటు అపాయింట్‌మెంట్ చేస్తుంది. గవర్నమెంట్ కంట్రో ల్‌లో ఇది వుండేటటువంటి అవకాశం వుంది. కాబట్టి అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం వుంటే వాళ్లే, లేదా ఎవరైతే ప్రతిపక్షం నుండో, మరో పక్షం నుండో ఉద్యమాలు నడిపించినా, అల్లర్లు చేసినా, ప్రోత్సహించినా, స్పాంటేనియ స్‌గా కొన్ని అనుకోని సంఘటనలు జరిగినా కూడా, ఉద్దేశపూర్వకంగా కావాలని చెప్పి, అనేకమంది నాయకుల పైన కూడా అక్రమంగా కేసులు నమోదు చేసే అవకాశం వుంది. కాబట్టి తొందరపడి, ఈ బిల్లుకు ఆమోదం తీసుకోవడం చేయవద్దు. దీంట్లో అనేక అనుమానాలకు, అపోహలకు తావుంది. కొంత కన్‌ఫ్యూజన్ వున్నది. కాబట్టి దీన్ని సెలెక్టు కమిటీకి పరిశీలన నిమిత్తం పంపించండి. మీరు ఈ బిల్లును వాయిదా వేసుకుని, సెలెక్టు కమిటీకి పంపించి అందులో సమగ్రంగా బిల్లును చర్చించిన తరువాత సభ ఆమోదానికి ప్రవేశపెట్టడానికి అవ కాశం వుంది. తొందరపడి బిల్లును ఆమోదింపజేసుకోవద్దని నేను మీద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: సార్, మంత్రిగారు ఇందాక ఈ బిల్లు గురించి వివరిస్తూ ఒక మాట చెప్పారు. గత రెండు నెలల కాలంలో ఈ ఉద్యమాల వల్ల, అల్లర్ల వల్ల జరిగిన ప్రభుత్వ ఆస్థులకు వాటిల్లిన నష్టాల గురించి వారు మాట్లాడారు. అట్లాగే అవే ఉద్యమాలు, అల్లర్ల వల్ల చాలా మంది వ్యక్తులకు, ప్రయివేట్ ఆస్థులకు కూడా నష్టం వాటిల్లింది. మరి వాటిపైన జరిగిన దాడులకు ప్రభుత్వం బాధ్యత వహించదా! అని నేను ప్రభు త్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. మనం నిత్యం టి.వి.ల్లో చూస్తున్నాం, ఏమిటంటే, ''ఒక ఐడియా జీవితాన్ని మార్చివేస్తుందని''. కేవలం ఒకే ఒక ఎస్.ఎం.ఎస్. ఈ రాష్ట్రంలో ఏ విధమైన విధ్వంసాన్ని సృష్టించిందో మనం చూశాం. దానికి ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రభుత్వ ఆస్థులకు నష్టం జరిగిందని మీరు వ్యక్తులమీద ఆ నష్టాన్ని

వేసినప్పుడు, ప్రయివేట్ వ్యక్తుల ఆస్థులపై దాడులు జరిగిన కారణంగా నష్టం వాటిల్లినప్పుడు, ఆ నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా? చెప్పవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా దీనిలో మనం ఎక్కడైనా నష్టం వాటిల్లితే, క్రిమినల్ ప్రొసీజర్ యాక్ట్ క్రింద బాధ్యు లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు, వాటిని చట్టాలు పరిశీలించి బాధ్యులను శిక్షిస్తున్నాయి. అటువంటి పరిస్థితుల్లో వాటికి సమాంతరంగా వీటిని ఏర్పాటుచేయాలనుకోవడం ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమో తెలియజేయవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే, బాధ్యతను అధికారులకు అప్ప జెప్పారు. ఉదాహరణకు నాకు సంబంధించిన విషయమే నేను చెబుతాను. ఏమిటంటే, మా దగ్గర ఆర్.టి.సి. డిపో తీసివేసినప్పుడు మేము ఉద్యమాలు ప్రభుత్వంపై చేశాం. ఉద్యమాలు చేస్తే, అప్పుడు అక్కడున్న రీజనల్ ఆర్.టి.సి. అధికారి మా మీద కేసులు నమోదు చేశాడు. కాబట్టి, ఎవరైతే ఈయొక్క సంస్థల్లో వున్నవాళ్లు దాన్ని తమ యొక్క స్వార్థపరమైన ఆలోచన కోసం, ప్రభుత్వంలో వున్న వ్యక్తుల యొక్క ఆలోచనకనుగుణంగా ఉప యోగించుకునే అవకాశం దీనిలో వుంది కాబట్టి నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నేను కోరేదొ క్కటే.

ముఖ్యమంత్రిగారు, మీరు దయచేసి ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించండి. దీనిలో చాలా విపరీత మైన పరిణామాలు వున్న నేపథ్యంలో ఈ బిల్లును దయచేసి సెలెక్టు కమిటీకి పంపించాలని చెబుతూ నేను ప్రభు త్వాన్ని మీద్వారా డిమండ్ చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఫండమెంటల్‌గా ఈ బిల్లు ఏ డిపార్టుమెంట్‌లో వుంది? లీగల్ డిపార్టు మెంట్‌లో వుందా? హోం డిపార్టుమెంట్‌లో వుందా? లేదా ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లో వుందా? ఏ డిపార్టు మెంట్‌లో వుందో ప్రభుత్వం తెలియజేయాల్సి వుంది. మౌలికంగా, ఏ డిపార్టుమెంట్‌కు సంబంధించి రానున్న రోజుల్లో ఈ యొక్క ట్రిబ్యునల్ పనిచేస్తుంది. ఏ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఈ యొక్క ట్రిబ్యునల్ పనిచే స్తుందో చెప్పవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ఇది ప్రభుత్వం తొందరపాటుతో ప్రవేశపెట్టినటువంటి బిల్లు అనిపిస్తోంది తప్ప, దీనిలోని అంశాలను ఇంకా కూలంకషంగా చర్చించాల్సినటువంటి, ఇంకా కొన్ని అంశాలను జోడించాల్సినటువంటి, జాగ్ర త్తలు తీసుకోవాల్సినటువంటి అనేకమైనటువంటి అంశాలు ఇందులో ఇమిడి వున్నాయి. నిజంగా చాలా ఇంపా ర్టెంట్ బిల్లు. ఎందుకంటే, ప్రభుత్వ ఆస్థులకు ఉద్యమాల వల్ల, అల్లర్ల వల్ల నష్టం వాటిల్లినప్పుడు, ఆ ఉద్యమా లకు, అల్లర్లకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదైతే, అవి ఋజువు కాని పక్షంలో................

మిస్టర్ డిప్యూటి స్పీకర్: కిషన్ రెడ్డి గారు ఒక నిమిషం కూర్చోండి. ఎందుకంటే, the Minister for Legislative Affairs is intervening, just a minute. Please sit-down. Minister for Legislative Affairs.

(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారైన శ్రీ ధర్మా న ప్రసాదరావు తరుపున వ్యవసాయ శాఖ మంత్రి గారైన శ్రీ ఎన్.రఘువీరారెడ్డి గారు మాట్లాడారు).

శ్రీ జి.కిషన్ రెడ్డి: శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు రఘువీరారెడ్డి గారాసార్?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఒక నిమిషం కిషన్ రెడ్డి గారు.......

MR.DEPUTY SPEAKER: See, it is collective responsibility; the same issue came up earlier also. Minister for Agriculture.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, **Keeping in view the views expressed by the Members of all the Political Parties, I beg to move,**

**"That the Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010 be referred to the Joint Select Committee."**

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is :

**"That the Andhra Pradesh Public Property (Prevention of Damage and Recovery of Loss) Bill, 2010 be referred to the Joint Select Committee."**

(Pause)

**The motion was adopted and the Bill was referred to Joint Select Committee.**

## iv) 2009, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

**(ఆమోదించబడినది)**

SRI RAMREDDY VENKAT REDDY: Speaker Sir, I beg to move :

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 be taken into consideration. "

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి: అధ్యక్షా, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 2 (ఎన్) (vi)వ పరిచ్ఛేదం ప్రకారం మొదటి అనుసూచిలో నిర్ధిష్టపరచబడిన ఏదేని పరిశ్రమను ప్రజోపయోగ సర్వీసుగా ప్రఖ్యానించవచ్చునని సముచిత ప్రభుత్వం సంతృప్తి చెందినట్లయితే, దానిని అత్యయిక పరిస్థితి లేదా ప్రజాహితము దృష్ట్యా అట్లు అవసరమని భావించి అధిసూచన జారీచేయడం ద్వారా ప్రఖ్యానించవచ్చును. సదరు అంశము (vi) లోని మిన హాయింపు, అధిసూచనలో పేర్కొనబడిన కాలవ్యవధి మొదటి విడతలో ఆరు నెలలకు మించరాదని, అయితే, ఆయా సమయములందు ఆ కాలవ్యవధిని ఆరు నెలలకు మించని ఏదేని కాలవ్యవధికి అదే మాదిరి అధిసూచన ద్వారా పొడగించవచ్చునని నిర్ధేశిస్తుంది.

ఒకే తడవ ఆరు నెలల వరకు దానిని ప్రజోపయోగ సర్వీసుగా ప్రఖ్యానించడానికి రాష్ట్ర ప్రభుత్వమునకు వీలు కల్పిస్తూ 26.10.1995వ తేదీ గల కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల (కార్మిక.1) శాఖ వారి జి.ఓ.ఎం.ఎస్. నెం. 41 ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని 100% ఎగుమతికై ఉద్దేశించిన యూనిట్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే పారిశ్రామిక వివాదముల చట్టము యొక్క మొదటి అనుసూచిలో చేర్చింది.

అధిసూచనలను ప్రతి ఆరు నెలలకొకసారి జారీ చేయవలసి వస్తున్నందున, అది అనేక పరిపాలనాపర మైన సమస్యలకు మరియు ఆలస్యములకు కారణమౌతుంది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, 12.4.2000 తేదీ గల కార్మిక, ఉపాధి మరియు ఫ్యాక్టరీల (కార్మిక.1) శాఖ వారి లేఖ నెం.429/కార్మిక-1/ఏ1/2000 లో, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 2 (ఎన్) పరిచ్ఛేద మును తగు విధంగా సవరించడం ద్వారా నోటీసును ఇవ్వకుండా సమ్మెలను మరియు లాకౌట్లను నిరోధించడా నికి 100% ఎగుమతికి ఉద్దేశించిన యూనిటు మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో ఉన్నటువంటి యూని ట్లలోని సర్వీసులను, శాశ్విత ప్రాతిపధికపై ప్రజోపయోగ సర్వీసులుగా ప్రఖ్యానించుటకైన ప్రతిపాధిత శాసన ముపై తమ అభిప్రాయములను తెలియజేయవలసినదిగా క్రొత్త ఢిల్లీలోని భారత ప్రభుత్వ అంతరంగిక వ్యవహా రాల మంత్రిత్వ శాఖ, వారిని కోరింది. భారత ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి 23.4.2001 తేదీ గల లేఖలో పారిశ్రామిక వివాదముల చట్టము (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు, 2000ను రాష్ట్ర శాసన మండలిలో ప్రవేశపెట్టడానికి తమకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేసింది.

భారత సంవిధానములోని 254(2) వ అనుచ్ఛేదము క్రింద ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ 30-12-2005 వ తేదీన ఆమోదించిన పారిశ్రామిక వివాదముల (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు, 2005 (2005లోని 22వ శాసన సభ బిల్లు) ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారిచే ప్రత్యేకించబడింది. మరియు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి (శాసనము ల) సచివాలయము 10-1-2006వ తేదీగల లేఖ ద్వారా ఈ బిల్లుకు రాష్ట్రపతి అనుమతిని పొందవలసినదిగా మరొకసారి క్రొత్త ఢిల్లీలోని భారత ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారిని కోరింది.

భారత ప్రభుత్వ అంతరంగిక మంత్రిత్వ శాఖ వారి 5-12-2000వ తేదీగల లేఖలో 100% ఎగుమతికి ఉద్దేశించిన యూనిటు మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో నున్న యూనిట్ల విషయంలో ప్రజోపయోగ సర్వీసు యొక్క అమలు కాలవ్యవధిని రాష్ట్ర ప్రభుత్వము శాశ్వత ప్రాతిపదికపై పొడిగించడానికి బదులుగా అమలు కాలవ్యవధిని ఆరు నెలలకు బదులుగా మూడు సంవత్సరములకు పొడిగించాలని కార్మిక మంత్రిత్వ శాఖ వారి యొక్క అభిప్రాయాన్ని తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 18-4-2007 వ తేదీగల లేఖ ద్వారా 100% ఎగుమతికి ఉద్దేశించిన యూని టును మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో/ప్రత్యేక ఆర్థిక జోన్లలో నున్న యూనిట్లను శాశ్విత ప్రాతిపధికపై ప్రజోపయోగ సర్వీసులుగా ప్రఖ్యానించుటకు ప్రతిపాదిత శాసనమును మరొకసారి పరిశీలించాలని కోరింది.

భారత ప్రభుత్వ అంతరంగిక మంత్రిత్వ వ్యవహారాల శాఖ 19-9-2007వ తేదీ గల లేఖలో తమ పూర్వ అభిప్రాయాలను పునరుద్ఘాటిస్తూ పారిశ్రామిక వివాదముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2005 (2005, లోని

22వ శాసనసభ బిల్లు)ను ఉపసంహరించాలని మరియు సంబంధిత నిబంధనలను సవరించడం ద్వారా అమలు కాలవ్యవధిని మూడు సంవత్సరముల కాలవ్యవధి వరకు పొడిగించుకోవలసినదిగా సలహానిచ్చింది.

తదనుసారంగా మరియు దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ హితముల దృష్ట్యా, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లోని 2(ఎన్) పరిచ్ఛేదము క్రింద తగువిధంగా మరొక మినహాయింపును చేర్చుట ద్వారా ఏకకాలంలో మూడు సంవత్సరముల కాలవ్యవధికి 100% ఎగుమతికి ఉద్దేశించిన యూనిటును మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో/ప్రత్యేక ఆర్థిక జోన్లలోనున్న యూనిట్లను ప్రజోపయోగ సర్వీసులుగా ప్రఖ్యానించుట అవసరమని భావించినది.

ఈ బిల్లు పై నిర్ణయములను అమలు చేయుటకు ఉద్దేశించబడింది.

కాబట్టి, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులందరిని నేను కోరుతున్నాను.

సా6.50

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: వెంకటవీరయ్య గారు మాట్లాడండి.

శ్రీ. ఎస్. వెంకటవీరయ్య: అధ్యక్షా, ప్రజా ప్రయోజనాల పేరుతో ఏదైతే 6 నెలలుగా ఆర్‌టిసి కానివ్వండీ, డెయిరీ కానివ్వండీ, విద్యుత్ కానివ్వండీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమ్మెలు చేయాలంటే 14 రోజుల ముందు నోటీస్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ పేరుతో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను వారికి రాజ్యాంగ పరంగా రావల్సిన వాటిని కాలరాచ్చే విధానాలను తెలుగు దేశం పార్టీ తరపున తీవ్రంగా మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రత్యేకంగా SEZ ల పేరుతో జరిగే పారిశ్రామిక విధానంలో వచ్చే లాభాలలో కార్మికులను భాగస్వాములను చేసి వాళ్లకు కూడా తగు విధంగా చేసినప్పుడే ఈ SEZ ల యొక్క ప్రయోజనం కూడా చేకూరుతుందని చెప్పి ఈ సందర్భంగా నేను మీకు తెలియజేస్తున్నాను. అన్ని ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించబడినట్లుగా ఈ యొక్క చట్టంలో చెప్పారు. ఈ రోజు ప్రధానంగా SEZ ల పేరుతో ప్రత్యేక పారిశ్రామిక వాడల్లో అనేక పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఐఏఎస్ అధికారులను కూడా నియమించడం జరుగుతున్నది. ఈ స్థితిలో ఈ రోజు కార్మికులకు, యాజమాన్యానికి ఏదైనా వివాదం వస్తే ప్రత్యేకంగా కార్మిక శాఖ దగ్గర పరిష్కారం చేసుకునే అవకాశం ఉన్నది. కాని ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరుతో వచ్చే వాటిలో ఆ రకమైన సౌలభ్యం లేకుండా ఉన్నది. దీనిని పరిశీలించవల్సిందిగా, కార్మికుల యొక్క హక్కులను కాపాడవల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా కార్మిక చట్టాలను వాళ్లు రక్షించే విధంగా ఈ యొక్క SEZ లలో కూడా తీసుకోవల్సిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఇది యూనియన్ రిజిస్ట్రేషన్ విధానానికి, నిబంధనలకు ఏ విధంగా చట్టాలు వర్తిస్తున్నావో SEZ లకు కూడా వర్తింపచేయాలి. ఈ రోజు విచ్చలవిడిగా ఇచ్చిన SEZ లలో మాకు చట్టాలు వర్తించవు, కార్మిక హక్కులు మాకు అవసరం లేదు, మేము ప్రత్యేక జోన్‌లో ఉన్నామనే పద్ధతిలో వ్యవహరిస్తే అది కార్మికుల యొక్క హక్కుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుంది. కాబట్టి పోరాడి సాధించుకున్న హక్కులకు భంగం కలిగించకుండా చూడవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైతే ప్రజా ప్రయోజనాల కోసం ఆరు నెలలుగా ఉన్న దానిని మూడు సంవత్సరాలకు పెంచే దానిని కూడా నేను సమర్థిస్తున్నాను. SEZ లలో కూడా కార్మిక

హక్కులకు భంగం కలుగకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవల్సిందిగా నేను మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : సార్, కొత్తగా According to Section 2 (n) (vi) of the Industrial Disputes Act కోసం చేస్తున్నారు. ఇది public utility, public emergency or public interest, 100% exports యూనిట్‌లలో ప్రతి దానికి strikes గాని, lock-outs గాని avoid చేయడానికి అన్ని తెస్తున్నారు. అయితే దీని పేరు మీద కార్మికుల హక్కులకు భంగం కల్గినట్లైతే చాలా ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి ఎక్కడైతే SEZ లు ఉన్నాయో SEZ ల పేరు మీద రైతులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ఈ రకంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల కార్మికుల హక్కులకు భంగం కల్గిగే అవకాశం ఉంది. ఈ మూడు సంవత్సరాలు ఏదైతే పెట్టారో, దానిని రెండు సంవత్సరాలకో, ఒక సంవత్సరానికో పెడితే బాగుంటుందనేది మా సూచన సార్. ఆ విధంగా ప్రభుత్వం చేయాలని నేను మీ ద్వారా సూచిస్తున్నాను.

శ్రీ కె. సాంబశివరావుఃఅధ్యక్షా, నూరు శాతం ఎగుమతికి ఉద్దేశించినటువంటి యూనిట్ పేరుతో అలాగే ఎగుమతి ప్రాసెసింగ్ జోన్‌లు అని ప్రతి చోట SEZ ల పేరుతో నూరు శాతం ఎగుమతికి ఉద్దేశించిన పేరుతో అక్కడ సమ్మెలు కాని, లాకౌంట్స్ కాని అక్కడ నిషేధించాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారు. దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ప్రత్యేకించి ఈ సెజ్‌లు టోటల్‌గా మన భారత దేశంలో కాని, మన ఆంధ్ర రాష్ట్రంలో కాని సెజ్‌లకు సంబంధించి అవి పూర్తిగా దుర్వినియోగం అవుతున్న సంగతి మనందరికీ తెలుసు. ముఖ్యంగా సెజ్‌ల పేరుతో మన దేశంలో మరొక దేశం ఉన్నట్లుగా భారత గడ్డపైన విదేశీ గడ్డ ఉన్నట్లుగా సెజ్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి విశేషాధికారాల వలన మనకు అర్థం అవుతుంది. సెజ్‌లకు సంబంధించి అక్కడ భారత దేశ చట్టాలు ఆ సెజ్‌లలో అప్లయ్ కావు. Even ప్రభుత్వానికి సంబంధించిన పోలీస్ యాక్ట్ కూడా అక్కడ అప్లయ్ కాదు. టోటల్‌గా వారికి ప్రత్యేకమైన అధికారాలు కట్టబెట్టబడుతున్నాయి. దానితో పాటు వారికి అన్ని విధాలుగా రాయితీలు ఇస్తున్నారు. అది కమర్షియల్ ట్యాక్స్ గాని, ఇతర సేల్స్ ట్యాక్స్ కాని ఏ పద్ధతులలో అయినా సరే వారు ట్యాక్స్‌లు కట్టే పని లేదు. అదేవిధంగా వారి పైన ప్రభుత్వ జోక్యం లేదు. అదేవిధంగా వందల, వేల ఎకరాల భూములను వారికి అప్పగిస్తున్నారు. ఆ భూములను ఉద్దేశించిన ప్రయోజనాలకు ఉపయోగించకుండా ఆ భూములను కొద్ది మేరకు మాత్రమే దీని కొరకు చూపెట్టి మిగిలినవి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే పరిస్థితిని మనం చూస్తున్నాం. అయిన వారిని ఏమి అడిగే అవసరం లేదు. అదేవిధంగా అక్కడ కార్మిక చట్టాలు అమలు అయ్యే పరిస్థితి లేదు. ఇది సెంట్రల్ గవర్నమెంట్‌లోనే ప్రత్యేకంగా ఆ అంశంపైన కార్మిక సంఘాలు అనేక పద్ధతులలో పోరాటాలు చేస్తున్నాయి. దానికి అనుగుణంగానే తిరిగి ఈ రోజు రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ముఖ్యంగా కార్మిక చట్టాలు లేకపోవడం వలన, కొద్దోగొప్పో బేరసారాలు సాగించే అవకాశాలు లేకపోవడం వలన, ఇది మరొక ఎమర్జెన్సీని తలపించే పరిస్థితి ఈ రాష్ట్రంలో వస్తోంది. మనకు రాజ్యాంగం ప్రసాదించినటువంటి హక్కు, కార్మికులకు బాధలు వచ్చినప్పుడు చివరి ఆయుధంగా సమ్మె చేసే హక్కు. రాజ్యాంగం ప్రసాదించినటువంటి హక్కునే కాలరాసే పద్ధతిలో ఈ రోజు పారిశ్రామిక వివాదముల చట్ట సవరణ ఉద్దేంశించబడింది. కాబట్టి దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. మెజారిటీ ఉందని ఈ బిల్లును చట్ట రూపంలో తీసుకుంటే మాత్రం కార్మిక వర్గం ఈ ప్రభుత్వాన్ని క్షమించదు. కార్మిక వర్గం అనేక పోరాటాలకు

సిద్ధం పడుతుంది. ఆ కార్మిక వర్గాల పోరాటాల ఫలితాలను ఈ ప్రభుత్వం చవిచూడకతప్పదని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లు కార్మికులకు అన్యాయం చేసే బిల్లు. ముఖ్యంగా ఏమిటంటే వంద శాతం ఎగుమతికి ఉద్దేశించిన యూనిట్ మరియు ఎగుమతి ప్రాసెసింగ్ జోన్‌లలో ఉన్నటువంటి యూనిట్లలోని సర్వీసులను శాశ్విత ప్రాతిపదికపైన అక్కడ సమ్మెలు కాని లేకపోతే ఏ రకమైనటువంటి ఇతర అటంకాలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకొని వచ్చారు.

సార్, కార్మికులకు సంబంధించి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయి. ఏ చట్టం కూడా అమలు కావడం లేదు. కనీస వేతనాలు అమలు కావడం లేదు. అయ్యా, ఒక రూపాయి జీతం పెంచండని అంటే వారిని పనిలో నుంచి తొలగిస్తున్నారు. వారికి ఎలాంటి ఉద్యోగ గ్యారంటీ లేని పరిస్థితి ఉన్నది. మళ్లీ ఈ రకమైనటువంటి పద్ధతులలో ఈ బిల్లును తీసుకొని రావడం వల్ల కార్మికులకు, పేద వారికి మరింత అన్యాయం జరుగుతోంది. ఇప్పటికే సెజ్‌ల పేరుతో పేద వారి దగ్గర ఉన్న భూములన్నింటిని కూడా ఈ రోజు పెద్ద వారికి ఇవ్వడమనేది జరిగింది. పేద వారి దగ్గర భూములు లేకుండా చేస్తారు. ఆ పేద వారు అక్కడ స్వేచ్ఛగా పని చేసుకోవడానికి హక్కు లేకుండ చేస్తే, సార్, పేద వాళ్లు అంటే వాళ్లు కూడా మనుష్యులే. వాళ్ల యొక్క హక్కులు, ఆరోగ్యం, శ్రేయస్సు, వారి యొక్క మంచి చెడ్డలను కూడా చూడవల్సిన బాధ్యత మన పైన ఉంది. అనవసరంగా సమ్మెలు చేయాలని ఏ కార్మికుడు కూడా కోరుకోడు. పనికి అటంకం కల్పించాలని ఏ కార్మికుడు కూడా కోరుకోడు. వాళ్లకు ఏదైన బాధ అయితే, చేసిన పనికి కూలీ గిట్టకపోతే చట్టపరంగా రావల్సింది ఇవ్వకపోతే అడగడం అనేది జరుగుతుంది. అందుకనే ఈ రకమైనటువంటిది అవసరం లేదు.

రా.7.00

ఇప్పటికే చాలా చట్టాలున్నాయి. ఆ చట్టాలే అమలు కావడం లేదు. మళ్లీ కొత్త చట్టాలు తెస్తే వాళ్ల మెడకు ఉరితాడుగా ఉంటుంది కాబట్టి ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. దయచేసి, ఈ బిల్లును గవర్నమెంటు కూడా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ(రామగుండం) :అధ్యక్షా, ఇండస్ట్రీస్ ఎప్పుడూ కార్మికులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్న సంగతి మనకు తెలుసు. అయితే కార్మికుల హక్కులను నిలబెట్టడానికి మనం కార్మిక చట్టాలను చేసు కున్నాం. అట్లాగే ఇండస్ట్రీస్ డిస్‌ప్యూట్ యాక్ట్ 1947లో సెక్షన్ 2 ఎన్ 4 కింద ఏవైతే ఎసెన్షియల్ సర్వీసెస్ ఉన్నాయో ఆ లిస్టులో లేని వాటిని ఇన్‌క్లూడ్ చేయడానికి ప్రొవిజన్ కల్పించారు. కార్మికులు స్ట్రైక్‌ని ఒక వెపన్‌గా ఒక టూల్‌గా వాడుతున్నారు. అందువల్ల ఎసెన్షియల్ సర్వీసెస్ ఎఫెక్ట్ అవుతాయి కనుక ఆ రోజులలో ఎసెన్షి యల్ సర్వీసెస్ లిస్టులో పవర్ గాని, హెల్త్ గాని, పోలీస్ గాని, కోల్ గాని, ఆర్‌టిసి గాని మరి కొన్ని డిపార్టు మెంట్సును ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వాలకు ఒక హక్కు ఇవ్వడం జరిగింది. మిగతా ఏ ఇండస్ట్రీస్ అయినా, ఏ సర్వీసెస్ అయినాగానీ, ఎసెన్షియల్ సర్వీసెస్ అనిపించినపుడు ప్రభుత్వానికి వాటిని ఎసెన్షియల్ సర్వీసెస్‌లో ఇన్‌క్లూడ్ చేసే అవకాశం 1947లో ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టులో ఉంది కాని ఇది కొత్తది కాదు. దానికి ప్రతి 6 నెలలకు గడువు ఇవ్వడంలో 100 శాతం ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ ఇండస్ట్రీస్‌లో ఇబ్బందిగా వారు దీనిని పెరమనెంటు లిస్టులో ఇన్‌క్లూడ్ చేయాలని కోరడం జరిగింది.

ఈ రోజు మన దేశంలో ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టులో వర్కర్సుకి చాలా ప్రొటెక్షన్ ఉంది. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో కంపేర్ చేసుకుంటే మన దేశంలోనే ఎక్కువ ప్రొటెక్షన్ ఉంది. డెవలప్డ్ కంట్రీస్ లో కార్మికులను హైర్ చేసుకుంటారు, అవసరాల మేరకు వాడుకుని తర్వాత ఫైర్ చేస్తారు. దానిని బట్టి ఒక స్కూల్ ఆఫ్ థాట్ ఏముందంటే, ఈ హైర్ అండ్ ఫైర్ సిస్టం ఉందో అక్కడ ఎఫిషియెన్సీ ఆఫ్ వర్కర్సు పెరుగుతుంది. ఎక్కడైతే టూ మచ్ ఆఫ్ ప్రొటెక్షను ఉందో అక్కడ ఎఫిషియెన్సీ తగ్గుతుందని ఒక థాట్ ఉంది. ఈ ఎక్స్‌ట్రా ప్రొటెక్షనుతో కొన్ని మల్టీ నేషనల్ కంపెనీలు రావడానికి కూడా భయపడుతున్నాయి. అది గమనించాల్సిన అవ సరం ఉంది. అందుకే స్పెషల్‌గా 100 శాతం ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ ప్లేసెస్‌లో గాని, ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్సులో గాని , స్పెషల్ ఎకనామిక్ జోన్సులో గాని డిస్‌ప్యూట్స్‌లో టైము ఎక్కువ పోకుండా ఉండటానికి, స్ట్రైక్‌ని ఒక వెపన్‌గా వాడకుండా వుండటానికి ప్రొవిజన్‌లో ప్రభుత్వాన్ని అడిగినపుడు వారు 6 నెలలకు బదులుగా 3 సంవత్సరాలు అని అడిగేరు. దీనికి పూర్తిగా నా సపోర్టు ఉంది. తప్పకుండా దీనికి అవకాశం కల్పించాలని కోరు తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఉద్దేశాలూ కారణాలే మౌలికంగా పూర్తిగా పరస్పర విరుద్ధంగా వున్నాయి. అసలు ఎస్ఇజడ్‌లు ప్రజోపయోగ సర్వీసు ఎట్లా అవుతుంది? అది ఒక బిజినెస్సు. వ్యాపార సంస్థ. ప్రభుత్వం నుంచి సౌకర్యాలు పొంది, రాయితీలు పొంది, భూములు పొంది అన్ని రకాలుగానూ ఫ్రీగా పొందుతు న్నారు. అటువంటి సంస్థలో పని చేసే కార్మికులకు ఏ రకమైన అధికారాలూ లేకుండా కార్మికుల హక్కులను కాల రాసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

పైన పేర్కొన్న యూనిట్ల విషయం చూస్తే పరిశ్రమలకు అతీతంగా వ్యవహరిస్తాయనడం నాకు అర్థం కాలేదు అధ్యక్షా. మిగతా పరిశ్రమలలో పని చేసే కార్మికులకు ఒక హక్కు, ఇక్కడ పని చేసే కార్మికులకు ఒక హక్కూ ఉంటుందా? పోలీసు, మెడికల్ అంటే అర్థం వుంది. ఇక్కడ పని చేసే కార్మికులకు ఇతర ప్రైవేటు పరిశ్ర మలలో పనిచేసే కార్మికులకు తేడా ఎందుకుంటుంది? ఇది పూర్తిగా కొంతమంది వ్యక్తులకు ఉపయోగపడే విధంగా చేస్తున్న చట్టమే తప్ప, ఈ రోజు కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమైనది. వాళ్ల హక్కులను దెబ్బ తీసేది. 100 శాతం ఎక్స్‌పోర్టు యూనిట్ అయినంత మాత్రాన అక్కడ సమ్మె చేయవద్దని అంటే ఎట్లా? కార్మికుల హక్కుకు భంగం కలిగినపుడు సమ్మె చేసే అధికారం వాళ్లకు ఉంటుంది. వాటిని కాలరాసే అధికారం ఈ ప్రభు త్వానికి ఉండదు. కార్మికుల ఓట్లతోను, ప్రజల ఓట్లతోనూ గెలిచిన ప్రభుత్వాలు కార్మికుల హక్కును పరిరక్షించే విధంగా వుండాలే తప్ప కార్మికుల హక్కులను కాల రాసే విధంగా వుండకూడదు అధ్యక్షా. దీనిని తప్పకుండా ఉపసంహరించుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నాను. ఎందుకంటే అధ్యక్షా, అనేక రకాలైన పరిశ్రమలున్నాయి ఈ రోజు. అందులో పని చేసే కార్మికులకు, ఇందులో పని చేసే కార్మికులకు తేడా ఏమిటి? ఈ బిల్లును ఎందుకు పెడుతున్నారు? ప్రజోపయోగ సర్వీసుగా ఏ విధంగా గుర్తిస్తారు? కోట్ల రూపాయలు విలువ చేసే ప్రజల భూములను, దళితుల భూములను, ఎసైన్డ్ భూములను తీసుకుని, అక్కడ పని చేసే కార్మికు లకు సమ్మె చేసే అధికారం కూడా మీరు ఇవ్వకుండా మీరు తెచ్చే ఈ చట్టం నల్ల చట్టం. కాబట్టి దీనిని వ్యతిరేకి స్తున్నాను. దీనిని మీరు పునస్సమీక్షించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.వై. దాస్(పామర్రు) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేకమంది చెప్పారు. ఎట్టి పరిస్థితులలోనూ సపోర్టు చేయాల్సిన బిల్లు ఇది. ఎందుకంటే ఎక్స్‌పోర్టు ఆర్డర్సు తెచ్చుకున్నప్పటికి క్వాలిటీ యాస్పెక్ట్స్‌లో క్రిటికల్ కండిషన్సు ఉంటాయి. ఎట్టి పరిస్థితులలోనూ డెలివరీ షెడ్యూలు గాని, ఇతర క్వాలిటీ యాస్పెక్ట్‌లో గాని ప్రాబ్లెం రెయిజ్ అయితే ఆర్డరు క్యాన్సిల్ అయిపోవచ్చు. అయిపోతే, మిలియన్ల డాలర్లు వేస్టయిపోయే పరిస్థితి ఉంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ కార్మికులు సమ్మె చేసే పరిస్థితి ఉండకూడదు. ఆ పరిస్థితి ఏర్పడితే ప్రొడక్షనులో అంతరాయం కలిగి, ఇండస్ట్రీస్ సిక్ అయ్యే ప్రమాదం ఉందని గౌరవ సభ్యులు అందరూ తెలుసుకోవాలి. అంతేకాకుండా ఫారెన్ కరెన్సీ మన ఇండియాకు రావడం వల్ల మన ఎకానమీ పెరిగే అవకాశం తప్పకుండా ఉంటుంది. భారత రాజ్యాంగంలో ఫారెన్ కరెన్సీని మనం డెవలప్ చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంటుంది కాబట్టి, ఈ బిల్లుతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దయచేసి, బిల్లును ప్రవేశ పెట్టండి.

శ్రీ టి.వి. రామారావు (కొవ్వూరు): థేంక్స్ అధ్యక్షా. తేది 11-3-1947లో ఈ యొక్క చట్టాన్ని పెట్టారు. అది కేవలం కార్మిక హక్కులను కాపాడటానికి పెట్టిన చట్టం. అదే కాకుండా ఏం కొంప ములిగిందని? ఆ రోజు 6 నెలలకు పెట్టారు. ప్రతి ఫ్యాక్టరీకి స్టాండింగ్ ఆర్డర్సు ఉంటాయి. ఈ స్టాండింగ్ ఆర్డర్సులో నియమ నిబంధనల ప్రకారం ఎవరైనా తప్పు చేస్తే తీసివేసే హక్కు గేరంటీగా ఆ ఫ్యాక్టరీస్‌కు వుంటుంది. కాని 100 శాతం ఎగుమతులకు విఘాతం కలగించకూడదనే ఉద్దేశ్యంతో తెచ్చిన చట్టాన్ని 5 మాసాల నుంచి 3 సంవత్సరాలకు పెంచడం దేనికో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. కేవలం ఎగుమతి, ఎగుమతి, ఎగుమతి అంటున్నారు. పోర్టులలోని దోపిడీ వ్యవస్థను ప్రోత్సహించడానికి చేస్తున్నారే తప్ప కార్మికులను బాగు చేయడానికి కాదు. ఈ రోజున కాకినాడ పోర్టులో 22 వేల మంది రోడ్లపాలయ్యారు అధ్యక్షా. ఈ రోజున ఇటువంటి చట్టాలు తెచ్చి, కార్మికులు లేకుండా క్రేన్ల ద్వారా పనులు చేయించుకుందామంటే జరిగే విధానం కాదు అధ్యక్షా. దయచేసి ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. 100 శాతం విఘాతం కలిగించడానికి పియుఎస్ అనే విధానం అని చెప్పారు. అది కేవలం కూడు, గుడ్డ, నీడ వంటి వాటికి ఉపయోగపడే ఎగుమతులకు ఇబ్బంది కలిగించేవాటికి సవరణ చేయాలని ఉంది గాని, ఇప్పటి వరకూ ఏం ఇబ్బంది కలిగింది? లక్షల టన్నులలో మెకనైజ్డ్ పోర్టుగా వుండేవాటి కంటే యాంకరేజ్‌పోర్టుతో సైతం ఎంతో ఎక్కువ ఎగుమతులు చేసిన ఘనత కొన్ని పోర్టులలో ఉంటే, కొంతమంది వ్యాపారులకు, భూస్వాములకు తొత్తులై ఈ రోజున కార్మిక వ్యవస్థను కాల రాస్తున్నారు అధ్యక్షా.

రా.7.10

నేను ఒక కార్మికుడిగా బయటకు వచ్చాను. మీలా భూస్వామిగా కాదు.

(అంతరాయం)

**అధ్యక్షా, దేశంలో అనుమతి పొందిన ప్రత్యేక ఆర్థిక మండళ్లు 513. మన రాష్ట్రంలో నోటిఫై అయినవి 30. కేటాయించిన భూమి 18,313 ఎకరాలు. వాస్తవ పరిస్థితులు ఏమంటే, పెట్టుబడులకు ఉపాధి కల్పన పొందించే లక్ష్యంతో ఏర్పాటౌతున్న ఈ 'సెజ్' ల ల్యాండ్ మాఫియా గ్యాంగులుగా మారుతున్నాయి.**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పూర్తి చేయండి.

శ్రీ టి. వి. రామారావు : పారిశ్రామిక ధనస్వాములు 35శాతం, రాష్ట్రానికి మాత్రమే పరిమితం చేయడం వల్ల ఇది చివరకు స్థిరాస్థుల కుంభకోణంగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది. ఒకప్పుడు రాజులు అగ్రహారాలను దానం చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీయులకు, విదేశీ బడా కంపెనీలకు భారీగా భూములను 'సెజ్' ల పేరుతో ధారాదత్తం చేస్తోంది.

(అంతరాయం)

ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకొన్న ...... (మైక్ కట్ చేయబడింది.)

తప్పనిసరి పరిస్థితుల్లో.....

(అంతరాయం)

కార్మికులకు అన్యాయం జరిగితే, తప్పకుండా ఈ ప్రభుత్వాలు గద్దె దిగి తీరుతాయని నేను హెచ్చరిస్తున్నాను. ఎస్.ఇ.జడ్ లకు ఇచ్చే గౌరవాన్ని, కార్మికుల హక్కుల పరిరక్షణకు కూడా ఇవ్వడం లేదు.

(అంతరాయం)

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా, కార్మికుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఈ విషయం అందరికీ తెలుసు. కార్మికులకు మినిమం వేజెస్, పరిశ్రమలు లాభాల్లో ఉంటే బోనస్ ఇచ్చే కార్యక్రమం, కార్మికులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం, 60 సంవత్సరాల పైడిన వారికి పెన్షన్ వంటి అనేక కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తోంది. వెంకటవీరయ్య, వంగ గీత గారు, సాంబశివరావు గారు, రంగారెడ్డి గారు, సత్యనారాయణ గారు, కిషన్ రెడ్డి గారు, దాస్ గారు, రామారావు గారు తదితరులు మాట్లాడడం జరిగింది. అందరూ చాలా ఆవేశంతో మాట్లాడారు. ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఆరు నెలలకు ఒక పర్యాయం ఆర్డినెన్స్ తేవడం వల్ల అనేక సమస్యలు, పరిపాలనా పరమైన సమస్యలు రావడం జరుగుతున్నందున, మూడు సంవత్సరాలుగా చేయడం జరిగింది. ఈ బిల్లు ద్వారా మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వస్తువుల మరియు సర్వీసుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం వచ్చి మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కార్మిక చట్టాలను అమలు చేయడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుంది. రంగారెడ్డి గారు మాట్లాడుతూ, ఈ బిల్ శాశ్వత ప్రాతిపదికన ప్రస్తుతం ఉన్న ఐ.డి. యాక్ట్, పబ్లిక్ యుటిలిటీస్ కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల కంటే కాలాన్ని మూడు సంవత్సరాలుగా పెట్టుకోడానికి ఉద్దేశించబడిందని చెప్పారు. అంతేకానీ కార్మిక హక్కులు హరించడానికి కాదని ఈ సభకి తెలియజేస్తున్నాను. ఈ బిల్ వల్ల కార్మిక హక్కులు పరిరక్షించడానికి ఏమాత్రం కూడా...... మన రాష్ట్రం 103 స్పెషల్ ఎకనామిక్ ఎమ్.ఎల్. జోన్ భారత ప్రభుత్వం ఆమోదించగా, ప్రస్తుతం పది ఎస్.సి.ఆపరేషన్‌లో ఉన్నాయి. వాటిలోచాలా యూనిట్స్ పనిచేస్తున్నాయి. మొత్తం 323 ఎక్స్‌పోర్ట్ యూనిట్స్ మన రాష్ట్రంలో వస్తున్నాయి. ఈ యూనిట్స్ ద్వారా మన రాష్ట్రానికి ఎంతో విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. ఈ యూనిట్స్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. అంతే కానీ కార్మికులకు ఎటువంటి నష్టం వాటిల్లదని తెలియజేస్తున్నాను. వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, ఈ బిల్ వంద శాతం ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్

యూనిట్స్ వాటికి వర్తిస్తుందని చెప్పారు. ఈ ప్రభుత్వం, కార్మికుల కోసం, మినిమం వేజస్, బోనస్, కార్మికులు-యాజమాన్యం మధ్య వచ్చే తగాదాలు వచ్చినప్పుడు అధికారులు చొరవ తీసుకొని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుంది. లాకౌట్ కాబడిన పరిశ్రమలను తెరవడానికి కూడా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ప్రభుత్వం ఎల్ల వేళలా కార్మిక సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుంటుందని తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM OPPOSITION BENCHES)

MR.DEPUTY SPEAKER: You want to protest. Let me read. Then you can protest. You are all senior Members. I will give you an opportunity.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. The amendments are deemed to have been moved. There are 2 Non –Official amendments to Clause 2 and they are before the House.

Yes, Mallesh Garu, you should be very direct and specific.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, కార్మికశాఖా మంత్రి గారంటే మాకు అత్యంత గౌరవం ఉంది. కానీ ఆయన వెనక ఉండే ఈ పెట్టుబడి దారులు ఎస్.ఇ.జడ్. యజమానులు, కోట్ల రూపాయల అధిపతులు సమ్మె చేయకుండా కార్మికులకు సంబంధించి... సమ్మె అనేది కార్మికుల న్యాయమైన హక్కు.

MR.DEPUTY SPEAKER: You are reading the Bill. We cannot go into the details. Please register your protest.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, తమరికి తెలుసు. ఇప్పటికే ట్రేడ్ యూనియన్లే పెట్టవద్దని తాడిపత్రి లాంటి ప్లేసెస్‌లో చూశాము. ఇప్పుడు సమ్మెలను నిషేధించుకొంటూ పోతే, ఈ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని ప్రోత్సహిస్తోంది. కాబట్టి మేము ఈ బిల్‌ని వ్యతిరేకిస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్ వల్ల కార్మికులకు నష్టం జరుగుతుంది. ఈ బిల్‌ని వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరాము. మంత్రిగారు బిల్‌ని సమర్థించుకొనే విధగా మాట్లాడుతున్నారు. గౌరవ మంత్రి గారు సౌమ్యులు. ఈ శాఖకు కొంచెం కారం ఎక్కువగా తినే వారు కావాలి. ఇప్పటికే కార్మిక చట్టాలు అమలు

కావడం లేదు.ఎక్కడికక్కడ సమస్యలు ఉన్నాయి. ఈ బిల్‌ని వాపస్ తీసుకోవడం లేదు కాబట్టి వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎస్. వెంకటవీరయ్య : అధ్యక్షా, ఆర్.టి.సి., విద్యుత్ తదితర కొన్ని శాఖలు ఎమర్జెన్సీ సర్వీసులని చెపుతారు. ఈ సెజ్‌లలో వంద శాతం ఎగుమతుల పేరుతో సమ్మెలు, లాకౌట్స్‌ని నిషేధించి, కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయి. వీటి నుండి కార్మికులను కాపాడాలని మేము చెప్పాము. ఈ విషయంలో మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పలేదు. మా పార్టీ తరఫున మేము నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, మినిమం వేజస్‌ని యింప్లిమెంట్ చేస్తున్నట్లు చెప్పారు. మీ దగ్గర పనిచేసే హోం గార్డ్స్‌కే మినిమం వేజస్ అమలు చేయడం లేదు. హోం గార్డులకు సెలవలు కూడా లేవు. ఆది వారాలు కూడా పనిచేయాలి. మీ ప్రభుత్వంలో పనిచేస్తున్న వీరి పరిస్థితే ఇట్లా ఉంటే, కార్మికుల కోసం అన్నీ చేస్తున్నామని చెప్పడం తప్పు. ఈ బిల్ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉంది. ఈ రోజు ఎస్.ఇ.జడ్ లకు పెట్టారు. రేపు మిగతా పరిశ్రమలకు కూడా ఈ రూల్సే పెట్టే పరిస్థితి వస్తుంది. కాంగ్రేస్ పార్టీ శాసనసభ్యులను కూడా కోరేదేమంటే, మనందరం కార్మికుల హక్కులను కాపాడే విధంగా ఉండాలి. కార్మికులు ఓట్లు వేస్తేనే మనం ఇక్కడకు వచ్చాము. వారి హక్కులకు భగం కలిగించకుండా మనందరం వ్యవహరించాలి. ఈ బిల్‌ని నేను వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

( భారతీయ జనతా పార్టీ సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు.)

రా.7.20

శ్రీమతి వంగా గీతావిశ్వనాథ్ : అధ్యక్షా, ఇందాకనే చెప్పడం జరిగింది. కార్మికుల హక్కులకు సంబంధించి, వారికి ఏ విధమైన యిబ్బందులు కలుగకుండా, అసౌకర్యాలూ కలగకుండా చూడాలనే విషయమై మంత్రిగారు చెప్పలేదు అధ్యక్షా. ఇప్పటి వరకూ దానిని 6 నెలలుగా చేయడం జరిగింది. దానిని కనీసం ఏడాదిన్నర లేక రెండు సంవత్సరాలుగా పెట్టుకుందామని మేము అడగడం జరిగింది. దానికి మంత్రి గారు ఏమీ సమాధానం చెప్పలేదు. అందుచేత, దాని మీద ప్రజారాజ్యం పార్టీ తరఫున మేం నిరశన తెలియజేస్తున్నాం.

<u>Amendment No.1</u>

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

“That in proviso to Clause 2 for the words “three years” Substitute “one year.”

MR.DEPUTY SPEAKER:Motion moved. The question is:

“That in proviso to Clause 2 for the words “three years” Substitute “one year.”

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

**Amendment No.2**

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

“That in Clause 2 after the proviso the following sub-clause be added:

(a) “The extension shall not exceed 6 months. Each unit shall be given extension only 3 times.”

MR.DEPUTY SPEAKER:Motion moved. The question is:

“That in Clause 2 after the proviso the following sub-clause be added:

(a) “The extension shall not exceed 6 months. Each unit shall be given extension only 3 times.”

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

MR.DEPUTY SPEAKER: The question is:

“That Clause 2 do stand part of the Bill.”

(PAUSE)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

SRI RAMREDDY VENKAT REDDY (MINISTER FOR COOPERATION): Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

### v) 2010, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI KOMATIREDDY VENKAT REDDY(MINISTER FOR INFORMATION TECHNOLOGY): Sir, I beg to move:

“That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 be taken into consideration.

MR.DEPUTY SPEAKER: Motion moved. Minister Garu, can you make a brief Statement.

శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి : సార్ Section 3,7 and 10 of the Andhra Pradesh Sports Authorities Act, 1988 restricts nomination of a person as Member of the respective Sports Authorities, who is an officer or employee of the State or Central Government, or of any Corporation or any Industrial Undertaking owned or controlled by the State Government or Central Government or of any Nationalized Bank.. I request that the Bill be passed.

MR.DEPUTY SPEAKER: Minister Garu, please explain in brief about the Statement of Objects and reasons.

శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి : సార్ Section 3,7 and 10 అమెండ్‌మెంట్ చేస్తూ, ఎమినెంట్ స్పోర్ట్స్ పర్సన్‌ని సాప్‌లో గాని, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో గానీ, మండల లెవెల్ స్పోర్ట్స్ అథారటీలో మెంబర్సుగా చేసుకోవడానికి అమెండ్‌మెంట్ చేస్తున్నాం సార్. ఆ అమెండ్‌మెంట్ చేసిన తర్వాత నేషనల్ బ్యాంక్స్‌లో గాని, బయట కార్పొరేషన్స్‌లో గాని వున్న స్పోర్ట్స్ పర్సన్‌ని ఈ స్టోర్ట్స్ అథారటీలో మెంబర్‌గా వేసుకోవడానికి ఉద్దేశించిన చిన్న బిల్లుకు సవరణ మాత్రమే యిది. దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : సార్, బిల్ ఇంట్రడ్యూస్ చేయకుండానే పాస్ అని అడగడం , అనడం మంత్రి గారు చాలా ఫాస్ట్‌గా వున్నారు సార్. ఆట ఆడక ముందే గెలిచినట్టున్నారు. అంటే వారు ఆట ఆడకముందే గెలిచినట్లుగా ప్రకటించుకుంటున్నారు సార్.

స్పోర్ట్స్ అథారటీలో మెంబర్‌గా నియమించుకోడానికి , రాష్ట్ర ప్రభుత్వంలో గాని, కేంద్ర ప్రభుత్వంలో గాని వున్న వ్యక్తిని గాని, లేదా నేషనల్ బ్యాంకులో వున్న వ్యక్తిని ఒక మెంబర్‌గా చేర్చుకునేందుకు ఇందులో అవకాశం కల్పిస్తున్నారు. మరి అటువంటి వ్యక్తి క్రీడాకారుడుగా వుండాలా లేదా అన్నది మంత్రి గారు చెప్పాలి. ఈ రాష్ట్రంలో చాలా జరుగుతున్నాయి సార్. ఆదర్శ రైతు అని మనం చూస్తున్నాం సార్. ఒక ఎకరా భూమి లేని వారికి కూడా ఆదర్శ రైతు అని యిప్పుడు యిస్తున్నారు. మరి డీజిల్ మెకానిక్ షాపు వున్న వారికి, టివి టవర్స్ వున్న వారికి కూడా ఆదర్శ రైతు అని యిస్తున్నారు. కనీసం ఆ క్రీడల కోర్సు తెలిసిన వారికి, ఆటలు తెలిసిన వారికి యిస్తున్నారా లేదా? ఆ విధంగా ఆటలు తెలిసిన వారికే మెంబర్‌గా యిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: We should all encourage sports and sportsmen.

శ్రీ ఎం. శ్రీధర్ కృష్ణా రెడ్డి : సార్ దీనిని స్వాగతిస్తున్నామండీ. ఎందువల్ల అంటే ఈ రోజు స్పోర్ట్స్ కోటాలో వివిధ సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న వారికి , స్టేట్ స్పోర్ట్స్ అథారటీలో, అలాగే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారటీలో ,మండల స్పోర్ట్స్ అథారటీలో మెంబర్‌షిప్ యివ్వడాన్ని మేం స్వాగతిస్తున్నాం సార్.

అయితే, ఎవరైతే ఎందులో అయితే ఉద్యోగం చేస్తున్నారో వారికి ప్రతి రోజూ హాఫ్ డే లీవు యిచ్చి, ఎక్కడైతే ఈ క్రీడా సెంటర్సు వున్నాయో అక్కడకు వారు ప్రతి రోజూ వెళ్లి , అక్కడున్న చిన్న పిల్లలకూ,విద్యార్థులకూ ఈ స్పోర్ట్స్ నేర్పిస్తే యింకా ఎక్కువగా స్పోర్ట్స్‌మెన్ వచ్చే అవకాశం వుంటుంది.

ఈ రోజు వారంతా కేవలం జాబ్ మాత్రమే తీసుకుని, అదే విధంగా ఈ స్పోర్ట్స్‌మెన్ అథారటీలో మెంబర్‌షిప్ మాత్రమే తీసుకుని , కేవలం వారి స్వంతానికే కాకుండా, ఆ మెంబర్ షిప్ తీసుకున్న తర్వాత అందులో అక్కడ వుండేటువంటి స్పోర్ట్స్‌మెన్‌కి ఎక్కువగా ట్రైనింగ్ యిచ్చే విధంగా వీళ్లను కోచ్‌ల లాగా కూడా మనం ఉపయోగించుకోవాలని కూడా మేం కోరుతున్నాం అధ్యక్షా. అలాగే ఈ స్పోర్ట్స్‌మెన్‌గా వచ్చిన వారిలో కొంతమందిని ... వాస్తవంలో ఈ రోజు ఈ స్పోర్ట్స్‌మెన్ కోటాలో ఉద్యోగంలోకి వచ్చిన వారిని , రాష్ట్రంలో పోలీసులు సిఐ కేడర్‌లో, స్పోర్ట్స్‌మెన్ కోటాలో సెలక్టు అయిన అభ్యర్థిని గ్రేహౌండ్స్‌కు మార్చడం జరిగింది అధ్యక్షా. ఆ విధంగా మార్చకుండా వాళ్లను ఎక్కడైతే సెలక్టు చేసుకున్నారో అక్కడే వుంచే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, మేం ఈ బిల్లును వ్యతిరేకించడం లేదు. కాని సెలక్టుచేసుకునే వారెవరైతే వున్నారో వారిని క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా, క్రీడా రంగానికి తగిన విధంగా సమయాన్ని యిచ్చే వారిని, క్రీడాకారులను గుర్తించి , వారికి అన్ని విధాలా తగిన విధంగా శిక్షణ, ప్రోత్సాహం యిచ్చేవిధమైన పద్ధతిలోనే వుండే వారినే సెలక్టు చేసుకోవాలి. ఏదో మనకు పరిచయమైన వారు, గుర్తున్నారన్న వారిని మాత్రమే

నామినల్‌గా సెలక్టు చేస్తే దాని వల్ల ఏమీ ఉపయోగం వుండదు. క్రీడారంగానికి, క్రీడాకారులకు ఉపయోగపడే వారిని సెలక్టు చేసి నియమించండి ఒకటి.

రెండవది, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్‌లో ఈ క్రీడా రంగానికి కేటాయింపులు బాగా తక్కువగా వున్నాయి. దాతలు 50 శాతం స్టేడియమ్స్‌కు కాంట్రిబ్యూషన్ యిస్తున్నా కూడా గవర్నమెంటు నుంచి డబ్బులు యివ్వక పోవడం మూలంగా మా మిర్యాలగూడెంలో రూ. 60 లక్షలు దాతల నుంచి వసూలు చేసి పెట్టాము. గవర్నమెంటు మిగతా డబుబ యిస్తామన్నారు. కాని యింత వరకూ ఒక్క పైసా యివ్వలేదు. రాజీవ్ గాంధీ పేరుతో ఆ స్టేడియం పెట్టడం కూడా జరిగింది. ఇప్పటికి 5 లేక 6 సంవత్సరాలు అయింది. బిల్లును ఎలా వున్నా ఆమోదిస్తున్నాము. ఈ పేరుతోటి వుంది కాస్త చెప్పనీయండి. గౌరవ ముఖ్యమంత్రి గారు వింటారు. క్రీడా రంగానికి తగిన ప్రాధాన్యత యివ్వడం లేదు. క్రీడాకారులు అనేకమంది వున్నారు. వారికి ప్రోత్సాహం తక్కువగా వుంది. వేలమంది క్రీడాకారులున్నారు. వారిని ప్రోత్సహించాలి. స్టేడియమ్స్ నిర్మాణం చేయండి. ఈ రంగానికి తగిన ప్రోత్సాహం యివ్వండని ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇది మంచి బిల్లే సార్. కాని దీనిలో జాగ్రత్తలు తీసుకోవలసి వుంది. ఈ రోజు స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్‌గా రాజకీయ నాయకులు వుంటున్నారు. అదే విధంగా అనేక విధమైన ఒలంపిక్స్‌కు సంబంధించినటువంటి వాటిలో కూడా రాజకీయ నాయకులు వుంటున్నారు. అయితే, మీరు మంచి టాలెంట్ వున్నటువంటి వారిని ఈ సంఘాలలో తీసుకుంటామని ఏదైతే చెబుతున్నారో , అదే విధంగా టోటల్‌గా వారినే తీసుకోవాలి. పొలిటీషియన్సును గాని, మిగతా రాజకీయ నాయకులను గాని లేదా రాజకీయ నిరుద్యోగులను గాని ఈ క్రీడా సంఘాలలో లేకుండా చేస్తే యింకా బాగుంటుంది. కాబట్టి, ఈ బిల్లులో వాటిని కూడా పొందుపరచి బిల్లును ప్రవేశపెట్టినట్లైతే యింకా బాగుంటుంది. మేం యింకా స్వాగతం పలుకుతామని మా కోరిక తెలియజేస్తున్నాము.

శ్రీ పి. అశోక గజపతి రాజు : అధ్యక్షా, యిక్కడ స్టేట్‌మెంట్ అండ్ అబ్జెక్షన్స్ అండ్ రీజన్స్ లాస్ట్ పేరాగ్రాఫ్ "As the amendments to the Andhra Pradesh Sports Authorities Act, 1988 become inevitable for the reasons stated above, it is decided to amend the Act retrospectively w.e.f.1-12-2009". An explanation has been given from the date of issue of Ordinance No.6 of 2009, అంటే ఆ డేట్ తర్వాత ఎన్ని సార్లు మన అసెంబ్లీ కూర్చున్నారు? రీప్లేస్ చేయాలని ఆర్డినెన్సు రావాలి. అది ఒక భాగం రెండవ భాగం ఏమిటంటే, we have to bring more sportsmanship into politics, not more politics into sports.

రా.7.30

నా బాధ ఏమంటే మన రాష్ట్రంలో క్రీడలకు ఉన్న ఫెసిలిటీస్ తక్కువ. ఆ ఉన్న ఫెసిలిటీస్‌కూడా క్రీడలకు తప్ప మిగిలిన అన్నింటికి వినియోగించుకుంటున్నారు. This is one very big set back. We are not talking of coaches. కోచ్ తన నైపుణ్యతను మరొకరికి ఇస్తారు.

Coach administration, it is not coaching, నేను అలా అర్థంచేసుకుంటున్నాను. ఆవిధంగా ఉన్నప్పుడు the question is, will it bring a vested interest? This is our problem. I am not against this. But, it requires a clarification. Vested interest వస్తే a Government employee can also dictate a policy. Then it is a sad day for the Government and worse for the opposition. అందువలన చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. దీంట్లో ఏ ఆలోచన ఉన్నదో ఈ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చూస్తే మాకు అర్థంకావటంలే దు. దయచేసి మంత్రిగారిని వివరించమని కోరుతున్నాను.

డాక్టర్ ఎమ్. విజయప్రసాద్(విశాఖపట్నం వెస్ట్): అధ్యక్షా, ఈరోజు క్రీడాకారులకొరకు ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన ఈ సవరణబిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. ప్రభుత్వం క్రీడాకారులకు 2% రిజర్వేషన్ కల్పించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న తరుణంలో, క్రీడాకారులకు ఆయా ఉద్యోగాలలో అవకాశం వచ్చిన తరువాత వారియొక్క క్రీడా నైపుణ్యతను ఉపయోగించుకునే రీతిలో, లోకల్‌బాడీస్‌లో వారిని సభ్యులుగాచేర్చి మిగిలిన క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా, వారిని ప్రోత్సహించేవిధంగా ఈ సవరణను ప్రతిపాదించారు. దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇది చాలా మంచి బిల్లు. దీనిని అమలుచేసి రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది క్రీడాకారులను ప్రోత్సహించాలని, క్రీడలను ఇంకా ముందుకుతీసుకురావాలని కోరుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు కె.ఇ. ప్రభాకర్‌గారు, కృష్ణారెడ్డిగారు, రంగారెడ్డిగారు, అదేవిధంగా అశోక్ గజపతిరాజుగారు, ప్రసాద్‌గారు, కిషన్‌రెడ్డిగారు ఈ బిల్లుపై మాట్లాడారు. నేషనల్, ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌లో పార్టిసిపేట్ చేసిన ఎమినెంట్ ప్లేయర్స్‌ను తీసుకురావాలన్న ఆలోచనతోనే ఈ ఎమండ్‌మెంట్ చేస్తున్నాము తప్ప ఎటువంటి దురుద్దేశ్యాలు లేవు. శాప్‌లో, డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీలో, మండల లెవెల్ కమిటీలలో ఎమినెంట్ ప్లేయర్స్ ఉన్నట్లయితే వారి సలహాలు, సూచనలమేరకు క్రీడలను అభివృద్ధిచేయాలనే ఆలోచనతోనే ఈ ఎమండ్‌మెంట్ తీసుకురావటం జరిగింది. లాస్ట్ అసెంబ్లీలోనే దీనిని తీసుకురావటానికి ప్రయత్నించటం జరిగింది. లాస్ట్ అసెంబ్లీలో లిస్ట్ కాకపోవటంతో అప్పుడు ఈ ఎమండ్‌మెంట్ చేయలేకపోయాము. ఈ సవరణచేసి స్టేట్ లెవెల్లో ఉన్న నేషనల్, ఇంటర్నేషనల్ ప్లేయర్స్ అందరినీ ఈ కమిటీలలో వేసి స్పోర్ట్స్‌ను డెవలప్‌చేయాలనే మెయిన్ ఉద్దేశ్యంతోనే ఈ ఎమండ్‌మెంట్ తెస్తున్నాము.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Sports Authorities ( Amendment) Bill, 2010 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

I shall now put the clauses to vote.

**CLAUSES 2 AND 3**

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clauses 2 and 3 and they are before the House.

The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3 were added to the Bill."

**CLAUSE -4**

MR.DEPUTY SPEAKER:There is 1 Non-Official amendment to Clause 4.

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

"That insert the following after [i][g] in Clause 4:

"However all the Ex-officio members must have proven track record in sports."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That insert the following after [i][g] in Clause 4:

"However all the Ex-officio members must have proven track record in sports."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clause 4 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 4 was added to the Bill.

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

SRI KOMATIREDDY VENKAT REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 be passed."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 7.35 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 20th March, 2010.)